తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM అనంతపురం fb.com/vaartha

Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 102 పేజీలు: 8+8 వెల: 8.00



మేనమామ జగన్ చెంత..
పేద పిల్లల చదువులకు ఉండదు చింత
ఫ్యాన్ గుర్తుకే మన ఓటు



మేనమామ జగన్ చెంత..
పేద పిల్లల చదువులకు ఉండదు చింత
ఫ్యాన్ గుర్తుకే మన ఓటు


## వాలంటీర్లు

దేశంలోనే తొలిసారిగా 2.66 లక్షల వాలంటీర్లను నియమించి పాలన సంస్కరణలను కొత్త పుంతలు తొక్కించిన చరిత్ర జగనన్నది.

## గ్రామ, వార్డు సచివాలయాలు

15,004 గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రతి ఊరిలో సగటున రెండు వేల జనాభాకు 10 ప్రభుత్వ ఉద్యోగాలు సృష్టించి, పాలనను వికేంద్రీకరించిన ఘన చరిత్ర జగనన్న సొంతం.

## విద్య

నాడు–నేడుతో ప్రభుత్వ విద్యావ్యవస్థలో నవశకం లిఖించి, 38వేలకుపైగా పాఠశాలలను ఆధునీకీకరించి, పేద పిల్లలకు ఇంగ్లీషు చదువులు అందించి, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐబీ సిలబస్‌ను వారికి చేరువ చేసి, డిజిటల్ విద్యకు బాటలు పరచి, కార్పొరెట్లకు దీటుగా పేద విద్యార్థులకు యూనిఫాం మొదలు పుస్తకాల వరకు విద్యాకానుక ద్వారా అందించిన దార్శనికుడు జగనన్న.

## వైద్యం

ప్రభుత్వ ఆసుపత్రులను, మెడికల్ కాలేజీలను తీర్చిదిద్ది 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమంతో ఇంటింటికీ వైద్యాన్ని చేరువ చేసిన సంస్కరణ శీలి జగనన్న.

## నేరుగా నగదు బదిలీ (డీబీటీ)

దేశానికే దిక్సూచిగా అయిదేళ్ల కాలంలో అవినీతికి ఆస్కారం లేకుండా రూ.2.74 లక్షల కోట్ల సంక్షేమ ఫలాలను పేదల ఖాతాల్లో జమ చేసిన చరిత్ర జగనన్నది.

## పింఛన్లు

దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని విధంగా 66.34 లక్షలకుపైగా అవ్వాతాతలకు ప్రతి నెలా ఒకటో తేదీనే తలుపుతట్టి, వాలంటీర్ల ద్వారా పింఛను అందించిన ఆదర్శ చరిత్ర జగనన్నది.

## సామాజిక న్యాయం

కేబినెట్‌లోనూ, పార్టీ పదవుల్లోనూ, అసెంబ్లీ పార్లమెంటు సీట్లలోనూ సగానికిపైగా... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేటాయించి, సామాజిక న్యాయ చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించిన సామ్యవాది జగన్.

## మహిళా సాధికారత

కోటి మందికిపైగా మహిళలకు ఆసరాగా, చేయూతగా-t కాపు నేస్తం, ఈబీసీ నేస్తంగా మారి, అమ్మ ఒడి పట్టి వారి వికాస అధ్యాయానికి శ్రీకారం చుట్టిన పురోగమనవాది జగనన్న.

## ఇళ్ల స్థలాలు

ఎప్పుడూ కనీవినీ ఎరుగని విధంగా 31 లక్షల ఇళ్ల పట్టాలు అక్క చెల్లెమ్మల పేరుతో ఇచ్చి, వాటిలో 22 లక్షల ఇళ్లు కట్టుకోవడానికి తోడ్పాటు అందించి వారి సొంతింటి కల నెరవేర్చిన మానవీయ మూర్తి మన జగనన్న.

## పోర్టులు/ఫిషింగ్ హార్బర్లు

స్వాతంత్ర్యానంతరం మరెవరూ చేయలేని స్థాయిలో ఏకంగా 4 ఓడరేవులు, 10 ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తూ ఆధునిక ఆంధ్రప్రదేశ్ నిర్మాతగా నిలిచిన చరిత్ర జగనన్నది.

## 17 మెడికల్ కాలేజీలు

స్వాతంత్ర్యం వచ్చాక ఏడున్నర దశాబ్దాల కాలంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు నిర్మిస్తూ... ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కట్టుబాటు చాటిన ఆధునిక చరకుడు మన జగనన్న.

# జగన్... సంస్కరణల సునామీ!



ADVT ISSUED BY YSR CONGRESS PARTY

సంస్కరణల సారథి... సామాన్యుల పెన్నిధి

## మన జగనన్నను గెలిపించుకుందాం...

## ఫ్యాన్ గుర్తుకే మన ఓటు

No.1712/Elec. A/A2/2024-76

12-5pg-I-2exHMNWJQE.qxd:12-5pg-I-2exHMNWJQE.qxd 12/05/24 12:47 AM Page 1





శనివారం కైకలూరు లో జరిగిన ఎన్నికల ప్రచారభేరిలో ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం జగన్

### పథకాలన్నీ కొనసాగాలంటే

# ఫ్యాన్ గుర్తుకే ఓటేయండి

## కొల్లేరు సమస్య పరిష్కరిస్తా

### కైకలూరు ఎన్నికల ప్రచారంలో సిఎం జగన్

**కైకలూరు, మే11, ప్రభాతవార్త:** కొల్లేరు సమస్య తీరాలన్నా, పరిష్కారం కావాలన్నా మీ బిడ్డ ముఖ్యమంత్రి కావాలని, చెప్పిన మాట ప్రకారం జయమంగళ వెంకట రమణను ఎమ్మెల్సీ గా చేశానని, కొల్లేరు రీసర్వే జరుగుతుందని రిపోర్టు పూర్తికాగానే అదనపు భూమిని పంచుతామని, అది మీ బిడ్డ జగన్ చేతుల మీదగా పంపిణీ జరుగుతుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం తాలూకా సెంటర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారభేరిలో సిఎం జగన్ ప్రసంగిస్తూ కైకలూరు సిద్ధమా ఇంతటి ఎండను ఏమాత్రం కాకుండా లెక్క చేయకుండా ఎండ తీక్షణంగా ఉందని, అయినా కూడా చక్కటి చిరునవ్వు కనిపిస్తుందన్నారు. మీ అందరి ప్రేమాభిమానాలు అప్యాయతలు నడుమ ఇక్కడికి వచ్చిన నా ప్రతి అక్క, చెల్లి. అవ్వా, తాత, సోదరుడు, స్నేహితుడులకు జగన్ రెండు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలియజేశారు. చంద్రబాబు ప్రలోభాలకు గురికావద్దని మళ్లీ మోసపోవద్దని కైకలూరు ఓటర్లకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కైకలూరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా ఇంటింటా అభివృద్ధి జరగాలన్నా మీ బిడ్డ జగన్‌ను మళ్లీ అశీర్వదించాలని జగన్ కోరారు. మరో 36 గంటలలో జరగనున్న కురుక్షేత్ర మహాసంగ్రామం జరగబోయే ఎన్నికలు కేవలం ఎమ్మెల్యే, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు రాబోయే 5 ఏళ్ల మీ ఇంటింటి భవిష్యత్తును పథకాల కొనసాగింపును నిర్ణయించే ఎన్నికలు. ఈ ఎన్నికలలో జగన్‌కు ఓటేస్తె పథకాలు అన్ని కొనసాగింపు అవుతాయన్నారు.

అదే చంద్రబాబుకు పొరపాటున ఓటు వేస్తే పథకాలన్ని ముగింపేనని తెలియపరిచారు. మళ్లీ మోసపోవడం ఇది చంద్రబాబు గత చరిత్ర చెప్పిన సత్యం. సాధ్యం కాని అయన మ్యానిఫెస్టులకు అర్థం. పొరపాటున చంద్రబాబును నమ్మడం అంటే కొండ చిలువ నోట్లో తలపెట్టడమే అని పేర్కొన్నారు. దేవుడు దయతో మీ అందరి చల్లని దీవెనెలతో మీ బిడ్డ ఈ 59 నెలల పాలనలో గతంలో ఎప్పుడు చూడని మార్పులు తీసుకు వచ్చానని, వైఎస్సార్సీ తరుపున ఇక్కడ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దూలం నాగేశ్వరరావు, ఏలూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌లను గెలిపించాలని ముఖ్యమంత్రి జగన్ ప్రజలను కోరుతూ ప్రసంగం ముగించారు. ప్రథమంగా హెలిఫ్యాడ్ ప్రాంఘణం నందు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, కోటగిరి శ్రీధర్, పోసిన చెంచు రామారావులు ఘనస్వాగతం పలికారు.

# మీ తీర్పుకు 'సిద్ధం'

>> జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి జగన్ రాక ముందు గీత ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 2009లో పిఠాపురం ప్రజలు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేని చేశారన్నారు. కొందరు ప్రతిపక్ష నాయకులు కావాలని వంగా గీత పిఠాపురంలో పుట్టలేదని పిఠాపురం వాస్తవ వివరాలు కాదని ప్రచారాలు చేస్తున్నార న్నారు. అదృష్టవశాత్తు 2009లో నియోజకవర్గాల విభజనలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న దొంతమూరు గ్రామం పిఠాపురం నియోజకవర్గానికి వచ్చిందని అప్పటివరకు వర్మ కూడా స్థానికేతరులే అన్నారు. పిఠాపురం నియోజకవర్గం ఐటిఐ, హోటల్ మేనేజ్మెంట్, పాలిటెక్నికల్, ప్రభుత్వ కళాశాలలు తెచ్చింది ఒక వంగా గీత మాత్రమే అన్నారు. పిఠాపురం అంటే వంగా గీతా , వంగా గీత అంటే పిఠాపురమని పిఠాపురం ప్రజలకు తనకి ఉన్న బంధాన్ని ఏ ఒక్కరూ తెంచలేరన్నారు. ఒక్కసారి పిఠాపురం నుండి ఎమ్మెల్యేగా గెలిపించాలని, గెలిచి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చెంగిచాచి అడుగు తున్న అని గీత ప్రజలను అభ్యర్థించారు. అనంతరం సభా వేదికపైనున్న ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి, పిఠాపురం నుండి గీతమ్మను గెలిపించడానికి పిఠాపురం ప్రజలు సిద్ధమా అన్నారు. జగన్‌కు ఓటుస్తే పథకాలన్నీ కొనసాగిస్తారని ఇంటింటికి అభివృద్ధి సంక్షేమం అందించడం జరుగుతుందన్నారు. పొరపాటున చంద్రబాబు నాయుడికి, కూటమికి ఓటేస్తే ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అన్నీ ముగించేందుకేనన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ చూడని విధంగా ఏ విధమైన సంక్షేమ పథకాలను అభివృద్ధి పాలనను అందించామని ఒక్కసారి ఆలోచించాలన్నారు. రాష్ట్ర చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా వివిధ పథకాల కోసం సంక్షేమ నిధులు విడుదల చేసేందుకు 130 సార్లు బటన్ నొక్కి లబ్ధిదారులకు చేయూతనిచ్చామన్నారు. అంతేకాకుండా అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన హామీలో భాగంగా నేరుగా వారికి అందాల్సిన సంక్షేమాన్ని వారి ఖాతాలకు జమ చేశామన్నారు. అలాగే వైసిపి పాలన రాకముందు రాష్ట్రంలో కేవలం 4లక్షల ఉద్యోగాలు ఉంటే ప్రభుత్వం వచ్చాక 2లక్షల 31,000 ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందన్నారు. వైఎస్సార్సీ పాలనలో నాడునేడుతో ప్రభుత్వ పాఠశాల రూపకల్పన, ఆంగ్ల మాధ్యమంలో విద్యా విధానం, డిజిటల్ ఎడ్యుకేషన్, 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌లను ఇచ్చి కొత్త విద్యా విధానానికి నాంది పలికిందన్నారు. అవ్వ తాతలున్న ప్రతీ ఇంటికి తలుపు తట్టి పెన్షన్ పంపిణీ చేసి వారి సంక్షేమాన్ని కోరుకున్నామన్నారు. అలాగే రైతులకు అండగా రైతు భరోసా, పంట రుణం, ఇన్పుట్ సబ్సిడీ, ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలు ఆర్బికే వ్యవస్థల ఏర్పాటు చేసి విశ్వసనీయత పాలనందించిందన్నారు. ఇక పిఠాపురం నియోజకవర్గం కోసం మాట్లాడాల్సి వస్తే దత్తపుత్రుడు పవన్‌కు పిఠాపరం ప్రజలు ఎందుకు ఓటు వేయకూడదంటే ఒక వ్యక్తి హత్య కేసులో నిందితుడైనప్పుడు ఆ నేరానికి సంబంధించి ఆయుధాన్ని అందించిన వాడు కూడా నేరస్తుడు అవుతాడని, 2014లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా చంద్రబాబు నాయుడుతో చేయి కలపడంతో ప్రజలను మోసం చేసిన చంద్రబాబుతో పాటు ఆ నేరంలో భాగం పవన్ కల్యాణ్‌కు ఉంటుందన్నారు. ఈసారి మళ్లీ మోసగించడానికి కూటమిగా ఏర్పడి చంద్రబాబుతో చేయి కలిపిన పవన్ కల్యాణ్‌కు ఖచ్చితంగా ఓటు వేయకూడదన్నారు. ఒకసారి మోసం చేశారని తెలిసి కూడా దత్తపుత్రుని ఎమ్మెల్యేగా చేస్తే ఎవరికి మేలు జరుగుతుందే అనేది ఆలోచించుకోవాలన్నారు. పిఠాపురంలో ఉండగా జలుబు చేస్తే వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లే దత్తపుత్రుడు పిఠాపురం ప్రజలకు అవసరమా అన్నారు. గాజువాక, భీమవరంలు అయిపోయాయని ఇప్పుడు పిఠాపురంలో పోటీ చేసి ఎమ్మెల్యే అవ్వాలని ప్రయత్నిసు_న్నారని అటువంటి వ్యక్తులకు ఓటు వేస్తే న్యాయం జరుగుతుందా అని జగన్ ప్రజలను అడిగారు. పిఠాపురం నియోజకవర్గానికి అండగా నిలబడతానని, మరింత అభివృద్ధి సంక్షేమాన్ని అందిస్తానని తల్లి గీతమ్మను గెలిపించి ఆశీర్వదించాలన్నారు. గీతమ్మను గెలిపిస్తే అందరి మంచి కోసం, రాష్ట్ర సంక్షేమం కోసం ఉపముఖ్యమంత్రి పదవినిచ్చి పిఠాపురం నియోజకవర్గానికి మరింత మంచి చేస్తానని జగన్ హామీ ఇచ్చారు. చంద్రబాబు నాయుడు ప్రలోభాలకు లోనై మోసపోకూడదని ఇంటింటికి వాలంటీర్లు రావాలన్న, అవ్వ తాతలకు పెన్షన్లు అందాలన్నా, పేదవాడు సంక్షేమం పొందాలన్నా 175కి 175 ఎమ్మెల్యేలను 25 ఎంపిలకు 25 గెలిపించాలని బహిరంగ సభలో జగన్ ప్రజలను కోరారు. సభలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



శనివారం హమీర్‌పూర్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

## పోలింగ్‌కు గట్టి భద్రత

>> **ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ**

ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో 25 పార్లమెంటరీ నియోజకర్గాలకు 4,44,216 మరియు 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు 4,44,218 పోస్టల్ బ్యాలెట్ పోలైనట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రంలో అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో ఈ నెల 5న ప్రారంభమై 9న ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో పెద్ద ఎత్తున ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ముగింపు రోజైన 9వ తేదీన పార్లమెంటు నియోజకవర్గాలకు 11,374 ఓట్లు, అసెంబ్లీ నియోజక వర్గాలకు 11,370 ఓట్లు పోలయ్యాయని తెలిపారు. పార్లమెంటరీ నియోజక వర్గాల వారీగా అత్యధిక మొత్తంలో 22,650 పోస్టల్ బ్యాలెట్ నెల్లూరు నియోజక వర్గంలో పోల్ అవ్వగా, అత్యల్పంగా 14,526 ఓట్లు అమలాపురం (ఎస్సీ) నియోజక వర్గంలో పోల్ అయ్యాయన్నారు.

## పోలవరానికి నిధులు

>> హోదా ఇస్తామని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు, కడప ఉక్కు పరిశ్రమ కూడా నిర్మిస్తామని హామి ఇచ్చారు. దీంతో పాటు విభజన సమయంలో ఇచ్చిన హామీలన్నీ పూర్తీ చేస్తామని పునరుద్ఘాటించారు. దేశంలో ఉండే పేదవారికి గుర్తించి పేద మహిళ అకౌంట్‌లో లక్ష రూపాయలు జమచేస్తామని హామి ఇచ్చారు. అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తల వేతనాలు రెట్టింపు చేసి ఉపాధి హామి ద్వారా కూలీలకు రూ 4 వందలు ఇస్తామన్నారు. కడప ఎంపిగా షర్మిలను గెలిపించాల్సిన ఆవశ్యకత ఉందని ఈమె ఎంపిగా పార్లమెంట్‌లో అడుగుపెడితే ఇక్కడి సమస్యలను రాజశేఖరరెడ్డి ఎత్తి చూపినట్లుగానే షర్మిల కూడా ఎకరువు పెడతారని తెలిపారు. ఈ సభలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, కర్ణాటక డిప్యూటి సిఎం డికె శివకుమార్, ఎఐసిసి నాయకులు వేణుగోపాల్, కెవిపి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారానికి తెర

>> మారుతున్నారని, ప్రజల ఆదరణ కరువై మానసికంగా పట్టు కోల్పోతున్నారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. ఒక పక్క తమకు అపార ప్రజాబలం ఉందని చెప్పుకుంటూనే సిఎం జగన్ సభలకు వస్తున్న జనాదరణ చూసి తట్టుకోలేక పోయారన్నారు. ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసి భంగపడ్డారన్నారు. పేద ప్రజల అహారహం శ్రమించిన సిఎం జగన్‌కు తిరిగి అధికారం రావడం ఖాయమన్నారు.

## కాంగ్రెస్‌కు ఎటిఎంలా తెలంగాణ

>> ఆరోపించారు. మజ్లిస్ ఓటు బ్యాంకుకు రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ఆరోపించారు. బిజెపి మాత్రం ఓటు బ్యాంకు కోసం ఎన్నడూ భయపడలేదని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయలేదని విమర్శించారు. మరో వైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటే అని దుయ్యబట్టారు. కాంగ్రెస్, మజ్లిస్ ను రాష్ట్రం న ుంచి తరిమే శక్తి బిఆర్ఎస్‌కు లేదని, కేవలం బిజెపికే ఉందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి అడ్డాగా మారిందని మండిపడ్డారు. సర్జికల్ స్ట్రైక్స్ గురించి రేవంత్ రెడ్డి తమాషాగా మాట్లాడుతున్నారని, సర్జికల్ స్ట్రైక్స్ చేసే ధైర్యం కాంగ్రెస్‌కు లేదన్నారు. సర్జికల్ స్ట్రైక్ ద్వారా పాకిస్తాన్ లోని ఉగ్రవాదుల ను ఏరిపారేశామని స్పష్టంచేశారు. పాక్ ఆక్రమిత ప్రాంతం భారత్ ఆధీనంలోనే ఉంటుందని, బీజేపీ ఉన్నంత వరకు పీఓకే న ు పాకిస్తాన్ వశం కాకుండా చూస్తుందని తెలిపారు. కాశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగానే ఉంటుందన్నారు. తెలంగాణ ప్రజలకు కశ్మీర్‌తో పని ఏమిటని రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, తెలంగాణ ప్రజలు కశ్మీర్ కోసం ప్రాణ త్యాగానికి సిద్ధ పడుతారని చెప్పారు. దేశంలో ఉగ్రవాద నిర్మూలనకు ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ మాత్రం ఉగ్రవాదులన ు కాపాడుతూ వచ్చిందని ఆరోపించారు. ప్రధాని మోడీపై ఒక్క అవినీతి మరక లేదని, మోడీ కావాలో.. రాహుల్ గాంధీ కావాలో ప్రజలు తేల్చుకోవాలి అని పిలుపునిచ్చారు. మాల సామజిక వర్గానికి అన్యాయం కాకుండా మాదిగ రిజర్వేషన్ అమలు చేస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రిగా కొండా వెంకటరంగా రెడ్డి వారసుడు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమిలో ప్రధాని అభ్యర్థి లేదని, ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఒక్కో నాయకుడు ఒక్కో సంవత్సరం ప్రధానిగా పని చేస్తారని ఏద్దేవా చేశారు.

## యమునోత్రికి పోటెత్తిన భక్తులు

**డెహ్రాడూన్, మే 11:** చార్‌ధామ్ యాత్రకు భక్తులు పోటెత్తారు. శనివారం ఉదయంనుంచే కొండ ప్రాంతంమొత్తం భక్తులతోక్రిక్కిరిసి పోయింది. కిలో మీటర్లమేర క్యూలు కనిపించాయి. గంటలకొద్దీ జనాలు కొండప్రాంతంలో వేచిఉన్నారు. చార్‌ధామ్ యాత్రలోభాగంగా పరమశివుడి పవిత్ర ఆలయాలయిన యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాల తలుపులు శుక్రవారమే తెరుచుకున్నాయి. శీతాకాలంలో మూసివేసిన ఈ ఆలయాలను అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని తెరిచారు. దీనితోభక్తులు ఈజ్యోతిర్లింగాలను దర్శించుకునేందుకు ఉత్తరాఖండ్ రాష్ట్రానికి పోటెత్తుతున్నారు. శుక్రవారం ఉదయమే యమునోత్రి, కేదార్‌నాథ్ దేవాలయాలు తెరుచుకున్నాయి. మధ్యాహ్నం 12.25 గంటలకు యమునోత్రి దేవాలయ తలుపులు తెరుచుకోవడంతో వేలాదిగాభక్తులు ఆలయానికిచేరుకున్నారు. హిందూ మతంలో చార్‌ధామ్ యాత్రకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఏటా వేసవిలోమొదలయి శీతాకాలం ప్రారంభం అయ్యేవరకూ నిర్వహించే ఈయాత్రలోప్రతి సంవత్సరం లక్షలమంది భక్తులు పాల్గొని ఆలయాలను సందర్శిస్తారు. అయితే యాత్రీకులకు నిర్వహణ అధికారులు ఏర్పాట్లు సక్రమంగా లేవని, ఇరుకైన లైన్లలోగంటల తరబడి నిలుచుంటున్నామని భక్తులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఒక ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించామని, అయితే సజీవంగా తిరిగి వెళ్తామోలేదో తెలియడంలేదని భక్తులువాపోతున్నారు. భద్రత ఏర్పాట్లు కూడా సక్రమంగా లేవని భక్తులు ఆరోపించారు.

### యువరాణి కేట్ ఆరోగ్యంపై

## ప్రిన్స్ విలియమ్ కీలక ప్రకటన

**లండన్, మే 11:** బ్రిటన్ యువరాణి కేట్ మిడిల్టన్ కొన్ని నెలల పాటు బయట ప్రపంచానికి కనిపించక పోవడంతో అనేక వదంతులు వినిపించాయి. చివరకు మార్చిలో తాను కేన్సర్ బారినపడ్డానని, ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నానని స్వయంగా కేట్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో యువరాజు విలియమ్ తొలిసారిగా తన భార్య ఆరోగ్యంపై స్పందించారు. కేట్ ప్రస్తుతం పూర్తి ఆరోగ్యంతో ఉందని, ఆమె చాలా బాగున్నారని విలియమ్స్ వ్యాఖ్యానించారు. ఇక ఈ యేడాది జనవరిలో కేట్‌కు సర్జరీ జరిగిన తర్వాత కోమాలోకి వెళ్లారనే పుకార్లు వినిపించాయి. సర్జరీ సమయంలో ఆమె బాగానే ఉన్నారని, తర్వాత నుంచి తమకు ఆమె ఆరోగ్యం గురించి ఎలాంటి సమాచారం రాలేదని విలియమ్ దంపతుల కార్యాలయం తెలిపింది. పూర్తిగా కోలుకున్నట్లు వైద్యులు చెప్పేవరకు కేట్ తన విధులకు తిరిగి రాదని చెప్పారు. అయితే, ఆసుపత్రికి వెళ్లినప్పుడు కేట్ పరిస్థితి ఎలా ఉంది? అని మీడియా ప్రశ్నించగా ఆమె బాగానే ఉంది. ధన్యవాదాలు అని విలియమ్స్ బదులిచ్చారు. ఐస్ ఆఫ్ స్కిల్లీలో రెండు రోజుల పర్యటన కోసం ఒంటరిగా వచ్చిన యువరాజు అక్కడి నిరాశ్రయుల సమస్య పరిష్కారం కోసం కొత్త ప్రాజెక్టను చేపట్టారు.

మరోవైపు, కేన్సర్ నుంచి కోలుకున్న ఆయన తండ్రి కింగ్ ఛార్లెస్ 3 కూడా విధులకు హాజరవుతున్నారు. సైనిక శిక్షణ కాలేజీని సందర్శిం చిన ఛార్లెస్ అక్కడ అధికారులతో కాసేపు గడిపారు. గత డిసెంబర్ నుంచి కేట్ కనిపించకపోవడంతో పొత్తి కడుపులో శస్త్రచికిత్స తర్వాత కోమాలోకి వెళ్లినట్లు సోషల్ మీడియాలో వదంతులు వ్యాపించాయి.

## వధువును హత్యచేసి తల్లితండ్రులపై వరుడి దాడి

**కొడగు(కర్ణాటక), మే 11:** కర్ణాటకలోని కొడగు జిల్లాలో 16 ఏళ్ల మైనర్‌బాలికను నిశ్చితార్థం అయినా పెళ్ళిచేయలేదని వరుడు హత్యచేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. నిందితుడు వరుడు 32 ఏళ్లప్రకాష్ మైనర్‌బాలిక తలను నరికివేసి తనతో తీసుకువెళ్లిపోయాడు. తనతో నిశ్చితార్థంచేసిన పెళ్లిని వాయిదావేయడంతో కుట్రలుచేసారన్న అక్కసుతోనే హంతకుడు ఈ ఉదంతానికిఒడిగట్టినట్లు తేలింది. బాలిక ఈ ఏడాదే ఎస్ఎస్ఎల్‌సీ పరీక్షలు రాసిందని, ఆమె పెళ్లి 32 ఏళ్లప్రకాష్‌తో నిశ్చితార్థంచేసారని తేలింది. అయితే కొందరు హక్కులసంఘం ప్రతినిధులు ఈ బాల్యవివాహం జరుగుతోందని, వధువుకు 16 ఏళ్లు నిండలేదని బాలికా సంక్షేమశాఖ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదుచేయడంతో అధికారులు బాలిక మీనా ఇంటికివచ్చి ఇరుపక్షాలకుకౌన్సిలింగ్‌చేసారు. పెళ్లి అంటూచేస్తే పోక్సోచట్టం కింద కేసు నమోదవుతుందని, బాలికా వివాహనిరోధక చట్టంకింద కేసులు నమోదవుతాయని హెచ్చరించడంతో ఇరుకుటుంబాలు మీనాకు 18 ఏళ్లు వచ్చేంతవరకూ వివాహం వాయిదావేసారు. అయితే అప్పుడు కూడా ప్రకాష్‌కే ఇచ్చిచేయాలనినిర్ణయించారు. అయితే తర్వాతరోజు ఉదయం 5.30 గంటలకు ప్రకాష్ మీనా ఇంట్లోకి ప్రవేశించి ఆమె తల్లితండ్రులపై దాడిచేసి గాయపరిచాడు. పదునైన కత్తిని తీసుకుని బాలిక మీనాను బయటికి లాగి వందమీటర్లవరకూ ఈడ్చుకెళ్లాడు. ఆ తర్వాత ఆమె తలను నరికివేసి తనవెంటతీసుకెళ్లి పోయాడని కొడగు ఎస్పీ రామరాజన్ తెలిపారు. హతురాలి తల్లితండ్రులను ఆసుపత్రిలోచేర్చామని, తల్లికితీవ్రగాయాలు అయ్యాయని, తండ్రికి కనిపించే గాయాలేమీ లేవని అన్నారు. నిందితుడిని పట్టివేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హత్యాయత్నం, హత్యనేరాలకింద కేసు నమోదుచేసామని ఎస్పీ తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 12-05-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
పంచమి రా.2.04, ఆరుద్ర ఉ.10.26
వర్జ్యం రా.10.54-12.34
దు.సా.4.51-5.43
శుభసమయం ఉ.4.09-4.53,
మ.2.13-3.04
రాహుకాలం - సా.4.30-6.00

## వారాఫలం

**మేషం :** ప్రయాణాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**వృషభం :** కీలక నిర్ణయాలలో నిదానం అవసరం. నూతన విద్యలపై ఆసక్తి కలిగి వుంటారు.

**మిథునం:** సోదరుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కర్కాటకం :** నూతన ప్రయత్నాలు కలిసి వస్తాయి. స్థిరాస్థి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**సింహం :** అనుకోని అతిథుల నుండి అహ్వానాలు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు వుంటాయి.

**కన్య :** కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడుపుతారు. అనుకోని ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**తుల :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ధనలాభం పొందుతారు.

**వృశ్చికం:** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి వ్యాపారాలు లభిస్తాయి

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**మకరం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. నూతన వస్తులాభం పొందుతారు.

**కుంభం :** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మీనం :** శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పూర్వపు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## జెలెన్‌స్కీ హత్యకు కుట్ర

### బాడీగార్డ్ చీఫ్‌పై వేటు వేసిన అధ్యక్షుడు!

**కీవ్, మే 11:** జెలెన్ స్కీ హత్యకు పన్నిన కుట్రను భగ్నం చేసినట్లు ఉక్రెయిన్ వెల్లడించింది. ఈక్రమంలో అత్యంత ప్రముఖులకు భద్రత కల్పించే స్టేట్ గార్డ్ విభాగాధిపతిని పదవి నుంచి తప్పించింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోది మిర్ జెలెన్ స్కీ సహా మరికొందరు సైనిక అధికారులు రాజకీయ నేతలను హతమార్చేందుకు రష్యా పన్నిన కుట్రను తాము భగ్నం చేశామని ఉక్రెయిన్ అధికారులు కొద్దిరోజుల క్రితం ప్రకటించారు. ఈ ఘటనతో తన వ్యక్తిగత రక్షణను పర్యవేక్షించే విభాగాధిపతి (బాడీగార్డ్ చీఫ్)పై వేటు వేశారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో స్టేట్ ప్రొటెక్షన్ డిపార్ట్‌మెంట్ అధిపతి సెర్గియ్ లియోనిడోవిచ్ రుడ్‌ను తొలగించినట్లు వెల్లడించారు. అయితే ఆయన్ను తప్పించడానికి గల కారణాలను మాత్రం బయటపెట్టలేదు.

# ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు

>> చేసేందుకు వీలుగా అరెస్టు వారెంట్ జారీ చేయాలని మరో మెమో దాఖలు చేశారు. దీంతో ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్‌లు హైదరాబాద్ లోని తమ న్యాయవాదుల ద్వారా అరెస్టు వారెంట్‌ను ఆపాలని నాంపల్లి కోర్టులో ఆగమేఘాల మీద పిటిషన్లు దాఖలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌లో తాము అమాయకులమని చెప్పడంతో పాటు ఈ కేసులో విచారణాధికారులకు సహకరిస్తామని తమ అరెస్టుపై వారెంట్లను ఆపాలని వారు కోర్టును అభ్యర్థించారు. అయితే ఇప్పటి వరకు వీరిని భారత్‌కు రప్పించేందుకు చేసిన ప్రయత్నాలను పోలీసులు కోర్టుకు వివరించడంతో ఇద్దరి అరెస్టుకు వారెంట్ పొందడంలో సఫలమయ్యారు. దీంతో అమెరికాలో వున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులకు షాక్ తగిలిందని చెప్పాలి. వీరి అరె స్టుకు కోర్టు వారెంట్ జారీ చేయడంతో తదుపరి ప్రక్రియలో భాగంగా రాష్ట్ర పోలీసులు సిఐడికి ఈ కేసుకు సంబంధించి సమాచారం అందించి అక్కడి నుంచి సిబిఐకి వివరాలు తెలియచేసేందుకు కసరత్తులు చేబట్టారు. అనంతరం దీనిపై సిబిఐ అధికారులు ఫ్రాన్స్‌లో వున్న ఇంటర్‌పోల్ కార్యాలయానికి తెలంగాణలో వెలుగుచూసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల పాత్ర గురించి, ఫోన్ ట్యాపింగ్ గురించి వివరాలు వెల్లడించి రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యేలా చూస్తారు. ఇద ంతా జరిగేందుకు కొన్ని రోజుల గడువు పట్టే అవకాశం వున్నా ఒకసారి కోర్టు నుంచి అరెస్టు వారెంట్ జారీ అయ్యాక ఆగే సమస్యే వుండదని చెప్పాలి. ఇదే సమయం లో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యాక ఇంటర్‌పోల్ వేగంగా స్పందించి అమెరికాలో వున్న భారత రాయబార కార్యాలయానికి దీని పై సమాచారం అందజేస్తుంది. దీని తరువాత అమెరికా అధికా రులు తమ దేశంలో వుంటున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను భారత్‌కు వీలైనంత త్వరగా పంపించి వేస్తారు. దీనిని పోలీసు పరిభాషలో డిపోర్టైజేషన్ అంటారు. ఒక రకంగా చెప్పాలంటే రెడ్ కార్నర్ నోటీసు జారీ అయితే ఇంటర్‌పోల్ పరిధిలోని 196 దేశాల విమానాశ్రయాలలో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు ఎక్కడ దిగినా వెంటనే అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకుని నేరుగా భారత్‌కు తరలిస్తారు.

ఇదే లుకవుట్ నోటీసు విషయంలో భారత్‌లోని విమానాశ్రయాలలో మాత్రమే అరెస్టు చేస్తారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు విచారణాధికారుల ఎదుట లొంగిపోయేందుకు సిద్ధమయ్యారని తెలిసింది. అవమానకరరీతిలో రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయిన తరువాత, విమానాశ్రయాలలో పోలీసుల చేత అరెస్టవడం కంటే తామే ముందుగా పోలీసుల ఎదుట లొంగిపోవడం ఉత్తమంగా వారు భావిస్తున్నట్లు సమాచారం. తమ లొంగుబాటుపై ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు పోలీసులకు సమాచారం అందించారని తెలిసింది. అయితే వీరిద్దరు ఎన్ని రోజుల్లో లొంగిపోతున్నారనేది తెలియరావడం లేదు. దీనిపై పోలీసు అధికారులు కూడా మౌనం వహిస్తుండడం గమనార్హం.

# 2731 ఆర్టీసీ బస్సులు

>> ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు రోజువారీ నడిచే 1683 సర్వీసులతో పాటు 1048 ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 2731 బస్సులను వివిధ ప్రాంతాలకు ఏపిఎస్ఆర్‌టిసి ఏర్పాటు చేసిందన్నారు. హైదరాబాద్‌లోని బిహెచ్ఇఎల్, జీడిమెట్ల, ఈసిఐఎల్, మహాత్మాగాంధీ బస్ స్టేషన్, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, ఎంబిఎక్స్ ఆర్ పాయింట్ నుండి ప్రత్యేక బస్సులు నడుపబడుతున్నాయన్నారు. 11వ తేదీన బిహెచ్ఈఎల్ నుండి 158 స్పెషల్స్, జీడిమెట్ల నుండి 9 స్పెషల్స్, ఈసిఐఎల్ నుండి 13, ఎంబిఎక్స్ ఆర్ నుండి 61, మహాత్మాగాంధీ బస్ స్టేషన్ నుండి 59, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నుండి 2 స్పెషల్ బస్సులతో కలిపి మొత్తం 302 బస్సులు ఏర్పాటు చేశారన్నారు. అలాగే 12వ తేదీన బిహెచ్ఈఎల్ నుండి 112 స్పెషల్స్, జీడిమెట్ల నుండి 8 స్పెషల్స్, ఈసిఐఎల్ నుండి 11, ఎంబిఎక్స్ ఆర్ నుండి 40, మహాత్మాగాంధీ బస్ స్టేషన్ నుండి 27, రాజీవ్ గాధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నుండి 2 స్పెషల్ బస్సులతో కలిపి మొత్తం 205 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయశామన్నారు.

ఇప్పటికే హైదరాబాదు, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుండి వచ్చే వారు ముందస్తు రిజర్వేషన్ చేయించుకోవడం వలన అన్ని బస్సులలో సీట్లు పూర్తిగా నిండి పోయినారన్నారు. బెంగుళూరు నుండి రాష్ట్రంలోని వివిధ నగరాలకు 11వ తేదీన మొత్తం 323 బస్సులు, 12వ తేదీన రెగ్యులర్‌గా నడిచే బస్సులతో పాటు అదనంగా 269 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. బెంగుళూరు నుండి కడపకు 11వ తేదీన మొత్తం 56 బస్సులు, 12వ తేదీన 43, తిరుపతికి 11వ తేదిన 40, 12 వ తేదీన 36, కర్నూలుకు 11వ తేదీన 31, 12వ తేదీన 25, అనంతపురంకు 11వ తేదీన 55, 12వ తేదీన 47 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా విశాఖపట్నం, బాపట్ల, ఏలూరు, గుంటూరు, కాకినాడ, విజయవాడ తదితర ప్రాంతాలకు కూడా అదనపు బస్సులను ఏర్పాటుచేశామన్నారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

అనంతపురం : fb.com/vaartha

Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

12-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 102 పేజీలు: 8+8 వెల: 8.00

**అఫ్ఘాన్‌లో ముంచెత్తిన వరదలు, 300 మంది మృతి** 5లో

**బిజెపి నేతలపై లైంగిక వేధింపుల కేసు**



శనివారం పిఠాపురంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్, సభకు హాజరైన అశేష జనసందోహం

## ఇక కొన్ని గంటల్లోనే
# మీ తీర్పుకు 'సిద్ధం'

### చంద్రబాబు మాటలు నమ్మి మోసపోకండి
### పిఠాపురంను మరింత అభివృద్ధి చేస్తా
### బహిరంగసభలో సిఎం జగన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 11, ప్రభాతవార్త :** ఎన్నికల వేళ పిఠాపురంలో రాజకీయం రసవత్తరంగా మారింది, ఒకవైపు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇక నుండి పోటీ చేయడం దానికి తగ్గట్టుగా అధికార పార్టీ వైఎస్సార్సీ రాజకీయ చతురతను చూపుతున్నాయి. 2024 ఎన్నికల ప్రచారాలు ముగుస్తుండంతో చివరి రోజైన శనివారం పిఠాపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బహిరంగ సభను పార్టీ నిర్వహించింది. స్థానిక ఉప్పాడ బస్టాండ్ సెంటర్ల ఏర్పాటు చేసిన సభ కాకినాడ పార్లమెంటు అభ్యర్థి చలమలశెట్టి సునీల్, పిఠాపురం నియోజకవర్గ అభ్యర్థిని వంగా గీత ఆధ్వర్యంలో >>2

## రాష్ట్రానికి ప్రత్యేక హోదా
# పోలవరానికి నిధులు

### అధికారంలోకి వస్తే ఇస్తామన్న రాహుల్
### అవినీతివల్లే బిజెపికి భయపడుతున్న జగన్
### కడప న్యాయసభలో కాంగ్రెస్ అగ్రనేత



శనివారం కడపలో జరిగిన కాంగ్రెస్ న్యాయ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న రాహుల్‌గాంధీ , షర్మిల

**కడప, మే 11, ప్రభాతవార్త బ్యూరో:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెబుతున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సిబిఐ దాఖలు చేసిన చార్జీసిట్‌లో మాజీ సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు చేర్చలేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారం చివరిరోజు కడపలో జరిగిన న్యాయ సభలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ తాము చేసిన జోడో యాత్రకి రాజశేఖర రెడ్డి పాదయాత్ర స్ఫూర్తి అని కొనియాడారు. తన తండ్రి రాజీవ్‌గాంధీకి, రాజశేఖరరెడ్డికి మధ్య రాజకీయ సంబంధం కాకుండా సోదర భావం ఉండేదన్నారు. వైఎస్ఆర్ రాష్ట్రానికే కాదు దేశానికి కూడా మార్గదర్శి అన్నారు. తన తండ్రి నిష్క్రమణ తర్వాత రాజశేఖరరెడ్డి అన్ని విషయాల్లో చేదోడు వాదోడుగా ఉండేవారన్నారు. అంతేకాక వైఎస్ఆర్ ఎప్పుడు కాంగ్రెస్ సిద్ధాంతానికి కట్టుబడి ఉండేవారని, బిజెపిని పూర్తిగా వ్యతిరేఖించేవారని అయితే జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం బీజేపీ నేతల వద్ద మోకరిల్లాడాని విమర్శించారు. దీనికి కారణం అయన మీద ఉన్న అవినీతి ఆరోపణలే అన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగాఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. ప్రత్యేక హోదా ఇచ్చారా,పోలవరం పూర్తి చేశారా, కడప స్టీల్‌ప్లాంట్ నిరి ్మంచారా అని ప్రశ్నించారు. జగన్, చంద్రబాబు, పవన్‌లు బీజేపీ బి టీమ్‌గా మారి రాష్ట్ర ప్రయోజనాలను ప్రధాన మంత్రికి తాకట్టు పెట్టారని తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు. మోడీకి వ్యతిరేకంగా మాట్లాడితే సిబిఐ, ఇడిలు ప్రయోగిస్తారని బయపడుతున్నారని ఎద్దేవ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు లభించే అన్ని వసతులు రాజ్యంగం ద్వారానే సంక్రమి స్తాయని అలాంటి రాజ్యంగాన్ని నాశనం చేయాలని మోడీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అదే జరిగితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ కోట్లాది మంది పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలని ప్రయత్నిస్తుంటే నరేంద్రమోదీ మాత్రం సంపన్నులకు దోచిపెడుతు న్నారని విమరి ్శంచారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంతథ్యంఅని తాము అధికారం లోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక >>2



### కాంగ్రెస్‌కు ఎటిఎంలా
# తెలంగాణ
### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విమర్శ

**వికారాబాద్, మే 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఢిల్లీ కాంగ్రెస్ పార్టీకి ఎటిఎం లా మారిందని, రాష్ట్రంలో ఆర్ఆర్ టాక్స్ నడుస్తుందని, ఆర్ఆర్ అంటే రాహుల్, రేవంత్ రెడ్డి టాక్స్ అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో బిజెపి జనసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా హాజరై ప్రసంగించారు. అయోధ్య రామమందిరం విషయంలో 70 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ నాన ్చతూ ఏమీ చేయలేక పోయిందని అమిత్ షా విమర్శించారు.

ప్రధాని మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో రామ్‌మందిరం నిర్మించారని హర్షం వ్యక్తంచేశారు. కనీసం ప్రాణ ప్రతిష్ట సమయంలోన ా కాంగ్రెస్ నేతలు పాల్గొన లేదని గుర్తు చేశారు. ఓటు బ్యాంకుకు భయపడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరు కాలేదని >>2

# పోలింగ్‌కు గట్టి భద్రత

### • సిఇఒ ముఖేష్ కుమార్ మీనా • ఆ ఆరు నియోజకవర్గాల్లో ఉదయం 7 గం. నుంచి సాయంత్రం 4 వరకే పోలింగ్

**విజయవాడ మే 11 ప్రభాతవార్త ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌ను ఈ నెల 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5గంల వరకు నిర్వహిస్తామని ఎసి ఎన్నికల సంఘం ముఖ్య అధికారి ముఖేష్‌కుమార్ మీనా వెల్లడించారు. మావోయిస్టు ప్రాబల్యం ఉన్న అరకు,పడ్రో.కురుపాం,.సరూరు నియోజకవర్గాల్లో సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. అయితే పోలింగ్ సమయం ముగిసే సమయానికి క్యూలైనులో ఉన్నవారికి మాత్రం ఓటు వేసేంతవరకు అవకాశం కల్పిస్తామన్నారు. ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఆ రోజు ఎన్నికల యంత్రాంగం చేయాల్సి న ఏర్పాట్లను ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వివరిస్తూ పోలింగ్ జరిగే ప్రతి చోట మెడికల్ అటెండెంట్‌తో పాటు తగిన సంఖ్యలో మెడికల్/ ఫస్ట్ ఎయిడ్ కిట్‌లను అందుబాటులో ఉంచాలన్నారు.

పోలింగ్ పార్టీలు, ఓటర్లు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకై ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయాలన్నారు. వడదెబ్బ విషయంలో చేయవలసినవి మరియే చేయకూడని వాటిపై హ్యాండ్ బిల్ ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సరఫరా చేయాలన్నారు. బీఎల్ఓతో ఓటింగ్ అసిస్టెంట్ బూత్‌లు, అల్ఫాబెటికల్ క్రమంలో ఓటర్ల జాబితా, పీడబ్ల్యూడీ, వృద్ధాప్య ఓటర్లకు సహాయం అందించాలన్నారు. మీడియా కంట్రోల్ రూమ్, కమ్యూనిటీ కంట్రోల్ రూమ్ మరియు వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్‌లతో కూడిన జిల్లా కంట్రోల్ రూమ్ తప్పకుండా పని చేస్తుండాలన్నరు. ఇవిఎమ్ మెషీన్ల ట్రబులూటింగ్ కోసం సమర్థవంతమైన పోలింగ్ రోజున ఇవిఎమ్ మోషీన్లపై ఫిర్యాదులు అందిన 15-20 నిమిషాలలోపే మెషీన్ల మరమ్మత్తుకు/రిప్లేస్ మెంట్కు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ ఏజెంట్ అదే పోలింగ్ స్టేషన్ నుండి లేదా పొరుగున ఉన్న పోలింగ్ స్టేషన్‌కు చెందిన వ్యక్తి అయి ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేకుంటే అదే అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఓటరు అయ్యేలా చూడాలన్నారు.

ప్రతి అభ్యర్థి లేదా ఎన్నికల ఏజెంట్ ప్రతి పిఎస్ వద్ద ఒక పోలింగ్ ఏజెంట్‌ను మరియే ఇద్దరు రిలీవ్ ఏజెంట్‌లను నియమించేకోవచ్చని, అయితే పిఎస్ లోపల ఒక సమయంలో, ఒక ఏజెంట్ మాత్రమే ఉండాలన్నారు. పోల్ ఫిర్యాదు నిర్వహణ మరియు సమాచార నిర్వహణ కోసం సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. వెబ్‌కాస్టింగ్ కెమెరాలు ఓటు వేసే కంపార్టుమెంట్లు మినహా గరిష్ఠంగా కనిపించే విధంగా ఉంచాలన్నారు. వెబ్‌కాస్టింగ్ ప్రసారం డిస్ట్రిక్ట్ కంట్రోల్ రూమ్ మరియు సిఇఒ కంట్రోల్ రూముకే పరిమితం చేయయాలని, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ లేదా యూట్యూబ్‌లో లేదా వేరే వ్యక్తికి ప్రసారం



చేయకూడదు అన్నారు. పోలింగ్ రోజున పిఎస్ చుట్టూ 200మీటర్ల పరిధిలో ఎన్నికల ప్రచారం చేయరాదన్నారు. పోలింగ్ స్టేషన్‌కు 200 మీటర్లకు పైబడిన దూరంలో అభ్యర్థి ఎన్నికల బూత్‌ను ఒక టేబుల్, కుర్చీలతో ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. అబ్జర్వర్ మరియు అధీకృత ఎన్నికల /పోలీస్ అధికారులు మినహా ఏ వ్యక్తి కూడా పోలింగ్ స్టేషన్ పరిసరాల్లో (పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్ల పరిధిలో) మొబైల్/వైర్‌లెస్ సెట్‌లను తీసుకెళ్లడానికి లేదా ఉపయోగించడానికి అనుమతించకూడదన్నారు. >>2



# విపక్షాల విష ప్రచారానికి తెర

### వైఎస్సార్సీకే తిరిగి పట్టం: సజ్జల రామకృష్ణా రెడ్డి

**విజయవాడ,మే11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మరో సారి ప్రజలు తమ పార్టీకి అధికారాన్ని అప్పగించనున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. ఇక విపక్షాల విష్రచారానికి తెరపడినట్టేనని అన్నారు. సిఎం జగన్ గత ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను99 శాతం అమలు చేసారన్నారు. ఇప్పుడు అమలు చేయగలిగిన వాగ్దానాలతో ప్రజల ముందుకు వచ్చారన్నారు. మీడియాతో మాట్లాడుతూ సిఎం జగన్ రాజకీయాల కోసం వాగ్దానాలు, జిమ్మిక్కులు చేయడం రాదన్నారు. ప్రజలకు అబద్ధపు వాగ్దానాలు చేయరన్నారు. చేయగలిగిన వాగ్దానాలను మాత్రమే చేస్తానంటారన్నారు. గత ఎన్నికల ప్రణాళికలో 99శాతం వాగ్దానాలను అమలు చేసారన్నారు. అందుకే అన్ని వర్గాలు ఆయనను తమ అక్కున చేర్చుకున్నాయన్నారు.

కాపు నేస్తం ద్వారా ఆ సామాజిక వర్గీయులకు, ఇబిసి నేస్తం అగ్రవర్ణ పేదలకు సీఎం జగన్ అండగా నిలిచారన్నారు. ఈ వర్గాలన్ని ఆయనన్ను తమ సొంత ఇంటి మనిషిగా భావించి ఆదరిస్తున్నారన్నారు. సీఎం జగన్‌ను చంద్రబాబు రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక జనసేన,బిజెపిని కలుపుకుని కూటమిగా వస్తున్నారన్నారు. ఆయన సిక్స్ పాయింట్స్ నో,ఇంకా ఎన్నో వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. జగన్ చేయగలిగిందే చేస్తానని ప్రజలకు ధైర్యంగా చెప్పేసారన్నారు. ఆయన ఇప్పటికే చేసిన వాగ్దానాలను అమలు చేసి, మళ్ళీ ప్రజల తీర్పు కోరుతున్నారన్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు,బిజెపి భాగస్వామ్య ప్రభుత్వ,వారి మద్దతుదారు జనసేన పార్టీలు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదన్నారు. అందుకే జగన్ తమకు ఇచ్చిన మాటమీద ఉంటారనే నమ్మకంతో ఓటు వేసారన్నారు. దేవుని దయవలన,ప్రజల ఆదరణతో వారికిచ్చిన వాగ్దానాలు జగన్ అమలు చేసారన్నారు.

మళ్లీ గతంలో ఇచ్చిన వాగ్దానాలను అనుసరించి అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.లబ్ది రెట్టింపు చేస్తూ కొత్తగా 9హామీలు ఇచ్చారన్నారు. ఆయనకు,తమ పార్టీకి కీలక క్యాంపెయినర్లు ప్రజలే అన్నారు. చంద్రబాబు అండ్‌కో ఒక మేనిఫెస్టోతో ముందుకు వచ్చిందన్నారు. ప్రజలు ఎవ్వరి పక్షాన నిలుస్తారనేది,వారి ఇష్టానికే జగన్ వదిలేసారన్నారు. తాను మంచి చేస్తేనే ఓటు వేయమని ప్రజలను సిఎం జగన్ అడుగుతున్నారన్నారు. టిడిపి అధినేత రాజకీయ ఉన్మాదిగా >>2



### ఎన్నికల నేపథ్యంలో
# 2731 ఆర్టీసీ బస్సులు
### ఓట్లు వేయడానికి వచ్చే ప్రజలను తిరిగి తీసుకు వెళ్లేందుకు ప్రత్యేక సర్వీసులు
### ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు

**సచివాలయం. మే 11. ప్రభాతవార్త:** మే 13వ తేదీన సార్వత్రికఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పొరుగు రాష్ట్రాల నుండి మన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ఓటు వేసేందుకు వచ్చే ప్రయాణికులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఏపిఎస్ ఆర్‌టిసి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు సంస్థ ఎండి సిహెచ్.ద్వారకా తిరుమలరావు తెలిపారు. మే 8 నుండి 12 తేది వరకు హైదరాబాద్ నుండి వివిధ ప్రాంతాలకు రెగ్యులర్‌గా నడిచే 339 సర్వీసులతో పాటు అదనపు సర్వీసులు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ ప్రత్యేక బస్సులు కూడా సాధారణ చార్జీలతోనే నడపబడతాయన్నారు. హైదరాబాదు నుండి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు రోజూ నడిచే 339 సర్వీసులతో పాటు 11వ తేదీన 302 మరియు 12న 205 ప్రత్యేక బస్సులు >>2

### లొంగుబాటలో
# ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు
### ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**హైదరాబాద్, మే 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా వుండి అమెరికాలో తలదాచుకున్న ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు, మీడియా అధినేత శ్రవణ్ రావు పోలీసులకు లొంగిపోయేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. దీనిపై వారిద్దరు ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మం డల పోలీసులకు సమాచారం అందించారని సమాచారం. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు ప్రధాన నిందితుడు (ఎ1)గా వుండగా శ్రవణ్ రావు ఎ6 నిందితుడుగా వుండడం తెలిసిందే. ఈ కేసులో వీరిద్దరిని ఆలస్యంగా గత ఏప్రిల్ 29వ తేదీన నిందితుల జాబితాలో చేర్చిన పోలీసులు మొదట లుకవుట్ నోటీసు జారీచేసి వారిని భారత్‌కు రప్పించేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసేందుకు వీలుగా నాంపల్లి కోర్టు నుంచి శుక్రవారం నాడు అరెస్టు వారెంట్ పొందడం తెలిసిందే. నిబంధనల మేరకు విదేశాల్లో వుండే నేరగాళ్లను భారత్‌కు రప్పించేందుకు పోలీసులు మొదట ఎల్ఓసి జారీ చేసి దీనిపై వారి కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేసి, వారిచేత నేరగాళ్లపై ఒత్తిడి తెస్తుంటారు. గతంలో భారత్‌లో నేరాలు చేసి విదేశాల్లో తలదాచుకున్న అనేక మంది నేరగాళ్ల విషయంలో పోలీసులు ఇదే అస్త్రాన్ని ప్రయోగించి విజయం సాధించడంతో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల విషయంలో ఇదే ఎత్తుగడను ఎంచుకున్నా రెండు నెలలు కావస్తున్నా పెద్దగా ప్రయోజనం కలగలేదు. ఈ విషయంలో వారి కుటుంబ సభ్యులతో పోలీసులు పలు దఫాలు మాట్లాడి, ఒత్తిడి తెచ్చినా అమెరికాలోని ఇల్లినాయిస్‌లో వున్న ప్రభాకర్‌రావు, మియామిలో వున్న శ్రవణ్ రావు స్పందించలేదు. దీంతో పోలీసులు తప్పనిసరిగా చివరి అస్త్రం కింద ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై రెడ్ కా ర్నర్ నోటీసు జారీ చేసేందుకు వీలుగా నాంపల్లి కోర్టులో మొదట ఒక మెమో దాఖలు చేశారు. ఇందులో ఫోన్ ట్యాపింగ్ కేసులో వీరిద్దరిని నిందితులుగా చేర్చిన విషయాన్ని, అమెరికాలో వున్న వీరిని విచారించాల్సి న అవసరాన్ని తెలిపారు. దీని తరువాత రెడ్ కార్నర్ నోటీసు జారీ >>2

సాధారణ ఎన్నికలు - 2024
లోక్‌సభ మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ఎన్నికల పర్వం దేశానికి గర్వం
ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు -2024

సాధారణ ఎన్నికలు
పోలింగ్ తేది: 13.05.2024



మీ పోలింగ్ స్టేషన్ లొకేషన్ మరియు బిఎల్‌ఓ వివరాలు తెలుసుకోండి
కాల్ 1950 టోల్ ఫ్రీ
voter Helpline App
or
electoralsearch.eci.gov.in
QR కోడ్‌ను స్కాన్ చేయండి
రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఆంధ్రప్రదేశ్
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఖరీఫ్ సీజను ముంచుకొస్తుండగా, మరో వైపు దేశంలో వాతావరణ సమాచారం నిరాశ గా వేసవి, రుతుపవనాల పరిస్థితులు క్లిష్టంగా ఉన్నాయి. ప్రధానంగా ఖరీఫ్ వ్యవసా య నైరుతి రుతుపవనాలపైనే ఆధారపడింది. సకాలంలో రుతుపవనాలు వచ్చి, సమృద్ధిగా వర్షాలు కురిస్తేనే ఖరీఫ్ సాగు ముందుకు సాగే అవకాశం ఉంటుంది.ఏప్రిల్ నుండిజూన్ మధ్య కాలంలో గుజరాత్, ఒడిశా, మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తర ఛత్తీస్ గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ వేడి గాలులకు గురయ్యే ప్రాంతాలుగా అంచనా వేసింది.అధిక సంఖ్యలో రోజుల తరబడి వేడితరంగాలు వీయ డంతో ముఖ్యంగా దీనిప్రభావం వ్యవసాయంపై పడే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనికి తగిన ట్లుగా ఈవేసవిలో రిజర్వాయర్లలో నీటిమట్టాల స్థాయి గణనీయంగా తగ్గడం ఆందోళన కలిగించే అంశం. గత ఏడాది ఇదే సమయంలో 43 శాతంగా ఉన్న రిజర్వాయర్లలోని నీటి మట్టాలు ప్రస్తుతం 36శాతం వద్ద ఉన్నాయి. ఈ పరిస్థి తుల్లో రుతుపవనాలు సమయానికి రావడం చాలా ముఖ్యం. సకాలంలో రుతుపవనాలు వచ్చి వర్షాలు కురియాల్సిన అవసరం ఉంది. లేకుంటే దాని ప్రభావం ఖరీఫ్‌పంటల సాగుపై చూపే ప్రమాదం ఉంది. దేశవ్యాప్తంగా 150 రిజర్వాయర్లను కేంద్ర జలసంఘం ప్రతి వారం పర్యవేక్షిస్తుంది.పూర్తి రిజర్వాయర్ స్థాయి (ఎఫ్ ఆర్ఎల్)వద్ద మొత్తం ప్రత్యక్షసామర్ధ్యంసుమారు 179 బిలియన్ క్యూబిక్ మీటర్లుగాఉంది. దేశం లోని రిజర్వాయర్లలో నీటి మట్టాలు పెంచే విషయంలో వర్షాలు చాలాముఖ్యం. రుతుపవ నాలు సాధారణంగా జూన్ నుండి సెప్టెంబరు కాలంలో ఉంటాయి. అక్టోబరు, డిసెంబరు మధ్య తక్కువ కాలవ్యవధి ఉన్నఈశాన్య రుతు పవనాలకు పరిమితమైన రాష్ట్రాలు లోబడి ఉం టాయి.ప్రస్తుతం భూమధ్యరేఖ పసిఫిక్ మధ్యస్థ పరి స్థితులున్నాయి. తాజా మాన్‌సూన్ మిషన్ క్లైమేట్ ఫోర్‌కాస్ట్ సిస్టమ్ (ఎంఎంసిఎఫ్ఎస్) అంచనా ప్రకారం ఎల్‌నినో పరిస్థితి యొక్క బలం రాబోయే ఖరీఫ్ సీజనులో బలహీనపడి తర్వాత తటస్థంగా మారే అవకాశం ఉంది.

# ఖరీఫ్‌కు కలిసొచ్చే కాలమేనా?

**సిహెచ్ వి వి రఘుబాబు**

మరికొన్ని రోజుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు, దేశ వ్యాప్తంగా ఖరీఫ్ పంటకాలం ప్రారంభంకానుంది. ఈ సమయంలో వచ్చే వర్షాకాలంలో సకాలం రుతు పవనాలు ప్రవేశించి సాధారణ వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉన్నాయనేది ప్రభుత్వ, ప్రైవేటు వాతావరణ సంస్థల తొలి విడత అంచనాలు వెల్లడిస్తున్నాయి. దక్షిణాది పాటు, వాయువ్య, పడమర రాష్ట్రాలు, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో సాధారణ వర్ష పాతం ఉంటుందని తేల్చాయి. జూన్ నెల ప్రారంభం కాగానే ఎల్‌నినో ప్రభావంవల్ల కేరళ, కర్ణాటక, గోవా, కొన్ని దక్షిణాది ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక వర్షాలు కురుస్తాయని అంచనా. ఇక భారత వాతావరణ శాఖ రుతుపవనాలు, వర్ష పాతం అంచనాలను ఈ నెల15వ తేదీన విడుదల చేయనుంది. సకాలం రుతుపవనాల రాక, సాధారణ వర్షపాతంతో వర్షాధార రైతులకు ఎంతో మేలు జరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. దేశం లో అత్యధిక మంది రైతులు వర్షాల మీద ఆధారపడి పంటలు ఖరీఫ్ పంటలను పండిస్తున్నారు. వర్షపాతం సాధారణం కంటే ఎక్కువ లేదా తక్కువ ఉన్నా ఇటువంటి ప్రాంతాల్లోని రైతులు భారీగా నష్టపోయే వీలుంది. అయితే గతఏడాది ఖరీఫ్ సీజన్ లో కూడా ఇలాగే వాతావరణసంస్థలు అంచనా వేసినా రుతు పవనాల రాకతోపాటు, వర్షపాతంలో లోటు ఏర్పడింది. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేవ్‌తో పాటు, పలు రాష్ట్రాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి చివరకు రిజర్వాయర్లలో నీరు లేక ఖరీఫ్ పంటలు ఎండిపోయాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఖరీఫ్ సీజ నుపై తెలుగు రాష్ట్రాల్లో ఒక పక్క ఆందోళన ఉన్నా, మరోపక్క ఆశాజనకంగా ఉంటుందనే ఆశ కూడా రైతుల్లో ఉంది. వచ్చే ఖరీఫ్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు ఎరువులపై భారీగా రాయితీని ఇచ్చేందుకు కేంద్రం రూ.24,420 కోట్లను కేటా యించింది. దీంతో ఖరీఫ్ పంటకు ఫాస్ఫేటిక్, పొటాష్ తదితర ఎరువులపై సబ్సిడీగా ఖర్చు చేయనుంది. నత్రజని కిలోకు రూ. 47.02, ఫాస్ఫేట్ రూ.28.72 ,పొటాష్ రూ.2.38, సల్ఫర్‌పై సబ్సిడీగా కిలోకు రూ.1.89గా నిర్ణయించింది. డిఎపికి 50 కిలోలబస్తాకు రూ.1,350,ఎంఒపి ఒక్కో బ్యాగ్‌కు రూ.1,670, ఎన్‌పీకేకు రూ.1,470 చొప్పున అందుబాటులో ఉంచు తోంది.కాగా తెలంగాణలో వచ్చే నెలలోనప్రారంభమయ్యే ఖరీఫ్ (వానాకాలం) సీజనులో అన్ని పంటలూ కలిపి మొత్తంగా 1.50 కోట్ల ఎకరాల్లో సాగవుతాయని వ్యవసాయశాఖ అంచనా. ఇందు లో ప్రధానంగా 65 లక్షల ఎకరాల్లో వరి, మరో 60.53 లక్షల ఎకరాల్లో పత్తి ఉంటుంది. అలాగే 10లక్షల ఎకరాల్లో మొక్క జొన్న, సోయాబీన్, కందులు 5 లక్షల ఎకరాలు, మినుములు, చిరుధాన్యాల తదితర పంటలు కలిపి మరో 2 లక్షల ఎకరాల్లో, వేరుశెనగ, పెసలు, జొన్న లక్షఎకరాల చొప్పున సాగు చేస్తారని



అంచనా. ఇందుకుగాను 16.50 లక్షల క్వింటాళ్ల వరి విత్తనాలు, 121.16 లక్షల ప్యాకెట్ల పత్తి, 48 వేల క్వింటాళ్ల మొక్కజొన్న విత్తనాలను సిద్ధం చేస్తోంది. ఇక 4.50లక్షల టన్నుల యూరి యాను బఫ్ స్టాక్‌గా ఉంచాలని నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా 24 లక్షల టన్నుల మేరఎరువులు అవసరం అవుతాయని ప్రతి పాదించింది. ఇందులో ఒక్క యూరియానే 10.40లక్షల టన్ను లు వినియోగం అవుతుందని లెక్కకట్టింది. డిఏపి 2.40 లక్షల టన్నులు, ఎన్‌పికె 10 లక్షల టన్నులు, ఎంఒపి 60 వేల టన్నులు, ఎస్ఎస్‌పి 1 లక్ష టన్నుల మేర రైతులకు అందుబా టులో ఉంచాలని నిర్ణయించింది.అలాగే అత్యధికంగా మే, జూన్ నెలల్లో ఒక్కో నెలకు 4.60 లక్షల టన్నుల చొప్పున ఎరువులను సిద్ధం చేయనుంది. ఈ విధంగా ఈరెండు నెలలకు 9.20లక్షల టన్నుల ఎరువులను కేటాయించనుంది.ఇక ఖరీఫ్ పంటల రుణ పరిమితిని 10 శాతం చొప్పున పెంచుతూ రాష్ట్ర స్థాయి సాంకే తిక కమిటీ సిరఫారసు చేసింది. ఎకరానికి వరికి రూ.45 వేలు, విత్తన వరి రూ.50 వేలు, జొన్న రూ.20 వేలు, సజ్జ రూ.17 వేలు, మొక్కజొన్న రూ.34వేలు,కంది రూ.24 వేలు, మినుము రూ.21 వేలు, పెసర రూ.22 వేలు, వేరుశెనగ రూ.30 వేలు, నువ్వులు రూ.21 వేలు, పత్తి రూ.46 వేలు, చెరకు రూ.84 వేలు పెంచుతూ సిఫారసు చేసింది. అయితే ఏటా పెరుగుతున్న పెట్టుబడులకు అనుగుణంగా మాత్రం ఈ పెంపుదల ఉండటం లేదు. దీంతో వచ్చే పంటలు పండించేందుకు అవసరమైన పెట్టు బడి కోసం ప్రైవేటుకు అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన పరి స్థితి రైతులకు ఏర్పడుతోంది. మరోపక్క ఖరీఫ్ నుండి కేంద్రం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్‌బివై) పంటల బీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది.ఇందుకుగాను రైతులు చెల్లించాల్సిన బీమా ప్రీమి యంలో 50 శాతం మేర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి. ఇందులో రాష్ట్ర వాటాగా ఖరీఫ్, రబీ సీజన్లకు రూ.3 వేల కోట్ల మేర భరించాల్సి ఉంటుందని అంచనా. పంట నష్టాన్ని ఇప్పటి వరకూ మండలం యూనిట్‌గా తీసుకుని అంచనా వేసేవారు. దీనిపై పలు విమర్శలు, అభ్యంతరాలు రావడంతో ఇప్పుడు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో 2019-20 సంవత్సరం నుండి పంటల బీమాను గత ప్రభుత్వం నిలిపివేసింది. అప్పటి నుండి రాష్ట్రంలో పంటల బీమా పథకం ఏదీ అమల్లో లేకుండా పోయింది. ఫలితంగా అకాల వర్షాలు, వడ గండ్ల వానలు, కరువు పరిస్థితులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు బీమా పరిహారం లేకుండా పోయింది. తాజాగా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ప్రధానమంత్రి ఫసల్ బీమాలో చేరుతుండటంతో ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలు, రైతులను కాపాడే వీలు కలుగనుంది. కాగా ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్‌లోఅన్ని పంటలు కలిపి దాదాపు 90 లక్షల ఎకరాల్లో సాగు చేసేవీలుంది. ఇందులో వరివిస్తీర్ణం సుమారు 41 లక్షల ఎకరాలు కాగా, వేరుశెనగ 19 లక్షల ఎకారాలు, 15 లక్షల ఎకరాల్లో పత్తి, 7 లక్షల ఎకరాల్లో కందులు, 4లక్షల ఎక రాల్లో చెరకు, 3లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేసే వీలుంది.ఇందుకు గాను మొత్తం సుమారు 200 కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో 7 లక్షల క్వింటాళ్ళ వరకూ విత్తనాలను సబ్సిడీపై అందించాలని ఆంధ్రప్రదేశ్ సర్కార్ నిర్ణయించింది. వరి విత్తనాలను జూన్ మొదటి వారంలో, వేరుశెనగ విత్తనాలను ఈ నెల మూడవ వారం నుండి పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లుచేస్తోంది. గిరిజన ప్రాంతాల్లో వరి, వేరుశెనగ విత్తనాలను త్వరలో పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. వచ్చే ఖరీఫ్ సీజనుకు సంబంధించి పత్తి, మిరప, మొక్కజొన్న, కూరగాయల విత్తనాలను రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకే) ద్వారా అందించే ఏర్పాట్లు చేసింది. ఇదే సమయంలో విత్తనాలతో పాటు దాదాపు 19లక్షల టన్నుల ఎరువులను కూడా ఖరీఫ్ సీజన్‌ల పంపిణీ చేయనుంది. ప్రధా నంగా రైతులకు ఎరువుల కొరత రాకుండా ఆర్బీకేల్లో సుమారు 2 లక్షల టన్నుల వరకూ ఎరువులు నిల్వలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.ఇక ఈ ఆర్బీకేల ద్వారా వచ్చే ఖరీఫ్ సీజను లో 30 శాతం ఎరువులు, 10శాతం పురుగు మందుల పంపిణీ చేపట్టాని లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ●

# మళ్లీ అదే గాలి!

**ఎ.వి.వి ప్రసాద్**

అందరిదీ ఒకదారి..ఒడిశాది మరోదారి అంటుంటారు. దానికి కారణం సిఎం నవీన్‌పట్నాయక్ విలక్షణ విధానాలే. ఆయన ఎవరికీ శత్రువుకాదు. కానీ రాసుకు పూసుకు తిరిగే మిత్రుడూ కాదు. అటు లోక్‌సభ ఎన్నికలతోపాటు ఒడిశా అసెంబ్లీ కి కూడా ఇప్పుడే ఎన్నికలు జరుగుతూండడంతో నవీన్‌ను ఎలాగైనా తమవైపు తిప్పుకొనడానికి బిజెపి, కాంగ్రెస్‌లు ప్రయత్నించి విఫలమైన తరుణంలో ఒడిశాలోఎటువంటి ఫలితాలు లభిస్తాయనేది ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది. తండ్రి బిజూపట్నాయక్ కంటె ఒడిశాలో బలమైనముద్ర వేసిన నేతగా, సిఎంగా నవీన్‌కు దేశమంతా మంచి పేరు ప్రతిష్టలే ఉన్నాయి. ఏవోకొన్ని ఆరో పణలున్నా అవినీతి కుంభకోణాలలో వినిపించని పేరు ఆయనది. 'నేను, నారాష్ట్రం' అనుకోవడమే తప్ప జాతీయ రాజకీయాలలోకి ఎగబాకాలనీ, ప్రధానమంత్రి కావాలనీ తపించని నేత కూడా ఆయనే. ఆయన సమకాలికులలో ఇతర సిఎం లందరూ ఏదోవిధంగా జాతీయ రాజకీయాలలో చక్రం తిప్పి పిఎం అవ్వాలనుకున్నవారే.మమత, మాయావతి, జయలలిత, చంద్రబాబు, ములా యంసింగ్..ఇలా చాలామంది ముఖ్యమంత్రులు జాతీయ రాజకీయాలలో చక్రం తిప్పారుగాని, నవీన్ మాత్రం ఒడిశా దాటి వెళ్లడానికి అంతగా ఎప్పుడూ ప్రయత్నించలేదనే చెప్పాలి. అందుకేనేమో! సిఎంగా దేశంలో సరికొత్త రికార్డు సృష్టించిన జ్యోతిబసు కంటె ముందుకు వెళ్లారు. సిక్కిం మాజీ సిఎం పవన్‌కుమార్ చామ్లింగ్ ఒక్కరికే 24సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన రికార్డు ఉంది. ఆయన తర్వాత ఇంతకుముందు బెంగాల్ మాజీ సిఎం జ్యోతిబసు రెండోస్థానంలో ఉన్నారు. కానీ ఇప్పుడాస్థానాన్ని నవీన్ పట్నాయక్ ఆక్రమించారు. ప్రస్తుతం ఐదోసారి సిఎంగా కొనసాగుతున్న నవీన్ వచ్చేవారం ఒడిశా అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో మళ్లీ విజయం సాధిస్తే దేశంలో అత్యధికకాలం పదవిలో ఉన్న సిఎం స్థానాన్ని అధిరోహిస్తారు. 1997 నుంచి బిజూ జనతాదళ్ (బిజెడి) అధ్యక్షుడిగా ఉన్న నవీన్ ఈసారి అధికారంలోకి రాకుండా అడ్డుకోనడానికి బిజెపి చాలా గట్టి ప్రయత్నాలే చేస్తోంది. నిజానికి ప్రధాని మోడీకి నవీన్ మిత్రుడే. అందుకే పొత్తు పెటుకోవాలని బిజెపి చాలా ప్రయత్నాలు చేసింది. కానీ వాటన్నిటిని సున్నితంగానే తిరస్కరించి బిజెడి ఒంటరిగానే బరిలోకి దిగింది. గతంలో 2000 సంవత్సరంలో బిజెపితో కలిసి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నవీన్ తర్వాత పొత్తు బెడిసికొట్టడంతో ఒంటరిగానే దూసుకు పోతున్నారు. బిజూపట్నాయక్ అంటే ప్రధాన మోడీకి చాలా ఇష్టం. ఆ కారణంతోనే ఈ ఎన్నికలలో బిజెడితో పొత్తుకుదుర్చుకుని ఎంపి సీట్లు మరిన్ని సాధించాలని మోడీ ప్రయత్నించారు.



నవీన్ పట్నాయక్

అయితే అది సాగకపోవడంతో కీలకరాష్ట్రమైన ఒడిశాపై బిజెపి ఆశలు వదులుకో వలసిన పరిస్థితి ఏర్పడింది. బిజెపి పూర్తిగా మోడీ ఆకర్షణపైఆధారపడి ఉన్నట్లుగా, బిజెడి నవీన్ పట్నాయక్‌పై ఆధారపడి ఉంది. అయితే వారిద్దరి మధ్య పొత్తు కుదరకపోవడంతో, ఆ అవకాశాన్ని తాను ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ యత్నించింది. ఓట్ల శాతాన్ని పెంచుకొని పూర్వవైభవం సాధించాలన్నది కాంగ్రెస్ ధ్యేయం.బిజెపి, బిజెడి ఒక్కటే అనే వాదనతో కాంగ్రెస్ ప్రచారం చేస్తున్నా, నవీన్ అభివృద్ధి కార్యక్రమాలు తమను మళ్లీ అధికారంలోకి తెస్తాయని బిజెడి భావిస్తోంది. సీట్ల పంపిణి కుదరకపోవడంతో ఆ రెండుపార్టీలు దూరంగానే ఉన్నా లోపాయికారీగా మద్దతు ఇచ్చుకుంటున్నాయనే అభిప్రాయం వినిపిస్తోంది.గతంలో బిజెడి, కాంగ్రెస్ మధ్య పోటీ ఎక్కువ ఉండేది. 2019లో కాంగ్రెస్‌ను వెనక్కి నెట్టి బిజెపి ముందుకు వచ్చింది. ఆ సంవత్సరం బిజెడి 12 లోక్‌సభ, 112 అసెంబ్లీ సీట్లు దక్కించుకోగా, బిజెపి 8 లోక్‌సభ, 23 అసెంబ్లీ స్థానాలలో విజయం సాధించింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క లోక్‌సభ, 9అసెంబ్లీ సీట్లు మాత్రమే లభించాయి. ఆ తర్వాత నుంచి కాంగ్రెస్ ఒక ప్రతిపక్షంగా కూడా కనిపించలేకపోయింది. గతంలో సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ తరువాత క్రమంగా పట్టు కోల్పోవడంతో బిజెడి తెరపైకి వచ్చింది. అధికారంలో బిజెడి కొనసాగినా, బిజెపి కూడా ఆతానులో ముక్కలాగే చెలామణి అయింది. ఆ క్రమంలో కాంగ్రెస్ పూర్తిగా నష్టపోయింది. 2019లో బాగా బలహీనపడి మూడోస్థానానికి వచ్చిన కాంగ్రెస్ ఈసారి బిజెడి, బిజెపి వ్యతిరేక ఓట్లు సాధించేందుకు గాలం వేస్తోంది. కాంగ్రెస్ ఓట్ల శాతం పెరిగితే దాని వల్ల బిజెడికి లాభంచేకూరుతుంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు కాంగ్రెస్, బిజెడి మధ్య చీలడంవల్ల ప్రయోజనం బిజెడికే ఎక్కువ కలుగుతుంది. అదే జరిగితే పాతికేళ్ల నవీన్ పాలనకు తెరపడుతుంది. కానీ అది జరగదనీ, ఈపర్యాయం కూడా నవీన్ పట్నాయక్‌నే ముఖ్యమంత్రి పదవి వరిస్తుందనీ బిజెడి నేతలుపేర్కొంటున్నారు. అసెంబ్లీ దక్కకపోయినా, లోక్‌సభ సీట్లు తమకు ఎక్కువగా లభిస్తే చాలునన్న తీరుతో బిజెపి కనిపిస్తోంది. ప్రధాని మోడీ ఒడిశాలో పలుమార్లు ప్రచారంలో పాల్గొనడమేగాక,ఈసారి పునర్వైభవంతో ఓట్లు సాధించాలని భావించారు. అయితే బిజెడి నిశ్శబ్దంగా ముందుకు దూసుకుపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. ప్రస్తుతం లోక్‌సభతోపాటు ఎపి, ఒడిశా, అరుణాచల్, సిక్కిం అసెంబ్లీకు కూడా ఎన్నికలు జరుగుతున్నాయి. రేపు అంటే 13న రాష్ట్రంలో మొదటి విడతపోలింగ్ జరుగనుంది. తర్వాత 20,25, జూన్ 1న జరిగే మరో మూడు విడతల్లో కూడా రాష్ట్రంలో పోలింగ్ జరుగనుంది. ఈ ఎన్నికల్లో మళ్లీ బిజెడి విజయం సాధిస్తే పట్నాయక్ దేశంలోని ముఖ్యమంత్రులలో అగ్రస్థానం అధిరోహిస్తారనే చెప్పాలి. 21లోక్‌సభ సీట్లలో బిజెపి గత ఎన్నికల్లో 8చోట్ల విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో 400 సీట్లు దాటుతాయి. అందుకే అసెంబ్లీ సీట్లలో బిజెపి మద్దతు, లోక్‌సభ సీట్లలో బిజెడి మద్దతు పొందడానికి ఆరెండు పార్టీలు వ్యూహం పన్నినట్లు తెలుస్తోంది. ఓటర్లు ఏం చెబుతారో చూడాలి. ●

# నౌసేడాకే పగ్గాలు!

**గన్ని మోహన్**

ఐరోపా ఖండంలోని అత్యంత కీలక దేశంగా ఉన్న లిథువేనియాలో జరిగిన అధ్యక్ష ఎన్నికలపై యూరోదేశాలు అత్యంత ఆసక్తి చూపిస్తున్నాయి.ప్రస్తుత అధ్యక్షుడు గిటనస్ నౌసేడా రెండోసారి అధ్యక్షపదవి చేపట్టేందుకు శక్తివంచనలేకుండా వ్యూహాలు అమలుచేసారు.ఓపక్క ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న దండయాత్రలో తనపట్టును పెంచుకుంటున్నదన్న భావన పెరుగుతున్న తరుణంలో జరిగిన అధ్యక్ష ఎన్నికలు అత్యంతకీలకంగా మారుతున్నాయి. ఇప్పటివరకూ లేని విధంగా లిథువేనియా ద్వంద్వ పౌరసత్వ చట్టం అమలుకు పౌరులు మొగ్గుచూపుతున్నారు. వీటికితోడు ఆర్థికస్థితి పరంగా లిథువేనియా పరిపుష్టిగానే ఉన్నా రాజకీయ చైతన్యం ఎక్కువ.ఈనెల 12వ తేదీజరిగిన ఎన్నికల్లో ఎవరు గెలవాలన్నా 50శాతానికిపైగా ఓట్లు సాధించాల్సి ఉంటుంది. సుమారుగా 30 లక్షలకు మించని జనాభా ఉన్న దేశమైన లిథువేనియా స్వతంత్ర దేశంగా ఏర్పడిన తర్వాత పలు సంస్కరణలు కూడా చేసింది.తూర్పున బెలారస్, ఉత్తరానలాత్వియా, పోలండ్, రష్యాలో భాగంగా ఉన్న కాలినన్‌గ్రాడ్ ఆగ్నేయంగాను ఉన్న లిథువేనియాకు స్వీడన్‌తోకూడా జలవనరుల సరిహద్దులున్నాయి. ఈనెల 26వ తేదీ తర్వాత వెలువడనున్న ఫలితాల్లో నౌసేడాభవిష్యత్తు తేలిపోతుంది. ప్రస్తుత అధ్యక్ష ఎన్నికల్లో దేశభద్రత, విదేశాంగ విధానాలు కీలకంగా పనిచేసాయి. అధ్యక్షుడే ఇక్కడ సాయుధదళాలకు సుప్రీం కమాండర్‌గా ఉంటారు. యూరోపియన్ యూనియన్‌లో చేరిక తర్వాత నాటో సభ్యత్వంతో ఉన్న లిథువేనియా అధ్యక్ష ఎన్నికలపై యూరోదేశాలుకూడా ఎక్కువ ఆసక్తితో ఉన్నాయి. ఉక్రెయిన్‌పై పట్టు సాధిస్తున్న రష్యాఅంతరంగ వ్యూహాలపై ఈదేశంతోపాటు పక్కనేఉన్న ఎస్టోనియా, లాత్వియాలకు కూడా ఆందోళన ఉంది. ఈమూడు దేశాలు కూడా సోవియట్ యూనియన్ విచ్ఛిన్నంతర్వాత స్వతంత్ర దేశాలుగా ప్రకటించుకున్నాయి.యూరో యూనియన్‌లో చేరడంతోపాటు నాటోసభ్యత్వంతో కూడాఉన్నాయి. ఇప్పుడు అదే రష్యాకు కడుపుమంట అవుతున్నది. ఉక్రెయిన్ తర్వాత రష్యా మూడింటిపైనా ఫోకస్ పెంచుతుందన్నఆందోళన ఉన్న తరుణంలో లిథువేనియాలో జరిగినఅధ్యక్ష ఎన్నికలు మళ్లీ నౌసేడాకు అధికారం రావాలనే పౌరులు కోరుకుంటున్నారు. నౌసేడా వాస్తవానికి ఉక్రెయిన్‌కు బలమైన మద్దతుదారుగా నిలిచారు. అంతేకాకుండా అనేకమందికి ఆశ్రయం కూడా కల్పించారు. రష్యా అణిచివేతకు గురైన వేలాది మందితోపాటు బెలారస్‌నుంచి వచ్చిన పౌరులకు ఆశ్రయం కల్పించింది. 2019 ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఎన్నికైన నౌసేడా మరోసారి అధ్యక్ష పదవికి ఎన్నికయ్యేందుకు శక్తివంచనలేకుండా వ్యూహాలు అమలు చేస్తున్నారు.ప్రత్యర్థులుప్రముఖ న్యాయవాది ఇగ్నాస్‌వేగేలేతోపాటు ప్రధాన మంత్రి ఇన్‌గ్రిడా సైమోనైట్‌కూడా పోటీలో ఉన్నారు. ఓటర్లలో ఎక్కువమంది నౌసేడాకే మద్దతిస్తున్నారని కూడా కచ్చితంగా చెప్పలేని స్థితి నెలకొంది. నౌసేడా కంటే ప్రధాని ఇన్‌గ్రిడా సైమోనైట్‌కు



గిటనస్ నౌసేడా

పాలనానుభవం ఎక్కువ ఉన్నందున అటువైపు కూడా మొగ్గుచూపిస్తున్నారు. ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సైమోనైట్ 2020లో ప్రధానిగా ఎన్నికయ్యారు. ప్రస్తుత ఎన్నికలపరంగా సర్వేలను చూస్తుంటే రెండోస్థానంలో ప్రధాని ఇన్‌గ్రిడాలు నిలిచారు.వీరిద్దరూ కూడా ఉక్రెయిన్‌కు మద్దతిచ్చినవారే. మిలిటరీసాయం అందించినవారే.అదే ఇపుడు చిక్కులు తెస్తోందని పౌరులు కలవరపడుతున్నారు. నాటో సభ్యత్వంతోపాటు ఉక్రెయిన్‌కు మిలిటరీ సాయంపై రష్యా గుర్రుగా ఉన్న సంగతి తెలిసిందే. అందులోనూ పుతిన్ దృష్టిపెట్టాడంటే కక్ష సాధించుకునేంతవరకూ ఎవ్వరినీ వదలరన్నది నగ్నసత్యం. అందువల్లనే ఈమూడుదేశాలు తమభవిష్యత్తుపై ఆందోళనతో ఉన్నాయి.దీనికితోడు వీరిద్దరూ కూడా రక్షణరంగ వ్యయాన్ని జిడిపిలో నాలుగుశాతానికి పెంచారు. ఈ పెంపువెనుక ఉక్రెయిన్‌కు మిలిటరీ సాయం ఉందనే రష్యా అనుమానిస్తోంది. అందువల్ల ఉక్రెయిన్ స్వాధీనం తర్వాత రష్యా తప్పకుండా స్వాతంత్ర్యం ప్రకటించుకున్న ఈమూడు దేశాల పైనా దృష్టిసారించే అవకాశం లేకపోలేదు. ఈ అంశాన్ని ఇక పక్కనపెడితే ఇప్పుడు దేశపౌరులు ద్వంద్వ పౌరసత్వానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇందుకోసం రాజ్యాంగ సవరణ తప్పనిసరి. నౌసేడా అధికారంలోకి వస్తే ఈ ద్వంద్వ పౌరసత్వంకోసం ప్రాధాన్యతనివ్వాల్సి ఉంది. ఇప్పటివరకూ ఉన్న నిబంధనలు చూస్తేమరోదేశ పౌరసత్వం కోరుకుంటే లిథువేనియా పౌరసత్వాన్ని వదులుకోవాలి.ద్వంద్వ పౌరసత్వం కావాలని మెజార్టీ పౌరులు కోరుతున్నారు. ఇందుకోసం స్నేహపూర్వక దేశాల పౌరసత్వం తీసుకోవచ్చన్న భావనను వ్యక్తం చేస్తున్నారు.2019లో ఒకసారి ప్రయత్నించినా రిఫరెండమ్‌లో 50కంటే తక్కువ శాతం రావడంతో ప్రయత్నం విఫలం అయింది. ఈద్వంద్వ పౌరనసత్వం వల్ల జనాభా 35లక్షల నుంచి 28 మిలియన్లకు తగ్గిపోయిందన్నభావన పాలకుల్లో ఉంది.రాజ్యాంగసవరణకు విముఖంగా ఉన్నా మెజార్టీ ప్రజల మనోభావాలను గుర్తించకపోతే ఎన్నికల్లో నెగ్గుకు రావడం కష్టం అన్న భావన పెరిగింది. ఇందుకోసం 1992 నాటి రాజ్యాంగానికి విధిగా మళ్లీ సవరణలు చేయాల్సిందే. జన్మతహా లిథువేనియా పౌరసత్వం ఉండి తమ మిత్రదేశాల్లో ఏదోఒక దేశం పౌరసత్వం పొందేందుకు వీలుగా సవరణలు తీసుకురావాలి.వాస్తవానికి ఐరోపా కూటమిలో ఏదేశంలో పౌరసత్వం ఉన్నా ఆకూటమి దేశాల్లో స్వేచ్ఛగా పర్యటించేందుకు కొంత వెసులుబాటుఉంది. లిథువేనియాపరంగా చూస్తే దేశ పౌరులుయూరోయేతర దేశాల్లో పౌరసత్వం ఆశిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఆర్థిక సుస్థిరత,స్వేచ్ఛా జీవనశైలికి పెట్టింది పేరుగా ఉన్న లిథువేనియా అధ్యక్ష ఎన్నికల రాజకీయాలు ఇప్పుడు ఈ ద్వంద్వ పౌరసత్వం చుట్టూ తిరుగుతున్నాయి. అందువల్లనే ఇప్పుడు నౌసేడా ద్వంద్వపౌరసత్వం పట్ల సానుకూలంగానే ఉండటంతో ఎన్నికల్లో ఆయనదే మళ్లీ హవా అని తేలిపోయింది. ●

# అంబేద్కర్ లౌకిక వాదాన్ని వక్రీకరిస్తున్న పార్టీలు!



డాక్టర్ కత్తి పద్మారావు

భారతదేశంలో సూర్యతాపంతోపాటు ఎన్నికల వేడి పెరుగుతుంది.2024వ లోక్‌సభ ఎన్నికల్లో కృత్రిమ హామీల తుఫాను ఇబ్బడి ముబ్బడిగా కురిపిస్తున్నారు అన్ని పార్టీలవారు. అటు ఎన్డీయే, ఇటు ఇండియా కూటమి పోటీలు పడి వాగ్దానాలు చేస్తున్నాయి. ఎన్డీయే కూటమి ప్రధానంగా మతం కేంద్రంగా హిందూ వాదాన్ని బలపరుస్తుంది. రాజ్యాంగానికి, పోయిన ఐదేళ్లలోనే ఎన్డీయే కూటమి తూట్లు పొడుస్తూ వచ్చింది. ముఖ్యంగా భారతదేశంలో అంతర్గతంగా దాగి ఉన్న కులాధిపత్యం, అస్పృశ్యతా భావన, మనస్మృతి, వర్గ తత్వాలను బౌద్ధికంగా, భౌతికంగా విస్తృతం చేయడానికి ప్రయత్నం చేసింది ఎన్డీయే ప్రభుత్వం. అందుకే ప్రత్యామ్నాయంగా ఇండియా కూటమిలో ప్రధాన పార్టీ అయిన కాంగ్రెస్ న్యాయపత్ర పేరిట కాంగ్రెస్ ఏప్రిల్ ఆరున మేనిఫెస్టో విడుదల చేసింది. ఇందులో రాజ్యాంగ రక్షణకు, ముస్లిం రిజర్వేషన్ రక్షణకు వారు ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో మోడీ ఇటీవల నేనేఅసలైన రాజ్యాంగ పరిరక్షకుడిని అని ప్రకటనలు ఇస్తున్నాడు. పైగా అంబేద్కర్ పేరు చెప్పి రాజ్యాంగ పీఠికలో లౌకికవాదాన్ని చేర్చటం కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పని భారతీయ జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి దుష్యంత్ కుమార్ ఢిల్లీలోని తన ప్రధాన పార్టీ కార్యాలయంలోనే మాట్లాడడం ఆశ్చర్యాన్ని గొలుపుతుంది. నిజానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అంతా సెక్యులర్ భావజాలంతో నిండి ఉంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక, ఆర్థిక శాస్త్రంపై వివరణ ఇస్తూ భారతదేశంలో దళితులు అస్పృశ్యత నుంచి బయటపడటానికి కారణం మనుస్మృతి భావజాల ప్రచారమేనని నొక్కి వక్కాణించారు. ఈ సందర్భంగా ఆయన భారతదేశంలో అస్పృశ్యత నివారణ కాకుండా భారతదేశం తాత్కాలికంగా రాజకీయంగా స్వాతంత్ర్యం పొందవచ్చు. కానీ అది ఎప్పుడూ ఇతర దేశాలకు తాకట్టులో ఉంటుంది. ఈసందర్భంగా ఆయన దళితులకు పిలుపునిస్తూ ఈ దుర్భరమైన, దుస్సాహసమైన దారుణమైన జీవితాలతో భూమికి భారంగా మీరు జీవించడానికి కారణం వర్ణవాదం, కులవాదం, అస్పృశ్యత ఆచరణ. వీటిని మీరు ఎదిరించి పోరాడాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ప్రజలను చైతన్యవంతులు చేయడంలో కొత్త పుంతలు తొక్కారు. ఆయన నిర్మాణ కర్త. భారతదేశాన్ని పునర్మించి ఎన్నో ప్రాజెక్టులు, కార్యక్రమాలు, కార్యాచరణ పథకాలు అందించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్థిక శాస్త్రవేత్త, దళితులకు శ్రమ నుండి సంపదను సృష్టించి ఆత్మస్థైర్యాన్ని ఇచ్చారు. దళితులకు ఆత్మగౌరవంగా బతకడం నేర్పారు. శ్రమతో బతకండి సంపదలు సృష్టించి మిగుల్చుకోండి. కొంత సంపద మీ సమాజానికి వినియోగించండి. చెడ్డ అలవాట్లు మానుకోండి. నీతిగా బతకండి. నిజాయితీగా జీవించండి. ఆత్మీయంగా ఉండండి. ఆహారం పంచుకోండి అని దళితులకు బోధించారు. అందుకే అంబేద్కర్ మహా బోధకుడు అయ్యారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా ప్రచారం చేసుకునే క్రమంలో ఆయన భావాలను వక్రీకరించడం ఈ మధ్యకాలంలో విపరీతంగా పెరిగింది. బిజెపి వాళ్లు, ఆర్ఎస్ఎస్ వారు ఎంతగా దాన్ని అన్వయించాలని ప్రయత్నించినా ఆయన భావాలు పూర్తిగా వారికి ప్రత్యామ్నాయమైనవి అని స్పష్టమవుతుంది. ముఖ్యంగా అంబేద్కర్ ప్రపంచ మేధావిగా వెలుగొందడానికి కారణం మనుస్మృతికి ప్రత్యామ్నాయంగా భారత రాజ్యాంగాన్ని నిర్మించడమే. భారత రాజ్యాంగం 15వ ఆర్టికల్ కులతత్వాన్ని పూర్తిగా నిరాకరిస్తుంది. 17వ ఆర్టికల్ అస్పృశ్యత నివారణను స్పష్టం చేస్తుంది. ముఖ్యంగా అంబేద్కర్ కులం భారతదేశ సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక ఉన్నతికి గొడ్డలిపెట్టు అని చెప్పారు. కులం ఒక మురికి కూపం అని, అందులో జొరబడ్డ వారు జ్ఞానసముపార్జన చేయలేరని, సమాజాన్ని సమతుల్యంగా చూడలేరని, సామాజిక భవితవ్యానికి బాటలు



వేయలేరని, అంబేద్కర్ స్పష్టం చేశారు. అందుకే ఆయన 'రెనడే, గాంధీ, జిన్నా' అనే గ్రంథంలో వ్యక్తి ఎంత గొప్పవాడైనా భారతదేశంలో వర్ణతత్వం, కులతత్వం మూఢాచారం, స్త్రీ ద్వేషం ఉన్నవాడు ఒక సందేశకుడిగా ఎదగలేడని స్పష్టం చేశారు. ఇందులో ఆయనే వ్యక్తిత్వ నిర్మాణ సూత్రాలను రెనడేని అన్వయిస్తూ రెనడే బ్రాహ్మణుడిగా పుట్టినా ఒక సంస్కర్తగా, ఒక పరిణామ వాదిగా, ఒక విద్యున్నత భావ ప్రభంజనుడిగా ప్రజ్వలించడానికి కారణం ఆయనలోని కులరహిత భావ చైతన్యమే అని స్పష్టం చేశారు. అదే మహాత్మాగాంధీ వర్ణతత్వాన్ని సమర్థిస్తున్నారు. జిన్నా మతతత్వాన్ని సమర్థిస్తున్నారు. అందువల్ల భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం మత,వర్ణ, వాద ఘర్షణలలో కకావికలం అవుతుందని చెప్పారు. డాక్టర బి.ఆర్ అంబేద్కర్ రాజకీయ జ్ఞాన తత్వజ్ఞుడు ప్రతి రాజకీయవాదికి రాజ్యాంగం అనేది దిక్సూచిగా ఉండాలి. రాజ్యాంగేతరమైన భావాలు కలవాళ్లు తమ సొంత భావాలతో సంస్థలు నిర్మించుకొని వాటికోసం పోరాడాలి తప్ప రాజ్యంలోకి ప్రవేశించి వారి భావజలాలను ప్రజల మీద రుద్దకూడదు అని అంబేద్కర్ చెప్పారు. నేడు భారతదేశ ఆర్థిక సామాజిక సాంస్కృతికమైన సంక్షోభంలో ఉండటానికి పార్లమెంటు సభ్యులే కారణం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్లమెంటు సభ్యులకు ఒక రాజకీయ వ్యక్తిత్వం ఉండాలని చెప్పారు. తాము గెలిచిన నియోజకవర్గంలో కనీసం నివాసగృహం లేనివారు, మొత్తం ఐదు సంవత్సరాలలో కనీసం ఐదుసార్లు అయినా పార్లమెంటు నియోజకవర్గాన్ని పర్యవేక్షించనివారు,రాష్ట్రాన్ని గురించి కానీ, నియోజకవర్గ సమస్యలను గురించి కానీ ఒక్కసారైనా మాట్లాడని వారి సంఖ్య ఎక్కువగా ఉంది. దీనివల్ల పార్లమెంట్లో జరుగుతున్న చర్చల్లో ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? నిరుద్యోగం ఎందుకు వికృతి అవుతుంది? స్త్రీలపై అత్యాచారాలు ఎందుకు పెరుగుతున్నాయి? కోటీశ్వరులు మరింత ధనాధిపతులు ఎందుకు అవుతున్నారు? దళితుల మీద దాడులు ఎందుకు జరుగుతున్నాయి? వలస కూలీల జీవితాలు అంత దుర్భరంగా ఎందుకు ఉంటున్నాయి? పట్టణాలు ఎడారులుగా ఎందుకు మారుతున్నాయి? ఈ అంశాల మీద దేశవ్యాప్తంగా చర్చించే వాళ్లు తక్కువ అయ్యారు. చివరకు పార్లమెంటు భవనం కూడా మతీకరించే విధానాలు మోడీ గారి ప్రభుత్వంలో పెరిగాయి. సామాజిక జీవితం లేని, కుటుంబ జీవితంలోని యోగులు, స్వాములు, ఎంపిలుగా మారి పార్లమెంటులో మత నినాదాలు ఇచ్చేస్థాయికి పార్లమెంటు దిగజారింది. ప్రతి పార్లమెంటు సభ్యుని చేతిలో భారత రాజ్యాంగ ప్రతి ఉండాలని నిబంధన నియమించాల్సిన సందర్భం ఇది. పెద్దపెద్ద పట్టణాల్లో చదువుకున్న వాళ్లు, విజ్ఞత ఉన్నవాళ్లు ఓటు వేయడానికి బయటకు రావడం లేదు. పార్టీల వారీగా 45 శాతం కంటే నగరాల్లో ఓటు వినియోగం తగ్గుతుంది. కారణం ఏమిటి అంటే రాజ్యాంగ విలువలను రాజకీయ పార్టీలు విధ్వంసం చేస్తున్నాయనే భావన ఆలోచనపరుల్లో పెరుగుతుంది. ముఖ్యంగా భారతదేశం యువత మత్తుమందుల మత్తులో ఈదులాడుతుంది. ఈ రోజున భారతదేశంలోని యువతలో 50 శాతం మంది మత్తుమందులు తీసుకుంటున్నారు. నల్లమందు, కొకైన్, హెరాయిన్, మార్ఫింగ్, డెమోరాల్, డార్వోన్, మేథోడాన్, వికోడిన్, ఆ క్లోకోడిన్, చెర్రస్ వంటి వాటితోపాటు డ్రగ్స్‌ను అనేక రూపాల్లో తీసుకొని ఆలోచనా శూన్యులుగా జీవిస్తున్నారు.ప్రపంచ జనాభాలో సుమారు 10శాతం మంది మాదకద్రవ్యాలకు బానిసలు అయితే మనదేశంలో యువత 30శాతం మంది మాదక ద్రవ్యాలకు బానిసలుగా ఉన్నారు. 1986 మార్చి 17న నార్కోటిక్ కంట్రోల్ బ్యూరోని ఢిల్లీలో ఏర్పాటు చేశారు. వారు ఇచ్చిన వివరాల ప్రకారం రెండువేల సంవత్సరంలో డ్రగ్స్‌కారణంగా 1.5లక్షల మంది మరణించారు. దీనంతటికీ కారణం మతంమత్తును ప్రచారంచేయడం, జ్ఞానశూన్యులుగా యువతను తయారు చేయడం.ఎన్నికల సందర్భంగా ఉద్వేగపూరితమైన ఉపన్యాసాలు,అసత్యభాషణలు రాజకీయ నాయకులు మానివేసి రాజ్యాంగం ఇచ్చిన మాట్లాడే హక్కుకు సత్య పరిమళాలు ప్రసరింప చేసినట్లయితే దేశంలో ప్రజాస్వామ్యం,సామ్యవాదం, లౌకికవాదం, కుల నిర్మూలన భావం, స్త్రీ విముక్తి భావన, స్త్రీ విముక్తి ఆచరణ, మానవ హక్కుల పర్యవేక్షణ జరుగుతాయి.అంబేద్కరయే లౌకికవాద దృక్పథానికి దిక్సూచి. ఆ మార్గంలో నడవాలి. ●

# కాంగ్రెస్‌కు విపక్ష హోదా కూడా దక్కదు

## ప్రధాని మోడీ జోస్యం



**భువనేశ్వర్, మే 11:** భారతీయ జనతా పార్టీ తొలిసారి ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు సాధించి డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. ఈ నెల 13న ఒడిశాలో కీలకమైన లోక్‌సభ,అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కాంధమాల్‌లో శనివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో మోడీ మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికల్లో 400కు పైగా సీట్లలో ఎన్డీయే గెలువనుందని,విపక్షంలో కూర్చునేందుకు అవసరమైన సీట్లు కూడా కాంగ్రెస్‌కు రావని చెప్పారు.

**కాంగ్రెస్‌కు 50 సీట్ల కంటే తక్కువే:** జూన్ 4న ఎన్డీయేకు 400కు పైగా సీట్లను కట్టబెట్టేందుకు దేశ ప్రజలు స్థిరనిశ్చయంతో ఉన్నారు. కాంగ్రెస్‌కు విపక్షంలో కూర్చునేందుకు అవసరమైన సీట్లు కూడారావు. 50 కంటే తక్కువ సీట్లే వారికి వస్తాయి' అని మోడీ అన్నారు.

ఒడిశా ప్రజలు తన పట్ల అపారమైన ప్రేమ, మద్దతు కనబరుస్తున్నారని, ప్రజలు తనమీద ఉన్న నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా నిస్వార్థ సేవ చేస్తానని ప్రధాని హామీ ఇచ్చారు. 26 యేళ్ల క్రితం ఈరోజే అటల్‌బిహార్‌వాజపేయి ఇక్కడ పోఖ్రాన్ పరీక్ష నిర్వహించారని, అది ప్రపంచంలోని భారతీయులందరికీ గర్వకారణమైందని గుర్తు చేశారు. ప్రపంచానికి భారతదేశ సత్తాను తొలిసారి చాటిన సందర్భమిదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం పాకిస్థాన్ దగ్గర కూడా అణుశక్తి ఉందంటూ భారతీయుల మనసుల్లో భయాలు నాటుతోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ తమ హయాంలో ఉగ్రదాడులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఓటు బ్యాంకు భయాలే అందుకు కారణమని మోడీ విమర్శించారు. కాంగ్రెస్ బలహీనమైన మైండ్‌సెట్ కారణంగానే జమ్మూకశ్మీర్ ప్రజలు దశాబ్దాలుగా బాధితులయ్యారని అన్నారు. 26/11 దాడుల తర్వాతకూడా కాంగ్రెస్‌పార్టీ ఓటు బ్యాంకు భయాలతో ఎలాంటి దర్యాప్తు జరిపించ లేదన్నారు. వికసిత్ భారత్‌లో వికసిత్ ఒడిశా కోసం ప్రజల ఓటుచాలా ముఖ్యమంత్రి, మీ ఒక్క ఓటుతో ఇక్కడ డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏర్పడుతుందని, కమలం బటన్ నొక్కి బిజెపి అభ్యర్థి విజయానికి సహకరించాలని మోడీ పిలుపునిచ్చారు.

**ఒడిశాలో ఎన్ని జిల్లాలు ఉన్నాయో పేపర్ చూడకుండా చెప్పండి?: సిఎం నవీన్‌కు మోడీ సవాల్**

ఎన్నికల ప్రచారంలో ప్రధాన పార్టీలు విమర్శలు గుప్పించుకోవడం పరిపాటి. ఒడిశాలో మాత్రం అధికార బిజెడి, విపక్ష బిజెపి మధ్య మాత్రం పెద్దగా విమర్శలు చోటుచేసుకోవు. ఆసక్తికరంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం కాంధమాల్‌లో జరిగిన ఎన్నికల ప్రచారసభలో ముఖ్యమంత్రి, బిజెడి నేత నవీన్‌పట్నాయక్‌కు సవాల్ విసిరారు.ఒడిశాను సుదీర్ఘకాలంగా పాలించిన పట్నాయక్ పేపరు చూడకుండా అన్ని జిల్లాల పేర్లు చెప్పాలని ఛాలెంజ్ చేశారు. జిల్లాల పేర్లే ఆయన చెప్పలేకపోతే మీ బాధ ఆయనకు ఎలా తెలుస్తుంది?' అని ప్రధాని నిలదీశారు. రాష్ట్ర ప్రజల సామర్థ్యంపై ప్రభుత్వానికి నమ్మిక లేదని తాను అనుకుంటున్నానని, ఒడిశా గణనీయంగా అభివృద్ధి చెందడానికి అపనమ్మకమే అవరోధంగా నిలుస్తోందని అన్నారు. పర్యాటక రంగానికి విస్తృతమైన అవకాశాలు ఇక్కడ ఉన్నాయని మోడీ అన్నారు.

## అఫ్ఘాన్‌ను ముంచెత్తిన వరదలు: 300మంది మృతి



**కాబూల్,మే 11:** తాలిబన్ పాలిత దేశమైన ఆఫ్ఘానిస్తాన్‌ను ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. ఉత్తర అఫ్గానిస్థాన్‌లో తాజాగా కురిసిన వర్షాలకు వరద పోటెత్తింది.దీంతో చాలా ప్రాంతాలు నీటమునిగాయి. వరదల కారణంగా భారీగా ఆస్తి,ప్రాణ నష్టం సంభవించింది.ఉత్తర అఫ్గానిస్తాన్‌లో వరదల కారణంగా ఒక్కరోజులోనే కనీసం 200 వందలమంది ప్రాణాలు కోల్పోయినట్లు తాలిబన్ అధికారులు ప్రకటించారు. అనేక ఇళ్లు వరదలకు కొట్టుకుపోయాయి. సుమారు 100 మందికి పైగా గాయ పడినట్లు చెప్పారు. బాగ్లాన్ ప్రావిన్స్‌లోని ఐదు జిల్లాలో భారీ వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతైనట్లు తెలిపారు. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు 100 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ విషాదం నుంచి కోలుకోకముందే మరోసారి వరదలూ ఆఫ్ఘాన్‌ను ముంచెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా ప్రాంతాలను వరదలు చుట్టుముట్టింది. దీంతో ప్రజలు ఎటు వెళ్లలేక ఇళ్లలోనే చిక్కుకు పోయిన పరిస్థితి రంగంలోకి దిగి అధికారులు వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టారు.ప్రజలు ఎటువెళ్లలేక ఇళ్లలోన చిక్కుకుపోయిన పరిస్థితి. వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టారు. కాబూల్‌కు ఉత్తర అఫ్ఘానిస్థాన్‌ను కలిపే రహదారి మూసివేసినట్లు అధికారులు తెలిపారు.ఈ వర్షాలకు దాదాపు రెండు వేల ఇళ్లు, మసీదుల, పాఠశాలలు దెబ్బతిన్నట్టు తెలిపారు.

## రష్యాప్రధాన మంత్రి మిఖైల్ మిషుస్తిన్ పునర్నియామకం

**మాస్కో, మే 11:** రష్యా ప్రధాన మంత్రిగా మిఖైల్ మిషుస్తిన్‌ను దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పునర్నించారు. 58 ఏళ్ల మిషస్తిన్ నాలుగేళ్లుగా ప్రధానిగా ఉన్నారు. ఇటీవల పుతిన్ రష్యా అధ్యక్షుడి అయిదోసారి ఎన్నికఅవడంతో



మంత్రి మండలిలాంఛన ప్రాయంగా రాజీనామా చేసింది. ఈ నేపథ్యంలో మిషస్తిన్‌కు పుతిన్ తిరిగి ప్రధాని పీఠాన్ని అప్పగించారు. ఆయన కేబినెట్ ఇటీవలి వరకు కొనసాగిన వారిలో చాలా మంది తిరిగి పాత విధుల్లో యథాతథంగా చేరే అవకాశాలు ఉన్నాయి. రక్షణ మంత్రి సెర్బీ షోయిగు భవిష్యంపై మాత్రం నీలినీడలు కమ్ముకున్నాయి. ఉక్రెయిన్‌లోని ఖర్కివ్ ప్రాంతంలో దాడుల ఉధృతిని రష్యా మరింతగా పెంచింది. ఆ ప్రాంతంలోని వొవ్‌చాన్స్క్‌పై భారీగా ఫిరంగి గుళ్ల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో ఓ పౌరుడు మృత్యువాత పడగా, మరో అయిదుగురు గాయపడ్డారు. రష్యాతో సరిహద్దు కేవలం 5కిలోమీటర్ల దూరంలో వొవ్‌చాన్స్క్ ఉంది. అక్కడి నుంచి ప్రజలను తరలించేందుకు ఉక్రెయిన్ శ్రమిస్తోంది. అదే సమయంలో రష్యా బలగాలు ఎదుర్కొనేందుకు మరింత మంది సైనికులను ఆ ప్రాంతానికి పంపించింది.

## బాలుడి మృతదేహాన్ని వదలి..బాధలో ఉన్న పేరెంట్స్‌ను తీసుకెళ్లిన విమానం

**ఇస్లామాబాద్, మే 11:** ఆరేళ్ల కుమారుడిని కోల్పోయిన బాధలో ఉన్న పేరెంట్స్‌కు ఆ విమానయాన సంస్థ మరింత దుఃఖాన్ని మిగిల్చింది. బాలుడి మృతదేహాన్ని వదిలి కేవలం తల్లిదండ్రులను తీసుకెళ్లింది. ఎయిర్‌పోర్టుకు చేరిన తర్వాత ఈ విషయం తెలుసుకున్న బాలుడి పేరెంట్స్ ఆ విమానయాన సంస్థ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్‌లో ఈ సంఘటన జరిగింది. పివోకేలోని స్కర్దులో కష్వి గ్రామానికి చెందిన ఆరేళ్ల ముజ్తబా శరీరంలో కణితి ఏర్పడడంతో అనారోగ్యానికి గురయ్యాడు. రావల్పిండిలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆ బాలుడు మరణించాడు. కాగా, కుమారుడి




మృతదేహాన్ని సొంత గ్రామానికి రోడ్డు మార్గంలో తరలించేందుకు ఒకరోజు సమయం పట్టడంతో విమానంలో తరలించాలని తల్లిదండ్రులు భావించారు. బాలుడి మృతదేహాన్ని ఇస్లామాబాద్ ఎయిర్‌పోర్టుకు చేర్చారు. అయితే తీవ్ర విషాదంలో మునిగిన ఆ పేరెంట్స్‌కు పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది షాక్ ఇచ్చారు. మంత్రి కోసం నాలుగు గంటలు ఆలస్యంగా బయలుదేరిన ఆ విమానం ఉద్దేశపూర్వకంగా బాలుడి మృతదేహాన్ని ఎయిర్‌పోర్టులో వదిలేసినట్లు ఆ దేశ మీడియా ఆరోపించింది. మరోవైపు స్కర్దు ఎయిర్‌పోర్ట్‌లో ఆ విమానం ల్యాండైన తర్వాత ఈ విషయం తెలుసుకున్న బాలుడి తల్లిదండ్రులు షాక్ అయ్యారు. ఆ విమానయాన సంస్థపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే పొరపాటు జరిగిందని, దీనిని సరిదిద్దుతామని పిఐఎ వివరణ ఇచ్చింది.

## బహిరంగ చర్చకు సిద్ధమైన రాహుల్ గాంధీ..బిజెపి నేత సెటైర్లు

**న్యూఢిల్లీ,మే 11:** లోక్‌సభ ఎన్నికలపై బహిరంగ చర్చలో పాల్గొనాలని కోరుతూ సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తితో సహా కొంతమంది ప్రముఖులు ఇటీవల మోడీ, రాహుల్ గాంధీలకు లేఖ రాశారు. ఆ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, ప్రధాని అందుకు అంగీకరించారని రాహుల్ గాంధీ అన్నారు. ప్రధానమంత్రి మోడీతో చర్చకు సిద్ధమైన కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీపై బీజేపీ అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది కీలక వ్యాఖ్యలు చేశారు. సమస్యలపై ఆయనకున్న అవగాహనను, ఆయన స్థితిగతులను త్రివేది ప్రశ్నించారు. 2024లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్ష ఇండియా కూటమి గెలుస్తుందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుధాన్షు త్రివేది విరుచుకు పడ్డారు. అమేథీ నుంచి నామినేషన్ దాఖలు చేయలేని వ్యక్తి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం గురించి మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. 'మీ పేరు రాహుల్ గాంధీ' అని ఎగతాళి అన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో అమేథీలో స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయిన రాహుల్ గాంధీ ఈ సారి రాయ్‌బరేలీ నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్నారు. రాయ్‌బరేలీలో బీజేపీ అభ్యర్థి దినేష్ ప్రతాప్ సింగ్ బరిలో



ఉన్నారు. అయితే అమేథీ నుంచి రాహుల్ గాంధీ కుటుంబానికి సన్నిహితుడు కిషోర్ లాల్ శర్మ పోటీ చేస్తున్నారు.

## మోడీకి 75 యేళ్లు వచ్చినా ప్రధాని అవుతారు

### కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, మే 11:** నరేంద్రమోడీ మళ్లీ దేశానికి ప్రధానమంత్రి అవుతారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఆయన మూడోసారి పాలనను పూర్తి చేస్తారని చెప్పారు. వచ్చే ఏడాది ప్రధాని మోడీకి 75 ఏళ్లు నిండుతాయని, అప్పుడు ఆయన పదవీ విరమణ చేస్తారని ఢిల్లీ



సిఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్‌ను సిఎం పదవి నుంచి దించుతారని, అమిత్ షాను ప్రధానిని చేస్తారని వ్యాఖ్యానించారు. కాగా, కేజ్రీవాల్ వ్యాఖ్యలపై అమిత్ షా స్పందించారు. హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఈ అంశంపై ఆయన మాట్లాడారు. మోడీజీకి 75 ఏళ్లు నిండినందుకు సంతోషించాల్సిన అవసరం లేదని అరవింద్ కేజ్రీవాల్‌కు, ఇండియా బ్లాక్‌కు నేను చెప్పాలనుకుంటున్నా. మోడీజీ ప్రధాని కాలేరని బిజెపి రాజ్యాంగంలో లేదు. మళ్లీ ఆయనే ప్రధాని అవుతారు. పదవీ కాలాన్ని పూర్తి చేస్తారు అని అన్నారు.

## గవర్నర్ విడియోల పెన్‌డ్రైవ్ ఉంది..మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు



**కోల్‌కతా,మే 11:** రాజ్‌భవన్ ఉద్యోగిపై లైంగిక వేధింపుల ఆరోపణల వ్యవహారంలో గవర్నర్ చూపించిన వీడియో ఎడిటెడ్ అని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. తన వద్ద ఫుల్ వీడియో పెన్‌డ్రైవ్ ఉందన్నారు.పశ్చిమ బెంగాల్ గవర్నర్ సి.వి.ఆనందబోస్ పై ఓ మహిళ చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అయితే, ఆ ఆరోపణలను ఖండించిన గవర్నర్.. ఘటన జరిగినట్లు చెబుతున్న మే 2వ తేదీకి సంబంధించిన సీసీ టీవీ ఫుటేజీని సాధారణ పౌరులకు చూపించారు.దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. ఆ వీడియోలు ఎడిటెడ్ అని ఆరోపించారు. గవర్నర్ ఇంకా తన పదవికి ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు.'ఎడిట్ చేసిన వీడియోను గవర్నర్ విడుదల చేశారు. నేను మొత్తం ఫుటేజీ చూశారు. అందులో దిగ్భ్రాంతి కలిగించే దృశ్యాలున్నాయి.దీంతో పాటు మరికొన్ని వీడియోల పెన్‌డ్రైవ్ నా దగ్గర ఉంది. ఆయన ప్రవర్తన చాలా అభ్యంతరంగా ఉంది' అని దీదీ దుయ్యబట్టారు.'దీదీగిరి సహించబోమని గవర్నర్ అంటున్నారు. కానీ ఆయన దాదాగిరి ఇక పని చేయదు. మహిళలపై వేధింపులకు పాల్పడిన ఆయన పదవి నుంచి దిగిపోవాలి. ఇంతవరకు ఎందుకు రాజీనామా చేయలేదో కారణాలు చెప్పాలి. ఆయన గవర్నర్‌గా ఉన్నంతకాలం నేను రాజ్‌భవన్‌కు వెళ్లను'అని మమత అన్నారు. గత నెల 24న, ఈనెల 2న గవర్నర్ తనతో అభ్యంతరకరంగా ప్రవర్తించారని రాజ్‌భవన్‌లో పనిచేసే ఓ కాంట్రాక్టు మహిళా ఉద్యోగి పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఉద్యోగ విషయమై తనను గవర్నర్ రెండుసార్లు పిలిపించారని, ఆ రెండు సందర్భాల్లో వేధింపులకు గురి చేసినట్లు ఆమె ఆరోపించారు. అయితే వీటిని ఆనంద్‌బోస్ కొట్టిపారేసారు. ఈ క్రమంలో నాటి సీసీ టీవీ దృశ్యాలను గవర్నర్ సాధారణ పౌరులకు చూపించారు. అయితే, దీనిపై బాధితురాలు అభ్యంతరం వ్యక్తం చేశారు.తన ముఖాన్ని బ్లర్ చేయకుండా వాటిని బయటపెట్టారని ఆవేదన చెందారు. దీనిపై రాష్ట్రపతికి లేఖ రాయనున్నట్లు తెలిపారు.


## జునాగఢ్‌జిల్లా బిజెపిలో లుకలుకలు

## బిజెపి అభ్యర్థి ఓటమికి పార్టీనేతల కుట్రలు

**అహ్మదాబాద్, మే 11:** మూడో దశ సార్వత్రిక ఎన్నికల్లో గుజరాత్ స్థానాలకు ఎన్నికలు ముగిసినా పార్టీలో అంతర్గత కుమ్ములాటలు బయటపడ్డాయి. కాంగ్రెస్‌మాజీ సభ్యుడు బిజెపిలో ఇటీవలే చేరిన అరవింద్ లాదాని పార్టీఅధ్యక్షుడు సిఆర్‌పాటిల్, ప్రధానకార్యదర్శి రత్నాకర్‌కు లేఖరాస్తూ తన ఓటమికి మాజీ మంత్రి జవహర్ చావ్డా కుటుంబం పనిచేసిందని ఆరోపించారు. మనవదార్‌ఉప ఎన్నికలో జవహర్ కావాలనే తన ఓటమికి కృషిచేసారని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలతోపాటే ఐదు అసెంబ్లీ స్థానాలకు గుజరాత్‌లో ఈనెల 7వ తేదీ ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. లాదాని మనవదర్ స్థానంనుంచి పోటీచేసారు. ఈస్థానం జునాగఢ్ జిల్లాలో ఉంది. మనవదర్ ఎమ్మెల్యే జవహర్ చావ్డా ఆయన కుమారుడు కూడా తన ఓటమికి ప్రచారంచేసారన్నారు. మాజీ ఎమ్మెల్యే కుమారుడు రాజ్ చావ్డా, జవహర్ కుమారుడు సుమారు వెయ్యిమంది బిజెపికార్యకర్తలతో తన ఫ్యాక్టరీలో రహస్య సమావేశం నిర్వహించారన్నారు. ఈసభలోనే చావ్డాకుమారుడు కార్యకర్తలను కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి పనిచేయాలని సూచించారని, తన తండ్రి ఓటమికి ప్రతీకారం తీర్చుకుందామని పిలుపు ఇచ్చాడని లాద్వాని తన ఫిర్యాదులో వివరించారు. జవహర్‌చావ్డా 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే స్థానంనుంచి లాదాని చేతిలోనే ఓటమి పాలయ్యారు. ఇపుడు అదే కక్షతో తన ఓటమికి తండ్రీకొడుకులు పనిచేసారని లాదాని రాష్ట్ర బిజెపి హైకమాండ్‌కు ఫిర్యాదు చేసారు.



## బిజెపి నేతపై లైంగిక వేధింపుల కేసు



**బెంగళూరు, మే 11:** కర్ణాటకలో ప్రజ్వల్‌రేవణ్ణ లైంగిక వేధింపుల కేసులతో జెడిఎస్ సతమతం అవుతుంటే ఇపుడు బిజెపికి కూడా అదే సమస్య వచ్చిపడింది. బిజెపి నాయకుడు దేవరాజె గౌడ ఒకదళిత మహిళపై గడచిన పదినెలలుగా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు ఆ మహిళ ఫిర్యాదుచేయడంతో దేవరాజును కూడా పోలీసులు అదుపులోకితీసుకున్నారు. హసన్ పోలీస్‌స్టేషన్‌లో గత ఏప్రిల్1వ తేదీనే పోలీసులు కేసునమోదుచేసారు. ప్రజ్వల్‌రేవణ్ణ సెక్స్ కుంభకోణాలు వెలుగులోకి రావడంతో ఇపుడు దేవరాజ్‌గౌడ కేసు కూడా వెలుగులోకి వచ్చింది. అంతేకాకుండా దళిత మహిళ గౌడపై ఎస్సీ ఎస్టీ కేసు కూడా నమోదుచేసారు. చిత్రదుర్గలో అదుపులోనికి తీసుకున్న పోలీసులు హసన్‌కు తీసుకువచ్చి కేసు విచారణచేస్తున్నారు. గతంలో ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక వేధింపుల గురించి ఇదే దేవరాజ్ బిజెపి నాయకత్వానికి ఫిర్యాదులుచేస్తూ హసన్ టికెట్‌మళ్లీ ఆతడికే ఇవ్వవద్దని కూడా పార్టీ హైకమాండ్‌ను హెచ్చరించారు. తన ఆస్తుల అమ్మకానికి సంబంధించి సాయం చేస్తానని నమ్మబలుకుతూ దేవరాజ్ గడచిన పదినెలలుగా తనపైలైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని ఆమహిళ ఆరోపించింది. ఆమహిళ భర్తకూడా గౌడపై ఫిర్యాదుచేస్తూ తన ఇంట్లోకిచొరబడి దూషిస్తూ తనను బెదిరించారని వేరొక ఫిర్యాదుచేసాడు. రహస్యప్రాంతాలకు తీసుకువెళ్లి ఆమెపై లైంగిక దాడికి పాల్పడేవాడని, ధిక్కరించిన వారిని చంపేస్తానని, కుటుంబాన్ని హతమారుస్తానని బెదిరించేవాడని ఈ దళిత భార్యాభర్తలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## 'పోల్' పదనిసలు



శనివారం ఉత్తరప్రదేశ్‌లోని కనౌజ్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న సమాజ్‌వాది పార్టీఅధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్

## పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై నమ్మకంలేనివారితో పొత్తు పెట్టుకోను

### ఎన్డీయేలో చేరాలన్న మోడీకి పవార్ స్పందన..



**ముంబై, మే 11:**నకిలీ ఎన్సీపీ అంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలపై ఎన్సీసీ (శరద్ చంద్ర పవార్) చీఫ్ శరద్‌పవార్ స్పందించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని వారితో(బీజేపీ) తాను ఎప్పటికీ పొత్తుపెట్టుకోనని స్పష్టం చేశారు. మహారాష్ట్రంలోని సందూర్ బార్‌లో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ మాట్లాడుతూ శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గానికి ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన వర్గాన్ని ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్‌లో విలీనమై ఉనికి కోల్పోవడంకన్నా అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండేతో చేతులు కలపాలని సూచించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఎన్డీయేలో చేరాలని తెలిపారు.'గత 40-50 ఏళ్లుగా మహారాష్ట్రకు చెందిన ఓ ప్రముఖ నాయకుడు (శరద్ పవార్) రాజకీయాల్లో క్రియాశీలంగా ఉన్నారు. బారామతి లోక్‌సభ స్థానంలో పోలింగ్ తర్వాత ఏమవుతుందో అని ఆయన ఆందోళన చెందుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. జూన్ 4 అనంతరం చిన్నపార్టీలు మనుగడ కోసం కాంగ్రెస్‌లో విలీనం చేయాలని ఆయన అంటున్నారు' అని మోడీ తెలిపారు. నకిలీ ఎన్‌సీపీ,నకిలీ శివసేన ఇదే ఆలోచనతో ఉన్నట్లు శరద్‌పవార్, ఉద్ధవ్ ఠాక్రేల పార్టీల గురించి ఎద్దువా చేశారు.దీనిపై శరద్ పవార్ మాట్లాడుతూ మోడీ ఆఫర్‌ను తిరస్కరిస్తున్నట్లు చెప్పారు. తాను గాంధీ-నెహ్రూ భావజాలాన్ని ఎన్నడూ వదులుకోనని, ముస్లిం వ్యతిరేక విధానాలు అవలంబించే వారితో చేతులు కలపనని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ, బీజేపీ నేతల్లో ఓటమి తాలుకు భయం కన్పిస్తోందని, అందుకే తన ప్రసంగాన్ని మతపరమైన వ్యాఖ్యలు చేస్తూ తమపై వస్తున్న ప్రతికూలతను మార్చుకోవాలని ప్రయత్నిస్తున్నారంటూ మండిపడ్డారు. మోడీ పాలనలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ముప్పు పొంచి ఉందన్నారు. ఇందుకు సీఎంలు అరవింద్ కేజ్రీవాల్, హేమంత్‌సొరెన్‌లను అరెస్టు చేసిన ఉదాహరణలను ఆయన ప్రస్తావించారు. 'కేజ్రీవాల్, సొరెన్‌లను అరెస్ట్ చేసి కటకటాల వెనక్కినెట్టారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర నాయకత్వం పాత్ర లేకుండా ఇదిసాధ్యం కాదు. ప్రజాస్వామ్యం వ్యవస్థపై వారికి ఎంత విశ్వాసం ఉందో ఇది తెలియజేస్తోంది. ప్రధానమంత్రి మోడీ ఇటీవలి ప్రసంగాలు వర్గాల మధ్య చీలికలు సృష్టించేలా ఉన్నాయి. మోడీ ప్రసంగాలు ప్రధాని పదవికి తగినవి కావు. ఇది దేశానికి ప్రమాదకరం. శివసేన(యూబీటీ), ఎన్సీపీలను నకిలీ అని విమర్శించడం సరి కాదు. డూప్లికేట్ అని పిలిచే హక్కు ఆయనకు ఎవరిచ్చారు? అని శరద్ మండిపడ్డారు.

## వరుణ్ సమర్థుడైన నాయకుడు: మేనకా గాంధీ

**న్యూఢిల్లీ, మే 11:**తన కుమారుడు వరుణ్ గాంధీ సమర్థుడైననాయకుడని ఆయన తల్లి మేనకా గాంధీ స్పష్టం చేశారు.అతడిపై తనకు విశ్వాసం ఉందన్నారు. కొందరు ఎంపీలు అయి రాజకీయ నాయకులవుతారు.మరి కొందరు ఎంపీ అవకుండానే రాజకీయ నాయకులవుతారన్నారు. అందుకు మాజీ ప్రధాని చంద్రశేఖర్ అంశాన్ని ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. ఈ ఎన్నికల్లో పిలిబిత్ లోక్ సభస్థానాన్ని వరుణ్ గాంధీకి బీజేపీ అగ్రనాయకత్వం కేటాయించలేదు. దీంతో వరుణ్ గాంధీ భవిష్యత్ ఏమిటంటూ విలేకర్లు అడిగిన ప్రశ్నకు మేనకాగాంధీ పైవిధంగా సమాధానమిచ్చారు. అయితే పార్టీ నిర్ణయాన్ని తాను వ్యతిరేకించనని గౌరవిస్తానని ఆమె తెలిపారు.ఎన్నికల బరిలో ఎవరిని అభ్యర్థులుగా నిలపాలనేది పార్టీ నిర్ణయిమన్నారు. సుల్తాన్‌పూర్ నుంచి మరోసారి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలవడం పట్ల మేనకా గాంధీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గ ప్రజలకు మరోసారి సేవచేసుకునే అవకాశం తనకు కలిగిందన్నారు. ఇక సుల్తాన్‌పూర్ పొరుగున



ఉన్న రాయ్‌బరేలీ నుంచి బరిలో దిగిన రాహుల్‌గాంధీ స్పందించేందుకు ఆమె నిరాకరించారు.అలాగే రాహుల్ గాంధీ అత్యంత సన్నిహితుడు శ్యామ్ పిట్రో ఇటీవల చేసిన వారసత్వ పన్ను వ్యాఖ్యలపై మేనకాగాంధీ స్పందించారు.ఈ విధానాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. గత ఎన్నికల్లో వరుణ్ గాంధీ పిలిబిత్ లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించారు. అయితే ఈ ఎన్నికల్లో ఆ లోక్‌సభ స్థానాన్ని మరొకరికి బీజేపీ కేటాయించిన సంగతి తెలిసిందే.ఆ క్రమంలో విలేకర్లు అడిగిన ప్రశ్నకు మేనకా గాంధీ పైవిధంగా స్పందించారు.


## ఇండోర్‌లో బిజెపిని ఓడించేందుకు కాంగ్రెస్ 'నోటా' ప్రచారం

**న్యూఢిల్లీ, మే 11:** ఇండోర్ లోక్‌సభ అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకోవడం, ఆ తర్వాత బిజెపిలో చేరడం వంటి గాయాలతో సతమతమవుతున్న కాంగ్రెస్ బిజెపి, ఎన్డీయే కూటమి అభ్యర్థులకు గుణపాఠం చెప్పేందుకు కసరత్తులుచేస్తోంది. అధికార పార్టీకి గట్టిషాక్ ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఇపుడు నోటాపై ఫోకస్ పెట్టింది. 1989 తర్వాత కాంగ్రెస్ పార్టీ ఇండోర్ నియోజకవర్గం గెలుచుకున్న సందర్భంలేదు. ఓటర్లపరంగా భారీ సంఖ్యలో ఉంది. వైశాల్యం కూడా ఎక్కువే. ఈసారి కనీసం అభ్యర్థిని దించే పరిస్థితుల్లో కూడా పార్టీ లేదు. బిజెపి నామిని సిట్టింగ్ ఎంపి శంకర్ లాల్వానీ పోటీకి దిగితే కాంగ్రెస్ ఈసారి అక్షయ్‌కాంతిబామ్‌కు టికెట్ ఇచ్చింది. అయితే నామినేషన్ల ఉపసంహరణ గడువు రోజు అనూహ్యంగా అభ్యర్థి పోటీనుంచి తప్పుకోవడంతో ఇపుడుకాంగ్రెస్‌కు అభ్యర్థి కరువయ్యాడు. పార్టీ గుర్తుపై పోటీచేసేందుకు ప్రత్యామ్నాయ అభ్యర్థికి అవకాశం లేకపోవడం, హైకోర్టు కూడా తిరస్కరించడంతో ఇపుడు కాంగ్రెస్ పార్టీ నోటా ప్రచారం చేపట్టింది. ఇప్పటికీ ఇండోర్‌లో 13 మంది




అభ్యర్థులు పోటీలో ఉన్నా వారెవ్వరూ బిజెపి అభ్యర్థికి పోటీ ఇవ్వలేరని తేలడంతో కాంగ్రెస్ పార్టీప్రధానంగా నోటా ప్రచారంచేపట్టింది. నాలుగోదశ ఎన్నికల్లో అంటే సోమవారం పోలింగ్‌లో ఇండోర్‌నియోజకవర్గం కూడా ఉంది. రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ జీతూ పట్వారి మాట్లాడుతూ పార్టీ ఇతర అభ్యర్థులు ఎవ్వరికీ మద్దతివ్వదని, అందువల్ల ప్రజలను నోటాకే వేయాలని ప్రచారంచేస్తూ బిజెపిని శిక్షించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సజ్జన్‌వర్మ, మరో సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు శోభా ఓఝూ కూడా ఇదేవిధంగా నోటాకు విస్తృత ప్రచారం చేస్తున్నారు.

## ఎన్నికలసభలో తడబడిన బీహార్ సిఎం నితీష్‌కుమార్



**హాజీపూర్, మే 11:** సార్వత్రిక ఎన్నికల సమరంలో నాయకుల చేసే ప్రసంగాల్లో చిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. బీహార్ సీఎం నితీష్‌కుమార్ ఎల్జేపి నేత చిరాగ్ పాశ్వాన్‌కు మద్దతుగా జరిగిన ఎన్నికల సభ లో చిరాగ్‌జీని గెలిపించండి అనడానికి బదు లుగా దివంగత కేంద్రమంత్రి చిరాగ్‌తండ్రి రామ్‌విలాస్‌జీని గెలిపించండి అంటూపిలుపు నిచ్చారు. దీనితో అటు సభికులు, ఇటు వేదికపై ఉన్న నాయకులు కూడా అవాక్కయ్యారు. దీనితో తన పొరపాటును తెలుసుకుని సరిదిద్దుకునే యత్నం చేసిన నితీష్‌కుమార్ రామ్‌విలాస్ తదుపరి తరం యువనేత చిరాగ్‌పాశ్వాన్‌ను ఈసారి మీరు ఓటువేసి ఆశీర్వదించాలంటూ మరో సారి పిలుపునిచ్చారు. 2020సంవత్సరంలో రామ్‌విలాస్ చనిపోయిన తర్వాత ఆసీటులో ఆయన సమీ పబంధువు పశుపతి పరాస్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎల్జేపిలో చీలిక రావడం ఆపై చిరాగ్‌పాశ్వాన్ మోడీకే మద్దతు ప్రకటించి ఎన్డీయేకే విధేయునిగా మారాడు.

## సామాన్యుల వాహనాలతోపాటు అధికారుల వాహనాల తనిఖీ

**-తహశీల్దార్ వాహనంతోపాటు ఎన్నికల విధుల వాహనాల తనిఖీలు**
**-దగ్గరుండి తనిఖీ చేయించిన అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న**

ఉరవకొండ, మే 11 ప్రభాతవార్త



తహశీల్దార్ వాహనాన్ని కూడా దగ్గరుండి తనిఖీ చేయిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న

సామాన్యుల వాహనాలతోపాటు అధికారులు, ఎన్నికల విధుల్లో ఉన్న వాహనాలను సైతం క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న అన్నారు. శనివారం ఉదయం అసిస్టెంట్ కలెక్టర్ ఉరవకొండకు చేరుకొని స్థానిక మండల కాంప్లెక్ ఆవరణంలో నిలిపి ఉంచి సెక్టార్ ఆఫీసర్లకు కేటాయించిన వాహనాలతోపాటు అటుగా వెళుతున్న తహశీల్దార్ వాహనాన్ని కూడా ఆపి ఆమె దగ్గరుండి క్షుణ్ణంగా తనిఖీ చేయించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న విలేఖరులతో మాట్లాడుతూ స్పెషల్ పోలీస్ అబ్జర్వర్, జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సామాన్యులతోపాటు డీఎస్పీ స్థాయి వరకు ప్రతి ఒక్క అధికారి, ఎన్నికల విధుల్లో ఉన్న వాహనాలను సైతం క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టామన్నారు. వాహన తనిఖీలకు అందరూ సహకరించాలని కోరారు.

## శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

గుత్తి, మే 11 ప్రభాతవార్త



జెవివి నాయకులు పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

నేటి ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరూ మూఢ విశ్వాసాలు విడనాడి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రంగన్న పేర్కొన్నారు. జెవివి ఆధ్వర్యంలో చేపట్టనున్న భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించి కరపత్రాలను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైంటిఫిక్ టెంపర్, ట్రైన్స్ టెక్నాలజీ, పర్యావరణం, నీటి వనరులు, ఆరోగ్యం, వ్యవసాయం, విద్యా రంగం, సామాజిక రక్షణ అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు వెంకటరామిరెడ్డి, రామాంజినేయులు, గురుశంకర్, జయరంగారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, కుళ్లాయిబాబు, రామదాసు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సాయుధబలగాల కవాతు

గుత్తి, మే 11 ప్రభాతవార్త



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఎన్నికల ప్రచారం ముగిసి సోమవారం పోలింగ్ జరగనున్న నేపథ్యంలో పోలీసులు కేంద్ర సాయుధ బలగాలు సంయుక్తంగా అత్యంత సమస్యాత్మక, నమస్యాత్మక గ్రామాలు, ప్రాంతాల్లో శనివారం విస్తృతంగా కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్ఐ రబీరసూల్‌లు స్థానిక పోలీసు సిబ్బందితో పాటు పారా మిలటరీ దళాలు, నాగాలాండ్ కేంద్ర బలగాలతో గుత్తి, గుత్తిఆర్ఎస్‌లో కవాతు నిర్వహించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలైన కొజ్జేపల్లి, అబ్బేదొడ్డి, మామడూరు, తొండపాడు, జక్కలచెరువు, బసినేపల్లి గ్రామాల్లో పర్యటించారు. ప్రజలు ఎలాంటి ఘర్షణలకు తావివ్వరాదన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం జరిగిందని ప్రజలు సమూహంగా వుండరాదని హెచ్చరించారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు.

## బలిజల ఐక్యతను చాటుదాం

**- సంఘంనాయకులు డాక్టర్ సూర్యనారాయణ**

సోమందేపల్లి, మే 11 ప్రభాతవార్త



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సూర్యనారాయణ

రాష్ట్ర వ్యాప్తగా అధిక సంఖ్యలో బలిజలు ఉన్నారని అయితే వారి మధ్య సమన్వయ లోపంతో అన్ని రంగాల్లో వెనుకబడి పోయారని, ఇప్పటికైనా బలిజ కులస్తులు ఐక్యతను చాటాలని ఆ సంఘం మండల నాయకులు డాక్టర్ సూర్యనారాయణ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని కొత్తపల్లి వద్ద ఉన్న రంగ థియేటర్‌లో బలిజ కులస్తుల ఆత్మీయ సదస్సును ఏర్పాటు చేశారు. సభకు రాయలసీమ బలిజ సంఘం నాయకులు నరసింహారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయాల్లో తప్పా మరే సమయంలో బలిజలు అక్కడకు రారని, ఇప్పటికైనా తారతమ్యాలు వీడి ఐక్యతనుచాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో 70 శాతంపైగా బలిజలు ఉన్నారని అయినప్పటికీ రాజకీయంగా వారికి సరైన నాయకత్వం లేక సమాజంలో ఎప్పటికప్పుడు అణచి వేతకు గురవుతున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలు జరుగుతుండటంతో తమదైన శైలిలో బలిజలు స్పందించాలని సమాజ హితవుకోరే పార్టీలను బలపర్చాలన్నారు. కార్యక్రమంలో మండల బలిజ సంఘం నాయకులు పులివెందుల నారాయణస్వామి, జెసిబి రంగ, పిజి మణి, అశ్వర్థ, మహిళ నాయకురాలు నాగమణిలతోపాటు వందలాది మంది బలిజలు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం

ఉరవకొండ, మే 11 ప్రభాతవార్త



శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం వైశాఖ శుద్ధ చవితి శనివారం సాయంత్రం లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ పర్యవేక్షణలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి ్చగా ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మంచి చేశా కాబట్టే ధైర్యంగా ఓట్లు అడుగుతున్నా..!

**-నియోజకవర్గంలో 10వేల మంది పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చాం**
**-వైఎస్సార్‌సీపీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి**

ఉరవకొండ, మే 11 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చి తాను ఎమ్మెల్యే కాకపోయినా నియోజకరవ్గ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో భాగస్వామినై కరోనా కష్టాలు వెంటాడినా నియోజకవర్గానికి చేతనైనంత అభివృద్ధి చేశానని అందుకే ప్రజల్లోకి వెళ్లి తనకు ఓట్లు వేయాలని ధైర్యంగా అడుగుతున్నానని వైఎస్సార్‌సీపీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి చూడలేని కేశవ్ చిల్లర విమర్శలు చేస్తున్నారని వాటికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని నేనేంటో నియోజకర్గ ప్రజలకు బాగా తెలుసన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నియోజకవర్గంలో 10వేల మంది పేదలకు ఇంటిస్థలం పట్టాలిచ్చామని ఒక్క ఉరవకొండ పట్టణంలోనే 3.200 మంది ఇంటి స్థలాలు ఇచ్చి ఇళ్ళు నిర్మించామన్నారు. సీఎంఆర్ఎఫ్ సాయం దాదాపు 5 కోట్ల రూపాయలు అవసరమైన వారికి అందించామన్నారు. కేశవ్ హయాంలో జరిగిన అభివృద్ధి, ఈ ఐదేళ్ళలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకొని మంచి జరిగిందని అనుకుంటే ప్రజలు వైఎస్సార్‌సీపీకు ఓట్లు వేయాలని ఆయన కోరారు. ఉరవకొండ కొండపై వైఎస్సార్‌సీపీ జండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఏ గ్రామంలో ప్రచారానికి వెళ్లినా ప్రజల నుండి అపూర్వ ఆదరణ లభించిందని వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలనపై ప్రజలు ఎంతో విశ్వాసంతో ఉన్నారనా ్నరు. తాను గెలవబోతున్నానని రాష్ట్రంలోనూ వైఎస్సార్‌సీపీ రెండవసారి అధికారంలోకి రాబోతోందని ఈసారి గెలిస్తే నియోజకవర్గంలో మంజూరై వివిధ కారణాలతో పెండింగ్‌లోవున్న అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తానన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్యను మొదటి మూడు నెలల్లో పరిష్కారినికి కృషి చేస్తానని, బాలికల జూనియర్ కళాశాల, రైతులకు హంద్రీనీవా ద్వారా సాగునీటిని అందించడానికి పక్కా ప్రణాళికతో ముందుకెళతానన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో హత్యా రాజకీయాలను పయ్యావుల కుటుంబం ప్రోత్సహించడంవల్ల అనేక హత్యలు, దౌర్జన్యాలు జరిగాయని, పోలీస్ స్టేషన్ పక్కనే అర్అండ్‌బీ అతిథి గృహంలో వారి అనుచరులు హత్య చేసిన విషయం ప్రజలకు తెలిసిందేని ఆరోపించారు. ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ఎక్కడా రాజకీయ హత్యలు జరుగలేదని, దౌర్జన్యాలను ప్రోత్సహించలేదన్నారు.

**రూ.2,500 కోట్లతో సంక్షేమం, రూ.1,000 కోట్లతో అభివృద్ధి:**

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గడిచిన ఐదేళ్లలో నియోజకవర్గంలో ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా 2,500 కోట్ల రూపాయల లబ్దిని చేకూర్చామని వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఎక్కడా పార్టీలు, కులాలు, మతాలు చూడలేదని అర్హులందరికీ ప్రయోజనం చేకూర్చామన్నారు. మరో 1,000 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నాఉ. ఉరవకొండలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు ఖచ్చు చేశామని, 23 గ్రామాలకు రోడ్లు నిర్మించి, తాగునీటి పైప్‌లైన్లకై 15 కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. టెండర్లు పూర్తి అయిన తరువాత పనులు జరుగకుండా కేశవ్ అడ్డుకోవడంతో ఆగిపోయాయన్నారు. తాను ప్రజలకు జవాబుదారినని గ్రామాల్లో ఎవరికెంత ప్రజా బలం ఉందో ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రచారంలో కేశవ్ నన్ను తిట్టేందుకు అధిక ప్రాధాన్యతనిచ్చారని తాను వాటి గురించి మాట్లాడి సమయం వృధా చేయనన్నారు. డబ్బులు వెదజల్లి నా వెంట ఉన్న నాయకులను ఆయన కొంటున్నారని నాయకులు పోతే పోవచ్చుగాని జనం మా వెంటే ఉన్నారన్నారు. ఓటమి హయంతోనే టీడీపీ అభ్యర్థి కేశవ్ ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులను బెదిరిస్తూ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఉద్యోగులపై ఎన్నికల కమీషన్‌కు పిర్యాదు చేసి వేదింపులకు గురి చేస్తున్నారని ఓడిపోతాననే భయంలో ఆయనలో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ధర్మం తనవైపే ఉందని కచ్చితంగా గెలుస్తానని వై.విశ్వేశ్వరరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## 20వ తేదీ నుంచి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**- 28న లక్ష్మినరసింహస్వామి బ్రహ్మ రథోత్సవం**
**- వాల్ పోస్టల ఆవిష్కరణలో ఆలయ ఈఓ కె.విజయ్‌కుమార్**

ఉరవకొండ, మే 11 ప్రభాతవార్త



లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లు విడుదల చేస్తున్న ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, అర్చకులు, సిబ్బంది

జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన మండల పరిధిలోని పెన్న హోబిళ క్షేత్రంలో వెలసిన లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం వైశాఖ శుద్ధ ద్వాదశి ఈనెల 20వ తేదీ సోమవారం నుండి అష్టమి ఈనెల 31వ తేదీ శుక్రవారం వరకు జరుగుతాయని ఆలయ కార్యనిర్వాహణ అధికారి కె.విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన ఆలయంలో బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లు, బుక్‌లెట్లను అర్చకులు, ఆలయ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈఓ కె.విజయ్‌కుమార్ మాట్లాడుతూ 20న శుద్ధ ద్వాదశి సోమవారం శ్రీవారి ఉత్సవమూర్తులు ఆమిద్యాల గ్రామం నుండి పెన్నహోబిళం చేరుతాయని రాత్రి కలశ స్థాపన మంగళహారతి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 21న త్రయోదశి మంగళవారం ఉదయం ధ్వజారోహనం, రాత్రి ప్రాకారోత్సవం జరుగుతుందన్నారు. 22న చతుర్ధశి బుధవారం ఉదయం సింహ వాహనోత్సవం, రాత్రి చంద్రప్రభ వాహనోత్సవం, 23న పౌర్ణమి గురువారం రాత్రి గోవాహన, శేషవాహనోత్సవాలు, 24న పాడ్యమి శుక్రవారం రాత్రి హంసవాహనోత్సవం, 25న విదియ శనివారం రాత్రి హనుమంత వాహనోత్సవం జరుగుతుందన్నారు. 26న తదియ ఆదివారం రాత్రి గరుడ వాహనోత్సవం, అనంతరం కళ్యాణోత్సవం జరుగుతుందన్నారు. 27న చవితి సోమవారం ఉదయం సూర్యప్రభ వాహనోత్సవం, రాత్రి ఐరావత వాహనోత్సవం జరుగుతుందన్నారు. 28న పంచమి మంగళవారం ఉదయం 10 గంటలకు మడుగుతేరు, సాయంత్రం బ్రహ్మ రథోత్సవం జరుగుతుందన్నారు. 29న షష్టి బుధవారం రాత్రి అశ్వవాహనం, 30న సప్తమి గురువారం రాత్రి ధ్వజా అవరోహనం, 31న అష్టమి శుక్రవారం ఉత్సవ విగ్రహాలు పెన్నహోబిళం నుండి ఆమిద్యాలకు తరలి వెళుతాయని దీంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని వివరించారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## మరో ఆరుగురు యానిమేటర్ల తొలగింపు

**-14కు చేరిని తొలగించిన యానిమేటర్ల సంఖ్య**

ఉరవకొండ, మే 11 ప్రభాతవార్త

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడంతో క్రమశిక్షణ చర్యల్లో భాగంగా తొలగించిన డీఆర్‌డీఏ-వైకేపీ యానిమేటర్ల సంఖ్య 14కు చేరింది. తాజాగా మరో ఆరుగురు యానిమేటర్లను తొలగిస్తూ డీఆర్‌డీఏ పీడీ ఉత్తర్వులు వెలువరించారు. తాజాగా తొలగించబడిన యానిమేటర్లలో డి.వరలక్ష్మి, రబియా, కె.మహాలక్ష్మి, సి.బ్రమేశ్వరి, యం.జ్యోతి, యస్.పుష్పావతిలు ఉన్నారు. వీరందరూ మాజీ ఎంపీపీ ఇంట్లో జరిగిన సమావేశానికి హాజరుకావడంతో వారిని తొలగించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరొక్క మారు ఆశీర్వదించండి

**- ఎన్నికల ప్రచారంలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి**

చెన్నేకొత్తపల్లి, మే 11 ప్రభాతవార్త



మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరొక మారు ఆశీర్వదించండి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కోరారు. శనివారం తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండల నాయకులతో కలిసి చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి, వందలాది మంది వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలోప్రజలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబము లబ్ది పొందినదని ఈ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే అన్నారు. హిందూపురం ఎంపి బోయ శాంతమ్మ అక్కను, రాప్తాడు ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధజారంలోకి వస్తే అన్ని సంక్షేమ ప థకాలు రద్దవుతాయన్నారు. వారి మాటల మాయలో పడవద్దని అన్నారు. వైఎస్ఆర్‌సిపికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సానే రాజారెడ్డి, మేడాపురం సూరి మండల కన్వీనర్, నర్సి రెడ్డి, జడ్పిటిసి మైలవరం గోవింద్‌రెడ్డి, ఎంపిపి మజ్జిగ అంజలి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేశవ్ కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దు..!

**- 20 ఏళ్ళు ఎమ్మెల్యేగా ఏమీ చేయలేనోడు ఇప్పుడు చేస్తాడంట**
**- రోడ్ షోలో వైఎస్సార్‌సీపీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి**

ఉరవకొండ, మే 11 ప్రభాతవార్త



రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న వై.విశ్వేశ్వరరెడ్డి

తల్లికి బువ్వ పెట్టనోడు పిన్నమ్మకు బంగారు గాజులు కొనిస్తా అంటే ఎలా నమ్ముతామని ఉరవకొండ టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ మాటలు కూడా అలాగే ఉన్నాయని 20 సంవత్సరాలు ఎమ్మెల్యేగా, మూడేళ్ళు ఎమ్మెల్సీగా ఉండి నియోజకవర్గానికి ఏమీ చేయలేదని ఇప్పుడు అది చేస్తా ఇది చేస్తానంటున్నారని వైఎస్సార్‌సీపీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండలో భారీ రోడ్ షో నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ విగ్రహం కూడలిలో ప్రచార రథం పైనుండి వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి కేశవ్‌పై విమర్శలు గుప్పించిన ఆయన మాయమాటలు చెప్పే ఆయన్ను ఎవరూ నమ్మే పరిస్థితులు లేదని ప్రజల కష్టాలను ఏనాడు పట్టించుకోలేదన్నారు. తనపై నమ్మకముంచి ఓట్లు వేసి గెలిపిస్తే ఉరవకొండ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఓటర్లు ఈవీఎం యంత్రంలో ఎంపీ, ఎమ్మెల్యేకు చెందిన 4వ నంబర్‌లోవున ్న ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారీగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి

**-ఉరవకొండలోని పలు కాలనీల్లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్**

ఉరవకొండ, మే 11 ప్రభాతవార్త



ఉరవకొండలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు

ఈనెల 13న సోమ వారం జరిగే ఎన్నికల్లో స్వేచ్ఛగా ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినయోగించుకోవాలని ఉరవకొండ యుపీఎస్ సీఐ నరేష్ బాబు సూచించారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు సోమవారం సమస్యాత్మ కమైప పట్టణంలోని క్లాక్ టవర్ కూడలి మొదలు గుంతకల్లు రోడ్డు, పాతపేట, నెహ్రూ కాలనీ, వడ్డేవీధి, జోగప్పబావి వీధి, లాలుస్వామి గుడి వీధి, జెండాకట్ట, కామన్నకట్ట, అంబేద్కర్‌నగర్, 10వ వార్డు, ఇందిరానగర్ కాలనీల్లో కేంద్ర సాముధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో ప్రజలతో ముఖాముఖి నిర్వహించి ఎక్కడైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రశాతం వాతావరణం కల్పిస్తామని స్వేచ్ఛగా ఓటు వేయాలని కోరారు. శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కల్పించాలని ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఎన్నికల నియమ నిబంధనలు అందరూ పాటించాలని, గొడవలు, పోట్లాలకు దిగవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సీఐతోపాటు ఏపీఎస్పీ బెటాలిన్ పోలీసు సిబ్బంది, యుపీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలి

**-బీఎల్ఓలతో సమావేశంలో ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్**



బీఎల్ఓలతో సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ, ఎంసీసీ అధికారి యం.డి.అమృత్‌రాజ్

ఉరవకొండ, మే 11 ప్రభాతవార్త

ఎన్నికల్లో అప్పగించిన బాధ్యతలను ప్రతి బీఎల్‌లో సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ, ఎంసీసీ అధికారి యం.డి.అమృ త్‌రాజ్ సూచించారు. పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం ఆయన తహశీల్దార్ శ్రీనివాసులుతో కలిసి బీఎల్ఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్ మాట్లాడుతూ బీఎల్ఓలు పోలింగ్ స్టేషన్‌లో ఎన్నికల విధులకు నియమించబడిన పీఓ, ఏపీఓ, ఓపీఓలకు భోజనం, స్నాక్స్, టీ తదితర ఏర్పాట్లు చేయడంతోపాటు పోలింగ్ కేంద్రంలో సరిపడా ఫర్నిచర్ సమకూర్చుకొని హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. శానిటేషన్ పనులు చూసుకొని ఆరోగ్య, ఆశ కార్యకర్తలతో వైద్య సదుపాయం కల్పించాల్సి ఉంటుందన్నారు. 12వ తేదీ సాయంత్రం నుండి 13న పోలింగ్ ముగిసే వరకు అన్ని ఏర్పాట్లు దగ్గరుండి చూసుకోవాలన్నారు. అనంతరం ఎంపీడీఓ లాడ్జీలు, కళ్యాణ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి 12, 13 తేదీల్లో వాటిని మూసివేయాలని ఆదేశించారు.

## ఎవరు అభివృద్ధి చేశారో.. రాప్తాడు ప్రజలు గమనించండి

**- ప్రకాష్‌రెడ్డి..జూన్ 4 నుంచి మాజీ ఎమ్మెల్యే కాబోతున్నారు**
**- పరిటాల రవితో చెంప దెబ్బతిన్న సంగతి మర్చిపోయినట్టున్నారు**
**- ఇన్ని రోజులు మీరు చేసిన దురాఘతాలు చాలు ఇక**
**- ల్యాండ్ టైటిలింగ్ యాక్టు ప్రతులను దహనం చేసిన సునీత**

రామగిరి, మే 11 ప్రభాతవార్త



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాలసునీత


2014 నుంచి 2019 వరకు నా పాలన చూశారు.. 2019 నుంచి ఇప్పటి వరకు ప్రకాష్‌రెడ్డి పాలన కూడా చూశారు. మీకు ఎవరు న్యాయంచేశారు. ఎవరు అభివృద్ధి చేశారో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. చివరిరోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె సొంత మండలమైన రామగిరి ప్రాతంలో పర్యటించారు. రామగిరి మండలం కొత్తగాదికుంట, మాదాపురం, నసనకోట, ముత్యాలంపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు మొత్తం తరలివచ్చిన సునీతకు స్వాగతంపలికారు. పూల వర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. రోడ్ షోతోపాటు ఇంటింటా తిరుగుతూ ఆమె ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నసనకోటలో జరిగిన ప్రచారంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు తిరుణగిరి జ్యోత్స్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. నేను మంత్రిగా ఉన్న సమయంలో ఇది నా సొంత ప్రాతం అని భావించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానన్నారు. కానీ ఇక్కడ కూడా గత ఎన్నికల్లో ప్రకాష్‌రెడ్డికి ఓటు వేశారన్నారు. ఇది నాకు భాధ కల్గించిందన్నారు. అభివృద్ధి చేసే వారికి ఓటు వేస్తే ఫర్వాలేదు కానీ ఇలా నేను అభివృద్ధి చేస్తే ప్రకాష్‌రెడ్డికి ఓటు వేయడంమేంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిని గెలిపించిన వైసీపీ నాయకులకు నేను ఒక్కటే అడుగుతున్నా ఈ ఐదేళ్లలో ఒక జానెడు రోడ్డు వేశాడా ఒక్క చెరువుకైనా నీరుఇచ్చారా ఇలాంటి అంశాలపై ప్రకాష్‌రెడ్డిని ఎందుకు నిలదీయలేదన్నారు.

**మీ భూములకు రక్షణ లేని చట్టాన్ని జగన్ తెచ్చాడు..** పరిటాల సునీత

రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా రాప్తాడు నియోజకవర్గంలో భూ దోపిడీలు సాగాయని, ఇప్పుడు ఇలాంటి వాటికి అదనంగా జగన్‌రెడ్డి ల్యాండ్‌టైటిలింగ్ యాక్టు తెచ్చారని మాజీ మంత్రి పరిటాలసునీత అన్నారు. ఈచట్టం వస్తే ప్రకాష్‌రెడ్డి సోదరులు లాంటి వారు చేసే దౌర్జన్యాలకు హద్దే ఉండదన్నారు. అనంతపురం ల్యాండ్ టైటిలింగ్ యాక్టు నకల్లను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎగువపల్లి కాంగ్రెస్ నాయకుడు మృతి

పావగడ, మే 11 ప్రభాతవార్త



మృతి చెందిన కాంగ్రెస్ నాయకుడు పోతన్న

పావగడ తాలూకాలోని నాగలమడక హోబిళి వెంకటమ్మన హళ్లి (ఎగువపల్లి) గ్రామానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు దారపనేని పోతన్న (85) శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతికి మాజీ మంత్రి వెంకటరమణప్ప, స్థానిక ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్, మానం వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

## సీనియర్ తెలుగుదేశం నాయకుని మృతి

**- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నివాళులు**

అగళి, మే 11 ప్రభాతవార్త



మృతి చెందిన మాజీ డీలర్ రంగనాథ్

మండల పరిధిలోని రామనపల్లికి చెందిన డీలర్ రంగనాథ్ (57) గుండెపోటుతో ఉన్నఫలంగా తెల్లవారు జామున 4 గంటలకు మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి అంకిత భావంతో పని చేశారు. మాజీ డీలర్ రంగనాథ్ మృతి పార్టీకి తీరనినష్టం అని, మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశంపార్టీ రాష్ట్రఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామితోపాటు, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్.రాజు అన్నారు. వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీలో ఉంటూ ఎన్నో పదవులు అనుభవించి పార్టీకి వెన్నంటి ఉన్నారని వారి అకాల మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. మాజీ డీలర్ మ ృతికి తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, ఇంజినీర్ చలపతి, జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి జయరామ్, సీనియర్ విలేకరి శివప్ప, శివకుమార్, సన్నప్ప, ప్రకాష్, కాంతరాజుతోపాటు మంజునాథ్, పాండప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు.

## పూర్తయిన 3వ ర్యాండమైనజేషన్ ప్రక్రియ

పుట్టపర్తి, మే 11,ప్రభాతవార్త



3వ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహిస్తున్న దృశ్యం

జిల్లాలోని 7 అసెంబ్లీనియోజక వర్గాలకు సంబంధించి ఈవిఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను శనివారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసిలో నిర్వహించారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో సాధారణ పరిశీలకులు అన్బు కుమార్, పోలీస్ అబ్జర్వర్ ఇమ్నాలెన్సా, ఎన్నికల సాధారణ పరిశీలకులు దీపక్‌రామ్ చంద్ర తివారి, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.అరుణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లు సర్వం సిద్ధం

**- రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్డిఓ వెంకటశివారెడ్డి**

ధర్మవరం రూరల్, మే 11 ప్రభాతవార్త




రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్డిఓ వెంకటశివారెడ్డి

నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మ ండలాలలో ఈ నెల 13వ తేదిన నిర్వహించబడే ఎన్నికల పనులు సర్వం సిద్ధం చేయడంజరిగిందని రిటర్నింగ్ ఆఫీసర్, ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి తెలపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 13న జరిగే పోలింగ్ బూతులలో కూర్చొను పోలింగ్ ఏజెంట్లు తమ నియామకంలో గల ఫారం 10లో అన్ని విషయాలు భర్తీ చేసి, అభ్యర్థిని, ఎన్నికల ఏజెంట్‌ని తగిన వివరాలు సంతకాలతో నేరుగా ఆయా పోలింగ్ బూతు పిఒలకు వెంటనే చేర్చాలని తెలిపారు. నాలుగు నియోజకవర్గాలలో 290పోలింగ్ బూతులను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా పోలింగ్‌బూతులకు పిఒలు ఏపిఒలు కూడా సిద్దంగా ఉన్నారని, ఎన్నికలకు సంబంధించిన ఈవిఎం, తదితరపరికరాలను శనివారం రోజు మార్కెట్ యార్డులో పోలీస్ బందోబస్తు నడుమ అన్ని పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఈ నెల 13వ తేదిన నిర్వహించబడే ఎన్నికల ఆయాపోలింగ్ బూతులవద్ద ఉదయం7 గంటల నుంచి సాయంత్రం 6గంటలవరకు మాత్రమే ఉటుందని, ఆయా సమయాలలో ఓటర్లు అందరూ కూడా తమఓటును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నియోజక వర్గంలో ధర్మవరం టౌన్‌లో 105 పోలింగ్ బూతులు, రూరల్ పరిధిలో 49, బత్తలపల్లిలో 42, తాడిమర్రిలో 32, ముదిగుబ్బలో 62 వెరసి 290 పోలిర్ బూతులు సర్వం సిద్ధం కావడం జరిగిందని తెలిపారు.

05ATP11_05ATP11.qxd 11-05-2024 PM 11:53 Page 1



## అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓటు వేయండి



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండంటూ అభ్యర్థిస్తున్న వైసిపి నాయకులు

**తనకల్లు, మే 11,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మార్చురు వాండ్లపల్లి, ఎద్దుల వాండ్లపల్లి, కురమాలవాండ్లపల్లి గ్రామాలలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్ ఆధ్వర్యంలో గడప గడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13వ తేదిన జరిగే ఎలక్షన్స్‌లో మక్బుల్ అహ్మద్‌కు, ఎంపి అభ్యర్థి శాంతమ్మకు ఓటు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు తెలిపారు. పచ్చో మీడగియా నాయకులు అబద్దాలు చెప్పి ఓట్లు వేయమని అడుగుతారు కానీ మీరు నమ్మోద్దని బైక్ భాస్కర్‌రెడ్డి, పారిశ్రామికవేత్త ఎంజి.రెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్ణాటకలో పాపులర్ ముఖ్యమంత్రి సిద్దరామయ్య : యడ్యూరప్ప మెచ్చుకోలు

**మైసూరు,మే11,ప్రభాతవార్త ప్రతినిధి**



మైసూరులో కేంద్ర మాజీ మంత్రి సంస్మరణ సభలో యడ్యూరప్ప

కర్ణాటకలో తన పనివిధానాల ద్వారా ముఖ్యమంత్రి సిద్ద రామయ్య జనప్రియ ముఖ్యమంత్రిగా పేరు పొందారని మాజీ సిఎం యడ్యూరప్ప కితాబిచ్చారు. ఆయన శనివారం మైసూరులో కేంద్ర మాజీ మంత్రి వి.శ్రీనివాసప్రసాద్ సంస్మరణ సభలో మాట్లాడారు. సిద్దరామయ్య తన జనప్రియ కార్యక్రమాల ద్వారా అందరి మన్ననలు పొందుతున్నారు. ఇది ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఇటీవల కాలంలో సిద్దరామయ్య కార్యక్రమాల పట్ల మహిళలు మద్దతు ఇస్తున్నారు. అందుకే ఆయన జనప్రియ ముఖ్యమంత్రి అయ్యారని చెప్పారు. మాజీ కేంద్రమంత్రి శ్రీనివాస ప్రసాద్ తను నమ్మిన సిద్దాంతాలకు కట్టుబడి దళితుల సంక్షేమం కోసం పనిచేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన పార్టీలు మారినా తన సిద్దాంతాల మాత్రం మార్చుకోలేదన్నారు. కర్ణాటక దళిత లోకానికి శ్రీనివాస ప్రసాద్ ఆస్తిలాంటివారు అని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన ముఖ్య మంత్రి సిద్దరామయ్య మాట్లాడుతూ తాను శ్రీనివాసప్రసాద్ ఒకే వయస్సు వారమని చెప్పారు. ఆయన నాకంటే ముందుగానే రాజకీయాల్లోకి వచ్చాడు. తమ స్నేహం చాలా దశకాల నాటిదని గుర్తు చేసుకున్నారు. 2013నుంచి 2018వరకు నేను సిఎంగా పనిచేసిన సర్కారులో రెవెన్యూశాఖ మంత్రిగా శ్రీనివాస ప్రసాద్ రెవెన్యూశాఖను బాగుచేశారని చెప్పారు. తమకు రాజకీయంగా విభేదాలు ఉన్నప్పటికి స్నేహానికి ఎలాంటి ప్రభావం చూపలేదని చెప్పారు. ఆయనతో ఏడు సంవత్సరాల తరువాత ఇటీలనే నేను మాట్లాడాను. చాలా స్నేహపూర్వకంగా మాట్లాడారు. శ్రీనివాస ప్రసాద్ దళితుల ఆత్మాభిమానానికి ప్రతీక అని సిఎం చెప్పారు. సభలో మంత్రులు డాక్టర్ హెచ్‌సి.మహదేవప్ప, కె.వెంకటేశ్ పలువురు ఎంఎల్ఎలు పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటకలో కాంగ్రెస్ 18సీట్లు గెలుస్తుంది : ప్రియాంక్ ఖర్గే

**బెంగళూరు,మే11,ప్రభాతవార్త ప్రతినిధి**



మాట్లాడుతున్న మంత్రి ప్రియాంక్ ఖర్గే.

కర్ణాటకలో ఇటీవల రెండువిడతల్లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 18సీట్లు గెలు స్తుందని ప్రవేట్ సర్వే లో తేలిందని గ్రామీ ణాభివృద్ది పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే చెప్పారు. ఆయన శనివారం బెంగళూరులో విలేకరులతో మాట్లాడారు. మాపార్టీ కనీసం 16సీట్లు గెలుస్తుందన్న నమ్మకం తనకు ఉందని చెప్పారు. ప్రవేట్ సంస్థ నిర్వహించిన సర్వేలో కాంగ్రెస్ 18సీట్లకు తక్కువ కాకుండా విజయం సాధిస్తుందని చెప్పటం కూడా మా విశ్వాసాన్ని పెంచిందని అన్నారు. బిజెపి ఇన్నాళ్లు కర్ణాటక ప్రజలకు మాయమాటలు చెప్పి మోసగించారు. వారి ఆటలు ఇక సాగవన్నారు. రాష్ట్ర బిజెపిలో నాయకత్వం కలహాలు కొనసాగుతున్నాయి. ఆ పార్టీకు లీడర్‌షిప్ సమస్య ఎదురైందని చెప్పారు. ప్రజలు బిజెపిపైన నమ్మకాన్ని కోల్పోయారు. అందుకే గత విదానసభ ఎన్నికల్లోను ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లోను కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారని తెలిపారు. కర్ణాటకలో మోదీ హవా ఏదీ లేదని తోపిపుచ్చారు.

## వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టండి

### ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**ఆత్మకూరు మే 11 ప్రభాతవార్త**



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

మండల కేంద్రమైన ఆత్మకూరులో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, ఎంపి గోరంట్ల మాధవ్‌లకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మరోసారి వైసీపీని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పరిటాల కుటుంబం మంత్రులు, ఎమ్మెల్యేలుగా కొనసాగిన ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. వారి ప్రభుత్వంలో దోచుకొని, దాచుకొనడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాత్రం ప్రజలకు ఎన్నికల కోసం అపద్దాలు చెపుతూ ప్రజలను మభ్యపెడుతారన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు సార్లు పేరూరు డ్యాంకు నీళ్ల నింపినట్లు తెలిపారు. ఆత్మకూరు, కనగానిపల్లి, రామగిరి మండలాల్లో సోలార్‌ప్లాంట్‌కు రైతులు భూములిచ్చారని, తర్వలో ఈ ప్రాంతాల్లో సోలార్‌ప్లాంట్‌లను ఏర్పాటు చేసి వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామన్నారు. త్వరలోనే ఆత్మకూరు రూరల్ మండలానికి తాగునీరు సమస్య పరిష్కారించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఆత్మకూరు మండలంలో వైసీపీ ప్రభుత్వం 400 కోట్లుతో సంక్షేమ పథకాలు చేపట్టామన్నారు. పరిటాల సునీత బంధువులు సిద్దరాంపురం, గొరిదిండ్లలల్లో ప్రభుత్వ, గ్రామ ఖంతభూములను భీనామీ పేర్లుతో దోచుకున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలో మరోమారు వైసీపీకి పట్టం కడదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి హేమలత, కన్వీనర్ లక్ష్మినరసింహులు, యూత్ మండల కన్వీనర్ గూలి కొండారెడ్డి, మండల నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, వాసుదేవారెడ్డి, ఫణీరెడ్డి, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చివరి రోజు చురుగ్గా దగ్గుపాటి ఫ్యామిలీ ఎన్నికల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యాలు

**అనంతపురం అర్బన్, మే 11 ప్రభాతవార్త**

ఎన్నికల ప్రచారంలో చివరిరోజు అనంతపురం అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ కుటుంబ సభ్యులు విస్తృతంగా కాలనీల్లో పర్యటించారు. ఓవైపు దగ్గుపాటి సతీమణి శ్రీలక్ష్మి, ఇంకోవైపు దగ్గుపాటి సోదరుల సతీమణులు జోరుగా ప్రచారం నిర్వహించారు. దగ్గుపాటి సతీమణి శ్రీలక్ష్మి ఉదయం 16వ డివిజన్‌లోని రహమత్ నగర్, మధ్యాహ్నం 4వ డివిజన్ సాయంత్రం 34వ డివిజన్ మ ఆరుతినగర్‌లలో ఎన్నికల ప్రచారం చేశారు. దగ్గుపాటి జగన్ సతీమణి సాయిలీల, 36వ డివిజన్‌లో పరిమి రాజారావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దగ్గుపాటి ప్రతాప్ సతీమణి అనిత 42వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. కాలనీల్లో వీరికి మంచి స్పందన కనిపించింది. ప్రతి ఇంటికి తిరుగుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో సమస్యలు పరిష్కారం కావాలన్నా, నగరం అభివృద్ది చెందాలన్నా, దగ్గుపాటిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురం నగరంలో ఎక్కువ మంది విద్యా వంతులు ఉన్నారని, మీరు సరైన వ్యక్తికి ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రజల నుంచి తమకు అనూహ్య స్పందన వచ్చిందని కచ్చితంగా దగ్గుపాటి భారీ విజయం సాధిస్తారని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**ముదిగుబ్బ, మే 11 ప్రభాతవార్త**



మృతి చెందిన రఫి

మండలంలోని జొన్నలకొత్తపల్లి - రాళ్ల అనంతపురం మార్గమధ్యంలో జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రఫి (38) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలు ఇలా వున్నాయి. అనంతపురం నుండి కదిరి వైపు వెళుతున్న కారు జొన్నలకొత్తపల్లి నుండి తన స్వగ్రామమైన ఉప్పలపాడుకు బైకులో వెళుతున్న రఫిని ఢీ కొనడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. జరిగిన సంఘటనపై రూరల్ సిఐ కృష్ణంరాజునాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## టిడిపి వీడి వైసిపిలో చేరిక



వైసిపిలో చేరిన వ్యక్తితో ఎమ్మెల్యే కేతిరెడ్డి

**తాడిపత్రిఅర్బన్, మే 11 ప్రభాతవార్త**

పెద్దవడుగూరు గ్రామానికి చెందిన గురక రవీంద్రరెడ్డి టిడిపి వీడి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో శనివారం తాడిపత్రి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, తాడిపత్రి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితున్నై వైసిపిలో చేరినట్లు ఆయన తెలిపారు.

## తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి



కార్యక్రమంలో మాట్లాడుతున్న జె.సి పవన్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, మే 11 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ సీనియర్ నాయకులు జె.సి పవన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన పట్టణంలోని ఆసుపత్రిపాలెం, చిన్నబజార్, ఏటిగడ్డపాలెం, తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, జె.సి అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కారు కూల్చాలని పగటి కలలు కంటున్న కుమారస్వామి :ఎంబి పాటిల్

**బెంగళూరు,మే11,ప్రభాతవార్త ప్రతినిధి**



మంత్రి ఎంబి.పాటిల్

136సభ్యుల బలం ఉన్న కర్ణాటక సర్కారును కూల్చాలని దళపతి కుమారస్వామి పగటికలలు కంటున్నా రని ఇది ఆయనకు సాధ్యం కాదని భారీ పరిశ్రమలశాఖ మంత్రి ఎంబి. పాటిల్ చెప్పారు. ఆయన శనివారం బెంగళూరులోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. సిద్దరామ య్య సర్కారు చాలా బలంగా ఉంది. ప్రజాసంక్షేమ కార్యక్రమాల ద్వారా పేదలకు మేలు చేయాలని పనిచేస్తుంది. రాజకీయ కారణాల వలన ఈసర్కారును దెబ్బతీయాలని ఎవరైనా ప్రయత్నిస్తే వారికి భంగపాటు తప్పదని హెచ్చరించారు. గత విధానసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకు 136మంది ఎంఎల్ఎలను గెలిపించి ప్రజలు మద్దతు ఇచ్చారు. శాసనసభలో ఇంతపెద్ద పార్టీ సర్కారు కూల్చాలని ప్రయత్నిస్తే వాటి ఫలితాలు ఘోరంగా ఉంటాయని హెచ్చరించారు. లోక్‌సభ ఎన్నికల్లో 20సీట్లు గెలుస్తాము. విజయపురలో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష ఓట్ల మెజారిటీతో గెలుస్తారని చెప్పారు. ప్రజ్వల్ రేవణ్ణ కామకాండ దర్యాప్తును సిబిఐకు అప్పగించాలని డిమాండ్ చేస్తున్న కుమారస్వామి ఈ డిమాండ్ ద్వారా సిబిఐ తనిఖీ వేయించి తన అన్న కొడుకుకు క్లీన్ సర్టిఫికేట్ ఇప్పించాలని పథకం వేశారని ఆరోపించారు. కుమారస్వామి తన అన్నకొడుకు అక్రమాలను ఖండించి బాధిత మహిళల అండగా ఉంటే ప్రజలు మెచ్చుకుంటారని చెప్పారు.

## కొడగులో మైనర్ బాలిక తల నరికిన దుండగుడు అరెస్ట్

**కొడగు,మే11,ప్రభాతవార్త ప్రతినిధి**

కొడగుజిల్లా సోమవారపేట తాలూకా సూర్లబ్బి గ్రామంలో మైనర్ బాలిక వివాహాన్ని పోలీసులు అడ్డుకున్నారనే కోపంతో బాలిక తలను నరికి తలను తీసుకుని పరారైన దుండగుడు ప్రకాష్‌ను సోమవారపేట పోలీసులు శనివారం ఉదయం అరెస్టు చేశారు. సదరు దుండగుడు బాలిక తలను అక్కడ అడవిలోని ఒక పెద్దచెట్టుపై దాచివేయటాన్ని పోలీసులు గాలించి స్వాధీనం చేసుకున్నారని కొడగు జిల్లా ఎస్పీ రామరాజన్ ఇవాళ చెప్పారు. 35సంవత్సరాల వయస్సున నిందితుడు మైనర్ బాలిక కుటుంబాన్ని బెదిరించి వివాహం చేసుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళపై లైంగికదాడికి పాల్పడిన బిజెపి నాయకుడు దేవరాజేగౌడ అరెస్ట్

**హాసన్,మే11,ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రజ్వల్ రేవణ్ణ అశ్లీల విడియోల పెన్‌డ్రైవ్‌ల పంపిణీ కేసులోని సూత్రధారుడు హొళెనరసీపుర బిజెపి నాయకుడు దేవరాజేగౌడను హాసన్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. సదరు బిజెపి నాయకుడు లాయరుగాను సేవలందిస్తున్నాడు. ఒక కేసులో సాయం కోరేందుకు వచ్చిన మహిళపై అఘాయత్యానికి పాల్పడ్డాడని సదరు బాధితురాలు చేసిన ఫిర్యాదు మేరకు హాసన్ పోలీసులు ఇవాళ దేవరాజేగౌడను హిరియూరు వద్ద అరెస్ట్ చేసి హొళెనరసీపురకు తీసుకువచ్చారు. అక్కడ స్టేషనులో విచారణ జరిపిన పోలీసు అధికారులు కేసు నమోదు చేసి నిందితుడిని జడ్జిముందు హాజరుపరచారు. ప్రజ్వల్ కేసులో ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్, ముఖ్యమంత్రి సిద్దరామయ్య పాత్ర ఉందని ఇతడు ఆరోపించిన విషయం విదితమే.

## హొసకోట వద్ద రోడ్డు ప్రమాదం

### - మోటార్‌సైకిలిస్టు మృతి

**బెంగళూరు,మే11,ప్రభాతవార్త ప్రతినిధి**

బెంగళూరు కోలారు హైవేలోని హొసకోట తాలూకాలో శనివారం ఉదయం సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఒక మోటారుసైకిలిస్టు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు యనగుంట గ్రామానికి చెందిన కృష్ణప్ప(42) ఈ ఉదయం తన గ్రామం యనగుంట నుంచి హొసకోట వైపునకు మోటార్‌సైకిల్‌పై వస్తుండగా ఎదురు నుంచి వేగంగా వచ్చిన కారు మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టటంతో కృష్ణప్ప స్థలంలో మృతి చెందాడు. కారును వదిలేసిన దుండగులు పరారయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని కారు డ్రైవర్‌కోసం గాలిస్తున్నారు.

## మరోమారు వైసిపికి పట్టం కట్టండి

### - వైసిపి రాష్ట్ర నాయకులు ఫయాజ్‌బాష



వార్డులో తిరుగుతున్న ఫయాజ్‌బాష

**తాడిపత్రిఅర్బన్, మే 11 ప్రభాతవార్త**

మరోమారు వైసిపికి పట్టం కట్టాలని వైసిపి రాష్ట్ర నాయకులు, ఫయాజ్‌బాష ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్‌బాష ప్రజలను కోరారు. శనివారం ఆయన పట్టణంలోని 2వవార్డు, 3వవార్డులోని పడమటిగేరి రామచంద్రలాడ్జ్, మెయిన్‌బజార్, నాగులకట్ట, పాలస్టోర్ వీధి, బండమస్జిద్, యాసిన్‌వలిదర్గా ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తాడిపత్రి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని, అనంతపురం ఎంపిగా శంకర్‌నారాయణను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



ఓటు అభ్యర్థిస్తున్న రమేష్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, మే 11 ప్రభాతవార్త**

పట్టణంలోని 6వ వార్డులో శనివారం వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వార్డుల్లోని ప్రజల యోగక్షేమాలతో పాటు వార్డులో సమస్యలను తెలుసుకుంటూ ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోమారు కేతిపెడ్డి పెద్దారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపిని గెలిపించండి



ఓటు వేయమని అడుగుతున్న సాయిఅర్చితారెడ్డి

**తాడిపత్రిఅర్బన్, మే 11 ప్రభాతవార్త**

ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో వైసిపికి ఓటు వేసి గెలిపించాలని వైసిపి యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి సతీమణి కేతిరెడ్డి సాయి అర్చితారెడ్డి ప్రజలను కోరారు. శనివారం ఆమె పట్టణంలోని 3వవార్డు పాండురంగస్వామివీధి, ఎద్దులగేరి, బండమసీదు ప్రాంతాల్లో పర్యంచి ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోమారు కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్ణాటకలో జెడిఎస్‌తో ఎన్నికల పొత్తు కొనసాగిస్తాం : యడ్యూరప్ప

**మైసూరు,మే11,ప్రభాతవార్త ప్రతినిధి**



మాజీ సిఎం యడ్యూరప్ప

కర్ణాటకలో జెడిఎస్ పార్టీతో తమ ఎన్నికల పొత్తు కొనసాగుతుందని దీనికి ఎలాంటి ఆటంకం లేదని మాజీ సిఎం యడ్యూరప్ప స్పష్టీకరించారు. ఆయన శనివారం మైసూరులో బిజెపి నాయకుడు సంస్మరణ సభలో పాల్గోనేందుకు రాగా మీడియాతో మాట్లాడారు. ప్రజ్వల్ రేవణ్ణ కేసు తమ ఇరు పార్టీల పొత్తుకు ఎలాంటి విఘాతం కలిగించదని అన్నారు. వచ్చే జూన్3 న కర్ణాటక విధానపరిషత్ ఆరుసీట్లకు జరిగే ఎన్నికల్లో రెండు సీట్లను జెడిఎస్‌కు వదిలిపెడుతున్నామని చెప్పారు. 4సీట్లకు బిజెపి పోటీచేయనుంది. కాగా విధానపరిషత్ ఆరుస్థానాలకు మూడింటికి పట్టభద్రుల నియోజకవర్గాల నుంచి మరో మూడు సీటకు ఉపాధ్యాయుల నియోజకవర్గాల నుంచి ఎన్నికలు జరుగుతాయి. ఇరు పార్టీలు ఇంకా అభ్యర్థులను కరారు చేయలేదని చెప్పారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటక నుంచి ఈసారి బిజెపి 24సీట్లు గెలుస్తుందని చెప్పారు. దేశానికి మరోసారి మోదీ ప్రధాని కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. అదేమాదిరిగా కర్ణాటకలోను ప్రజలు మోదీకి మద్దతు ఇచ్చి గెలిపిస్తారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఏవేవో లెక్కలు చెబుతున్నాయి. అవి నిజం కాలేవు. కాంగ్రెస్‌పార్టీకు ప్రధాని అభ్యర్థి లేనే లేరని అన్నారు. బిజెపికు మోదీ ప్రధాని అభ్యర్థి అని చెప్పారు. ప్రజ్వల్ రేవణ్ణ కేసును సిబిఐకు అప్పగిస్తే మంచిదని చెప్పారు. ప్రజలు కూడా దీనినే కోరుకుంటున్నారు. కర్ణాటక సర్కారు సిట్ దర్యాప్తునకు బదులు సిబిఐకు అప్పగించాలని డిమాండ్ చేశారు.

## కల్బుర్గిలో అంతరజాతి వివాహానికి ఒప్పుకోలేదని ఆత్మహత్యకు పాల్పడిన యువతి మృతి

**కల్బుర్గి,మే11,ప్రభాతవార్త ప్రతినిధి**

కల్బుర్గి పట్టణంలోని యల్లాలింగ కాలనీ కు చెందిన ఇరువురు అంతర జాతి యువతీయువకులు తమ ప్రేమకు ఇరువైపు కుటుంబాలు అంగీకరించటం లేదని యువకుడు వివాహానికి అంగీకరించక పోవటంతో యువతి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు యువతి పుష్పా(26) ఆత్మహత్య చేసుకుంది. యువతీ ఒక యువకుడిని నాలుగు సంవత్సరాలుగా ప్రేమిస్తోంది. అంతరజాతి కారణంగా కులం సాకుచూపిన యువకుడు పెళ్లికి నిరాకరించటంతో యువతి ఇవాళ తన ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ముగిసిన సార్వత్రిక ఎన్నికల ప్రచార పర్వం

## - గెలుపు కోసం సర్వశక్తులను ఒడ్డుతున్న అభ్యర్థులు.. ఓట్ల కోసం ఎన్ని తిప్పలో..?

**పామిడి, మే 11 ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల ప్రచార పర్వానికి శనివారం తెరపడింది. గుత్తి తదనంతరం గుంతకల్లు కేంద్రంగా ఉన్నటువంటి గుంతకల్లు నియోజకవర్గంలో ఆదినుంచి ఎవ్వరూ ఎమ్మెల్యేగా రెండవసారి గెలిచిన దాఖాలాలు లేవు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి వైసీపీ ఎమ్మెల్యేగా గెలుపొందిన వై.వెంకట్రామిరెడ్డి రెండవసారి గెలిచి చరిత్ర సృష్టించాలని సర్వశక్తులను ఒడ్డుతుండగా వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసి ఆపార్టీకి తన మంత్రి పదవికి సైతం రాజీనామా చేసిన కర్నూల్ జిల్లాకు చెందిన గుమ్మనూరు జయరాం టిడిపిలో చేరి గుంతకల్లు టికెట్‌ను సాధించి ఎన్నికల బరిలో నిలిచిన ఆయన తన కుటుంబ సభ్యులు విజయమే లక్ష్యంగా ముందుకు దూసుకెళ్తున్నారు. ఓటర్ మహాశయులే మా దేవుళ్ళు.. వారి అభ్యున్నతి కోసం పథకాలను తీసుకొస్తాం.. సంక్షేమానికి పాటుపడుతాం.. అంటూ వై.వెంకట్రామిరెడ్డి, గుమ్మనూరు జయరాం వారి అనుచరులతో కలిసి తమ తమ పార్టీల మేనిఫెస్టోలను పేపర్లలో ముద్రించి ఓటర్లకు అందిస్తూ తమనే గెలిపించాలని అభ్యర్థించి ఓటర్లకు డబ్బు పంపకాలను ముమ్మరం చేశారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ఎన్నికల్లో ధనికుడు పేదవాడు ఒకటే వారందరూ సమానమేనని ఓటుహక్కును కల్పిస్తూ బాబాసాహేబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పొందుపరిచారు. ఐదేళ్ళకు ఒకసారి ఎన్నికలు జరుగుతుండగా ఎన్నికలప్పుడేమో అధికార పగ్గాలను చేజిక్కించుకునేందుకు తమ పార్టీ గెలుపొందితే ఓటర్ల భవిష్యత్తును మారుస్తాం.. మమ్మల్ని ఆశీర్వదించండి అని అనేక పార్టీల నాయకులు అభ్యర్థిస్తుండటం సహజమే కానీ గెలుపొందిన అనంతరం గెలిచిన వారంతా తిరిగి మావైపు కన్నెతి చూడరని ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేయటంలో అధికారంలో ఉన్నటువంటి పార్టీల నాయకులు.. ప్రజాప్రతినిధులు పనిని బట్టి పైకంను ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారని ఓటర్లు వాపోతున్నారు. పట్టణం, గ్రామీణప్రాంతాల్లో ఎక్కడ చూసినా సమస్యలు రాజ్యమేలుతున్నాయని ఇదివరకు జరిగిన ఎన్నికల్లో గెలిచిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోగా ఓడిపోయిన పార్టీల నాయకులు పట్టించుకన్న పాపాన పోలేదని ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న నేపద్యంలో అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు వచ్చి ఓట్లను అడుతుతుండటం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నిస్తున్నారు. గెపుపొందిన ప్రజాప్రతినిధులు ఎక్కడుంటారో తిరిగి కనపడరని కానీ వారి అనుచరులు మాత్రం ప్రజల సమస్యలను పరిష్కరించకపోగా సమస్యను బటి ఎంతిస్తావ్.. ఏమిస్తావ్ అంటూ ప్రతి పనికి డబ్బుతో ముడిపెడుతున్నారన్నది పలువురి వాధన. మండలంలో 48053 మంది ఓటర్లుకు గాను పురుషులు 23978 స్త్రీలు 24069 మంది ఓటర్లు ఉండగా వారంత 52 పోలింగ్ కేంద్రాల్లో ఓటుహక్కును వినియోగించుకునేందుకు అధికారులు ఏర్పాట్లను సిద్దం చేశారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల అనుచరులు మాత్రం ప్రచారంలో ఇంటింటికి తిరుగుతూ ఎంతమంది ఓటర్లు ఉన్నారు.. ఓటుకింత ప్రకాం వారికి ఎంత ఇవ్వాలని ఆలోచన చేస్తూ తెక్కల్లో మునిగి తేలుతున్నారు. పట్టణం, గ్రామీణప్రాంతాల్లో అధికారపార్టీ ఓటర్లకు 50 శాతం డబ్బు పంపకాన్ని పూర్తి చేయగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి మాత్రం డబ్బు పంపకానికి సిద్దం చేసుకుంటున్నట్టు విశ్వసనీయ సమాచారం కాగా ఓటర్లను మభ్యపెట్టి ప్రలోభాలకు గురి చేస్తున్న వారి చర్యలను అధికారయంత్రాంగం అడ్డుకోవటం లేదన్నది పలువురి వాధన.




# తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పదనిసలు

(ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్)
లోక్‌సభ ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. సాయంత్రం 6 గంటల తర్వాత అంతా గప్‌చుప్ అయ్యింది. మైకుల హోరు బంద్ అయింది. కానీ తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో జాతీయ స్థాయి అగ్రనేతలు పాల్గొనడం విశేషం. వారి ప్రచారంలో పరస్పర విమర్శలు ఉన్నా జాతీయ స్థాయి దృష్టిని ఆకర్షించే అంశాలు చర్చకు వచ్చాయి. రాష్ట్ర స్థాయిలో కూడా తెలంగాణ పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు పరస్పరం విసురుకున్న సవాళ్లు కూడా చర్చనీయాంశం అయ్యాయి. మొత్తంగా తెలంగాణలోని లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పదనిసలు ఉన్నాయి. శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మల్లికార్జున ఖర్గే భువనగిరిలో నిర్వహించిన సభలో మాట్లాడారు. తర్వాత హైదరాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ గుల్బర్గా నుంచి నారాయణపేట చేరుకొని అక్కడ మహబూబ్‌నగర్ ఎంపీఅభ్యర్థి డికె అరుణకు మద్దతుగా ప్రచారం చేశారు. తర్వాత సాయంత్రం హైదరాబాద్‌లో ఎల్బీ స్టేడియంలో హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, భువనగిరి, చేవెళ్ల అభ్యర్థుల గెలుపుకోసం భారీ బహిరంగ సభలో ప్రజల్లో జోష్ పెంచే విధంగా ప్రసంగం చేశారు. పాతబస్తీ పరిస్థితిపై ప్రధాని మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారంలో భాగంగా గురువారం ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ నర్సాపూర్, సరూర్‌నగర్ సభల్లో పాల్గొన్న విషయం తెలిసిందే. సరూర్‌నగర్ సభ ముగిసిన తర్వాత సిఎం రేవంత్‌రెడ్డితో కలిసి నగరంలో ఆర్టీసి బస్సును ఎక్కి మహిళా ప్రయాణికులతో ముచ్చటించి కొత్త జోష్ నింపారు. ఆర్టీసి ఉచిత బస్సు సౌకర్యంపై ఆరా తీశారు. గురువారం ఉదయం భువనగిరి సభలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. దాదాపునగం స్థానాలకు ఇప్పటికే పోలింగ్ పూర్తవడంతో కాంగ్రెస్, బిజెపి ప్రధానంగా తెలంగాణపై దృష్టి సారించాయి. మెజారిటీ సీట్లలో గెలుపే లక్ష్యంగా పార్టీ అగ్రనేతలు ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ బస్సు యాత్రలు చేస్తూ బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. శుక్రవారం సాయంత్రం సిరిసిల్ల రోడ్ షోలో, సిద్దిపేట బహిరంగ సభలో పాల్గొని కెసిఆర్ బస్సు యాత్రలు ముగించారు. శనివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లో తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. కాగా, బస్సు యాత్రలో కాంగ్రెస్ టార్గెట్‌గా విమర్శలు చేస్తూనే బిజెపిపైనా అస్త్రాలు సంధించారు. మాజీ మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు ప్రచారంలో పాల్గొంటున్నారు. వారి ప్రచారాలు శనివారం సాయంత్రం ముగించనున్నారు. ఆగస్టు15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ హామీని అమలు చేస్తానని సిఎం రేవంత్ రెడ్డి చెబుతుండటంతో సాధ్యంకాదంటూ బిఆర్ఎస్ సవాళ్లు విసిరింది. రుణమాఫీపై అంశం ఒట్టు, సవాళ్ల దాకావెళ్లింది. హరీశ్‌రావు రాజీనామా చేస్తానంటూ అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లడం చర్చనీయాంశమైంది. ఈఎన్నికల్లో ప్రచారాలసందర్భంగా వాడినభాషలపై అటు కేసిఆర్‌కు, ఇటు సిఎం రేవంత్‌రెడ్డికి ఈసీనోటీసులు ఇచ్చింది.

**సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గాడిద గుడ్డు**

సిఎం రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికల్లో 14 సీట్లలో గెలుపే లక్ష్యంగా విస్తృతంగా ప్రచారం చేశారు. జనజాతర సభలకు హాజరవుతూ బిజెపిని లక్ష్యం చేసుకొని విమర్శలుచేశారు. కేంద్ర ప్రభుత్వం



తెలంగాణకు ఈ పదేండ్లలో ఇచ్చేందేమీ లేదని చెప్పారు. గాడిద గుడ్డు బొమ్మను ప్రతి సభలో ప్రదర్శిస్తూ, బిజెపి ఏమీఇవ్వలేదన్న మెసేజ్ ఇచ్చారు. లోకసభ ఎన్నికల క్యాంపెయిన్ అంతా రిజర్వేషన్ల రద్దు చుట్టే తిరుగుతోంది. బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తుందని, ఆర్ఎస్ఎస్ అజెండాను అమలుచేస్తుందనే అంశాన్ని సిఎం రేవంత్‌రెడ్డి తెరపైకి తెచ్చారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను బయటపెట్టారు. ఇది ఈఎన్నికల్లో జాతీయ స్థాయి ఎజెండగా మారింది. అయోధ్య రామ మందిరం నినాదంతో క్యాంపెయిన్‌కు బయల్దేరిన మోడీ, షా, నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్ రేవంత్‌రెడ్డి తెరపైకి తెచ్చిన రిజర్వేషన్ల రద్దు అజెండాతో తాము రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని వివరణ ఇచ్చుకునే పనిలో పడ్డారు. రాజ్యాంగాన్ని రద్దు చేయబోమని, తన కంఠంలో ప్రాణంఉన్నంత వరకు రిజర్వేషన్లు రద్దుకావని సాక్షాత్తూ ప్రధాని మోడీయే హామీ ఇస్తుండటం విశేషం. ఇదే తరుణంలో అమిత్‌షా వీడియో మార్ఫింగ్ కేసు కూడా కలకలం రేపింది. ఈ క్రమంలో ఢిల్లీ పోలీసులు గాంధీభవన్‌కు వచ్చి నోటీసులు ఇవ్వడంతో పాటు కాంగ్రెస్ సోషల్ మీడియా నిర్వాహకులను అరెస్ట్ చేయడంతో పాటు ఏకంగా సిఎం రేవంత్‌రెడ్డిపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రాహుల్‌గాంధీ ఏకంగా భారత రాజ్యాంగం పుస్తకాన్నే సభలో ప్రదర్శిస్తూ అణగారిన వర్గాల గొంతు రాజ్యాంగం అని చెబుతూ దాని కాపాడుతామని భరోసా ఇచ్చారు. అధికారంలోకి రాగానే కులగణన చేసట్టి రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారు. కాగా, శనివారం ప్రియాంకగాంధీతో కలిసి తాండూర్, కామారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఉదయం 10 గంటలకు పఠాన్‌చెరు కార్నర్ మీటింగ్‌లో సిఎం పాల్గొననున్నారు. మధ్యాహ్నం 1 గంటకు తాండూర్ జనజాతర సభకు ప్రియాంక గాంధీతో కలిసి సిఎం హాజరయ్యారు సాయంత్రం 3.15 గంటలకు ప్రియాంక గాంధీతో కలిసి కామారెడ్డి రోడ్‌షోలో పాల్గొన్నారు. అక్కడే ప్రచార కార్యక్రమాన్ని ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆఖరు రోజు పర్యటన కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షామీడియాతో మాట్లాడారు. అమిత్‌షా పాతబస్తీ ఎన్నికల ప్రచారంలో చిన్న పిల్లలను ప్రచారానికి వినియోగించుకున్నారని ఆరోపణ రావడంతో ఈసీ కేసు నమోదు చేసింది. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ పిసిసి చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ ఊపిరి సలపనీయకుండా బిజెపి, బిఆర్ఎస్‌లకు ధీటుగా ప్రచార సభలు నిర్వహించారు. పార్టీ ప్రచారం మొత్తం తన భుజస్కందాలపై వేసుకొని ప్రచారాలు నిర్వహించారు. ఏప్రిల్ 6వ తేదీన తుక్కుగూడలో జరిగిన జనజాతర సభతో తన ఎన్నికల ప్రచారం మొదలుపెట్టి, మొత్తం 27రోజుల్లో 57సభలు, కార్నర్ మీటింగ్‌లు, రోడ్‌షోలలో ప్రచారాన్ని హోరెత్తించారు. కొన్నిసార్లు ఒక్క రోజులోనే 4 మీటింగ్‌లు వివిధ నియోజకవర్గాల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలు ముఖ్యమంత్రితో కలిసి కొన్ని ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. రేవంత్‌రెడ్డి వాగ్ధాటిని ప్రజలలో ఆయనకున్న ఇమేజ్‌ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో సైతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రచారాన్ని ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించి ఇతర రాష్ట్రాలకు సైతం ఆయనను ప్రచారానికి పంపింది. రాష్ట్రంలో ఎంతటి బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ దానిని పక్కన పెట్టి కర్ణాటక, కేరళల్లో సైతం పర్యటించి అక్కడి పబ్లిక్ మీటింగ్, రోడ్‌షోలలో ఆయన పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్‌లో రాహుల్‌గాంధీ నామినేషన్ కార్యక్రమానికి సైతం హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణంలో కాంగ్రెస్ కు అనుకూలంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారం మధ్యలో వివిధజాతీయ, రాష్ట్రస్థాయి పత్రికలకు, ఛానళ్లకు ఇంటర్వ్యూలుఇచ్చారు. బిజెపి అధికారంలోకి వస్తే దేశానికి జరగబోయే నష్టం గురించి ఆయన చేసిన ప్రసంగాలు సంచలనం సృష్టించాయి.

# కళ్యాణ'దుర్గం' సింహాసనం దక్కేదెవరికో?

(ప్రభాతవార్త / కళ్యాణదుర్గం) కరవుకు పుట్టినిల్లు కళ్యాణదుర్గం. ఇక్కడ కరవు పరిస్థితులు తాండవిస్తుంటాయి. తీవ్ర వర్షాభావంతో పంటలు పండించలేక రైతులు, రైతు కూలీలు, ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక యువత వలస జీవితాల కోసం నగరాలకు తరలిపోతున్న దృశ్యాలు ఇక్కడ నిత్య దర్శనాలు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాలు కూలీల కరువు నివారణకు చాలడం లేదు. వర్షాధారంగా పండించే వేరుశనగ పంట సాగును రైతులు దాదాపుగా పండించడమే నిలిపివేసారు. కాస్త ఆర్థికంగా ఉన్న రైతులు లక్షలు పోసి బోరు బావులు తవ్వుకుని, టమోట, కర్బూజా, మామిడి, జామ, అరటి, దానిమ్మ, బొప్పాయి, డ్రాగన్‌ఫ్రూట్ లాంటి పలు రకాల పండ్లతోటల సాగు చేసుకుంటూ వాణిజ్య పంటల సాగుతో వచ్చి, రాని మార్కెట్ ధరలతో పోరాటం సాగిస్తున్నారు. కిసాన్ రైలు ద్వారా ఢిల్లీ మార్కెట్‌లో గిట్టుబాటు ధర కోసం ప్రయత్నించిన సందర్భాలు ఉన్నాయి. కాగా వేరుశనగ తరువాత ఎక్కువగా పండించే టమోట పంట గిట్టుబాటు ధర లేక రోడ్లపైనే పడేసే పరిస్థితులు ఇక్కడ సర్వసాధారణం. ఎప్పుడో పదేళ్లకొకసారి గిట్టుబాటుధర దొరికితే లక్షాధికారులు అయిన సందర్భాలు ఉన్నాయి. అయితే అలాంటి ధర కోసమే అలుపెరగకుండా రైతులు నష్టాలను ఓర్చుకుని ధర వస్తుందనే ఆశతో టమోట సాగు చేస్తూనే ఉన్నారు. ఇలాంటి కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతులు, పేద, బడుగు, బలహీన మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతోనే కాస్త ఊరట పొందుతున్నారనడంలో సందేహం లేదు. ఈ నియోజకవర్గంలో కరువు పరిస్థితులు ఎలా ఉన్నా, రాజకీయంగా మాత్రం విజ్ఞతతో విలక్షణగా వ్యవహరించే ఓటర్లుకు కళ్యాణ దుర్గం పేరుందనేందుకు గతంలో జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పులే అద్దం పడుతున్నాయి. 1972లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎం.లక్ష్మిదేవి 15,721 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 1978లో జనతా పార్టీ హిందీ నరసప్ప 3,427 ఓట్లతో గెలుపొందారు. 1983లో టిడిపి అవిర్భావం తరువాత టిడిపి అభ్యర్థి బి.సి.మారెప్ప 21,779 ఓట్లతో గెలుపొందారు. 1985లో జరిగిన ఎన్నికల్లో టిడిపి-సిపిఐ ఉమ్మడి సిపిఐ అభ్యర్థి బి.టి.ఫక్కీరప్ప 25,020 మెజారిటీతో గెలుపొందారు. 1987 ఉప ఎన్నికల్లో టిడిపి-సిపిఐ ఉమ్మడి అభ్యర్థిగా బి.సి గోవిందప్ప 3,021 ఓట్లతో గెలుపొందారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీదేవి 4,742 ఓట్లతో విజయం సాధించారు. 1994లో టిడిపి అభ్యర్థి బి.సి గోవిందప్ప 56,072 భారీ మెజారిటీతో గెలుపొందారు. 1999లో టిడిపి అభ్యర్థి శారదాంబ 22.882 ఓట్ల అధిక్యతతో గెలుపొందారు. 2004లో టిడిపి బిసి గోవిందప్ప 9652 ఓట్లతో గెలుపొందారు. 2009లో జనరల్ క్యాటగిరీగా మారడంతో తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్అభ్యర్థి నీలకంఠాపురం రఘువీరారెడ్డి 4388 ఓట్లతో గెలుపొంది అభివృద్ధికి బాటలు వేసారు. 2014లో విభజన రాష్ట్రంలో టిడిపి అభ్యర్థి హనుమంతరాయచౌదరి 22,319 ఓట్లతో గెలుపొందారు. 2019లో వైసిసి అభ్యర్థి ఉషశ్రీచరణ్ 19,896 ఓట్ల అధిక్యతతో విజయం సాధించారు. ఈ విజయాలను పరిశీలిస్తే జనతాపార్టీ, సిపిఐ, కాంగ్రెస్, టిడిపి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలను కూడా అదరించిన తీరు స్పష్టం అవుతుంది. 2024 ఎన్నికల్లో టిడిపి-వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ



**హోరాహోరీగా పోటీ :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2019లో అధికారంలోకి వచ్చాక నవరత్నాల పథకాలతో సాగించిన సంక్షేమ పథకాల పాలన తరువాత 2024లో జరుగుతున్న ఎన్నికలు టిడిపి-వైకాపాలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో హోరాహోరీగా సాగుతున్నాయి. తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా స్థానికేతరుడు ప్రముఖ కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్రబాబు పోటీ చేస్తుండగా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కూడా స్థానికేతరుడు బి.సి వర్గానికి చెందిన వాల్మీకి సామాజిక వర్గ నాయకుడు తలారి రంగయ్య పోటీ పడుతున్నారు. కళ్యాణదుర్గం నియోజక వర్గంలో మొత్తం 2,30,785 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,14,356 మంది, మహిళలు 1,16,422 మంది, ఇతరులు 7 మంది ఓటర్లుగా ఉన్నారు. పురుషుల కంటే మహిళ ఓటర్లే అధికంగా ఉండటంతో అభ్యర్థి గెలుపులో కీలకపాత్ర పోషించనున్నారు. కళ్యాణదుర్గం నియోజక వర్గంలో బి.సి సామాజిక వర్గం అధికంగా ఉండటంతో బిసిలు ఆదరిస్తే గెలుపు సాధ్యమనే ఈక్వేషన్‌తో బిసికి టిక్కెట్టు ఇచ్చినట్లు వైకాపా వర్గాలు పేర్కొంటున్నాయి. ఐఎఎస్ స్థాయి అధికారిగా ప్రజా సమస్యల పరిష్కారంలో అనుభవం ఉన్న తలారి రంగయ్య అభివృద్ధికి బాటలు వేస్తారని ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉండగా టిడిపి అభ్యర్థిగా ప్రముఖ కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్రబాబు వెనుకబడిన కళ్యాణదుర్గంను సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పోటీ చేస్తున్నామని, రెండు దశాబ్దాలుగా నిలిచిపోయిన బిటిపి-కుందుర్పి బ్రాంచ్ కెనాలు ప్రాజెక్టు పనులు రెండేళ్లలో పూర్తి చేసి 114 చెరువులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా, తారు రోడ్డుల నిర్మాణాలు, మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి, యువతకు ఉపాధి ఉద్యోగాల అజెండాతో ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. వీరితో పాటు జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాంభూపాల్‌రెడ్డి పోటీ చేస్తున్నా అయన ప్రభావం అంతంత మాత్రంగానే ఉండనుందని పరిశీలకులు భావిస్తున్నారు. ప్రధానంగా టిడిపి-వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీల మధ్యే యుద్ధం సాగుతోంది. ఇరువర్గాలు పోటా పోటీగా ప్రచారం సాగిస్తున్నాయి. అన్ని పార్టీలను అదిరించిన కళ్యాణదుర్గం ప్రజలు ఎవరిని ఆదిరిస్తారో వేచి చూడాల్సి ఉంది. కళ్యాణదుర్గం కరవు నివారణకు ప్రాధాన్యత ఇచ్చే పథకాలపై విజయావకాశాలు ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

# బనగానపల్లె బాద్‌షా పట్టం కోసం పోటాపోటీ

(ప్రభాతవార్త / బనగానపల్లె)
దేశంలో 1951 సార్వత్రిక ఎన్నికలు ప్రారంభమైనప్పటికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1967లో ఏర్పడిన పాణ్యం అసెంబ్లీలో బనగానపల్లె ఒకభాగంగా ఉండేది. మొదటిసారి జరిగిన ఎన్నికల్లో వి రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందగా ఆ తరువాత ఏరాసు అయ్యపు రెడ్డి, ఏరాసు ప్రతాప్‌రెడ్డి, చల్లా రామకృష్ణారెడ్డిలు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. అప్పటికే ఫ్యాక్షన్ కుటుంబ సభ్యుల పోగొట్టుకున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి 1985లో తమ ప్రత్యర్థి బిజ్జం సత్యనారాయణ రెడ్డి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి కాంగ్రెస్‌నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది. నాటి నుంచి రాజకీయ రణరంగానికి బనగానపల్లె వేదికగా మారింది. ఈతరుణంలో 1993లో ముఖ్యమంత్రిగా ఉన్న కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి కోసం జరిగిన మధ్యంతర ఎన్నికల్లో కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది. 1994లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి పై కాంగ్రెస్ నుంచి కాటసాని రాంభూపాల్‌రెడ్డి తిరిగి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999లో జరిగిన ఎన్నికల్లో తిరిగి కాటసాని ప్రత్యర్థి కుటుంబం బిజ్జం సత్యంరెడ్డి కుమారుడు బిజ్జం పార్థసారథరెడ్డి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి కాటసాని రాంభూపాల్‌రెడ్డి పై విజయం సాధించడం జరిగింది. ఆ తరువాత బిజ్జం తండ్రి సత్యనారాయణరెడ్డిని ప్రత్యర్థులు హతమార్చడం జరిగింది.



2004లో రాష్ట్రముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాటసాని, బిజ్జం వర్గాల మధ్య ఫ్యాక్షన్ రాజకీయాలకు స్వస్తి పలికేందుకు సయోధ్య కుదర్చడం జరిగింది. ఇందులో భాగంగా రాజకీయ ప్రత్యర్థిగా పోటీ చేయకూడదని కూడా ఒప్పందం చేసుకోవడం జరిగింది. దీంతో బిజ్జం పార్థసారథిరెడ్డి రాజకీయాలను వదిలి వ్యాపారం వైపు వెళ్లడం జరిగింది. అనంతరం నియోజకవర్గాల పునర్విభజనలో బనగానపల్లె కొత్త నియోజక వర్గంగా ఏర్పడింది. 2009లో జరిగిన ఎన్నికల్లో బనగానపల్లె నియోజక వర్గం నుండి ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా దివంగత మాజీ ఎమ్మెల్యే చల్లా రామకృష్ణారెడ్డి, టీడీపీ అభ్యర్థిగా ఎర్రబోతుల వెంకటరెడ్డిల మధ్య పోటీ నడిచింది. కాని ఈ పోటీలో చల్లా, కాటసానిల మధ్యనే హోరాహోరీగా పోటీ కొనసాగి నప్పటికి కాటసాని రామిరెడ్డి 13,685 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో మొట్టమొదటిసారి బనగానపల్లె ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డి నిలిచారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి బీసీ జనార్దన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నుంచి కాటసాని రామిరెడ్డి తలపడ్డారు. ఇందులో బీసీజనార్దన్‌రెడ్డి 17,341 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. అంతగా రాజకీయ మూలాలు లేకపోయిన్పటికి బీసీ జనార్దన్‌రెడ్డి జనంలో రాణించారు. 2019లో జరిగిన ఎన్నికల్లో 2014లో తలపడిన బీసీ, కాటసాని లు మరోమారు అదే పార్టీ లో బరిలో దిగారు. ఈ ఎన్నికల హోరాహోరీ పోటీల్లో కాటసాని రామిరెడ్డి 13,384 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రత్యర్థి బిజ్జం వర్గంతో సయోధ్య కుదిరినప్పటి నుంచి అటు బిజ్జం వర్గంతో రాజకీయ మిత్రులుగా ఉంటూ కాటసాని ప్రజలకు అందుబాటులో ఉండి నియోజక వర్గం అభివృద్ధికి తనదైన శైలిలో కృషి చేస్తూ గతానికి ఎంతో భిన్నంగా ప్రజలతో మమేకమైతూ ముందుకు కొనసాగుతున్నారు. అలాగే బీసీ



# ఉదయగిరి పీఠం ఎవరిని వరించునో!

(ప్రభాతవార్త / వింజమూరు)
ఉదయగిరినగరం క్రీస్తుశకం 14వ శతాబ్దానికి చెందినది. ఇది ఒడిశాలోని గజపతులలకు అధిపతి అయిన గజపతి స్థానిక రాజ్యానికి రాజధానిగా ఉండేది క్రీ.శ 1512లో విజయనగరం కృష్ణదేవరాయల పాలనలోకి రాగా గజపతి నిర్మించిన ఉదయగిరి కోట చాలా ధాన్యాల దుర్భేధ్యంగా ఉండేది. కృష్ణదేవరాయలు 18నెలల పాటు కొనసాగించి దుర్భేధ్యమైన కోటను వశపరచుకున్నాడు. గజపతులు, విజయనగర సామ్రాజ్య కాలంలో కోట బాగా విస్తరించబడింది. నగరం చుట్టుప్రక్కల వెయ్యి అడుగుల ఎత్తు ఉన్న కొండ గోడలతో చుట్టబడి ఉండేది. కోట 13భవనాలనుకలిగి వాటిలో 8కొండపైన, 5కొండ కిందిభాగాన ఉండేవి. విజయనగర సామ్రాజ్య పతనం అనంతరం అబ్దుల్ అరాఫత్ సుల్తాన్ అహ్మద్ ప్రాక్షసే పాలించబడింది. 1682లో అబ్దుల్ అరాఫత్ అతని వారసులు 1859 వరకు నియంత్రించగలిగారు. పూర్వం ఎంతో ప్రాముఖ్యత కలిగిన ప్రనదేశంగా ఇప్పుడు పట్టణాన్ని చుట్టుముట్టిన గోడలుదాదాపు పూర్తిగా కనుమరుగై పోయాయి. 1955లో ఉదయగిరి జనరల్ కాగా షేక్ మౌలానా సాహెబ్ కాంగ్రెస్‌పార్టీ తరపున, 1962లో కాసిం వెంకటరెడ్డి (కాంగ్రెస్‌పార్టీ), 1967లో స్వతంత్ర అభ్యర్థిగా ఎం.ధనేకుల నర్సింహం, 1972లో పొన్నబోయిన చెంచురామయ్య (కాంగ్రెస్), 1978, 1983లలో జనతాపార్టీ తరపున పుప్పవరపు వెంకయ్యానాయుడు, 1985లో మేకపాటి రాజమోహన్‌రెడ్డి (కాంగ్రెస్), 2004లో మేకపాటిచంద్రశేఖర్‌రెడ్డి (కాంగ్రెస్). 2009లో మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్, 2012 ఉప ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, 2014లో తెలుగుదేశం అభ్యర్థిగా బొల్లినేని వెంకట రామారావ్, 2019వైసిపి అభ్యర్థిగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలు విజయం సాధించారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన వైసిపి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని పార్టీ సస్పెండ్ చేయడంతో తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తు తం ఆయన సోదరుడు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి వైసిపిఎమ్మెల్యే అభ్యర్థిగాబరిలో నిలిచి ఉండగా టిడిపి అభ్యర్థిగా ఎన్ఆర్ఐ కాకర్ల సురేష్ బరిలో నిలిచారు. ఇద్దరు మొదటిసారిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినవారు. మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి రాజకీయ అనుభవం, చతురత కలిగిన వ్యక్తి. గతంలో తన సోదరులు గెలుపుకోసం పరోక్షంగా రాజకీయంగా సూచనలు, సలహాలు అందించి విజయం కోసం కృషి చేశారు. అదే విధంగా కాకర్ల సురేష్ రెండు సంవత్సరాల క్రితం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ అనూహ్యంగా బొల్లినేని వెంకటరామారావు ను అధిగమించి తను టిక్కెట్ సంపాదించుకున్నాడు. ట్రస్ట్ సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లి తన విజయానికి సహకరించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అలాగే కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా కలిగిరికి చెందిన సోము అనిల్‌కుమార్‌రెడ్డి బరిలో ఉన్నారు. ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం కొత్త అయినా తన విజయానికి కృషి చేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. బిఎస్పీ అభ్యర్థిగా కాకుటూరు పుష్పాంజలి పార్టీ అభ్యర్థిగా నల్లపునేని వెంకటేశ్వర్లు పార్టీకి అభ్యర్థిగా పైడి మనోహర్, ఎమ్మెల్యే బరిలో ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా వేణుగోపాల్, వెంకటరమణారెడ్డి, కె.కృష్ణారెడ్డి తదితరులు పోటీలో నిలిచారు. ఉదయగిరిలో పురుష ఓటర్లు 118869, స్త్రీలు 120641, ట్రాన్స్ జజెండర్ 9 ఉన్నారు. మొత్తం 239519 ఓటర్లు ఉన్నారు. గిరి పీఠం ఎవరిని వరిస్తుందో ఎవరిని అదృష్టం వరిస్తుందో చూడాల్సి ఉంది.








# పుంగనూరులో ట్రిబుల్ ఆర్..

(ప్రభాతవార్త / పుంగనూరు)
రాష్ట్ర రాజకీయాలలో పుంగనూరు నియోజక వర్గం దివంగత ఎన్టీఆర్ కాలం నుంచే ఎపుడూ కొత్త వివాదాలకు తెర తీస్తూనే ఉంటుంది. ఇదే సాంప్రదాయం ఇపుడుకూడా వివాదాస్పద, సమస్యాత్మక నియోజక వర్గంగా మారింది. ప్రస్తుతం ఆందోళనకర ఎన్నికల వాతావరణం చోటు చేసుకోవడంతో ఈదఫా ఎన్నికలను కేంద్ర బలగాల బందోబస్తుతో, నిఘా కెమెరాల మధ్య నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలు జారీచేసింది. పుంగనూరు నియోజవకర్గం 1951నుంచి చారిత్రాత్మక ప్రాధాన్యతను సాధించింది. ఇక్కడి జమీందారి వారసులను కాదని, తొలిసారిగా ప్రజలు 1951 ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి బాడాల కృష్ణమూర్తిరావు జోలె పట్టుకుని ఓటర్లను అభ్యర్థిస్తే, ఆయనను గెలిపించడమే కాకుండా, ఆయనకు ప్రతి కుటుంబమూ విరాళాలు కూడా అందచేశారు. అప్పట్లో ఓడిపోవడం జమీందారి వారసుల వంతైంది. ఈ క్రమంలో 1983లో తెలుగుదేశం నుంచి ఎన్నికయిన బగ్గిడి గోపాల్ ఎన్టీఆర్‌తో విభేదించి వార్తల్లోకి ఎక్కారు. 1985 నుంచి 1996వరకు తెలుగుదేశానికి ఈ నియోజకవర్గంలో కంచుకోటగా నిలిచింది. 1999లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్.శ్రీధర్ రెడ్డి, 2004లో ఎన్.అమరనాథరెడ్డి తెలుగుదేశం నుంచి ఎన్నికయ్యారు. 2009 నుంచి 2019వరకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెండుసార్లు కాంగ్రెస్‌నుంచి, ఒకదఫా వైకాపా నుంచి ఎన్నికయ్యారు. 2024 ఎన్నికలలో ప్రధానంగా ముగ్గరిమధ్యన పుంగనూరులో ఎన్నికల పోరుసాగనుంది. ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న పెద్దిరెడ్డి వైకాపా తరపున పోటీలో ఉండగా, తెలుగుదేశం నుంచి చల్లా రామచంద్రారెడ్డి పోటీపడుతున్నారు. వీరిద్దరితో పాటూ తనే స్వంతంగా భారతీయ చైతన్య యువజన పార్టీని స్థాపించిన బిసివై నాయకుడు బోడేరామచంద్రయాదవ్ కూడా బిసి గళం వినిపిస్తూ వీరిద్దరితో పోటీ పడుతున్నారు. ఇలా ఒకే పేరున్న ముగ్గరు రామచంద్రుల మధ్యన పోరు ఇపుడు ప్రధానంగా మారింది. తొలినుంచి ఈనియోజకవర్గంలో రెండు ప్రధాన పార్టీల మధ్యనే పోటీ ఉంటుండగా, ఇపుడు బిసివై పార్టీ పెట్టిన బోడే రామచంద్రయాదవ్, పెద్దిరెడ్డిపై పోరాడుతూ వెనుకబడిన పుంగనూరుకు తానుఅండగా నిలబడుతానని కోరుతూ ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఈనేపథ్యంలో మూడుసార్లు రాష్ట్ర వ్యాప్తంగా అలజడి జరిగిన సంఘటనలకు ముగ్గరూ కారకులుగా నిలబడ్డారు. గతంలో మంత్రి స్వంత మండల కేంద్రం సదుంలో రైతుభేరీ నిర్వహించేందుకు యాదవ్ చేసిన పోరాటం, ఆయన ఇంటిపై జరిగిన దాడి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ఇదే క్రమంలో గతేడాది చంద్రబాబు రోడ్‌షో సందర్భంగా జరిగిన రాళ్లదాడుల ఘటనలు దుమారం రేపాయి. మరోసారి మొన్నటికి మొన్న మంత్రి స్వగ్రామంలో ప్రచారానికి వెళ్ళిన యాదవ్, సదుం పోలీస్‌స్టేషన్ ఎదురుగా జరిగిన యాదవ్ వాహనాల కాల్చివేత ఘటనలలో ఏకంగా రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్, డిఐజి అమ్మిరెడ్డిని కేంద్ర ఎన్నికల సంఘం విధులనుంచి తప్పించింది. ఇదే సంఘటనలో పలమనేరు డిఎస్పీ, సదుం ఎస్ఐలను విధులనుంచి తప్పించింది. ఇలా పుంగనూరులో వరుసగా జరుగుతున్న అల్లర్లకు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల రణంలో నిలిచిన ముగ్గరు అభ్యర్థులూ బాధ్యులు. ఎన్నికలలో ముగ్గరు ప్రధాన అభ్యర్థులున్నప్పటికీ గెలుపు ఓటముల అంచనాలో ఎవరెవరి ధీమా వారికుంది. 2014 నుంచి తాను చేసిన కృషి, 2019 నుంచి చేసిన పుంగనూరుకు చేసిన అభివృద్ధిలను పెద్దిరెడ్డి ప్రజలకు వివరిస్తున్నారు. అయితే, 1989లో పీలేరులో ఇదే పెద్దిరెడ్డిపై ఓటమి పాలైన చల్లా రామచంద్రారెడ్డి ఇపుడు పుంగనూరు నుంచి ఇదే పెద్దిరెడ్డిపై పోటీకు దిగారు. తొలినుంచి తెలుగుదేశంకు కంచుకోటగా ఉన్న పుంగనూరులో మరోసారి పార్టీ జెండా పాతేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, దౌర్జన్యాలు, అరాచకాలకు చెక్‌పెట్టేందుకు తనకు మద్దతివ్వాలని ఆయన ప్రజలను కోరుతున్నారు. వీరిద్దరితో పాటూ బరిలో ఉన్న బోడే రామచంద్రయాదవ్ 2019 ఎన్నికలలో జనసేన తరఫున పోటీచేసి 17వేలవరకు ఓట్లు సాధించారు. ఆయన ఇపుడు రెండు ప్రధాన పార్టీలు ప్రజల ఆస్తులను, మనశ్శాంతిని కొల్లగొడుతున్నాయని, సుస్థిర అభివృద్ధికి తనకు మద్దతివ్వాలని కోరుతూ, దెబ్బమీద దెబ్బలు తినేందుకు కూడా సిద్ధపడుతూ ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఇపుడు ఈ ఎన్నికలు ఈముగ్గరు రామచంద్రులకూ ఎంతో ముఖ్యం కాగా, ప్రజలకు కూడా అంతే ముఖ్యంగా పరిగణిస్తున్నాయి. ఎవరికి ధీమాలో వారుండగా, ఎంత మెజార్టీ సాధించాలని పెద్దిరెడ్డి రామచంద్రుడు, ఎలాగైనా గెలుపు సాధించాలని చల్లా రామచంద్ర, ప్రజల మద్దతు పొంది అసెంబ్లీలో అడుగుపెట్టాలని బోడే రామచంద్రులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఎపుడూలేనిది పెద్దిరెడ్డి ప్రతి వర్గాన్నికలిసి ఓటేయాలంటున్నారు. బిజెపి, జనసేన వర్గాలను నాయకులను కలిపి ప్రజల్లో మద్దతు పొందాలని చల్లా కోరుతున్నారు. ప్రజలకోసం ఆస్తులు పోగొట్టుకుని అవస్థలు పడుతూ బోడే రామచంద్ర వెనక్కు తగ్గక ప్రజలను కలుస్తూ అభ్యర్థిస్తున్నారు.







12-5Pg-II-1exHMNWJQEBPRCK.qxd:12-5Pg-II-1exHMNWJQEBPRCK.qxd 12/05/24 11:07 PM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అనంతపురం fb.com/vaartha

Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

12-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 102 పేజీలు: 8+8 వెల: 8.00



## తెలుగు జాతి లక్ష్యం... నినాదం
## వికసిత ఆంధ్రప్రదేశ్ - వికసిత భారత్

పూర్తి మేనిఫెస్టో కోసం స్కాన్ చేయండి



అన్నివిధాలా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాలలో
ప్రగతి వెలుగులు నింపేందుకు... రాష్ట్రాన్ని స్వర్ణయుగంలోకి తీసుకువెళ్లేందుకు మోదీ గ్యారెంటీ -
బాబు ష్యూరిటీ - పవన్ సిన్సియారిటీతో కూడిన డబుల్ ఇంజన్ సర్కార్‌ను తెచ్చుకుందాం

## బాబు ష్యూరిటీ

- యువతకు **20 లక్షల ఉద్యోగాలు** / నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి
- స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి **రూ.15,000**
- ప్రతి రైతుకు ఏటా **రూ.20,000** ఆర్థిక సాయం
- ప్రతి మహిళకి నెలకు **రూ.1500** (19 సం॥ నుంచి 59 సం॥ వరకు)
- ప్రతి ఇంటికి ఏడాదికి **ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు**
- మహిళలకు **ఉచిత బస్సు ప్రయాణం**
- నెలనెలా ఇంటివద్దకే **రూ.4000 పింఛన్**
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు **50 ఏళ్లకే పింఛన్**
- జూలై 2024లో ఇంటివద్దకే **రూ.7000 పింఛన్**

## మోదీ గ్యారెంటీ

- ప్రపంచంలో భారతదేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థికశక్తిగా తీర్చిదిద్దుతాం. దేశంలో ఆంధ్రప్రదేశ్‌ను బలమైన ఆర్థికశక్తిగా అభివృద్ధి చేస్తాం
- **ఏపీని మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా తయారు** చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- పారదర్శకంగా ప్రభుత్వ నియామకాలు. రాష్ట్రంలో **ఉన్నత విద్యాకేంద్రాల ఏర్పాటు**
- అణగారిన వర్గాల విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు
- **ముద్ర యోజన :** మహిళల స్వయం ఉపాధికి, వ్యాపారాలకు 20 లక్షల వరకు రుణాలు
- **విశ్వకర్మ యోజన :** చేతి వృత్తిదారులకు నైపుణ్య శిక్షణ, పూచీకత్తులేని రుణాలు, మార్కెటింగ్ సాయం
- విద్యుత్ బిల్లులు తగ్గించేందుకు **సూర్య ఘర్ పథకం**
- మధ్యతరగతి వారి **సొంతింటి కల నెరవేరుస్తాం**

LAND TITLING ACT
ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు
ప్రజల ఆస్తులకు రక్షణ

No. 1712/Elec.A/A2/2024-75

## ఎన్డీయే కూటమికి ఓటేద్దాం - బాబును మళ్ళీ రప్పిద్దాం



శనివారం తిరుపతిలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాకు జ్ఞాపికను అందజేస్తున్న నారా లోకేష్

# దేశంలో సుస్థిరపాలన మోడీతోనే సాధ్యం

>> రోడ్డుషో, బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిలో కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు, ప్రజలు నీరాజనం పలికారు. రోడ్డుషో కొనసాగిన ప్రాంతాల్లో ఇరువైపులా జనం వేచివుండి భారీ స్వాగతం పలికారు. వైఎస్ జగన్ చేతిమండి రాష్ట్రాన్ని, రాష్ట్రప్రజలను కాపాడేవ దానికి కూటమి పార్టీ ఏర్పాటైందన్నారు. రాష్ట్రంలో ఐదేళ్ళుగా కొనసాగుతున్న ఆటవిక రాజ్యానికి చెక్‌పెట్టాలని నడ్డా జనానికి పిలుపునిచ్చారు. తిరుపతిలో భూమన కుటుంబానికి ఓటేస్తే తిరుపతిని అమ్మేస్తారని వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు కూడా తీసుకురాలేని పరిస్థితిలో గత వైసిపి ప్రభుత్వం సాగిందన్నారు. అంతటా అక్రమాలు, అవినీతికి మారిందని, ప్రజలు చైతన్యవంతులై కూటమిని గెలిపించాలని కోరారు. తిరుపతి అభివృద్ధిని ఎన్‌డిఎ అన్ని విధాలా చేసి చూపిస్తుందన్నారు. మోదీ గత పదేళ్లలో అనేక సంక్షేమ పథకాలను అమలుచేశారని, నేరుగా రైతుల ఖాతాలకు మోదీ ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించిందన్నారు. రాష్ట్ర ప్రజలు ఆశీస్సులు కూటమికే ఉన్నాయని నడ్డా విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సభలో బిజెపి తరపున తిరుపతి ఎంపి అభ్యర్థిగా పోటీలో ఉన్న వరప్రసాద్, తిరుపతి ఎంఎల్ఎ అభ్యర్థిగా జనసేన తరపున కూటమి నుండి పోటీచేస్తున్న ఆరణి శ్రీనివాసులు కూడా పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బయటపడిన రూ.7 కోట్లు

>> లారీ ఢీకొట్టింది. బోల్తాపడిన టాటా ఏస్ వాహనంలో 7 అట్టపెట్టెల్లో నగదును స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. కెమికల్ పౌడర్ బస్తాల మధ్య నగదు తరలిస్తున్న ఈ వాహనం హైదరాబాద్ నుంచి ద్వారపూడి వెళ్తున్నట్లు గుర్తించారు. ప్రమాదంలో వ్యాను డ్రైవర్ వీరభద్ర రావుకు స్వల్పంగా గాయాలయ్యాయి. పోలీసులు నగదును వీరవల్లి టోల్ ప్లాజా వద్దకు తరలించగా టోల్ ప్లాజా వద్దకు ఫ్లయింగ్ స్క్వాడ్ వెళ్లి నగదును లెక్కించారు. 7 అట్టపెట్టెల్లో మొత్తం 7 కోట్ల రూపాయలు ఉన్నట్లు డీఎస్పీ రామారావు తెలిపారు. హైదరాబాద్‌లోని నాచారం రసాయన పరిశ్రమ నుంచి మండపేటలోని మాధవి నూనె మిల్లుకు నగదు తరలిస్తున్నారని చెప్పారు. నగదును ఆదాయ పన్ను శాఖకు అప్పగించామన్నారు.

# ఇది కురుక్షేత్ర సమరమే

>> విసిరారు. రాయలసీమకు ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందని విమర్శపై ఎన్నికల అనంతరం సైతం తాను చర్చకు సిద్ధమని చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధికి మారుపేరుగా నిలిస్తే సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తిరుపతిలో ఎలక్ట్రానిక్ హబ్‌ను ఏర్పాటు చేసి పలు పరిశ్రమలు తీసుకువచ్చాను, అలాగే ప్రధానిగా వాజ్‌పేయి వున్న సమయంలో మలేషియాలో తాను చూసిన రోడ్ల తరహాలో రోడ్ల వేయాలని నిర్ణయించి నేషనల్ హైవేను ఆధునీకరించడానికి ఆయన చేత ఒప్పించి మొదటి నేషనల్ హైవేను రాయలసీమ జిల్లాకు తీసుకువచ్చిన ఘనత తనదన్నారు. అలాగే అప్పటి కేంద్ర ప్రభుత్వంతో పోరాడి టెలికమ్యునికేషన్‌లో డీరెగ్యులైజేషన్ తీసుకువచ్చి ప్రతి ఒక్కరికి సెల్‌ఫోన్లు అందుబాటులోకి తీసుకువచ్చానన్నారు. అలాగే బెల్టాంజి ఒక్కటే వుంటే సరిపోదని భావించి 65 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టి పలు ప్రాజెక్టులు నిర్మించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది అన్నారు. ఈ పదేళ్ల పాటు తాను ముఖ్య మంత్రి గా వుంటే చిత్తూరు నగరానికి అడవిపల్లి రిజర్వాయర్ నుండి నీటిని తీసుకువచ్చి సస్యశ్యామలం చేసివుండేవాన్నన్నారు. ఈ ఐదేళ్లుగా చిత్తూరు జిల్లాకు ఒక్క చుక్క నీటిని సైతం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకురాలేదని విమర్శించారు. కుప్పంలో సినిమా సెట్టింగ్ తరహాలో చేసి తన నియోజకవర్గం కుప్పంలో కృష్ణా నది జలాలు తీసుకురావడానికి గేట్లు తీశారని సిఎం వైఎస్ జగన్ విమానం ఎక్కగానే నీళ్లు ఆగిపోయాయని ఎద్దేవా చేశారు. చిత్తూరు మున్సిపల్ ఎన్నికల్లో రిగ్గింగ్ జరుగుతుందని తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలకు భరోసా ఇవ్వడానికి తాను వస్తే తనను విమానాశ్రయం నుండి వెనక్కి పంపారని దీనికి మొత్తం రానున్న రోజుల్లో వడ్డీ చెల్లించాల్సి వుంటుందని ప్రతిపక్ష నేత వైకాపా నాయకులకు ఉద్దేశించి పేర్కొన్నారు. జిల్లాలోని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పదవులు అన్ని తనకే వుండాలని కుటుంబ ఎంపీ, సోదరుడు ఎమ్మెల్యే, కాంట్రాక్టు పనులు మొత్తం తానే చెయ్యాలని భావించి దోపిడీ చేశారని ఆరోపించారు. వైకాపా నాయకులు చేసిన దోపిడీని తిరిగి కక్కించే వరకు తాను నిద్రపోనని ఆయన శపథం చేశారు. మహిళలు, యువత, చిరుద్యోగులు, వ్యాపారులు రోడ్డెక్కారని వీరందరి లక్ష్యం సిఎం వైఎస్ జగన్‌ను గద్దె దింపడం ఒక్కటే అన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సామాజిక న్యాయంపై కల్లిబొల్లి మాటలు చెప్పి ప్రజలను తీరని అన్యాయం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. రాయలసీమ జిల్లాలో మొత్తం 52 స్థానాలు వుంటే ఒక్క స్థానం అయినా బలిజ సామాజిక వర్గానికి వైకాపా కేటాయించిందా! అని ప్రశ్నించారు. అలాగే చిత్తూరు జిల్లాలో కమ్మ సామాజిక వర్గానికి ఒక్క స్థానం అయితే వైకాపా కేటాయించిందా! అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లాలో రెడ్డి సమాజిక వర్గానికి నాలుగు స్థానాలు కేటాయించిందని దీనిని చూసి ఏ పార్టీ సామాజిక న్యాయం అమలు చేస్తుందనే విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు అసెంబ్లీ అభ్యర్థి గురజాల జగన్మోహన్‌నాయుడు, పూతలపట్ల తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ మురళీమోహన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్యే సికె బాబు, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, సిట్టింగ్ ఎమ్మెల్యే, తిరుపతి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, మాజీ మేయర్ కఠారి హేమలత, దివంగత టిటిడి ఛైర్మన్ డికె ఆదికేశవులు తనయుడు డిఎ శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులు డికె బద్రీనాథ్, తెలుగుదేశం నాయకులు చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



శనివారం నంద్యాల ప్రజాగళం సభలో మాట్లాడుతున్న నారా చంద్రబాబు నాయుడు

# సైకో పాలనకు చరమగీతం పాడుదాం

**తొలి సంతకం మెగా డిఎస్సీపైనే**

**వికలాంగులకు ప్రతినెలా రూ.6వేలు పెన్షన్**

**సీమకు గోదావరి నీళ్లు తెచ్చి సస్యశ్యామలం చేస్తా**

**నంద్యాల ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు**

**నంద్యాల, మే 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి కూటమిని అధికారంలోకి ప్రజలు తెచ్చి సైకో పాలనను తరిమికొట్టాలని అధికారంలోకి వచ్చిన తరువాత తొలి సంతకం మెగా డిఎస్సీపైనే పెడతానని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. వికలాంగులకు పెన్షన్ రూ.6 వేలకు పెంచుతానని స్పష్టం చేశారు. నంద్యాలలో శనివారం ప్రజాగళం సభలో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండను సైతం లెక్కచేయకుండా ఆడబిడ్డలు, కార్యకర్తలు అందరు సభకు వచ్చారు. నంద్యాలకు రాగానే నాకు సెప్టెంబరు 9 గుర్తు వస్తుంది. ఇక్కడ లాస్ట్ మీటింగ్ పెట్టి తెల్లవారితో హైదరాబాద్ వెళ్లాలని ఆ రోజు రాత్రి ఇక్కడే బస చేశాను, రాత్రి అరెస్టు చేసి జైలు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు అగుతే ఎల్లుండి సైకో జగన్‌ను ఇంటిపంపే రోజు అని సైకోని వదిలించుకోవడానికి మీరందరు సిద్దమా అని ప్రజలచే పలికించారు. నామీద ఎన్ని కేసులు పెట్టి అరెస్టు చేసినా నేను భయపడతానా..? జైలులో నన్ను చంపుతామా బేదించారు. అయినా నేను భయపడలేదు. నన్ను చంపితే వైసీపీ వారు ఏవరి మేడకు వారు ఉరివేసుకోవాల్సి వస్తుందన్నారు. నేను ఎప్పుడు ప్రాణానికి భయపడలేదు. మీ ప్రాణాలు, మీ ఆస్తులు కాపాడడానికి లా అండ్ అర్డర్ సక్రమంగా నడిపించాను. తిరుపతి వద్ద 24 క్లేమోవర్ మైన్స్ నామీద బ్లాస్ట్ చేస్తే ఆరోజు నన్ను ఆ వెంకటేశ్వరస్వామి కాపాడారు. అంత పెద్ద ప్రమాదం నుంచి గెలిచి వచ్చిన నేను ఈసైకోకి భయపడతానా అన్నారు. హైదరాబాద్ అంతా అభివృద్ధి జరగడానికి కారణం ఏవరు? ఇప్పుడు అక్కడ ఐటి ఉద్యోగులు ప్రపంచమంతా వెళ్లి డబ్బులు సంపాదిస్తున్నారు. రాష్ట్రంలో అద్దంలాంటి నేషనల్ రోడ్లు వచ్చాయంటే దానికి కారణం నేనే అన్నారు. మీరు వాడుతున్న సెల్‌ఫోన్లు తీసుకువచ్చాను. సైకో జగన్ తనకు ఫోన్ లేదు, అడ్రస్ లేదని చెబుతున్నారని విమర్శించారు. అమరావతిని ప్లాన్ చేశాను హైదరాబాద్ కంటే గొప్పగా చేయాలని నిర్ణయించుకొని అమరావతిని రాజధానిగా చేయాలనుకున్నాను. ఇప్పుడు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. రాజధాని ఏది అంటే మూడు ముక్కల తిక్కలోడు మూడు రాజధానులంటూ నాటకాలు అడుతున్నారని జగన్ విశాఖపట్నంలో ప్రమాణస్వీకారం చేస్తారంటూ ఇడుపులపాయలో తన తండ్రి సమాధి పక్కన చేయమనండి అని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధికి పునాదులు వేసిన పార్టీ టిడిపి పార్టీ అని పేర్కొన్నారు. నంద్యాలకు బై ఎలక్షన్‌కు వచ్చి రోడ్లు వెడెల్పు చేస్తానని చెప్పాను చేసి చూపించాను. 14,500 టిడ్కో ఇళ్లు కట్టించాను ఐదు సంవత్సరాలు అయిన నేను కట్టిన ఇళ్ళకు సైకో రంగులు వేసుకున్నాడు కానీ మీకు ఇవ్వలేదు. కరెంటు స్థంబాలు, స్మశానాలను కూడ వదలిపెట్టకుండా ఈ రంగుల పిచ్చోడు వైసీపీ రంగులు వేసుకొని నేను మొత్తం మార్చేశానని చెపుతున్నాడన్నారు. ఎన్నికల ముందు పాదయాత్రకు వచ్చారు. బుగ్గలు నిమిరాడు, తలపై ముద్దులు పెట్టాడు, అధికారంలోకి వచ్చిన తరువాత పిడి గుద్దులు గుద్దాడు. అందుకేనేమో ఇదేం ఖర్మ అని కార్యక్రమంతో రాష్ట్రమంతా తిరిగి సమీక్ష చేసి మీకు అండగా నిలబడ్డానన్నారు. వీరికి కూల్చడం తెలుసు కానీ, కట్టడం తెలియదన్నారు. విధ్వంసం మొదలైంది మా ఇంటిపక్కనున్న ప్రజావేదిక కూల్చివేతతోనే అప్పటి నుండి ఈ సైకో జగన్‌రెడ్డి దేనిని వదిలిపెట్టకుండా కూల్చివేస్తున్నారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత సాగునీటి రంగాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. మీకు విధ్వంసం పాలన కావాలా? అభివృద్ధి పాలన కావాలా? సంక్షేమ పాలన కావాలా? సంక్షోభ పాలన కావాలా? మీ బిడ్డలకు ఉద్యోగాలు కావాలా? గంజాయి డ్రగ్స్ కావాలా. నడిపించే నాయకుడు కావాలా? నరరూప రాక్షసులు కావాలా? విలువ ఇచ్చే ముఖ్యమంత్రి కావాలా? సైకో ముఖ్యమంత్రి కావాలా? ఆస్తులకు రక్షణ కావాలా? గతంలో రూ.40 వుండే క్వాటర్ బాటిల్ ఈరోజు రూ.200 అయింది ఆది కూడ జే ట్యాక్స్‌తో జే బ్రాండ్ మద్యం చిన్న చిన్న కోట్లులో కూడ అన్‌లైన్ పే మెంట్ విధానం ఉంది. మరి మందు షాపుల్లో ఎందుకు లేదన్నారు. నేను అధికారంలోకి వచ్చిన తరువాత జే బ్రాండ్ రద్దుచేసి మీ ఆరోగ్యాన్ని కాపాడుతా, ధరలు కూడ నియంత్రిస్తా, కరెంటు బిల్లు నియంత్రణ చేస్తానని ప్రజలకు హామి ఇచ్చారు. మళ్లి ఈసారి ఎన్నికల్లో ఎక్కడా ఫ్యాన్ తిరిగితే ఆ ప్రాంతానికి మళ్లి కష్టాలే అన్నారు. గతంలో బాబాయ్ శవంతో శవ రాజకీయం చేశారన్నారు. కోడి కత్తి డ్రామా, గుళకరాయి డ్రామాలు ప్రజలకు వద్దు మీకు సంక్షేమం కావాలన్నారు. మీ కోసం నేను ఒక మేనిఫెస్టో ఇచ్చా, జగన్ ఒక మేనిఫెస్టో ఇచ్చారు. చిలకలూరు పేట సభలో జగన్ మాట్లాడారు. ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేస్తే పథకాలు కొనసాగింపు లేదంటే పథకాలు ముగింపేనని చెప్పారు. నేను పేదవారి వైపు ఉంటాను. సంక్షేమాని అభివృద్ధి చేస్తాను. జగన్ నొక్కిన బటన్ వల్ల ఏవరికి అభివృద్ధి లేదు. జనవరిలో బటన్ నొక్కితే మే వరకు కూడ మీ అకౌంట్‌లకు డబ్బు రాలేదు. ఆ డబ్బులు పడడానికి ఇంకా ఎన్నిగంటలు పడుతుందో అన్నారు. 99 శాతం హామిలు పూర్తిశాడంటా, అక్కలకు, చెల్లెలకు ఇళ్లు కట్టించారటా, టిడిపి వచ్చిన తరువాత సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచి పేదవారికి పంచుతానని హామి ఇస్తున్నానన్నారు. నామిత్రుడు పవన్‌కళ్యాణ్ సీని రంగాల్లోనే కాదు రాజకీయాల్లో కూడ నిజమైన హీరో ప్రజల కోసం పనిచేసే వ్యక్తి అని ప్రజల హర్షధ్వనాల మధ్య ప్రకటించారు. ఈరోజు మీకోసం సూపర్ సిక్స్ పథకాలు తీసుకువచ్చామని ఈవన్ని అమలు చేసి తీరుతామన్నారు. మీ భూమి మీది కాదంటా జగన్ భూ హక్కు చట్టం కింద మీకిచ్చారంటా మీ భూమి పాస్‌పుస్తకం రాజముద్ర ఉండాలి. లేదా మీ ముద్ర ఉండాలి తప్ప ఈ సైకో ఫోటో కాదన్నారు. రానున్న ఎన్నికల్లో ఒక్కొక్కరు ఒక్కొక్క దెబ్బకొడితే జగన్‌రెడ్డి గూబ గుయ్యి అనాలి. అన్నక్యాంటిన్లు, దుల్హన్, రంజాన్ తోఫా, విదేశీ విద్య, చంద్రన్న భీమా మీ ఆరోగ్యం కోసం రూ.25 లక్షలతో హెల్త్ ఇన్సురెన్స్ కూడ తీసుకువస్తున్నామన్నారు. పార్లమెంటులో దొంగ ఓట్లు వేసి ఏవరు పాస్‌చేశారు. మాదిగలకు కూడ ఏబిసిడి క్యాటగిరి పెట్టి న్యాయం చేస్తా బీసీ డిక్లరేషన్ ఇస్తానని హామి ఇచ్చారు. రేపు జరిగే ఎన్నికల్లో ఉమ్మడి కుటుంబ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరితో పాటు క్రమశిక్షణగా ఉండి పార్టీ కోసం పనిచేసే టిడిపి అభ్యర్థిఫరూక్‌కు ఓటువేసి గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో పలువురు టిడిపినాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో వైఎస్ఆర్‌బిడ్డ షర్మిలను ఆదరించండి: విజయమ్మ

**పులివెందుల, మే 12, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో కడప ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డ వైఎస్ షర్మిళారెడ్డిని ఓటర్లను ఆదరించాలని వైఎస్ విజయమ్మ కోరారు. ఈ మేరకు శనివారం ఆమె ఓ వీడియో విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో తన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కుమార్తె వైఎస్ షర్మిళారెడ్డిలు ఇరువురు వేర్వేరు పార్టీలలో ఉండి ఎన్నికల బరిలో ఉండడంతో ఎవరికీ ప్రచారం చేయలేని పరిస్థితుల్లో వైఎస్ విజయమ్మ అమెరికాకు వెళ్లిన విషయం తెలిసిందే. ప్రచారాలలో వైఎస్ఆర్ నిజమైన వారసురాలు తానేనని షర్మిళ చెప్పుకుంటున్న నేపథ్యంలో వైఎస్ విజయమ్మ



వీడియో విడుదల చేయడం సంచలనం రేకెత్తిస్తోంది. వీడియోలో కడప ప్రజలు, దివంగత నేత వైఎస్ఆర్‌ను ఎంతగానో ఆదరించారని, అదే విధంగా వైఎస్ఆర్ బిడ్డ షర్మిళను కూడా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:11/05/24

DAY - SINGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 319852
2nd Prize Rs.7000/- 03938
3rd Prize Rs.3500/-
10213 14013 22628 25658 54140
61924 69073 70321 80740 81771
4th Prize Rs.200/-
0295 0891 1403 2307 2574 5008 7770
8200 8211 9390
5th Prize Rs.100/-
1265 4479 6966 7372 7686 8044 8159
9365 9663 9705
6th Prize Rs.50/-
0220 1585 2673 4009 5941 7976 9473
0221 1595 2884 4041 6183 8092 9489
0293 1645 2946 4148 6380 8180 9490
0376 1672 3105 4296 6624 8419 9514
0385 1837 3270 4389 6793 8445 9522
0558 1934 3287 4579 6905 8476 9537
0597 1955 3290 4812 6976 8545 9652
0708 2018 3304 4943 7049 8819 9734
0714 2108 3340 5081 7106 8836 9750
0754 2215 3391 5152 7414 9022 9817
0921 2286 3451 5539 7423 9119
1115 2302 3517 5583 7451 9157
1159 2339 3647 5625 7476 9274
1168 2374 3709 5637 7850 9376
1328 2443 3778 5774 7895 9463

DAY - KUIL SERIES Dr No:238
1st Prize Rs.100000/- 488499
2nd Prize Rs.7000/- 67849
3rd Prize Rs.3500/-
16985 20679 31941 33555 41877
43554 59507 61072 65580 76778
4th Prize Rs.200/-
1034 1091 1475 4339 4752 6350 6759
7706 8911 9074
5th Prize Rs.100/-
0456 1671 3443 3714 5957 6993 8152
8268 9318 9659
6th Prize Rs.50/-
0076 2557 4327 5722 6478 7646 8889
0110 2578 4390 5735 6524 7685 9066
0272 2642 4503 5874 6609 7761 9178
0532 2808 4546 5891 6663 7793 9280
0869 2827 4560 5894 6769 7873 9295
1065 2991 4704 5946 6795 7905 9502
1102 3020 4826 6022 6819 8040 9526
1243 3655 5031 6114 6822 8059 9640
1262 3657 5238 6122 6824 8062 9765
1682 3797 5296 6154 6837 8135 9901
1741 3804 5357 6179 6870 8142
2029 3840 5430 6188 6923 8421
2108 4017 5524 6197 7202 8522
2361 4207 5545 6254 7248 8627
2436 4280 5583 6373 7457 8729

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:11/05/24

DAY - ROSA SERIES Dr No:238
1st Prize Rs.100000/- 169593
2nd Prize Rs.7000/- 62452
3rd Prize Rs.3500/-
07129 16310 27975 38436 49412
55776 73008 83044 95492 96971
4th Prize Rs.200/-
0938 1923 1969 2693 2748 5091 5125
5874 6726 7286
5th Prize Rs.100/-
0071 1482 2494 4917 4930 5334 5442
6288 7904 9003
6th Prize Rs.50/-
0013 1842 3075 5030 6306 7866 9013
0112 2380 3131 5239 6493 7977 9025
0181 2574 3282 5243 6556 8063 9218
0226 2644 3359 5389 6610 8173 9311
0504 2690 3365 5401 6846 8236 9479
0800 2697 3455 5580 6967 8269 9481
1009 2708 3501 5913 7031 8341 9569
1016 2724 3903 5918 7163 8468 9656
1044 2753 4035 5960 7384 8552 9731
1362 2766 4048 5973 7493 8628 9778
1437 2848 4157 6019 7534 8740
1481 2898 4603 6144 7569 8785
1606 2943 4687 6206 7631 8813
1633 2951 4929 6238 7636 8819
1657 3054 4961 6262 7726 9006

DAY - DEAR SERIES Dr No:238
1st Prize Rs.100000/- 972518
2nd Prize Rs.7000/- 93094
3rd Prize Rs.3500/-
48402 49640 52284 55971 63247
64670 72116 83232 85667 90186
4th Prize Rs.200/-
0463 1358 2367 4034 4631 6225 7621
7841 8479 8572
5th Prize Rs.100/-
0532 0836 1654 2103 2401 3677 5260
6721 6919 8279
6th Prize Rs.50/-
0016 1526 3041 4734 6201 7187 9258
0029 1653 3155 4740 6236 7508 9333
0290 1656 3249 4747 6327 7633 9366
0311 1702 3519 4775 6355 8059 9370
0439 1723 3652 4814 6487 8114 9440
0661 1796 3806 4912 6529 8165 9441
0833 1805 3862 5060 6547 8344 9529
0834 2080 3867 5061 6715 8412 9801
0860 2287 3879 5145 6824 8481 9917
1127 2467 4005 5228 6933 8793 9926
1256 2583 4008 5281 6971 8865
1298 2597 4020 5904 7074 8914
1365 2804 4151 5972 7079 9000
1404 2815 4302 5974 7080 9012
1475 2889 4628 6141 7130 9180

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:11/05/24

DAY - THANGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 541627
2nd Prize Rs.7000/- 27971
3rd Prize Rs.3500/-
05513 33714 36641 38358 44842
45987 55357 59240 95816 99334
4th Prize Rs.200/-
1196 1230 1298 2852 3162 3481 4668
7309 7614 8803
5th Prize Rs.100/-
2985 5655 6148 7771 8387 8909 9232
9448 9733 9916
6th Prize Rs.50/-
0388 1985 3113 4028 5339 7223 9119
0564 1989 3321 4116 5364 7226 9161
0575 2130 3337 4435 5485 7316 9253
0601 2248 3380 4446 5623 7735 9338
0744 2267 3390 4495 5873 7972 9570
0775 2411 3400 4592 5947 8129 9586
1034 2432 3429 4646 6038 8189 9616
1217 2482 3464 4651 6058 8210 9691
1329 2657 3474 4671 6301 8214 9749
1356 2691 3609 4745 6529 8241 9775
1392 2725 3865 4867 6576 8381
1590 2736 3907 4877 6659 8820
1608 2858 3976 4890 6680 8938
1615 3012 4016 4956 6893 9002
1798 3087 4025 5126 6957 9073

DAY - VAIRAM SERIES Dr No:97
1st Prize Rs.50000/- 768296
2nd Prize Rs.7000/- 27037
3rd Prize Rs.3500/-
10049 22311 23160 23764 36716
36808 38790 39804 41545 60234
4th Prize Rs.200/-
0752 3532 4945 5300 5357 6193 7155
8223 9255 9691
5th Prize Rs.100/-
0692 1047 1145 2302 4516 4672 6564
7680 8594 9795
6th Prize Rs.50/-
0156 2133 3211 4513 6241 7243 9025
0360 2157 3260 4604 6297 7284 9173
0447 2194 3332 4678 6306 7796 9238
0842 2255 3336 4733 6339 7806 9282
0862 2326 3434 4890 6644 8049 9305
0874 2332 3454 5063 6672 8095 9519
0981 2412 3481 5544 6732 8099 9635
0987 2484 3518 5579 6768 8144 9859
1160 2496 3535 5665 6788 8492 9922
1174 2600 3697 5708 6813 8506 9934
1470 2873 3872 5727 6829 8519
1486 2889 4035 5739 6853 8532
1490 2935 4307 5797 6891 8562
1726 2945 4344 5883 7168 8668
1979 3037 4427 5943 7198 8687

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:11/05/24

DAY - NALLANERAM SERIES Dr No:238
1st Prize Rs.50000/- 131741
2nd Prize Rs.7000/- 12114
3rd Prize Rs.3500/-
32361 37320 37703 42915 62042
65319 78226 89510 95285 97928
4th Prize Rs.200/-
0119 3203 3587 3836 4908 7207 8735
8770 9045 9141
5th Prize Rs.100/-
0267 1691 3500 5266 5296 5385 6996
7381 8174 8531
6th Prize Rs.50/-
0046 1806 3163 4643 6357 7467 8955
0200 1828 3228 4685 6367 7475 9048
0208 2047 3252 4689 6388 7784 9102
0225 2143 3363 4749 6426 7964 9317
0659 2324 3395 4899 6533 8005 9381
0758 2538 3420 4914 6590 8069 9504
0911 2567 3909 5246 6615 8121 9512
1044 2586 3913 5404 6806 8167 9749
1073 2591 3933 5498 6925 8230 9828
1086 2624 3983 5539 6929 8346 9871
1106 2741 4130 5714 6967 8417
1188 2888 4150 5968 6990 8478
1323 2948 4417 6106 7156 8526
1474 3012 4512 6222 7263 8827
1780 3087 4530 6347 7418 8950

DAY - MANI SERIES Dr No:97
1st Prize Rs.50000/- 843994
2nd Prize Rs.7000/- 87086
3rd Prize Rs.3500/-
00403 11367 16327 20322 30961
55522 56867 60380 61784 97303
4th Prize Rs.200/-
0909 3009 4156 5072 5117 5217 7282
7347 8757 9338
5th Prize Rs.100/-
0394 0519 0865 1090 2680 2983 4942
7179 7295 8605
6th Prize Rs.50/-
0051 1380 2996 4336 5651 7365 8959
0175 1430 3049 4431 5694 7386 9017
0205 1534 3068 4571 5997 7610 9058
0245 1557 3130 4626 6152 7706 9088
0442 1680 3135 4843 6196 7724 9189
0535 2026 3138 5059 6290 7830 9197
0550 2136 3208 5076 6361 7904 9319
0553 2174 3216 5237 6378 8025 9559
0608 2237 3306 5240 6549 8094 9805
0822 2350 3322 5281 6807 8114 9907
0830 2420 3441 5399 6953 8179
0943 2699 3809 5449 7169 8379
0991 2810 4065 5461 7265 8454
1017 2859 4110 5485 7294 8609
1168 2919 4164 5554 7338 8946

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:11/05/24

DAY - KUMARAN SERIES Dr No:238
1st Prize Rs.50000/- 223435
2nd Prize Rs.7000/- 49835
3rd Prize Rs.3500/-
02373 07058 11710 13500 21742
28393 32065 47557 64368 95430
4th Prize Rs.200/-
1252 1804 2495 2745 3088 5529 5797
6375 7860 9238
5th Prize Rs.100/-
0128 2490 4842 5134 7345 7748 8178
8195 8841 9315
6th Prize Rs.50/-
0205 1775 2942 4210 5676 7785 9130
0375 1821 3052 4223 6187 7818 9175
0391 1840 3268 4247 6390 8052 9369
0470 1951 3290 4331 6490 8135 9414
0519 2055 3383 4357 6711 8223 9429
0583 2162 3411 4388 6816 8318 9501
0589 2193 3512 4404 6846 8332 9652
0644 2255 3670 4737 6974 8473 9725
0902 2438 3791 4862 7104 8478 9751
1098 2497 3892 5146 7215 8618 9805
1260 2762 3958 5299 7316 8660
1294 2778 4011 5320 7434 8862
1485 2782 4085 5404 7524 8880
1609 2800 4115 5452 7570 8885
1677 2843 4165 5520 7642 9007

DAY - VISHNU SERIES Dr No:238
1st Prize Rs.50000/- 658826
2nd Prize Rs.7000/- 89338
3rd Prize Rs.3500/-
25589 26428 50402 56505 71965
72654 84760 85483 86974 89604
4th Prize Rs.200/-
0232 1187 1291 1514 3717 3996 4095
6927 7432 8670
5th Prize Rs.100/-
0870 1306 3503 5114 5581 6198 7299
7333 7888 9912
6th Prize Rs.50/-
0105 1822 2747 4494 6139 8315 9362
0157 1876 2845 4803 6164 8341 9370
0249 1948 2983 4931 6205 8437 9465
0274 1952 3091 4949 6539 8631 9481
0410 1996 3137 4969 6657 8678 9485
0442 2113 3207 5004 6882 8727 9504
0691 2161 3334 5084 6949 8819 9649
0738 2331 3365 5403 7205 8843 9658
0770 2363 3702 5429 7598 8965 9705
0952 2378 3748 5459 7616 9029 9876
1406 2416 3769 5642 7736 9071
1553 2434 3771 5803 8042 9143
1561 2599 4371 5828 8161 9163
1629 2741 4383 5931 8243 9176
1761 2746 4489 6097 8250 9301

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:11/05/24

SWARNALAXMI SERIES Dr No:238
1st Prize Rs.50000/- 436571
2nd Prize Rs.7000/- 23467
3rd Prize Rs.3500/-
16371 27687 32989 43468 53219
56755 62346 74559 84612 96703
4th Prize Rs.200/-
0608 1632 2952 2961 4726 5789 6490
6804 8028 8581
5th Prize Rs.100/-
2182 2187 3916 4404 5847 7004 7841
8280 8659 9290
6th Prize Rs.50/-
0045 1451 3140 4432 5554 7195 8389
0098 1498 3182 4538 5658 7272 8548
0108 1514 3233 4568 5731 7288 8930
0287 1635 3241 4580 5909 7408 9115
0298 1647 3481 4601 5943 7452 9251
0389 1716 3727 4784 6032 7506 9410
0414 1794 3756 4858 6040 7553 9432
0415 2053 3856 5065 6114 7629 9471
0692 2100 3884 5086 6115 7632 9527
0920 2257 3903 5146 6130 7909 9994
1018 2512 3929 5215 6148 7981
1065 2533 3948 5222 6213 7992
1111 2575 4146 5326 6308 8059
1160 2906 4221 5332 6317 8204
1227 2915 4393 5510 6335 8354

DAY - LION SERIES Dr No:97
1st Prize Rs.50000/- 681468
2nd Prize Rs.7000/- 98236
3rd Prize Rs.3500/-
13994 25812 35831 49762 51254
58873 67945 72378 87439 93605
4th Prize Rs.200/-
0637 1103 1981 3650 3941 4332 5821
7375 8350 8770
5th Prize Rs.100/-
1366 3083 3201 4378 5207 6269 7186
7602 8079 8774
6th Prize Rs.50/-
0046 1170 2872 4412 6447 7519 9132
0235 1238 2876 4589 6503 7549 9244
0255 1270 3191 4730 6514 7552 9436
0391 1382 3204 4748 6592 7566 9544
0456 1481 3281 4824 6782 7572 9550
0694 1524 3422 4956 6798 7679 9574
0822 1598 3453 4990 6914 7870 9623
0824 1755 3508 5027 7020 8064 9650
0871 1840 3728 5051 7034 8095 9768
0989 2294 3772 5080 7115 8198 9822
1024 2374 3789 5222 7117 8268
1102 2451 3844 5366 7305 8269
1135 2505 3870 5673 7416 8354
1139 2718 4215 6008 7452 8406
1162 2819 4246 6214 7501 8475

# 75 యేళ్లు నిండుతున్న మోడీ పిఎం పోస్టు వదిలేస్తారా?

>> ముందు బిజెపి పాలిత రాష్ట్రాలముఖ్య మంత్రులను మారుస్తున్నారని, వారి రెక్కలనుకత్తిరించేచర్యలుచేస్తున్నారన్నారు. మనదేశం చాలా పాతదని ఎప్పుడైతే ఒక నియంత దేశాన్ని అధీనంలోకి తీసుకోవాలని ప్రయత్నించారో ప్రజలు వారినినిర్మూలించారని తెలిపారు. ఈరోజు మళ్లీ ఒక నియంత ప్రజాస్వామ్యాన్ని ప్రజలు అంతంచేయాలనుకుంటున్నారని, నేను ఒక్కడినే పోరాడలేను అందుకే 140 కోట్లమందిప్రజలను అడిగేందుకు వచ్చానని కేజ్రీవాల్ అన్నారు.

# మూగబోయిన మైకులు

>> శ్రీనివాసరెడ్డి శనివారం నగరంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. సాయంత్రం కనివిని ఎరుగని రీతిలో 33,37 వ డివిజన్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే దామచర్ల జనార్ధన్ ఈ ర్యాలీలో ఎంపీ అభ్యర్ధి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ తరుపున ఎంపీ అభ్యర్ధి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్ధి దామచర్ల జనార్ధన్‌కూడా సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్ధులు హోరా హోరీ ప్రచారం నిర్వహించారు. ప్రచారం సమాప్తం కావడంతో మైకులు మూగబోయాయి.

# ముగిసిన ప్రచారం:పోలింగ్‌కు సిద్ధం

>> సందర్భంగా సీఎం జగన్‌పై రాయిదాడి ఘటన,అక్కడక్కడ అధికార,విపక్ష సభ్యుల నడుమ వాగ్వాదం.పరస్పర దాడులు ఇద్దరు మృతి చెందిన ఘటనలు తప్పించి పెద్దగా గుర్తింపదగిన ఘటనలు చోటు చేసుకోలేదు.ఇక రాష్ట్రంలో తాజాగా చేరిన వారితో కలిపి 4.14కోట్లు మంది ఓటర్లు ఉన్నారని ఏపీ ఎన్నికల అధికారి సీఈవో ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు..ఈసీ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలు తెలిపారు.రాష్ట్రంలో 65,707మంది సర్వీసు ఓటర్లు ఉన్నట్టు చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా 46,389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒక్కో పోలింగ్ స్టేషనులో 1500 మంది ఓటర్లుకు అవకాశం కల్పిస్తామన్నారు.ఓటర్ల సంఖ్య1500లు దాటితే ఆక్సిలరీ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు.ఇక మరో 48గంటల్లో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం రిటర్నింగ్ అధికారులను, పోలీసులను అప్రమత్తం చేసింది.మరో పక్క ఎన్నికల సందర్భంగా అందిన ఫిర్యాదులను ఇసి కీలకంగానే పరిగణించింది.డిజిపితో సహా పలువురు ఐపిఎస్.కింది స్థాయి పోలీసులను బదిలీ చేసి,ఎన్నికల విధులకు దూరంగా పెట్టింది.గ్రామ వాలంటీర్లుతో సహా వివిధ స్థాయిల్లో పలువురు ఉద్యోగులను సస్పెండ్ చేసింది.ఐఏఎస్ అధికారులకు ఎన్నికల విధులలేని పోస్టులకు బదిలీ చేసింది.ఇవాళ సాయంత్రం 6 గంటల నుంచి ప్రచార పర్వానికి ఫుల్ స్టాప్ పడుతుంది. మైకులు బంద్ కాబోతున్నాయి. సుధీర్ఘంగా సాగిన ప్రచారానికి తెరపడబోతోంది. పార్టీలకు మిగిలింది కొన్ని గంటలే. ఆ సమయాన్ని పక్కాగా ఉపయోగించుకుని ఓటర్లను ఆకర్షించేందుకు వ్యూహ రచన చేస్తున్నాయి. చివరిరోజు అగ్రనేతల ప్రచారాలతో హోరెత్తించనున్నాయి. సరికొత్త అస్త్రాన్ని బయటకు తీయబోతున్నాయి. ప్రచార తుది అంకం వేడిపుట్టిస్తుంది. చివరి గంటల్నే పార్టీలు కీలకంగా భావిస్తున్నాయి.సార్వత్రిక ఎన్నికల వేళ ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. మద్యం దుకాణాలను రెండు రోజుల పాటు మూసివేయాలని సూచించింది. మే 11న సాయంత్రం ఆరు గంటల నుంచి 13 సాయంత్రం వరకు వైన్ షాపులు మూసివేయనున్నారు. ఈ రెండు రోజులను డ్రై డేగా ప్రకటించారు. మరోవైపు ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4న కూడా మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఎప్పుడైతే ఈసీ ఆదేశాలిచ్చిందో మందుబాబులు అలర్టయ్యారు. ముందుగానే బాటిల్స్ బల్క్ బుకింగ్ చేసుకుంటున్నారు. లిక్కర్ బాటిల్స్ తెచ్చి పెట్టుకుంటున్నారు. ఎన్నికల ప్రచార పర్వం తుది అంకానికి చేరుకుంది మరోవైపు..తెలుగు రాష్ట్రాల్లో ఈ సాయంత్రం నుంచి రెండు రోజులపాటు మందు బంద్ కానుంది.దీంతో ముందుస్తుగా అప్రమత్తమైన మందుబాబులు..వైన్ షాపుల ముందు బారులు తీరుతున్నారు. కడుతున్నారు. ఇన్నిరోజులు చేసిన ప్రచారం ఒక ఎత్తు. ఈ రెండు రోజుల ఇంకోఎత్తు. దీంతో ఆయా పార్టీల నేతలు ఓటర్లపైకి తాయిలాలు వదులుతున్నాయి. కచ్చితంగా తమకే ఓటేస్తారని భావిస్తున్న వర్గాలకు భారీగా మందు పంపిణీకి రంగం సిద్ధం చేశారు. ముందస్తుగా భారీగా కాటన్లు తెప్పించి స్టోర్ చేశారు. ఓటర్లే కాదు. తమ వెంటే తిరిగే కార్యకర్తలను సైతం మందులో ఓలలాడించాల్సిందే. లేదంటే వారికీ కోపం వస్తుంది. అందుకే భారీగా కాటన్లు తెప్పించి నేతలు.సిద్ధంగా ఉంచారు ఇంకేముంది తాగినోడికి తాగినంత తిన్నోడికి తిన్నంత అన్నట్లుగా మారనుంది పరిస్థితి.

## దేశంలో కరోనాతాజా కేసులు- 118

>> సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,45,03,660మంది కోలుకోగా 810 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,596కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,76,044కి చేరగా,80,27,241మంది వరకు కోలుకున్నారు.1,48,590 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,577కి చేరింది.అందులో 68,45,461 మంది కోలుకున్నారు.72,103మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,95,971కి చేరింది.అందులో 40,55,493 మంది కోలుకున్నారు.40,398మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,11,584కి చేరింది.


12-5Pg-11-3exHMNWJQE.qxd:12-5Pg-11-3exHMNWJQE.qxd 12/05/24 12:43 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
అనంతపురం : fb.com/vaartha
Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
12-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 102 పేజీలు: 8+8 వెల: 8.00

## దేశంలో కరోనా తాజా కేసులు- 118

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 118 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,38,066కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ >>2



## ముగిసిన ప్రచారం

# పోలింగ్‌కు సిద్ధం

**విజయవాడ,మే11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రంతో ముగిసింది.రాష్ట్రంలో మొత్తం 175 అసెంబ్లీ స్దానాలకు,25 పార్లమెంటరీ స్దానాలకు ఈ నెల 13న పోలింగ్ జరుగుతుంది.ఈ ఎన్నికల్లో కీలకంగా అధికార వైకాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీల పొత్తుతో ఎన్‌డిఏకూటమి, కాంగ్రెస్,సీపీఐ,సీపీఎంలతో కూడిన ఇండియా కూటమి పోటీపడుతున్నాయి. దాదాపు రెండు నెలలుగా ఈ రాజకీయ పక్షాలతో పాటు,పలు రాజకీయ పార్టీలు గెలుపు కోసం విస్తృతంగా పోటీ చేస్తున్నాయి.సీఎం జగన్ ఈ ఎన్నికల్లో సిద్దం పేరిట ప్రాంతీయ సభల్లోను, మేమంతా సిద్దం పేరిట బస్సు యాత్ర,ఇప్పుడు ఎన్నికల జిల్లాలు,నియోజకవర్గాల వారికి ఎన్నికల ప్రచారాన్ని సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ఆయన సభలకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజాగళం పేరిట ఎన్‌డిఏ పక్షాల తరపున మాజీ సీఎం చంద్రబాబు,పవన్ కల్యాణ్ మాజీ మంత్రి లోకేష్ కొన్ని సభల్లో కలిసి,కొన్ని ప్రాంతాల్లో వేర్వేరుగా ప్రచారాన్ని సాగించారు.కాంగ్రెస్ తరపున పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, మాణిక్యం ఠాగూర్,గిడుగు రుద్రరాజు,సుంకర పద్మశ్రీ ,సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి.పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు,సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ,రాష్ట్ర సమితి అధ్యక్షుడు మాజీ ఎంఎల్ఏ కె.రామకృష్ణ,ఏఐసిసి పూర్వాధ్యక్షులు రాహుల్‌గాంధీ ప్రచారం చేసారు.తదితరులు ప్రచారాన్ని సాగించారు.కూటమికి అనుకూలరీతిలో ప్రచారం చేసేందుకు ప్రధాని నరేంద్రమోడీ రాష్ట్రంలో మూడు సార్లు పర్యటించి,బహిరంగ సభల్లో పాల్గొన్నారు.అమిత్‌షా.జెపి నడ్డా వంటి బిజెపి అతిరథ,మహారథ నాయకులు రాష్ట్రంలో పర్యటించారు.పవన్ కల్యాణ్‌కు మద్దతుగా పిఠాపురంలో గ్లోబల్ స్టార్ రాంచరణ్,ఇతర నటులు,నంద్యాల్లో వైకాంగ్రెస్ అభ్యర్ధి శిల్పారెడ్డికి మద్దతుగా జాతీయ ఉత్తమనటుడు అల్లు అర్జున్ తదితరులు పర్యటించారు.జైభారత్ నేషనల్ పార్టీ తరపున సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ,జైబీమ్ భారత్ పార్టీ తరపున హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ ప్రచారం సాగించారు.ఈ ఎన్నికల్లో పిఠాపురం నుంచి జెఎస్పీ నేత పవన్ కల్యాణ్,మంగళగిరి నుంచి టీడీపీ నేత నారా లోకేష్,పులివెందుల నుంచి సీఎం జగన్, కుప్పం నుంచి మాజీ సీఎం చంద్రబాబు,నగిరి నుంచి మంత్రి ఆర్కే రోజాలు. కడప పార్లమెంటు నుంచి పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల,నెల్లూరు నుంచి వైకాంగ్రెస్ కీలక నేత విజయసాయిరెడ్డి పోటీ చేస్తుండటంతో ఈ నియోజకవర్గాలపై ప్రజల్లో ఆసక్తిపడింది.
ఇప్పటి వరకు మేమంతా బస్సు యాత్ర >>2

# ఇది కురుక్షేత్ర సమరమే



శనివారం చిత్తూరు ప్రచారసభలో మాట్లాడుతున్న తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు, హాజరైన అశేష జనవాహిని

### కౌరవవధకు అంతా సిద్ధం
### సీమకు ఎవరేం చేశారో చర్చకు సిద్ధమా?
### దోచుకొన్న అవినీతి సొమ్మును వారితోనే కక్కిస్తా
### చిత్తూరు ప్రచారసభలో చంద్రబాబు

**చిత్తూరు, మే 11 ప్రభాతవార్త:** కురుక్షేత్ర యుద్ధంలో కౌరవ యుద్ధంకు సర్వం సిద్ధమైందని, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు యుద్ధంలో వీరోచితంగా పోరాడి అరాచక పాలన సాగిస్తున్న సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఓడించాలని జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. చిత్తూరు మురకంబట్టు సర్కిల్‌లో శనివారం సాయంత్రం ప్రతిపక్ష నేత నారాచంద్రబాబునాయుడు చిత్తూరు తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థులు గురజాల జగన్మోహన్‌నాయుడు, డాక్టర్ మురళీమోహన్‌లకు మద్దతుగా బహిరంగ సభ నిర్వహించారు. ఈసభలో ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం గాలి వీస్తుందని, ఇది తుఫానుగా మారుతుందని, దీనికి వైకాపా అడ్డువస్తే దానికి బంగాళఖాతంలోకి కలిపివేయడానికి ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు. చిత్తూరు జిల్లా తనకు జన్మ ఇచ్చిన జిల్లా అని, రాష్ట్రం మొత్తం తిరిగి ఎన్నికల చివరి సమావేశం ఇక్కడ నిర్వహించి రాష్ట్ర ప్రజలకు చెప్పాలనుకొన్నది చిత్తూరు నుండి చెప్పాలని ఇక్కడికి వచ్చానన్నారు. రాయలసీమ జిల్లాల్లో మొత్తం 52 స్థానాలు వుంటే గత ఎన్నికల్లో వైకాపాకు 49 స్థానాలను ప్రజలు కట్టబెట్టారని ఈ ఐదేళ్ళలో రాయలసీమ జిల్లాకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏం చేశారని చెప్పాలని డిమాండ్‌చేశారు. రాయలసీమకు ఏవరేం చేశారనే విషయంపై తాను చర్చిండానికి సిద్ధంగా వున్నారని, సిఎం జగన్మోహన్‌రెడ్డి చర్చకు సిద్ధమా! అని చంద్రబాబు సవాల్ >>2

## 75 యేళ్లు నిండుతున్న మోడీ పిఎం పోస్టు వదిలేస్తారా?

### ఎన్నికల ర్యాలీల్లో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, మే 11:** బెయిల్‌పై విడుదలయిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ భారతీయ జనతాపార్టీ, ప్రధానిమోడీపై విమర్శలతో ధ్వజమెత్తారు. వచ్చే ఏడాదికిమోడీకి 75 ఏళ్లు నిండుతాయని అప్పుడు పదవీవిరమణ చేస్తారా?ప్రధానిగా ఎవరు ఉంటారని ప్రశ్నించారు. శనివారం ఆయనమాట్లాడుతూ ఇండియా బ్లాక్‌ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరని బిజెపి అడుగుతోందని, మరి వారిప్రధానమంత్రి అభ్యర్థి ఎవరని బిజెపిని నేను అడుగుతున్నానని ఆయన ప్రశ్నించారు. 2025 సెప్టెంబరు 17న మోడీకి 75 ఏళ్లు నిండుతాయని కేజ్రీవాల్‌అన్నారు. 75 ఏళ్ల తర్వాత బిజెపిలోని నేతలు రిటైర్‌కావాలన్న నిబంధన మోడీ పెట్టారని ఎల్‌కే అద్వాని, ఎంఎంజోషి, సుమిత్రా మహాజన్,యశ్వంత్‌సిన్హాలు రిటైర్ అయ్యారని, అలాగే వచ్చే ఏడాది సెప్టెంబరు 17న మోడీ రిటైర్ కాబోతున్నారా అని ప్రశ్నించారు. మరోవైపు కేంద్రంలో బిజెపి తిరిగి అధికారంలోకివస్తే మొదట యుపి సీఎంయోగి ఆదిత్యనాథ్‌ను తొలగిస్తారని ఆ తర్వాత అమిత్‌షాను దేశానికి ప్రధానమంత్రిని చేస్తారని కేజ్రీవాల్ పేర్కొన్నారు.అమిత్‌షా కోసంప్రధానిమోడీ ఓ ట్లు అడుగుతున్నారు. మోడీ హామీలను అమిత్‌షా నెరవేరుస్తారా మోడీకి గ్యారంటీ ఎవరు అందిస్తారని మీ హామీలను అమిత్‌షా నెరవేరుస్తారా అని ప్రశ్నలు గుప్పించారు. బిజెపి ఓటర్లుమోడీకి వేయబోరని, అమిత్‌షాకు ఓటువేయబోతున్నారన్నది వారుఅర్థంచేసుకోవాలని కేజ్రీవాల్ అన్నారు. అధికారం తమ గుప్పిట్లో ఉంచుకోవాలని మోడీ, అమిత్‌షాలు కుట్రలుచేస్తున్నారని, అందుకే అసెంబ్లీ ఎన్నికలకు >>2

## మూగబోయిన మైకులు

**ఒంగోలు, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ఈ నెల 13న జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 6గంటలకు ముగిసింది. దాదాపు రెండు నెలల పాటు హోరాహోరీగా సాగిన ప్రచారం 60 రోజుల అనంతరం శనివారం పోలింగ్‌కు 48 గంటల ముందు ముగిసింది. దేశ వ్యాప్తంగా ఎన్నికల నోటిఫికేషన్ మార్చి 16న విడుదల కావడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఏపీలో 25 లోకసభ, 175 అసెంబ్లీ స్థానాలకు నాల్గో విడతలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందు కోసం ఎన్నికల సంఘం అధికారులు ఏప్రిల్ 18న నోటిఫికేషన్ జారీ చేసింది. అప్పటి నుంచి ఏప్రిల్ 25 నుండి నామినేషన్లు, 26 స్క్రూట్నీ, 29 విత్‌డ్రా కార్యక్రమం జరిగింది. దాదాపు 14 రోజుల పాటు జరిగిన ప్రచారంలో అధికార వైసీపీతో ప్రతిపక్ష టీడీపీతో కూటమిగా ఏర్పడ్డ బీజేపీ, జనసేన, మరో వైపు కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం నిర్వహించింది. ప్రచార ఘట్టం ముగియడంతో అధికారులు పోలింగ్‌కు ఏర్పాట్లు సైతం పూర్తి చేశారు. ఆదివారం పోలింగ్ ఫెసిలిటేషన్ కేంద్రాల నుండి పోలింగ్ సామాగ్రిని తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో 4 లక్షల 44 వేల 216 పోస్టల్ బ్యాలెట్లు పోల్ అయ్యాయని తెలిపారు. మొత్తం 25 పార్లమెంటు నియోజకవర్గాలకు 4 లక్షల 44వేల 216 ఓట్లు 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను 4 లక్షల 44 వేల 218 పోస్టల్ బ్యాలెట్లు పోల్ అయినట్లు వివరించారు. ఈనెల 4 నుంచి 9 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పక్రియ కొనసాగిందని వివరించారు. రీపోలింగ్‌కు తావు లేకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో న్యాయంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగాఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ ముగిసే వరకు అన్ని ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. చివరి రోజు ప్రచారాలతో అభ్యర్థులు హోరెత్తించారు. ఒంగోలులో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 12 నియోజకవర్గాల్లో తెలుగుదేశం ఎంపీ అభ్యర్థులు, ఎమ్మెల్యే అభ్యర్ధులు, వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్ధులు హోరాహోరీ ప్రచారం నిర్వహించారు. ఒంగోలు వైసీపీ ఎమ్మె ల్యే అభ్యర్థి బాలినేని >>2



శనివారం తిరుపతిలో జరిగిన సభలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా

## దేశంలో సుస్థిరపాలన మోడీతోనే సాధ్యం

### రాష్ట్రంలో నడుస్తున్న భూ మాఫియాకు స్వస్తి పలకాలి
### తిరుపతిలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా

**తిరుపతి,మే 11ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్ళుగా మాఫియా పాలన సాగిందని, బటన్‌నొక్కుడు పేరుతో వైఎస్ జగన్ జనాన్ని వంచించాడని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఘాటు విమర్శలు చేశారు. ఇసుక,మద్యం, భూమాఫియాలు నడుస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు ఉత్సాహం చూస్తుంటే కూటమి విజయం ఖాయమని తెలుస్తోందన్నారు. తిరుపతి ఒక ఆధ్యాత్మిక నగరమని, ప్రధాని మోదీ తిరుపతిని ఐటి నగరంగా అభివృద్ధి చేస్తారని ఆయన స్పష్టం చేశారు. దేశాభివృద్ధికి మోదీ ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. వైసిపి అరాచకాలకు చరమగీతం పాడి రాష్ట్రంలో వైఎస్ జగన్‌ను,తిరుపతిలో భూమన కరుణాకర్‌రెడ్డి కుటుంబాన్ని ఓడించాలని నడ్డా పిలుపునిచ్చారు. దేశంలో సుస్థిర ,సురక్ష పాలన ప్రధాని నరేంద్రమోదీతోనే సాధ్యమని అన్నారు. పదిసంవత్సరాలు ప్రధానిగా మోదీ దేశంలో సుస్థిరపాలన అందించారన్నారు. తిరిగి ప్రధానిగామోదీని ఎన్నుకోవాలన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి చివరిరోజు శనివారం ఉదయం తిరుపతికి విచ్చేసిన బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు తిరుపతిలో >>2

## బేస్ క్యాంపులపై దాడికి పన్నాగం అందుకే తిప్పికొట్టాం: పోలీసులు

**చర్ల, ప్రభాతవార్త :** దండకారణ్యంలోని పల్వనాడ్ ముట్వండీ బేస్ క్యాంపులపై మావోయిస్టులు పెద్ద ఎత్తున దాడికి కుట్ర పన్నారని పిడియా అటవీ ప్రాంతంలో వంద నుంచి 150 వరకు మావోయిస్టులు సమావేశం అయ్యి పథకం వేస్తున్నారనే ముందస్తు సమాచారం మేరకు ఆ ప్రాంతాన్ని బీజాపూర్ సుకుమా దంతెవాడ చెందిన సీఆర్‌పీఎఫ్ పీఎస్టీఎఫ్ కోంబ్రా 201,202కరిపు 23085 ఉమ్మడి మావోయిస్టు వ్యతిరేక బృందం సెర్చ్ ఆపరేషన్ చేపట్టిందని శనివారం బీజాపూర్ ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీసు ఉన్నతాధికారులు ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. వెస్ట్ బస్తర్ డివిజన్ ఎస్‌జడ్‌సీ మెంబర్ లెంగు పాపారావు, దర్భా ఎస్‌జడ్సీ మెంబర్ చైతు పీఎల్‌జీఏ రెండవ బెటాలియన్ కమిటీ 12,13వ బెటాలియన్ కమిటీ గంగులూరు ఏరియా కమిటీ కార్యదర్శి సారథ్యంలో ఈ సమావేశం జరిగినట్లు వెల్లడించారు. మావోయిస్టుల డెన్‌పై శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరంతరం ఎదురుకాల్పులు జరిగాయి అన్నారు. ఈ ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతిచెందగా పలువురు గాయపడ్డారని మరికొంతమంది మావోయిస్టులు చనిపోయారని అన్నారు. గాయపడిన మావోయిస్టులను మృతిచెందిన వారిని ఎత్తైన గుట్టపై తీసుకుని వెళ్ళి పరారైనట్లు తెలిపారు. సెర్చ్ ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టులు ఒక సామాన్య వ్యక్తికి గాయాలయ్యాయని వీరిని అదుపులోకి తీసుకుని వైద్య సదుపాయాలు అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం వారి పరిస్థితి మెరుగ్గా ఉందన్నారు.

# ఓటుకు పోటెత్తిన జనం

### తెలంగాణ నుంచి తరలి వచ్చిన ఎపి వాసులు
### జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

**విజయవాడ.మే11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈనెల 13న శాసనసభ, లోక్‌సభ ఎన్నికలు ఉండటంతో ఓటు హక్కు వినియోగించుకు నేందుకు తెలంగాణా ప్రాంతం నుంచి సెటిలర్స్ ఓట్లు వేసేందుకు ఏపీలోని తమ నగరాలు,పట్టణాలు, గ్రామాలకు బయలు దేరారు.దీంతో హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వాహనాల రద్దీ ఏర్పడింది.పాస్ట్‌ట్యాగ్ సదుపాయం ఉన్నా టోల్‌ప్లాజాల దగ్గర వాహనాలు ముందుకు సాగడానికి సమయం పడుతుంది. హైదరాబాద్‌తో సహా ఆ నగర పరిధిలోని శివారు ప్రాంతాల్లో నివసించే ఏపీ వాసులంతా తమ సొంత గ్రామాలకు ప్రజా స్వామ్యంలో ఓటు కీలకమైంది. ప్రతి ఓటు విలువైనది. ఒక్క ఓటుతో తలరాతలు సైతం మారుతుంటాయి. అలాంటి వజ్రాయుధం లాంటి ఓటు వేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని భావిస్తున్నారు. హైదరాబాద్‌లో స్థిరపడిన ఏపీ ఓటర్లు. జంట నగరాల నుంచి ఒకేసారి ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఓట్ల పండుగకు వెళ్తుండటంతో రైళ్లు, బస్సులు కిటకిటలాడుతున్నాయి. కొందరు సొంత వాహనాల్లో వెళ్తుండగా. కొందరు స్వగ్రామాలకు వెళ్లేందుకు ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు, రైళ్లను ఎంచుకుంటున్నారు. దీంతో ఒక్కసారిగా నగరమంతా దాదాపుగా ఖాళీ అవుతోంది. పది రోజుల నుంచే బస్సుల్లో సీట్లన్నీ ఫుల్ అయ్యాయి. ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఒంగోలు, గుంటూరు తదితర జిల్లాలకు వెళ్లే వారితో ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, కూకట్‌పల్లి, సాగర్ రింగ్‌రోడ్డు బస్టాప్‌లలో ప్రయాణికుల రద్దీ నెలకొంది. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ సుమారు 2వే ప్రత్యేక బస్సులు కేటాయించింది. ఎంజీబీఎస్ నుంచి 500, జేబీఎస్ నుంచి 200, ఉప్పల్ నుంచి 300, ఎల్బీనగర్ నుంచి 300 ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉన్నాయి. శుక్ర, శని, ఆదివారాల్లో నడిచే 450 బస్సుల్లో ఇప్పటికే రిజర్వేషన్లు పూర్తయ్యాయి. మరిన్ని బస్సులు ఇప్పటికే రిజర్వేషన్లు పేర్తయ్యాయి. మరిన్ని బస్సులు పెంచే అవకాశం ఉంది.



జాతీయ రహదారిపై వాహనాల రద్దీ



## రోడ్డు ప్రమాదంలో బయటపడిన రూ.7 కోట్లు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 11, ప్రభాతవార్త :** తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం అనంతపల్లి వద్ద టాటా ఏస్ వాహనంలో తరలిస్తున్న 7 కోట్ల రూపాయలను పోలీసులు పట్టుకున్నారు. విజయవాడ వైపు నుంచి విశాఖ వెళ్తున్న టాటా ఏస్ వాహనాన్ని >>2

## యధేచ్ఛగా నోట్ల పంపిణీ అభ్యర్ధులకు గెలుపుపై ధీమా

**జగ్గయ్యపేట, మే 11, ప్రభాతవార్త :** ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీల వ్యవహారశైలి, విజయం సాధించేందుకు అనుసరించే విధానాల్లో కీలకపాత్ర పోషిస్తుంది కరెన్సీ నోట్లే. ప్యాకేజ్‌స్టార్స్‌ను తమ పార్టీవైపు తిప్పుకుంటూ, వారికి పార్టీ కండువాలు కప్పుతూ ఓట్లను తమ ఖాతాల్లో వేసుకుంటున్నట్లు ధీమా వ్యక్తంచేస్తున్న పరిస్థితులు గత పది రోజులుగా కొనసాగాయి. ఈనెల 13వ తేదీన పోలింగ్ జరుగనుండగా ఎన్‌టిఆర్ జిల్లాలో రెండు రోజుల ముందుగానే వార్డుల్లో ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు ఓటర్ల స్లిప్స్‌ను జాబితాలను సరిచూసుకుంటూ ఓటుకు రూ.2 వేలు, రూ.3 వేలు వంతున పంపిణీ చేయటం ప్రారంభించారు. ఓటర్లు ఎవరైనా హైదరాబాద్, బెంగ్లూర్ అలాగే ఇతర పట్టణాల్లో ఉంటే వారు వచ్చి ఓట్లు వేసేందుకు ఫోన్లు చేసిమరీ అవసరమైన పెట్రోల్ ఖర్చులు, ప్రయాణ ఖర్చులకు కూడా కొందరు అభ్యర్థులు ఈదఫా ప్రత్యేక ప్యాకేజీని అందివ్వటం మొదలుపెట్టారు. 2019 ఎన్నికల్లో ఓటుకు పట్టణాల్లో రూ.2 వేలు. పల్లెల్లో రూ.1 వెయ్యివంతున పంపిణీచేసిన కొన్ని పార్టీలు నేడు ప్రథమ విడతగా అదే పద్ధతిని అనుసరించాయి. ప్రస్తుతం కూటమి అభ్యర్థికి సంబంధించి తొలివిడతగా ఓటుకు రూ.2 వేలు వంతున పంపిణీచేశారు. అధికార పార్టీ వారు మరొక అడుగు ముందుకు వేసి ఓటుకు రూ.3 వేలు వంతున పలు వార్డుల్లో కరెన్సీ పంపిణీచేశారు. పోలింగ్ రోజు కుటుంబానికి రూ.2 వేల నుండి రూ.10 వేల వరకు పంపిణీ చేశారు.

01ATP11F_01ATP11F.qxd 11-05-2024 PM 11:46 Page 1


అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## ఓటర్లు పెద్దఎత్తున తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలి



- ఎన్నికల కమీషన్ కల్పించిన ఐటి అప్లికేషన్లను వినియోగించుకోవాలి
- ప్రెస్‌మీట్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, మే 11 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో శనివారం సాధారణ ఎన్నికలు-2024కు సంబంధించి ఈసిఐ ఐటి యాప్స్, ప్రీ పోల్, పోల్ డే ఐటి అప్లికేషన్లు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు రెండు రోజుల సమయం వుందని పోలింగ్ రోజు ఓటర్లు పెద్దఎత్తున తరలివచ్చి ఓటు హక్కును వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమైన ఈ నెల 13వతేదీన నిర్వహించే పోలింగ్ కోసం అన్ని విధాల సర్వసన్నద్ధంగా వున్నామన్నారు. సాధారణ ఎన్నికల దృష్ట్యా, ఎన్నికల కమీషన్ వారు ఐటి అప్లికేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ రోజు అధికారులు ఎలాంటి యాప్‌లను ఉపయోగిస్తారు, శనివారం 6 గంటల తరువాత ఎవరైనా ఉల్లంఘనలకు పాల్పడితే సి.విజిల్‌యాప్, జిపిఎస్, ద్వారా సెక్టోరియల్ అధికారులను ఎలా ట్రాక్ చేస్తాము, పోలింగ్ పర్సనల్స్‌ను ఎలా ట్రాక్ చేస్తాము, ఎలక్షన్ సీజర్స్ మేనేజ్మెంట్ సిస్టం ఆన్‌లైన్‌లో ఎలా చేస్తాము, కెవైసి యాప్‌లో అభ్యర్థుల వివరాలు, మిగతా 6 లో...



పుష్పగుచ్ఛంతో స్వాగతం పలుకుతున్న ఎస్పి మాధవరెడ్డి

## అనంతపురం రేంజ్ డిఐజికి స్వాగతం పలికిన జిల్లా ఎస్పి

**పుట్టపర్తి రూరల్ మే 11 ప్రభాతవార్త**

అనంతపురం రెంజ్ డిఐజి షియోషి ఐపిఎస్ ను శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి మాధవరెడ్డి శనివారం సాయంత్రం జిల్లా పోలీస్ కార్యలయంలో పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి విష్ణు, ఏఆర్ డిఎస్పి విజయ్‌కుమార్, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, సైబర్ సెల్ సిఐ హెమంత్ కుమార్, సిసి రాఘవేంద్ర, ఏఆర్ఐలు రవికుమార్, వళి, ఎస్టి ఎస్సై ప్రదీప్ కుమార్, పోలీస్ అధికారులు ఉన్నారు.

## పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

-శాంతి భద్రతలకై పటిష్టమైన చర్యలు -మీడియా సమావేశంలో కలెక్టర్, ఎస్పి




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ఎస్పి

**శ్రీసత్యసాయిజిల్లా, మే 11, ప్రభాతవార్త ప్రతినిధి:**


శ్రీసత్యసాయిజిల్లాలో ఈ నెల 13వ తేది సోమవారం జరగనున్న పోలింగ్ పారదర్శకంగా నిర్వహణ సాగేందుకు సర్వం సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. ఆ రోజు జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు ఎస్పి మాధవ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని మీనికాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, ఇప్పటికే 99 శాతం ఓటరు స్లిప్పులు పంపిణీ పూర్తయ్యిందని, పిడబ్ల్యూడి ఓటర్ల కోసం ప్రత్యేకంగా ఓటర్ గైడ్‌లను పంపిణీ చేశామని 85 యేళ్ళు దాటిన వృద్ధులు, 40%కుపైగా వికలత్వం ఉన్న విభిన్న ప్రతిభావంతులకు హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని, 1873 పోలింగ్ కేంద్రాల్లో 16,56,775 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఓటర్లకు అన్ని మౌళిక సదుపాయాలు, టెంట్లు, కుర్చీలు, బూత్‌ల వద్ద వైద్యశిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 299 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద మరింత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేశామన్నారు. ఆదివారం ఉదయం నుండి ఈవిఎంల డిస్ట్రిబ్యూషన్ ప్రారంభమౌతుందని, ఎన్నికల సామాగ్రి తరలించే వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేస్తామన్నారు. 2400 కెమెరాలు ఏర్పాటు చేశామని, 9 ప్రాంతాల్లో నెట్‌వర్క్‌లేదని గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని, ఓటర్లు ఎటువంటి అనుమానాలుకానీ, సంకోచం లేకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ ఏజెంట్లను నియమించే అవకాశం కేవలం అభ్యర్థి లేదా ఎలక్షన్ ఏజెంట్‌కు మాత్రమే ఉందని పోలింగ్ రోజు మిగతా 6 లో...

## తాడిపత్రి ఓటర్లు ఎవరి గెలుపుకు సిద్ధం..?

- పాత ప్రత్యర్థులు..కొత్త వ్యూహాలు..! - సై అంటే సై అంటున్న శ్రేణులు

**:పోటీ చేస్తున్న అభ్యర్థులు:**
**కేతిరెడ్డి పెద్దారెడ్డి (వైకాపా),**
**జేసీ అస్మిత్‌రెడ్డి (తెదేపా కూటమి),**
**గుజ్జల నాగిరెడ్డి (కాంగ్రెస్).**

**:నియోజకవర్గం: తాడిపత్రి** **: మొత్తం ఓటర్లు: 2,48,880**
**:పోలింగ్ బూత్‌లు: 272** **:పురుషులు: 1,23,496**
**:మహిళలు: 1,25,358** **:ఇతరులు: 26**





తాడిపత్రి, మే 10, ప్రభాతవార్త:

అనంతపురం జిల్లాలోని తాడిపత్రి నియోజకవర్గ ఓటర్లు వైకాపా పిలుపునిచ్చిన సిద్ధం వైపా..తెదేపా పిలుపునిచ్చిన సంసిద్ధం వైపా అని సర్వత్రా ఆసక్తి నెలకొంది. అభ్యర్థులిద్దరూ గత ఎన్నికలలో పోటీ పడిన వారే. తాజాగా కూడా వారే తలపడుతున్నారు. గత ఎన్నికలలో కేతిరెడ్డి పెద్దారెడ్డి 7,507 ఓట్ల ఆధిక్యతతో అస్మిత్‌రెడ్డిపై గెలిచారు. తాడిపత్రిలో పార్టీల బలంతో పాటు వ్యక్తిగతంగా అభ్యర్థుల బలాబలాలు, వ్యవహారశైలి, కులాల సమీకరణ వంటి అంశాలు విజయావకాశాలను ప్రభావితం చేస్తాయి. నియోజకవర్గంలో రెడ్డి సామాజిక వర్గం ఓటర్లు 45 వేలు, ముస్లిం ఓటర్లు 42 వేలు, ఎస్సీ, ఎస్టీలు 35 వేలు, పద్మశాలి, తొగటవీరులు 21 వేలు, వాల్మీకులు 14 వేలు, యాదవులు 14 వేలు, కమ్మ 13,982, బలిజలు 13,169 దూదేకుల 7,379, చాకలి 5,303, వైశ్యులు 5 వేలు వంతున మెజారిటీ వర్గం ఓటర్లు ఉన్నారు. రెడ్డి, ముస్లిం, ఎస్సీ, ఎస్టీ వర్గాల ఓటర్లు ఎవరివైపు మొగ్గు చూపితే వారికే విజయం సాధ్యమవుతుంది.


::అధికార పార్టీకి బలం:-

ఎన్నికల కోడ్ అమలులోకి రాక ముందు నుంచి అధికార పార్టీ అన్నింటా ముందంజలో ఉంటోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కరోనా సమయంలోనూ, రెండు సార్లు యాడికికి వరదలు వచ్చినప్పుడు, ప్రజా సంక్షేమ యాత్ర, గడప గడపకు మన ప్రభుత్వం పేరుతోనూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించడం ఆయనకు మిగతా 6 లో...


అనంత వెంకట్రామిరెడ్డి


వీరాంజనేయులు


కేతిరెడ్డి పెద్దారెడ్డి


వై.వెంకట్రామిరెడ్డి


విశ్వేశ్వరరెడ్డి


మెట్టు గోవిందరెడ్డి


తలారి రంగయ్య

### అనంతపురం పార్లమెంట్‌లో

# విజేత ఎవరో...


మాలగుండ్ల శంకరనారాయణ

- మాలగుండ్ల శంకర్ నారాయణ, అంబికా లక్ష్మినారాయణల మధ్య పోటా పోటీ..
- కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో వజ్జల మల్లికార్జున


అంబికా లక్ష్మినారాయణ

**అనంతపురం, మే 11 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం లోక్ సభ స్థానంలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా మాలగుండ్ల శంకర్‌నారాయణ, టిడిపి అభ్యర్థిగా అంబికా లక్ష్మినారాయణ నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడుతున్నారు. ఆ ఇద్దరు మధ్య గట్టిపోటీ నెలకొంది. కురుబ సామాజిక వర్గానికి చెందిన మాలగుండ్ల శంకర్‌నారాయణ వైసీపీ తరుపున బరిలో ఉండగా, బోయ సామాజిక వర్గానికి చెందిన అంబికా లక్ష్మినారాయణ టిడిపి అభ్యర్థిగా బరిలో నిలిచారు. అనంతపురం లోక్ సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా బలిజ సామాజిక వర్గానికి చెందిన వజ్జల మల్లికార్జున బరిలో ఉన్నారు. అనంతపురం నగరానికి చెందిన వజ్జల మల్లికార్జున కాంగ్రెస్ తరుపున బరిలో దిగి సిపిఐ, సిపిఎం కార్యకర్తలు, నాయకులతో కలిసి అనంతపురం నగరం ఇతర ప్రాంతాల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. అనంతపురం లోక్ సభ స్థానానికి టిడిపి అభ్యర్థిగా బరిలో దిగిన అంబికా లక్ష్మినారాయణ హిందూపురం వాసి. తెలుగుదేశం పార్టీలో చాలా ఏళ్లుగా పని చేస్తూ వస్తున్నారు. సినీ నటుడు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రతిపాదనతో అంబికా లక్ష్మినారాయణకు అనంతపురం లోక్ సభ టికెట్ దక్కింది. లోక్ సభ పరిధిలో ఆయా నియోజకవర్గాల అభ్యర్థులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని అంబికా లక్ష్మినారాయణ కొనసాగిస్తూ వచ్చారు. అనంతపురం లోక్ సభ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగిన మాలగుండ్ల శంకర్‌నారాయణ స్వస్థలం ధర్మవరం. వైసీపీ ఆవిర్భావం నుంచి శంకర్ నారాయణ పార్టీలోనే ఉంటూ వైసీపీ జిల్లా అధ్యక్షునిగా ఎన్నో ఏళ్ల పని చేశారు. పెనుకొండ స్థానం నుంచి వైసీపీ తరుపున 2014లో పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో అదే స్థానం నుంచి వైసీపీ నుంచి గెలుపొంది, రాష్ట్ర క్యాబినెట్ మంత్రి కూడా అయ్యారు. 2024 ఎన్నికల్లో మార్పులు, చేర్పులు కారణంగా పెనుకొండ సీటును మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు ఇచ్చి అనంతపురం లోక్ సభ సీటును మాలగుండ్ల శంకర్ నారాయణకు ఇచ్చారు. లోక్ సభ పరిధిలో ఆయా నియోజకవర్గాల అభ్యర్థులతో కలిసి జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం ముగియడంతో ఓటరు దేవుళ్ల ఆశీస్సుల కోసం అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు. అనంతపురం లోక్ సభ స్థానం పరిధిలో తాడిపత్రి, శింగనమల, గుంతకల్లు, ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం, అనంతపురం అర్బన్ శాసనసభ స్థానాలు ఉన్నాయి. ఆయా శాసనసభ స్థానాల్లో వైసీపీ, టిడిపి అభ్యర్థుల బలాలు, బలహీనతలను బట్టి లోక్ సభ అభ్యర్థుల విజయావకాశాలు ఉంటాయి. తాడిపత్రి శాసనసభ స్థానంలో వైసీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డితో టిడిపి అభ్యర్థిగా జెసి అస్మిత్‌రెడ్డి గట్టి పోటీ ఎదురొ్కంటున్నారు. శింగనమల శాసన సభ స్థానంలో వైసీపీ అభ్యర్థి ఎం.వీరాంజినేయులు, టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి మధ్య గట్టి పోటీ నెలకొంది. గుంతకల్లు శాసనసభ స్థానంలో వైసీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి నుంచి టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. ఉరవకొండ శాసనసభస్థానంలో వైసీపీఅభ్యర్థి వై.విశ్వేశ్వర్ రెడ్డి, టిడిపి అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మధ్య నువ్వానేనా అన్నరీతిలో పోటీనెలకొంది. కళ్యాణదుర్గం శాసనసభ స్థానంలో టిడిపి అభ్యర్థి, పారిశ్రామిక వేత్త అమిలినేని సురేంద్రబాబుతో వైసీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపి తలారిరంగయ్య గట్టిపోటీ ఎదుర్కొంటున్నారు. రాయదుర్గం శాసనసభ స్థానంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులుతో వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. అనంతపురం అర్బన్ స్థానంలో వైసీపీ అభ్యర్థి, సీనియర్ నేత సిట్టింగ్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి బరిలో ఉండటంతో టిడిపి అభ్యర్థిగా బరిలో దిగిన పారిశ్రామిక వేత్త దగ్గుపాటి వెంకటప్రసాద్ గట్టిపోటీ ఎదుర్కొంటున్నారు. అనంతపురం లోక్ సభ స్థానంలోని పలు నియోజకవర్గాల్లో ఇతర పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్లు బరిలో ఉన్నప్పటికీ వారి పోటీ నామమాత్రంగాఉండే అవకాశం కనిపిస్తోంది. ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో ఓటరు దేవుళ్ల ఎవరివైపు మొగ్గు చూపుతారు అన్నది చర్చనీయాంశంగా మారింది. ఇందులో శాసన సభ స్థానాల్లో ఓట్లను పరిశీలిస్తే.. రాయదుర్గం శాసనసభ స్థానంలో పురుష ఓ టర్లు 1,30,794 మంది, మహిళా ఓటర్లు 1,33,516 మంది, ఇతరులు 42 మంది ఉన్నారు. ఉరవకొండ శాసనసభ స్థానంలో మిగతా 6 లో...


దగ్గుపాటి వెంకటప్రసాద్


బండారు శ్రావణి


జె.సి.అశ్మిత్‌రెడ్డి


గుమ్మనూరు జయరాం


పయ్యావుల కేశవ్


కాలవ శ్రీనివాసులు


అమిలినేని సురేంద్రబాబు

## గుంతకల్లులో గెలుపెవరిదో....

**గుంతకల్లు, మే 11 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రధాన రైల్వే డివిజన్ కేంద్రం గుంతకల్లు సొంతం. గుత్తి నియోజకవర్గంలో వున్న గుంతకల్లును నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 2009లో నియోజకవర్గంగా మార్చారు. గ్రామ పంచాయతీగా వున్న గుంతకల్లు తక్కువ కాలంలోనే నియోజకవర్గంగా ఏర్పడడానికి రైల్వే డివిజన్ ప్రధాన కారణంగా చెప్పవచ్చు. 1955లో మొట్టమొదటి సారిగా గుత్తి నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో ఇండియన్ కాంగ్రెస్ పార్టీ (ఐఎన్‌సిపి) అభ్యర్థి రాజారామ్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1962లో సిపిఐ అభ్యర్థి బికె ఆదినారాయణ, 1967లో మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ తండ్రి ఆర్.రామచంద్రగౌడ్ స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. 1972లో స్వతంత్ర అభ్యర్థిగా వెంకటరెడ్డి, 1978లో కాంగ్రెస్ అభ్యర్థిగా వెంకటరామయ్య గెలుపొందారు. అలాగే 1983లో కాంగ్రెస్ అభ్యర్థి కె.వెంకటరామయ్యపై టిడిపి అభ్యర్థి పత్తి రాజగోపాల్ విజయం సాధించారు. అలాగే 1985లో టిడిపి తరుపున ఎన్.గాదిలింగప్ప, 1989లో కాంగ్రెస్ తరుపున అరికెర జగదీష్, 1994లో తెలుగుదేశం పార్టీ తరుపున ఎన్.గాదిలింగప్ప, 1999లో ఇదే పార్టీ నుండి ఆర్.సాయినాథ్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్.లీలావతి గుత్తి నియోజకవర్గం ఎమ్మెల్యేలుగా పనిచేశారు. 2009లో గుంతకల్లు నియోజకవర్గం ఏర్పడ్డ తరువాత కాంగ్రెస్ పార్టీ నుండి మిగతా 6 లో...

### ఉరవకొండ

## ఎవరికి అండ..?!

- తెలుగుదేశం, వైఎస్సార్‌సీపీ మధ్య హోరా హోరి పోరు
- ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపుతున్న కాంగ్రెస్ పార్టీ
- బరిలో బీఎస్పీతోపాటు మరో 3 రిజిస్టర్డ్ పార్టీలు, నలుగురు స్వతంత్రులు


వై.విశ్వేశ్వరరెడ్డి


పయ్యావుల కేశవ్


వై.మధుసూదన్‌రెడ్డి

**ఉరవకొండ, మే 11 ప్రభాతవార్త**

ఉరవకొండ-149 అసెంబ్లీ నియోజకవర్గ స్థానం బరిలో 11 మంది అభ్యర్థులు నిలిచినా ప్రధానంగా టీడీపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మధ్యే తీవ్ర పోటీ నెలకొందని చెప్పాలి. బరిలో మూడు ప్రధాన పార్టీలతోపాటు బీఎస్పీ, మూడు రిజిస్టర్డ్ పార్టీలు, నలుగురు స్వతంత్రులు ఉన్నారు. ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి (ఎన్డీఏ కూటమి) పయ్యావుల కేశవ్, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి నువ్వా నేనా అన్న తీరితో పోటీ పడుతుండగా కాంగ్రెస్ (ఇండియా కూటమి) అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి సైతం వీరికి గట్టి పోటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. పయ్యావుల కేశవ్, వై.విశ్వేశ్వరరెడ్డి ఇదివరకే 2004, 2009, 2014, 2019 ఎన్నికల్లో పోటీపడగా 2004, 2009, మిగతా 6 లో...

## మూగబోయిన మైకులు.. ప్రచారానికి తెర..

- కొనసాగుతున్న ప్రలోభాలు
- పోటాపోటీగా డబ్బులు పంపిణీ








**అనంతపురం, మే 11 ప్రభాతవార్త బ్యూరో**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 శాసన సభ స్థానాల్లో, రెండు లోక్ సభ స్థానాల్లో ఎన్నికల ప్రచారంలో హోరెత్తించిన మైకులు ఒక్కసారిగా మూగబోయాయి. ఎన్నికల ప్రచారానికి తెర పడింది. మే 11 శనివారం సాయంత్రం 5 గంటలతో ప్రచార పర్వానికి తెరపడింది. ఐదు గంటలకు ప్రచారపర్వం ముగిసిపోవటంతో నియోజకవర్గాలు ప్రశాంతంగా మారిపోయింది. గత రెండు రోజులుగా ఓటర్లను ప్రభావితం చేసేందుకు పలువురు అభ్యర్థులు ఎవరి రీతిలో వారు ప్రలోభాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు మిగతా 6 లో...

03ATP11_03ATP11.qxd 11-05-2024 PM 11:36 Page 1



## ఎన్నికల ప్రచారంలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

**అనంతపురం, మే 11 ప్రభాతవార్త బ్యూరో**

రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పేరూరు గ్రామంలో రాప్తాడు ఎమ్మెల్యేతో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి శనివారం చేపట్టిన ఎన్నికల ప్రచారానికి భారీ సంఖ్యలో ప్రజలు అభిమానులు తరలివచ్చారు. జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబము లబ్ది పొందినదని ఈ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే అన్నారు. హిందూపురం ఎంపిగా బోయ శాంతమ్మ అక్కను, రాప్తాడు ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామాలకు విజ్ఞప్తి చేశారు.

### రానున్న సార్వత్రిక ఎన్నికల్లో
## విశ్వేశ్వర్‌రెడ్డి ప్రభంజనం ఖాయం

**- కూడేరు ఎన్నికల ప్రచారంలో విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి భువనేశ్వరి**



ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి భువనేశ్వరి

**కూడేరు, మే 11 ప్రభాతవార్త**

అందరికి మంచి చేసే వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆదరించాలని వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి భువనేశ్వరి కోరారు. కూడేరు మండల పరిధిలోని స్థానిక అనంత వెంకటరామిరెడ్డి కాలనీ శ్రీనివాస్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో రూ.3500 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా విశ్వేశ్వర్‌రెడ్డిని ఎంపిగా శంకర్ నారాయణను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మలమ్మ, ఎంపిటిసి భర్త తోపుదుర్తి రామాంజినేయులు ఎంపిటిసి వెంకట లక్ష్మమ్మ జడ్పిటిసి అశ్విని వైస్ ఎంపిపి దేవరాజు, వైఎస్ఆర్‌సిపి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మాస్త్రంగా ఉండబోతున్న కలగళ్ల ఓట్ బ్యాంక్



ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కలగళ్ల వైసిపి కార్యకర్తలు

**కూడేరు, మే 11 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కలగళ్ల గ్రామంలో ఆఖరి రోజు అయినటువంటి ప్రచార కార్యక్రమంలో గ్రామప్రజలు సర్పంచ సువర్ణమ్మ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కదిలారు. ఈ జన ప్రవాహాన్ని చూసి ఒక దశలో టిడిపి శ్రేణులో పడింది. ఈ ఎన్నికల్లో ఎన్ని ఓట్లు పడతాయన్న సందిగ్ధంలో టిడిపి నాయకత్వం ఆలోచిస్తుంది. అభివృద్ధి సంక్షేమ పథకాలే తమ నాయకున్ని గెలిపిస్తాయని సర్పంచు సువర్ణమ్మ తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులారా.. ఆలోచించి ఓటేద్దాం

**అనంతపురం కల్చరల్, మే 11 ప్రభాతవార్త**



చెక్కా నాగేంద్ర

ఆర్యవైశ్యులకు గతంలో అత్యున్నత పదవి రాజ్యసభ ఎంపి, ఎమ్మెల్సీ, వైద్య మంత్రి పదవి, ఇలా మరెన్నో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు ఇచ్చి ఆర్యవైశ్యులకు గౌరవం ఇచ్చింది తెలుగుదేశం పార్టీనేనని, కావున ఆర్యవైశ్యులు ఒకసారి ఆలోచించి ఓటు వేయాలని టిడిపి వాణిజ్య విభాగం నాయకులు చెక్కా నాగేంద్ర అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి సారిగా ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది తెలుగుదేశం పార్టీనే అన్నారు. ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల్లో సైతం టిడిపి మేనిఫెస్టోలో తగు ప్రాధాన్యత ఆర్యవైశ్యులకు కల్పించిందన్నారు.

## టిడిపి నుంచి పలువురు వైసీపీలోకి చేరిక



వైసీపీ కండువా కప్పుతున్న దృశ్యం

**శింగనమల, మే 11 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గురుగుంట్ల గ్రామంలో శనివారం బద్రి, కనంపల్లి రమేష్ రెండు కుటుంబాలు, చిన్నమట్ల గొంది గ్రామంలో ఉంపెర రఘునాథం తెలుగుదేశం పార్టీ వీడి వైసీపీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ నర్సాపురం పంచాయితీ సర్పంచ గుజ్జల వెంకటరాముడు, వెంకటేష్, జగన్‌మోహన్‌రెడ్డి, నాగలింగ, పుల్లప్ప, వెంకటరాముడు, రామాంజి, నాగరాజు, శివయ్య, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రమాదంలో విద్యుత్ కార్మికుడు మృతి

**ఆత్మకూరు మే 11 ప్రభాతవార్త**



ఆదినారాయణరెడ్డి (ఫైల్ ఫోటో)

మండల కేంద్రమైన ఆత్మకూరులో విద్యుత్ స్తంభంపై నుంచి పడి విద్యుత్ కార్మికుడు మృతి చెందిన ఘటన నెలకొంది. పడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆదినారాయణరెడ్డి 50 సంవత్సరాలు శనివారం ఆత్మకూరులో విద్యుత్ పనులు అధికారుల ఆదేశాల మేరకు హైట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ స్తంభం ఎక్కి పనులు చేయుచుండగా విద్యుత్ స్తంభం నుంచి పడి మరణించారు. మృతుడు వ్యవసాయం జీవనం సాగించేవాడు. వ్యవసాయం పనులు లేని సమయంలో విద్యుత్ కాంట్రాక్టర్ వద్ద కూలీపనులకు వెళ్లి ఉండేవాడని బంధువులు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు.

### అనంత వైద్య కళాశాలలో
## 112కు చేరిన పిజి సీట్లు

**- అనంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్.మాణిక్యరావు**



సీట్ల పెరుగుదలపై హర్షం వ్యక్తం చేస్తున్న అనంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్.మాణిక్యరావు

**అనంతపురం, మే 11 ప్రభాతవార్త ప్రతినిధి**

అనంతపుఏరం వైద్య కళాశాలలోని జనరల్ మెడికల్ డిపార్ట్‌మెంట్‌కు కొత్తగా 4 పిజీ సీట్లు ఆర్థోపెడిక్స్‌కు నాలుగు పిజి సీట్లు నేషనల్ మెడికల్ కమిషన్ మంజూరు చేసినట్లు ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్.మాణిక్యరావు తెలిపారు. జాతీయ వైద్య మండలి పిజి సీట్ల కొరకు నిర్వహించిన ఇన్స్పెక్షన్‌లో అనతంత వైద్య కళాశాల, ప్రభుత్వ సర్వజన వైద్యశాల నాణ్యత ప్రమాణాలు అత్యంత భాగుండడంతో ఇది వరకు ఉన్న జనరల్ మెడిసిన్‌లోని ఐదు పిజి సీట్లకు మరొక నాలుగు సీట్లను కలిపి మొత్తం తొమ్మిది పిజి సీట్లను, ఆర్థోపెడిక్స్ డిపార్ట్‌మెంట్‌లో ఇది వరకు ఉన్న మూడు పిజి సీట్లను ఏడు పిజి సీట్లకు పెంచడంతో ఇది వరకు ఉన్న 104 పిజి సీట్లకు 8 పిజి సీట్లు పెరగడంతో 112 సీట్లకు చేరుకున్నాయి. గైనకాలజి డిపార్ట్‌మెంట్‌లో ఇది వరకు తీసివేసిన రెండు పిజి సీట్లను తిరిగి మంజూరు చేయడంతో గైనకాలజీ పిజి సీట్లు యదావిధిగా 12 సీట్లకు చేరుకున్నాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కె.ఎస్.ఎస్.వేంకటేశ్వరరావు, జనరల్ మెడిసిన్ ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ భృమసేనాచారి, ఆర్థోపెడిక్ ప్రధాన విభాగాధిపతి డాక్టర్ అత్యారాం, గైనకాలజీ ప్రధాన విభాగాధిపతి డాక్టార్ శంష్ృాద్ బేగంలు వారి సిబ్బంది సహకారంతో పిజి సీట్లు పెరగడం జరిగిందని, వారందరికి కృషి అభినందనీయం అని తెలిపారు. అలాగే ఇంకా రావాల్సిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో న్యూరో సర్జరీ విభాగానికి ఎం.సిహెచ్ సీట్లు, పల్మనాలజీ విభాగానికి ఎండి పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లు కొరకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు నేషనల్ మెడికల్ కమిషన్ బృందంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని, రానున్న రోజుల్లో ఆ రెండు విభాగాలకు కూడా సీట్లు మంజూరు అవుతాయని ఆశాభావాన్ని మెడికల్ కళాశాల ఎస్ఎంసి బృందం సభ్యులు డాక్టర్ శాంప్రసాద్, డాక్టర్ పద్మశ్రావణి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్ దిన్ కుమార్, డాక్టర్ బసిరెడ్డి ప్రవీణ, డాక్టర్ బిఎంఎస్ ప్రసాద్ తదితరులు తెలిపారు. పిజి సీట్ల పెరుగుదలలో ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్ సహకారాలు, సూచనలు చాలా ఉపయోగపడ్డాయని ఎన్ఎంసి మెడికల్ కళాశాల బృందం తెలిపింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు ఛాంబర్‌లో కేకును కోసి ప్రొఫెసర్లు డాక్టర్లతో సంతోషాన్ని పంచుకున్నారు. సంవత్సరానికి 112 మంది చొప్పున మూడు సంవత్సరాలలో 336 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు అనంత జిల్లాలోని పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించనున్నారని ప్రిన్సిపాల్ హర్షం వెలిబుచ్చారు.

## అభివృద్ధికి పాటుపడే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి ఓటు వేసి మారోసారి ఆదరించండి

**- తోపుదుర్తి నయనతారెడ్డి,సర్పంచ్,ఎంపిటిసి,నాయకులు**



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, మే 11 ప్రభాతవార్త:**

రాప్తాడు నియోజకవర్గా అభివృద్ధి కోసం పాటు పడుతున్నా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని మారోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆదరించాలని తోపుదుర్తి నయనతారెడ్డి,తోగటకార్పోరేషన్ డైరెక్టర్ పూజారి ప్రభావతి రామ్మోహన్, సర్పంచ్ అంజినేయులు యాదవ్,ఎంపిటిసి గౌస్,మహిళా అధ్యక్షురాలు గువ్వల అంజనాదేవి కోరారు.శనివారం అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీలో వారు స్థానిక నాయకులు,మహిళాలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించి పంచాయితీలోని ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.శనివారం ఎన్నికల ప్రచారం చివరిరోజు కావడంతో వైసిపి కుటుంబ,కుటుంబాలు తరాలివచ్చి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పరితపిస్తు వారి బాగోగులు గురించి ఆలోచించే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ముఖ్యమంత్రిగా చేసుకోవాలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.టిడిపి అధికారంలో ఉన్న సమయంలో రైతులు, ప్రజలు ఎంత ఇబ్బందిపడ్డారో ఒకసారిఅలోచనచేసుకోవాలన్నారు.గతంలో ప్రభుత్వ పథకాలు రావాలంటే ఎంతమందివద్దకు పోయేవారో గుర్తు చేసుకోవాలన్నారు. ఆదే వైఎస్ జగన్ సిఎం అయిన తరువాత పార్టీలకు, మతలాలకు, కులలాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగందని కావున సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మారోమారు ముఖ్యమంత్రి చేసుకుంటేనే పేద ప్రజలు మరింత అభివృద్ధి చెందుతారన్నారు. కావున మీరంత ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ,ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇద్దరికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరలక్ష్మి సుబ్రమణ్యం,ఉట్టీ బాలకృష్ణ, వై.రామకృష్ణారెడ్డి, పూజారి రామ్మోహన్,భానుకోట శివ,కొండారెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, మాధవరెడ్డి, గార్లదిన్న రామాంజినేయులు, అశోక్ ఆనంద్‌రెడ్డి, గువ్వల రామ్మోహన్‌రెడ్డి, గుగ్గిళ్ల శ్యామ్‌సుందర్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, చింతగింజల రవి,లాల్‌స్వామి, హర్షవర్ధన్‌రెడ్డి,రమణారెడ్డి,పూజారి చౌడప్ప, సుభహన్, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళాలు పాల్గొన్నారు.

## ఆఖరి రోజు దద్దరిల్లిన దగ్గుపాటి ప్రచారం

**అనంతపురం అర్బన్, మే 11 ప్రభాతవార్త**



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆఖరి రోజు శనివారం నగరంలోని రహమత్ నగర్ ప్రకాష్ రోడ్, వెంకటరెడ్డి కాలనీలో మాజీ కార్పోరేటర్ ఎస్.రహమత్ బి ఆధ్వర్యంలో వారి స్వగృహం నుంచి వందలాది మంది కఆర్యకర్తలతో అనంతపురం అర్బన్ నియోజకవర్గం తెలుగుదేశ ఒపార్టీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ సతీమణి దగ్గుపాటి శ్రీ లక్ష్మికి ఘన స్వాగతం పలికి ప్రచారంతో హోరెత్తించడం జరిగింది. 16వ డివిజన్ ఓటర్లకు ఎస్.రహమత్ బి పరిచయం చేసుకుంటూ ప్రచారం కొనసాగిందన్నారు. 5 సంవత్సరాలుగా నగరం నడిబొడ్డున నివసిస్తున్న మాజీ ఎంఎల్‌ఏ అనంత వెంకటరామిరెడ్డి వార్డు సమస్యలుగాని, ప్రజా సమస్యలు గానీ పట్టించుకున్న పాపా పోలేదన్నారు. జగన్‌కు భజన చేయడంతోనే తనకు ఎంఎల్‌ఏ పదవి కాలం గడిచి పోయిందని, ప్రజా సమస్యలు పట్టించుకోని మాజీ ఎమ్మెల్యే అనంతను చిత్తు చిత్తుగా ఓడించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ అనే నినాదంతో అనంతపురం అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులు దగ్గుబాటి ప్రసాద్‌ని, అంబికా లక్ష్మినారాయణను గెలిపించాలని ఓటరు మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు చంద్రశేఖర్‌రావు, రామాంజి, మహి, మణికంఠ, సాధిక్ సత్తార్ ప్రమీల, సుధ, నాగమణి, మంజుల, సాధిక్ 16వ డివిజన్ మైనార్టీ మహిళలు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంచి చేసిన ప్రభుత్వాన్ని గెలిపించండి

**ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు**



బహిరంగసభలో మాట్లడుతున్న వీరాంజనేయులు

**బుక్కరాయసముద్రం మే 11 ప్రభాతవార్త**

ఐదేళ్ళ పాలనలో పేదప్రజలకు సంక్షేమాన్ని అందించిన జగనన్నను మళ్లీ గెలిపించాలని శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు అన్నారు. శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని గౌరయ్యకొట్టాల్లో మన ఊరికి మనవీరా కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణులతో కలసి గడప గడపకు వైయస్సార్సీపీ ప్రచారాన్ని నిర్వహించారు.ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలు అర్పించారు.అనంతరం బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య,జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న పాల్గొన్నారు.ఈ సందర్బంగ వీరాంజనేయులు మాట్లడుతూ బుక్కరాయసముద్రం ను నాజీవితంలో ఎప్పటికీ గుర్తుండి పోతుంది ఎందుకంటే ఏదో నా మటకు నేను ప్రచారం చేసుకుంటూ ఉంటే చంద్రబాబునాయుడు ఇక్కడినుంచే నన్ను టిప్పర్ డ్రైవర్ అని అవహేళన చేశారు చదువురాని వాడు అని అవమానించారు. రాష్ట్రంలో వేలాది మంది డ్రైవర్ సోదరులు నా వైపు నిలబడ్డారు ప్రజలందరికి శిరసు వంచి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. టిప్పర్ డ్రైవర్ అని అవమానించినన పెత్తందారులకు బుద్ధిచెప్పాలంటే 13వతేది ఫ్యాన్ బటన్ మీదనొక్కాలన్నారు. జగనన్న ప్రభుత్వంలో దేవరకొండ పైకి మూడు కోట్లవ్యయంతో సిసి రోడ్డు వేయటం జరిగిందన్నారు. ఇస్లాంపూర్‌కాలనికి కోటి20 లక్షలరూపాయలతో డ్రైనేజివేశామన్నారు.వాటితోపాటు నియోజకవర్గంలోని అన్నిమండలాల్లో అభివృద్ధిచేశామన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు వైసీపీ మండల ఇన్‌చార్జి ఆలూరు రమణరెడ్డి తోపాటు మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

## గుగ్గిళ్ల ప్రభాకర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన తోపుదుర్తి నయనతారెడ్డి



గుగ్గిళ్ల ప్రభాకర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న తోపుదుర్తి నయనతారెడ్డి

**అనంతపురం రూరల్,మే11ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం రాచానపల్లికి చెందిన వైసిపి నాయకుడు గుగ్గిళ్ల ప్రభాకర్‌రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతిచెందడం జరిగింది.శనివారం రాచానపల్లికి విచ్చేసిన తోపుదుర్తి నయనతారెడ్డి స్థానిక నాయకులతో కలసి ప్రభాకర్‌రెడ్డి ఇంటీకి వెళ్లీ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆధైర్యపడాకండి మీకు వైసిపి,తోపుదుర్తి కుటుంబం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## ఎన్నికలకు ఒక్కరోజు ముందు జనసేనలోకి చేరికలు



పార్టీలో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానిస్తున్న నాయకులు

**అనంతపురం కల్చరల్, మే 11 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం మండల కేంద్రానికి చెందిన వందమంది యువత శనివారం జనసేన పార్టీ జిల్లా కార్దయర్శికాశెట్టి సంజీవరాయుడు ఆధ్వర్యంలో చేరారు. వారందరికీ ఆయన పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఆయనతోఆపటు కాపు బలిజ సంక్షేమ సేన జిల్లా మహిళ అధ్యక్షురాలు మహాలక్ష్మి పాల్గొన్నారు. ఎన్నికలకు ఒక్క రోజు మాత్రమే ఉన్నప్పటికీ జనసేన పార్టీలోకి వంద మందికిపైగా యువత చేరడం శుభ పరిణ్మామం అన్నారు. శింగనమల నియోజకవర్గం ఎన్డీయే కూటమి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ విజయానికి ఇదే సంకేతమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆ దినారాయణ, నాయకులు తిరుపతయ్య, లక్ష్మిపతి, రాజు, రవి, సాయి, వె ంకటపతి, మంజునాథ్, రాయల్ మురళీ, బాలుయాదవ్, ప్రదీప్, ఓంసాయి చక్రవర్తి, అజయ్, గురుసాయి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి మరోమారు ఎమ్మెల్యేగా అనంతను గెలిపించండి

**- అనంత మేఘన.. అనంత నవ్యతలు పిలుపు**



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటున్న అనంత నవ్యత

**అనంతపురం సిటీ, మే 11 ప్రభాతవార్త**

గత ఐదేళ్ల పాలనలో నగరంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందిన సంక్షేమాన్ని గమనించి అనంతపురం ఎమ్మెల్యేగా అనంత వెంకటరామిరెడ్డిని మరోమారు ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అనంత మేఘన, అనంత నవ్యతలు ఓటర్లను కోరారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నవోదయ కాలనీలో శనివారం అనంత నవ్యత, అనంత మేఘనలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్‌ఓబిరెడ్డి, స్థానిక కార్పొరేటర్ సంపంగి రామాంజినేయులతోకలిసి వారు ఇ ంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా అనంత వెంకటరామిరెడ్డిని, ఎంపిగా శంకర్‌నారాయణలను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిన గెలిపించారని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నగరంలో రూ.1045 కోట్లతో అభివృద్ధి చేశారన్నారు. నవోదయ కాలనీలో మీ కళ్లముందు జరిగిన అభివృద్ధిని చూడాలని, మీ కుటుంబానికి అందిన సంక్షేమాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేగా అనంత వెంకటరామిరెడ్డి, ఎంపిగా శంకర్ నారాయణలను గెలిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అడుగడుగునా అపూర్వ ఆదరణ లభించింది.

## నగరానికి ధీటుగా నాలుగు పంచాయితీలను అభివృద్ధి చేశాం

**- ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కూటమికుయుక్తులు**
**- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**



నమూనా బ్యాలెట్ చూపుతున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, మే 11 ప్రభాతవార్త**

వైసీపీ ఐదేళ్ల పాలనలో అనంతపురంనగరానికి ధీటుగా నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయితీలలో అభివృద్ధి చేశామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధలోని రాజీవ్ కాలనీలో శనివారం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈర సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్ సహకారంతో ఐదేళ్లపాలనలో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశ్యామన్నారు. గత పాలకులు నియోజకవర్గ తాభివృద్ధిని పూర్తిగా వస్మిరిస్తే.. నేడు భిన్నంగా అభివృద్ధి చేపట్టి ప్రజా మన్ననలు చూరగొంటున్నామన్నారు. గత ఎన్నికల్లో ప్రజలంతా వైసీపీని ఆదరించడం వల్లే అభివృద్ధి సాధ్యమైందన్నారు. నగరానికి ధీటుగా రుద్రం పేట, నారాయణపురం, అనంతపురంరూరల్, రాజీవ్ కాలనీ పంచాయితీల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. త్వరలోనే నాలుగు పంచాయితీల పరిధిలోని ప్రజలకు శాశ్వితంగా నీటి సమస్య పరిష్కరిస్తామని, ఇప్పటికే పైప్‌లైన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. గత పాలనకు ప్రస్తుత పాలనకు తేడాను గమనించాలన్నారు. 2014 ఎన్నికల్లో బిజెపి, టిడిపి జనసేనలు కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో పోటీ చేసి అధికారంలోకి రాగానే హామీలను విస్మరించి ప్రజలను మోసం చేశారన్నారు. నేడు మరోమారు మూడు పార్టీలు కూటమిగా జతకట్టి ప్రజలను మోసగించేందుకు సిద్ధం అవుతున్నారని, ప్రజలు అప్రతమతంగా ఉండాలన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ ముస్లింలకు అందించిన 4 శాతం రిజర్వేషన్లను మోదీ, అమిత్‌షా, కిషన్‌రెడ్డిలు తొలగిస్తామని చెబుతున్నా టిడిపి అధ్యక్షులు చంద్రబాబు రిజర్వేషన్ల కొనసాగిస్తున్నామని చెప్పడం లేదని ముస్లిం మైనార్టీ ప్రజలు గమనించాలని ఆయన సూచించారు. రానున్న ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయించుకునేందుకు ఇక్కడి టిడిపి అభ్యర్థి ప్రయత్నిస్తున్నారని, ప్రతి కార్యకర్త పోలింగ్ రోజు అప్రమత్తంగా ఉండి దొంగ ఓట్లను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపిగా శంకర్‌నారాయణకు మద్దతు ఇచ్చి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఒక తుగ్లక్ చర్య

**- చంద్రబాబు సీఎం కాగానే ఈ చట్టం రద్దు చేస్తాం.. ఈరన్న**



ప్రతులను కాల్చి వేస్తున్న దృశ్యం

**అనంతపురం అర్బన్, మే 11 ప్రభాతవార్త**

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఒక పిచ్చి తుగ్లక్‌చర్య అని అనంతపురం అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.. చట్ట ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు ఈరన్న, తెలుగునాడు అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. చట్ట ప్రతులను దహనం చేస్తూ జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ.. ఈ చట్టం పూర్తి ప్రజా వ్యతిరేక చర్య అని అన్నారు. భూములకు సంబంధజంచిన పత్రాలను, పాస్ బుక్కులను తన వద్ద పెట్టుకుని కేవలం జిరాక్స్‌లు ఇస్తానని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. అసలు చరిత్రల ఇలాంటి చట్టాన్ని ఎప్పుడైనా చూశామా అని నిలదీశారు. పిచ్చి తుగ్లక్ తరహాలో జగన్ పాలన సాగించారన్నారు. దీనిపై ప్రజలు కూడా తీవ్ర ఆందోళనలో ఉన్నారని.. కచ్చితంగా ఈ సైకో ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో బుద్ది చెబుతున్నారన్నారు..

**ఇది ఒక తుగ్లక్ చర్య.. ఆచంట సునీత :**

ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజల భూములకు రక్షణ లేకుండా పోయిందని, ఇలాంటి పరిస్థితుల్లో ఒక చట్టాన్ని తీసుకొచ్చారంటే జగన్ ఆలోచనలు ఎలా ఉన్నాయో అర్థమవుతున్నాయని ఆచంట సునీత అన్నారు. ప్రతి దానికి బటన్ నొక్కి.. డబ్బులు ఇస్తానని చెప్పుకుంటున్న జగన్‌కి.. 13వ తేది ప్రజలు ఈవిఎం బటన్ నొక్కి వైసీపీని దహనం చేస్తారన్నారు.

**ఏ రాష్ట్రంలో లేని చట్టం ఇక్కెడెందుకు.. ఈరన్న**

గతంలో పేద వాళ్లకు భములు పంచే ప్రయత్నాన్ని చూశాం కానీ.. ఇలా ప్రజల భూములకు రక్షణ లేకుండా చేసిన ప్రభుత్వాన్ని ఇప్పుడే చూస్తున్నామని అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు ఈరన్న అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ పరిశీలకులు లక్ష్మినారాయణ, మాజీ మే యర్ స్వరూప, టిడిపి రాష్ట్ర నిర్వహక కార్యదర్శి గాజుల ఆదెన్న, మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్‌మహ్మద్, రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజశ్విని, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సైఫుద్దీన్, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మినరసింహులు, టిడిపి బిసి సెల్ రాష్ట్ర నాయకులు పరమేష్, టిడిపి నాయకులు శ్రీధర్, రమాదేవి, ఆయేషా, సురేష్‌బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని గెలిపించండి



ఓటును అభ్యర్థిస్తున్న వైకాపా నాయకులు

**ఆత్మకూరు మే 11 ప్రభాతవార్త**

పేదల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిని ఈ నెల 13వ తేదిన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.పి.యాలేరులో వైసీపీ నాయకులు సర్పంచ్ ఆరోగ్యంరెడ్డి, ప్రకాష్‌రెడ్డి,ఫణీరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి సంక్షేమం పథకాలు కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకోవాలని, అంతే కాకుండా రాప్తాడు నియోజకవర్గం ప్రశాంతంగా ఉండాలంటే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని గెలిపించాలని వారు ఓటర్లును కోరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అతికిరెడ్డి,లక్ష్మినారాయణరెడ్డి, బోయ లక్ష్మినారాయణ, కొండారెడ్డి, రాకేష్‌రెడ్డి, అంతోనిరెడ్డి,బోయ శ్రీనివాసులు, క్రిష్టమోహన్, సర్దానప్ప,నాగన్న, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

04ATP13_04ATP13.qxd 11-05-2024 PM 11:40 Page 1



# ఓటర్లు పెద్దఎత్తున తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలి

» » » ఓటర్ హెల్ప్‌లైన్ యాప్, సువిధ యాప్, సక్ష్యం యాప్ లాంటి 21 యాప్‌లు ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఈ యాప్‌ల గురించి ప్రతి ఒక్కరు అవాహన కలిగి వుండాలన్నారు.

**ఈఆర్ఓ నెట్ :** ఓటర్ జాబితా మొత్తం ఇందులో వుంటుందని, ఓటరు జాబితాలో పురుషులు, మహిళలు ఎంత మంది వున్నారు, ట్రాన్స్‌జెండర్స్ ఎంత మంది వున్నారు అనే వివరాలు లభిస్తాయన్నారు.

**ఎన్కోర్ :** ఈ అప్లికేషన్‌లో ప్రీ పోల్ ఆక్టివిటీలు, పోలింగ్ యాక్టివిటి, పోస్ట్ పోల్ ఆక్టివిటీలు, ఫలితాలు ప్రకటించే వరకు ఉపయోగించడం జరుగుతుంది.

**సీ-విజిల్ :** మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట సంబంధించి ఏమైనా ఉల్లంఘనలు జరిగితే సీ-విజిల్ ద్వారా ప్రజలు ఫిర్యాదు చేయవచ్చన్నారు. వంద నిమిషాల్లో విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**ఈఎస్ఎంఎస్ :** ఈ యాప్ ద్వారా ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీ లైన ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి టీంలో ద్వారా పట్టుకున్న అక్రమ మద్యం, నగదు, డ్రగ్స్, ఉచితంగా పంపిణీ చేసే గిఫ్టుల వివరాలు సీజ్ చేసి సంబంధించి ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలకు అప్పగించడం జరుగుతుంది.

**కెవైసి యాప్ :** నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులకు సంబంధించి క్రిమినల్ కేసులకు సంబంధించి వివరాలు ఇందులో తెలుస్తాయి.

**ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ :** ఈ యాప్ ద్వారా ఓటర్లు వారి రిజిస్టర్ పోలింగ్ స్టేషన్ల వివరాలు తెలుసుకోవచ్చు.

**సక్ష్యం యాప్ :** ఈ యాప్ వికలాంగుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా వికలాంగులు వారికి అవసరమైన వీల్‌చైర్, ఇతర పోలింగ్ స్టేషన్ వివరాలు తెలుసుకోవచ్చు.

పోలింగ్ డే మానిటరింగ్ కోసం అన్ని నియోజకవర్గాల్లోని రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో మీడియా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలింగ్ రోజు ప్రిసైడింగ్ అధికారులకు ఏమైనా సందేహాలు వుంటే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మాక్ పోల్ ఎలా చేయాలి పిఒలకు తెలియచేశామన్నారు. పోలింగ్ ప్రక్రియలో సెక్టోరియల్, సెక్టార్ పోలీసు అధికారులు కీలకపాత్ర వహిస్తారని వారంతా వారి సెక్టార్‌లోనే అందుబాటులో వుంటారన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ అసిస్టెన్స్ బూతులు ఏర్పాటు చేస్తున్నామని, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, హెల్ప్ డెస్క్ ఏర్పాటు, రంగోళితో ఓటర్లకు స్వాగతం పలకడం లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలింగ్ ఏజెంట్‌కు సంబంధించి ఏజెంట్ ఆ పోలింగ్ బూత్‌లో ఒక ఓటరుగా వుండక్కర్లేదని, చుట్టుపక్కల ఉన్న పోలింగ్ స్టేషన్లలో వున్న వారైనా అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటరుగా వున్న వారైనా పోలింగ్ ఏజెంట్‌గా వుండాలన్నారు. ఎవరికైనా సందేహం వుంటే సంబంధించిన రిటర్నింగ్ అధికారులను సంప్రదించాలని ఆయన తెలియచేశారు. ఈ సమావేశంలో ఎన్ఐసి డిఐఒ రవిశంకర్ పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి, తదితరులు

**అనంతపురం కలెక్టరేట్, మే 11 ప్రభాతవార్త**

సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని, ఎన్నికలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సాధారణ ఎన్నికలపై సిపిఎఫ్ కమాండెంట్‌లతో జిల్లా ఎస్పి అమిత్‌బర్దర్‌లతో కలిసి జిల్లాకలెక్టర్ సమీక్షనిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో సిపిఎఫ్ కమాండెంట్లకు కేటాయించిన విధులు, వారి పాత్ర ముఖ్యమైందన్నారు. జిల్లాలో ఎన్నికల కోసం పలు క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా పోలింగ్ కేంద్రాల్లో సిపిఎఫ్ బలగాలను నియమించడం జరిగిందన్నారు. జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీసు ద్వారా పోలింగ్‌కేంద్రాల వద్ద చేసిన ఏర్పాట్లను, ఎన్నికల ప్రక్రియను వివరంచారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో వందశాతం వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నామని, పోలింగ్ బూత్ అవరణలో ఎన్నికల కమీషన్ సూచనల మేరకు జాగ్రత్తగా చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ ఏజెంట్లు, మీడియా, అభ్యర్థులు, ఎన్నికల అధికారులకు అందించిన పాసులను క్షుణ్ణంగా పరిశీలించి వారిని పోలింగ్ కేంద్రాల వద్దకు అనుమతించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి అమిత్‌బర్దర్ మాట్లాడుతూ ఎన్నికల కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిఎపిఎఫ్ బలగాలతో పాటు క్విక్ రెస్పాన్స్ టీములు, ఫ్లయింగ్ స్క్వాడ్లు వారికి కేటాయించిన ప్రాంతాల్లో తిరుగుతుంటారని ఎక్కడైనా సమస్యలు వున్నా వారికి తెలిపితే వారు అక్కడికి వచ్చి పరిస్థితిని త్వరగా నియంత్రించేందుకు వీలవుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రొబెషనరీ ఐపిఎస్ అధికారులు మాధవ్‌ఉపాధ్యాయ్, ప్రశాంత్‌రాజ్, అభిషేక్‌కుమార్‌యాదవ్, రుహాని, శైలజ, భూషరబాబు, జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, సిపిఎఫ్ కమాండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం పార్లమెంట్‌లో విజేత ఎవరో..

» » » పురుష ఓటర్లు 1,10,540 మంది, మహిళా ఓటర్లు 1,13,771 మంది, ఇతరులు 28 మంది ఉన్నారు. గుంతకల్లు శాసనసభ స్థానంలో పురుష ఓటర్లు 1,32,943 మంది, మహిళా ఓ టర్లు 1,37,630 మంది, ఇతరులు 75 మంది ఉన్నారు. తాడిపత్రి శాసన సభ స్థానంలో పురుష ఓ టర్లు 1,23,496 మంది, మహిళా ఓటర్లు 1,25,358 మంది, ఇతరులు 26 మంది ఉన్నారు. అదే విధంగా శింగనమల శాసనసభ స్థానంలో పురుష ఓటర్లు 1,22,927 మంది, మ హిళా ఓ టర్లు 1,24,417 మంది, ఇతరులు 29 మంది ఉన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పురుష ఓటర్లు 1,37,708 మంది, మహిళా ఓటర్లు 1,43,479 మంది, ఇతరులు 27 మంది ఉన్నారు. కళ్యాణదుర్గం శాసనసభ స్థానంలో పురుషులు 1,14,356 మంది, మహిళలు 1,16,422 మంది, ఇతరులు 7 మంది ఉన్నారు. 2019 ఎన్నికల్లో అనంతపురం లోక్ సభ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా తలారి రంగయ్య పోటీ చేసి టిడిపి అభ్యర్థి జెసి పవన్‌రెడ్డిపై భారీ మెజార్టీతో విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగిన మాలగుండ్ల శంకర్‌నారాయణతో టిడిపి అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వజ్జల మల్లికార్జున కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఎన్నికల ప్రచారం ముగియడంతో ఎన్నికల ఏర్పాట్లకు ఇటు రాజకీయ పార్టీల అభ్యర్థులు, అటు అధికారులు సన్నద్ధమం అవుతున్నారు. ప్రలోభాల పర్వం కూడా జోరుగా కొనసాగుతోంది. టిడిపి, వైకాపా అభ్యర్థులు పలు చోట్ల పోటాపోటీగా ఓటర్లకు ఎరవేసేందుకు డబ్బులను కూడా గుట్టు చప్పుడు కాకుండా పంపిణీ చేస్తున్నారు. తమ పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలు జోరుగా ప్రచారం నిర్వహించినప్పటికీ ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసే విషయంలో కూడా సర్వశక్తులు ఒడ్డుతున్నారు. కొందరు అభ్యర్థులకు తల ప్రాణం తోకకు వచ్చి గిలగిల కొట్టుకుంటున్నారు. సందులో సమారాధన అన్నట్లు ఓటర్లకు పంపిణీ చేసే డబ్బులో నొక్కేసేందుకు అక్కడక్కడ కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు ప్రయత్నాలు కూడా చేస్తున్నట్లు బలంగా ఆరోపణలు ఉన్నాయి.

# మూగబోయిన మైకులు.. ప్రచారానికి తెర..

» » » ఉన్నాయి. డబ్బు, మద్యం జోరుగా పంపిణీ చేస్తున్నట్లు తెలియ వచ్చింది. టిడిపి, వైసీపీ అభ్యర్థులు జోరుగా ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తున్నారు. ఈ సమయంలో నగరాల్లో అభ్యర్థుల ఇళ్ల వద్దకు ఓటర్లు, డివిజన్ నాయకులు క్యూ కడుతుండటంతో అభ్యర్థులు పడుతున్న అవస్థలు అన్ని ఇన్ని కావు. జిల్లాలో ఒక నియోజకవర్గంలో 1000 రూపాయలు చొప్పున ఒక నియోజకవర్గంలో 2వేలు చొప్పున ఒక నియోజకవర్గంలో 750 రూపాయలు చొప్పున, ఎవరికి వారు వారి బడ్జెట్‌ను బట్టి డబ్బులు పంపిణీ చేసినట్లు తెలుస్తోంది. కొందరు అభ్యర్థులు డబ్బులు పంపిణీ చేయలేక చేతులు తీసిన వారు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. కొందరు అభ్యర్థులు పార్టీ ఫండ్‌ని భారీగా నొక్కేసేందుకు కాకి లెక్కలు చూపి నోట్ల కట్టలను పక్కన వేసుకునేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తిరిగి వచ్చింది. ఇదిలా ఉండగా హైదరాబాద్, బెంగుళూరు ప్రాంతాల్లో స్థిరపడిన ఉద్యోగులు, వ్యాపారాలు, విద్యార్థులు ఇతర వర్గాలకు బస్సులు, రైలు, కార్లలో అనంతపురం జిల్లాలోని స్వస్థలాలకు చేరుకుంటున్నారు. ఓట్ల పండగల్లో పాల్గొంటున్నారు. పల్లెలు సందడి వాతావరణం నెలకొంది.

ఆంక్షలివే.. ఉల్లంఘిస్తే కఠిన చర్యలే..

ఎన్నికలు ముగిసే వరకు పోలింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఐదుగురు మించి ఎక్కువగా గుమిగూడితే చర్యలు తీసుకుంటారు. ఎన్నికలు ముగిసే వరకు రెండు రోజులపాటు (మే 11 సాయంత్రం 5 గంటల నుంచి మే 13 సాయంత్రం 6 గంటల వరకు) వైన్ షాపులు, బార్లు మూసి ఉంచుతారు. లిక్కర్ అమ్మకాలు నిషిద్ధం, పోలింగ్ ముంగిట ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు జరుగుతుంటాయి. కాబట్టి పోలీసులు డేగ కన్ను వేస్తారు. ఎన్నికల ఊరేగింపులు, ర్యాలీలు, సినిమాలు, టీవీల ద్వారా ప్రచారం నిర్వహించడం నిషిద్ధం, మొబైల్ ద్వారా ఎన్నికల సందేశాలను పంపించడం, ఒపినియన్ సర్వేలు వెల్లడించడం నిషిద్ధం, ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే రెండేళ్ల జైలు శిక్ష లేదా భారీ జరిమానా లేదా రెండు విధించే అవకాశం ఉంటుంది.

# వైసీపీని ఉక్కిరిబిక్కిరి చేసిన వలసలు

## - మాజీమంత్రి పరిటాల సునీత పిలుపు


టిడిపిలో చేరిన వారితో మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, మే 11 ప్రభాతవార్త బ్యూరో**

రాప్తాడు నియోజకవర్గంలో చివరి రోజు కూడా వైసీపీ నుంచి టిడిపిలోకి వలసలు ఆగలేదు. ఆ పార్టీకి షాక్ ఇస్తూ చివరి రోజు కూడా చాలా మ ంది టిడిపి కండువాలు కప్పుకున్నారు. చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి, నామాల, రామగిరి మండలం ముత్యాలంపల్లి, కనగానపల్లి మండలం, నరంపల్లి, ఆత్మకూరు మండలం, పాపంపల్లి గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్దార్థ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. వారందరికీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. వైసీపీ ఎంత పతనావస్థకు చేరుకుందని చెప్పడానికి ఈ వలసలే నిదర్శనమన్నారు. ఇప్పటికే వేల మంది ఆ పార్టీ నుంచి టిడిపిలోకి వచ్చారన్నారు. ఇంకా అక్కడ ఉన్న వారు కూడా అసంతృప్తితోనే ఉన్నారు. వారు మా పార్టీలోకి రాకపోయినా, ఎన్నికల్లో ఓటు ద్వారా ఎమ్మెల్యే సోదరులకు బుద్ధి చెప్తారని సునీత అన్నారు.

# తాడిపత్రి ఓటర్లు ఎవరి గెలుపుకు సిద్ధం..?


అమ్మఒడి,ఆసరాలే చేయూతగా వైకాపా అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి


కూటమి నాయకులతో తెదేపా అభ్యర్థి జేసీ అస్మిత్‌రెడ్డి

» » » అనుకూలించే ప్రధాన అంశాలు. ఇక ప్రభుత్వ సంక్షేమ పథకాలు విడుదలైన ప్రతి సారి, ప్రతి ఏడాది ఆయా మండల కేంద్రాల్లోని లబ్ధిదారులతో మమేకమవడం కూడా ఎమ్మెల్యేని వారికి చేరువ చేసింది. ఇక ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతోనే ఎమ్మెల్యే ప్రతి మండలంలో రోడ్ షో నిర్వహించడం, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో పాటు ద్వితీయశ్రేణి నాయకులు ఫయాజ్, రమేష్‌రెడ్డి, జిలాన్, అయూబ్,గోకుల్ నాథ్‌రెడ్డి, పేరం స్వర్ణలత, జాన్సన్, బొంబాయి రమేష్‌నాయుడు, బాలా రమేష్‌బాబు, గూడూరు సూరి, శరభారెడ్డి, చిదంబరరెడ్డి తదితరులే గాక గ్రామస్థాయి నాయకులు, వాలంటీర్లు విస్తృతంగా ఓటర్ల చెంతకు చేరి ఓట్లను అభ్యర్థించడంలో విజయవంతమయ్యారని చెప్పవచ్చు. ఇవన్నీ ఒక ఎత్తయితే వైకాపా అధినేత జగన్ రాక ఇటు పార్టీ కేడర్‌లోనూ, అటు ఓటర్లలోనూ మంచి జోష్ నింపింది. ఇక నామినేషన్ వేసినప్పుడు గాని, జగన్ పర్యటనప్పుడు గాని, మండల స్థాయి, గ్రామస్థాయిల్లో ఆయా నాయకులు ప్రచారం నిర్వహించినప్పుడు గాని వారికి ఆర్థికంగా భారం కాకుండా అధికార పార్టీ అభ్యర్థే అన్నీ భరించడంతో నాయకులు, కార్యకర్తల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది. ఇక ఓటర్లను 'ప్రసన్నం'ం చేసుకునే సందర్భంలో అభ్యర్థికి చెందిన వ్యక్తిని, స్థానిక నాయకున్ని, మాజీ వాలంటీరును సమూహంగా ఏర్పరచి ముందుకు సాగడంతో చాలా వరకు దుర్వినియోగం కాలేదని తెలుస్తోంది. 80 శాతం ఓటర్లు ప్రసన్నమయ్యారని సమాచారం. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను సొమ్ము చేసుకోవడంలోనూ అధికార పార్టీ నాయకులు చురుగ్గా వ్యవహరించారు. సచివాలయ ఉద్యోగుల తీరుపై జేసీ ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆ వర్గాన్ని, వారి కుటుంబ సభ్యులను అధికార పార్టీకి మరింత చేరువ చేశాయి. పోలింగ్ రోజు సరైన ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవడం, అనుకూల ఓటర్లను కేంద్రం వరకు వ్యూర్తిస్థాయిలో రప్పించడంలోనూ చొరవ చూపించ గలిగితే సానుకూల ఫలితం సాధ్యమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**::కూటమి అభ్యర్థికి అనుకూలం..!**

నియోజకవర్గంలో సుదీర్ఘ రాజకీయ నేపథ్యమున్న మాజీ మంత్రి జేసీ దివాకర్‌రెడ్డి, జేసీ ప్రభాకర్‌రెడ్డి కుటుంబానికి చెందిన నాయకుడు కావడం తెదేపా అభ్యర్థి జేసీ అస్మిత్‌రెడ్డికి కలిసొచ్చే ప్రధానాంశం. తెదేపాకు బలమైనా, బలహీనతైనా జేసీ ప్రభాకర్‌రెడ్డేనని చెప్పవచ్చు. తన ధీమాతో కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపగలరు, వివాదాస్పద వా ఖ్యలతో పార్టీకేడర్‌కు చికాకు తెప్పించగలరు. ఈ పార్టీకి పేరం నాగిరెడ్డి అండగా ఉన్నప్పటి నుంచి నేటికీ అంటుపెట్టుకొని ఉండే సాంప్రదాయ ఓటర్లు, కార్యకర్తలు కూడా బలమేనని చెప్పచ్చు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు అడ్డు కోవడంలో కేడర్‌ను కూడబలుక్కొని ముందుకు సాగడంలో జేసీ ప్రభాకర్‌రెడ్డి సఫలీకృతుడయ్యాడనంలో సందేహం లేదు. కూటమి పార్టీలతో కలసి ముందుకు సాగుతుండటంతో భాజపా, జనసేన కేడర్ కూడా తెదేపాకు బలంగా మారింది. ఏళ్ల తరబడి పార్టీని అంటి పెట్టుకొని ఉన్న నాయకులు, సీనియర్ కార్యకర్తలే సొంతంగా ఖర్చు పెట్టుకొని ఎన్నికల ప్రచారం నిర్వహించడం, ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసినరోజు కూడా తాడిపత్రికి సొంత ఖర్చులతోనే వెళ్లేంత అభిమానం పార్టీ కేడర్‌లో ఉండటం కూడా అనుకూలించే అంశంగా చెప్పుకోవచ్చు. ఎమ్మెల్యేగా తాను లేకపోవడం వల్లనే తాడిపత్రి పురపాలక అభివృద్ధి కుంటుపడిందనే అభిప్రాయాన్ని పట్టణ ప్రజల్లో తీసుకొని రాగలిగారని చర్చసాగుతోంది. పట్టణ ఓటర్ల మీదనే ఎక్కువగా ఆధారపడటం, వారి సానుభూతి పొందే అవకాశాలను వెతుక్కోవడంలో జేసీ ప్రభాకర్‌రెడ్డి సఫలమయ్యారు. అయితే జేసీ అస్మిత్‌రెడ్డి తనకంటూ ఓ ప్రత్యేకతను ఏర్పరచుకోలేక పోయారనే వాదన వినిపిస్తోంది. పోలింగ్‌కు వెళ్లే ముందు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడంలో నియోజకవర్గంలోని క్షేత్రస్థాయి నాయకులకే పూర్తి స్వేచ్ఛనివ్వడంతో తమపై నమ్మకాన్ని ఉంచారనే భావన వ్యక్తమవుతోంది. క్షేత్రస్థాయి తెదేపా నాయకత్వానికి, జేసీ కుటుంబానికి పోల్ మేనేజ్‌మెంట్‌పై మంచి పట్టుండటం కూడా వారికి కలిసి వచ్చే అంశం.

# టిడిపికి ఓటెయ్యండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

## - ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోలో అమిలినేని


మాట్లాడుతున్న అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం టౌన్, మే 11 ప్రభాతవార్త**

మండలంలోని కొత్తూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుకు టిడిపి పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్తులు పూల వర్షంకురిపించి గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా అమిలినేని మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపిస్తే గ్రామాల అభివృద్ధి చేసి చూపిస్తానని భరోసా ఇచ్చారు. గ్రామంలో చాలా మందికి ఇల్లు లేవని, ఇల్లు కట్టుకోవడానికి స్థలాలు కూడా లేవని అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వమే బూమికొని పేదలకు పట్టాలు ఇచ్చి ఇల్లు కూడా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. బిటిపి కాలువతోపాటు కుందుర్పి బ్రాంచ్ కెనాల్ పూర్తి చేసి ఈ ప్రాతంలోని అన్ని చెరువులకు నీళ్లిచ్చి ప్రజలకు మంచి చేస్తామని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు నిర్మించి ప్రజలకు ఇబ్బంది లేకుండా, సూపర్ సిక్స్ పథకం ద్వారా ఇంటింటికి కుళాయి వేయించి తాగడానికి నీరు అందించి సమస్య తొలగిస్తా, గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మించి, అలాగే గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించి అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అందుకు మే 13న ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, కళ్యాణదుర్గం మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంతకల్లులో గెలుపెవరిదో....


వై.వెంకటరామిరెడ్డి


గుమ్మనూరు జయరాం


దౌల్తాపురం ప్రభాకర్

» » » మధుసూదన్ గుప్తా, 2014 లో టిడిపి నుండి ఆర్. జితేంద్ర గౌడ్, 2019లో వైసిపి నుండి వై.వెంకటరామిరెడ్డి ఎమ్మెల్యేగా వున్నారు. గుత్తి, గుంతకల్లు నియోజకవర్గాలకు ఇప్పటి దాకా 14 మార్లు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్, టిడిపి అభ్యర్థులు ఐదుమార్లు, స్వతంత్ర అభ్యర్థులు రెండుమార్లు, సిపిఐ అభ్యర్థి ఒకమారు, వైసిపి అభ్యర్థి ఒకసారి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలను ఇరు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఆసక్తి రేపుతున్నాయి. వైసిపి, టిడిపి, కాంగ్రెస్ పార్టీలు పోటీలో వున్నప్పటికి వైసిపి, టిడిపి మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది. నియోజకవర్గం పరిధిలో దాదాపు 2,70,381 మంది ఓటర్లు వున్నారు. ఇందులో 1,32,811 మంది పురుషులు, 1,37,495 మంది మహిళా ఓటర్లు వున్నారు. 276 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇదిలా వుండగా కూటమి టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాంకు స్థానికేతరుడు కావడం అనేక వివాదాలు, అన్నదమ్ముల పెత్తనం, గ్రూపు తగాదాలు, సీనియర్ల సహకారం లేకపోవడం, అంతర్గత విభేదాలు, వార్డు ఇన్‌చార్జల సఖ్యత లేకపోవడం తదితర ప్రతికూల అంశాలుగా పేర్కొనవచ్చు. నియోజకవర్గం అభివృద్ధి సొంత నిధులతో సేవా కార్యక్రమాలు, సౌమ్యుడన్న ముద్ర, ఆపదని వచ్చిన వారికి సాయం చేయడం, నాయకులు కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత, కుటుంబ పెత్తనం లేకపోవడం తదితర అంశాలు వైసిపి అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డికి సానుకూల అంశాలుగా చెప్పవచ్చు. ఏది ఏమైనా 2024 ఎన్నికలు ఆసక్తి రేపుతున్నప్పటికి వైవిఆర్ వైపే నియోజకవర్గం ప్రజలు ఉన్నారన్నది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

# పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

» » » మధ్యాహ్నం 03:00 గంటల తరువాత ఏజెంట్స్ మారేందుకు అనుమతి లేదన్నారు. గత ఎన్నికల్లో సుమారు 80శాతం పోలింగ్ నమోదైందని, ఈ యేడాది మరింత ఎక్కువ నమోదు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. శనివారం సాయంత్రం నుండే 144 సెక్షన్ అమలుల్లో ఉంటుందని, ఓటు వేయుటకు 13 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా గుర్తింపు కార్డు వినియోగించుకోవచ్చన్నారు. ఎన్నికల సిబ్బంది పంపిణీ చేసే స్లిప్‌లు కేవలం పోలింగ్‌కేంద్రం వివరాలు తెలిపేందుకేనని, వాటిని గుర్తింపు కార్డుగా వినియోగించే అవకాశం లేదన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్ కానీ, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కానీ అనుమతించమని స్పష్టం చేశారు. ఎన్నికల బందోబస్తుకు జిల్లా పోలీసులు, రాష్ట్ర పోలీసులతో ఏంద్ర బలగాలను వినియోగిస్తున్నామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టామని, ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు ఇప్పటికే పోలీసు దళాలతో ఫ్లాగ్ మార్చ్, అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. ఎక్కడైనా అనుకోని సంఘటనలు జరిగితే కేవలం 5 నిమిషాల్లోనే అక్కడికి చేరుకునే విధంగా ర్యాపిడ్ యాక్షన్ బృందాలు ఏర్పాటు చేశామని, జిల్లాలోని లైసెన్స్ తీసుకున్న తుపాకులను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నామన్నారు. పలువురిపై బైండోవర్ కేసులునమోదు చేశామన్నారు. స్క్వాడ్ బృందాల తనిఖీల్లో ఇప్పటి వరకు సుమారు 2.35 కోట్ల విలువైన నగదు మద్యం, డ్రగ్, విలువైన లోహపరికరాలు, వస్తువులు స్వాధీనం చేసుకున్నామని ఎస్పి వివరించారు.

# ఉరవకొండ ఎవరికి అండ..?!

» » » 2019 ఎన్నికల్లో పయ్యావుల కేశవ్, 2014 ఎన్నికల్లో వై.విశ్వేశ్వరరెడ్డి గెలుపొందగా ఇప్పుడు వీరి మధ్య 5వ సారి పోటీ నెలకొంది. వై.విశ్వేశ్వరరెడ్డి సీపీఐ(ఎంఎల్) పార్టీలో ఉన్న సమయంలో కాంగ్రెస్‌తో పొత్తులో భాగంగా సీటు దక్కించుకొని 2004 ఎన్నికల్లో అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌పై పోటీపడ్డారు. ఆఎన్నికల్లో పయ్యావుల కేశవ్ విజయం సాధించారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరిన వై.విశ్వేశ్వరరెడ్డి 2009 ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థిగా రెండవసారి పయ్యావుల కేశవ్‌తో పోటీపడి అతి తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తరువాత వైసీపీలో చేరిన వై.విశ్వేశ్వరరెడ్డి 2014 ఎన్నికల్లో 3వ సారి పయ్యావుల కేశవ్‌తో తలబడి విజయాన్ని సొంతం చేసుకున్నారు. 2019 ఎన్నికల్లో 4వ సారి వీరి మధ్య పోటీ కొనసాగగా పయ్యావుల కేశవ్ గెలుపొందారు. అయితే ఈ సారి కాంగ్రెస్ పార్టీ (ఇండియా కూటమి) అభ్యర్థిగా బరిలోవున్న వై.మధుసూదన్‌రెడ్డి ఈ ఇరువురికి గట్టి పోటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈయన పోటీలో ఉండటంవల్ల వైఎస్సార్‌సీపీ ఓట్లు చీలి తమకు లాభం చేకూరుతుందని టీడీపీ ఆలోచిస్తోంది. ఎప్పుడూ విలక్షణమైన తీర్పుతో అందరి దృష్టికి ఆకర్షించే నియోజకవర్గ ఓటర్లు ఈ సారి పోటీ పడుతున్న ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీ అభ్యర్థులు పయ్యావుల కేశవ్, వై.విశ్వేశ్వరరెడ్డిల్లో ఎవరికి పట్టం కడుతారో అంచనా వేయడం అంత సులువు కాదని పరిశీలకులు చెబుతున్నారు.

# పోలింగ్ సామాగ్రి పంపిణీకు కట్టుదిట్టమైన చర్యలు

- నేటి ఉదయం నుండి ప్రారంభం కానున్న కార్యక్రమం
- సాయంత్రానికి పోలింగ్ కేంద్రాలకు పీఓ, ఏపీఓ, ఓపీఓలు
- దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న జేసీ, ఆర్వో కేతన్‌గార్గ్


ఎన్నికల రిటర్నింగ్ అధికారి పర్యవేక్షణకు ప్రత్యేక శిబిరం

**ఉరవకొండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

ఎన్నికల సిబ్బందికి పోలింగ్ యంత్రాలు, ఇతరత్రా సామాగ్రి పంపిణీకై నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. జాయింట్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్ ఆధ్వర్యంలో సిబ్బంది కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌లవద్ద బారికేడ్లతో కూడిన షామియానాలు ఏర్పాటు చేసి క్రీడామైదానంలోపంపిణీ పాయింట్‌లను సిద్ధం చేశారు. నియోజకవర్గంలో 263 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 32 రూట్లకు సెక్టార్, రూట్, పోలీస్ ఆఫీసర్లు, పోలింగ్ నిర్వహణకు పీఓలు, ఏపీఓలు, ఓపీఓలను నియమించారు. వారు స్ట్రాంగ్ రూమ్ నుండి ఈవీఎంలు, బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లను తీసుకొని వాటి నంబర్లు, ఇతరత్రా సామాగ్రి సరిగ్గా ఉందో లేదో సరిచూసుకున్న అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలకు పయణమవ్వాల్సి ఉంటుంది. పోలింగ్ యాంత్రాల తరలింపు గట్టి పోలీసు బందోబస్తు మధ్య కొనసాగేలా చర్యలు చేపట్టారు. పోలింగ్ రోజైన 13న సోమవారం ఇదివరకే పోలీసులు గుర్తించిన సమస్యాత్మక ప్రాంతాల్లోని 154 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేసిన అధికారులు మిగిలిన పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియనంతటినీ వీడియో చిత్రీకరణ చేయనున్నారు. పోలింగ్ ప్రారంభం మొదలు ముగింపు బ్యాలెట్ బాక్సులు జిల్లా కేంద్రానికి తరలింపు వరకు అన్ని అంశాలను పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా సూక్ష్మ పరిశీలకులను నియమించారు.


ఎన్నికల సమాగ్రితో సిబ్బంది తరలించడానికి సిద్ధ చేసిన బస్సులు

# సౌకర్యాలు లేని పోలింగ్ కేంద్రాలు

బెలుగుప్ప, మే 11 ప్రభాతవార్త


పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గె

మండల కేంద్రంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 188, 187, 191 పోలింగ్‌కేంద్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్‌కేతన్‌గార్గ్ పరిశీలించారు. ఈ పోలింగ్ కేంద్రాలకు చెందిన మరుగు దొడ్లు, నీటి సౌకర్యం, విద్యుత్, లేకపోవడంతో ఎన్నికల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేపటిలోగా మీరు ఈ సౌకర్యాలు ఏర్పాటు చేయకపోతే మీపై చర్యలు తీసుకోవడంజరుగుతుందని వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోతహశీల్దారు హరినాథ్‌రావు,ఎంపిడిఓ సుబ్బరాజు, ఇంజినీర్ ఏఈ సుధాకర్, విస్తీర్ణ అధికారి మాధవరెడ్డి, పృథ్వీ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వాహనాలు తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్

బెలుగుప్ప, మే 11 ప్రభాతవార్త


వాహనాలను తనిఖీ చేస్తున్న అసిస్టెంట్ కలెక్టర్

మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్, తహశీల్దారు కార్యాలయం, మండల పరిషత్‌కార్యాలయంలో ఉపయోగించే ప్రభుత్వ వాహనాలను అసిస్టెంట్ కలెక్టర్ వినితన్ తనికీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ వాహనాల తనిఖీలో మందు పదార్థాలు, పేలుడుపదార్థాలు ఏమైనాఉంటాయా అని తనికీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎస్‌ఐ శివ, ఎండిఓ సుబ్బరాజు, తహశీల్దారు హరినాథరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ ఆదేశాలతో శెట్టూరు మండలంలోని సమస్యాత్మ గ్రామాల్లో ప్లాగ్ మార్చ్

శెట్టూరు, మే 11 ప్రభాతవార్త


ప్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న దృశ్యం

జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు శెట్టూరు మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన ములకలేడు, పెరుగుపాళ్యం, పర్లచేడు ఖైరేవు, బొచ్చుపల్లి, ఐదుకల్లు, గ్రామాల్లో పోలీసులు ప్లాగ్‌మార్చ్ నిర్వహించారు. శెట్టూరు ఎమ్మార్వో ఆధ్వర్యంలో శెట్టూరు ఎస్పై రాంభూపాల్, సాయుధ బలగాలతో ఆయా గ్రామాలలోని ప్రధాన రహదారులలో, ముఖ్యమైన కాలనీల గుండా ప్లాగ్ మార్చ్ కొనసాగింది. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాదోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు. కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా సహకరించండి యస్ఐ పరశురాముడు

బ్రహ్మసముద్రం మే 11 ప్రభాతవార్త,


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న యస్ఐ

సోమవారం ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మండలంలోని ముప్పలకుంట, పిల్లలపల్లి, గొంచిరెడ్డి పల్లి, కన్నేపల్లి, గుడిపల్లి. బుడిమేపల్లి గ్రామాలలో ఇండియన్ రిజర్వ్ బెటాలియన్, పోలీస్ బెటాలియన్‌తో గ్రామంలో కావాతు నిర్వహించారు.అనంతరం గ్రామాలలో ఎలాంటి గొడవలు జరగకుండా ప్రతిఒక్కరు స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలని ప్రజలకు అవగాహన అల్పించారు.అనంతరం ప్లాగ్ మార్చ్,గ్రామసభలద్వారా ప్రజలకు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చేడాలని సూచించారు.ఎలాంటి గొడవలు జరిగినా 144 సెక్షన్ అమలులో వున్నందున ఖటినచర్యలు తీసుకోబడతాయని ప్రజలకు వివరించారు.

# వేపులపర్తి పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించిన ఎంపిడీఓ దాసానాయక్

బ్రహ్మసముద్రం మే 11 ప్రభాతవార్త,


పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

మండలంలోని వేపులపర్తి పోలింగ్ స్టేషన్‌ను శనివారం ఎంపిడీఓ దాసానాయక్ వరిశీలించారు. సోమవారం ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పోలింగ్ స్టేషన్‌లోని వసతులను పరిశీలించి పోలింగ్ కేంద్రంలో కరెంట్,వాటర్,వైద్యం అందించడంలో ఎలాంటి అలసత్వం వహించకూడదని విఆర్‌ఓకు సూచించారు.

# గోరంట్ల పట్టణంలో పోలీసుల భారి కవాతు

గోరంట్ల మే 11 ప్రభాతవార్త

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోవాలని సిఐ సుబ్బారాయుడు తెలిపారు.ఎవరైన పోలింగ్ సమయంలో శాంతి భద్రతలకు విఘాతకం కలిగిస్తే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలోని వెబ్ క్యాస్టింగ్ తో కూడిన సిసి కెమరాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.జిల్లా ఎస్పి మాధవరెడ్డి ఆదేశాలతో పెనుకొండ డిఎస్పి బాజీబాన్ సైదా ఆధ్వర్యంలో గొరంట్ల సిఐ సుబ్బరాయుడు సిబ్బంది మరియు సిఆర్‌పిఎఫ్ బలగాలతో గోరంట్ల పట్టణంలోని ప్రధాన,మరియు సమస్యాత్మక ప్రాంతాలలో కవాతు నిర్వహించారు.ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


కవాతు నిర్వహిస్తున్న అదనపు బలగాలు

# జెపి నడ్డాకి స్వాగతం పలికిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

అనంతపురం, మే 11 ప్రభాతవార్త బ్యూరో


జెపి నడ్డాకి పుష్పగుచ్చాలు అంజదేస్తున్న వైకుంఠం ప్రభాకర్ చౌదరి

కర్నూలు జిల్లా ఆధోని పట్టణంలో మిత్రపక్ష ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పార్థసారధి, ఎంపి అభ్యర్థి నాగరాజు గెలిపించేందుకు ఏర్పాటు చేసిన ప్రజా గళం బహిరంగ సభలో పాల్గొనేందుకు వచ్చిన బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డాకి చంద్రబాబు ఆదేశాల మేరకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఘన స్వాగతం పలికారు.

# టిడిపిలోకి చేరిన కొట్లపల్లి ఎస్సికాలనీవాసులు

పుట్టపర్తి రూరల్ మే 11 ప్రభాతవార్త


కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజిమంత్రి పల్లె

మండల పరిధిలోని కొట్లపల్లి ఎస్సి కాలనీలు పలువురు పల్లె రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరారు.శుక్రవారం పల్లె రఘునాథ్‌రెడ్డి కొట్లపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఎస్సి కాలనికి చెందిన నిడిమామిడప్ప,వెంకటరాముడు,వెంకటేష్,భరత్,అజేయ్,ప్రసాద్,ప్రశాంత్,సార్యనారాయణ,బాబు,వైసిపి నుండి టిడిపిలోకి చేరారు.వీరిని మాజిమంత్రి పల్లె టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో మికు సముచిత స్థానం లభిస్తుందని ఎలాంటి సమస్యలు వచ్చిన తయ దృష్టికి తీసుకురావాలని పార్టీ ఎప్పుడు అండా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా కొట్లపల్లి టిడిపి నాయకులు కంసల నారాయణస్వామి,జగన్ మాజి డీలర్ నరసింహులు, నేతమప్ప,రామాంజి,రామయ్య,మాజి సర్పంచ్ రామసుబ్బారెడ్డి, నాగిరెడ్డి,పెద్దప్పయ్యా,ఆదినారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# భారీ చోరి..29 తులాల బంగారు అపహరణ

గోరంట్ల మే 11 ప్రభాతవార్త


చల్లాచదురుగా పడి ఉన్న వస్తువులు

పట్టణంలో శుక్రవారం రాత్రిలో భారి చోరి జరిగిన సంఘటన చోటుచేసుకుంది.బాధితులు పాత గ్రామీణ బ్యాంక్ సర్కిల్ నందు మెయిన్ రోడ్డులో బంగారు దుకాణం నిర్వహిస్తున్న కేశవాచారి తహసిల్దార్ కార్యలయం ఎదుల కాపురముంటున్నాడు.అయితే శుక్రవారం వారి బంధువల ఇంటికి ఫంక్షన్ ఉండడంతో జినవాడ్లపలిన్ల వద్దకు కుటుంబ సభ్యులతో కలిపి వెళ్లాడు.అయితే వర్షం కురువడంపాటు రాత్రి కావడంతో శుక్రవారం రాత్రి బంధువల ఇంట్లోనే ఉండి శనివారం ఉదయం వచ్చ చూడగా ఇంటి వేసిన ప్రథమ ద్వారం తెరిచిఉండడంతో లోపలకి వెళ్లి చూడగా బీరువాలోని బట్టలు సామాగ్రి చల్లాచదురుగా పడి ఉన్నాయి,దీంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో సిఐ సుబ్బారాయుడు,ఏఎస్పై మద్దిలేటి సిబ్బందితో అక్కడికి చేరుచోని పరిశీలించగా ఇంటికి వెనుక వైపు నుండి లోపలికి ప్రవేశించి తలుపుల తళాలను తోలగించి బీరువాలో ఉన్న 25 గ్రాముల సాదానెక్లెస్,కమ్మలు,250గ్రాముల వేస్ట్ గోల్డ్ మొత్తం కలిపి 29 తులాల వస్తువులతో పాటు నాలుగు లక్షల 10వేలు నగదును దొంగిలించినట్లు బాధితులు పోలీసులకు వివరించారు.దీంతో సిఐ సుబ్బరాయుడు సిబ్బందితో పిరిశీలించి క్లూస్ టీంకు సమాచారం అందించారు.క్లూస్ టీం దొంగలకోసం వెలి ముద్రలను సేకరించారు,దీంతో కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మహిళా మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు

గోరంట్ల మే 11 ప్రభాతవార్త


ప్రారంభించిన మోడల్ పోలింగ్ స్టేషన్

సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గోరంట్లలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మహిళా మోడల్ పోలింగ్ స్టేషన్‌ను అన్ని ఏర్పాట్లతో పింక్ కలర్‌లో ఏర్పాటు చేశారు.మహిళలకు ఆకట్టుకునేలా ప్రతి ఒక్కరిని ఆశ్యర్యపరిచేలా సిద్దంచేశారు.ఈ సందర్భంగా నొడల్ ఆఫిసర్ వంశీకృష,తహసిల్ధార్ అక్బర్ భాషా ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్,సచివాలయ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిధిలో పలువురు టిడిపిలో చేరిక

పుట్టపర్తి టౌన్ మే 11 ప్రభాతవార్త


పార్టీలోకి ఆహ్మనిస్తున్న నాయకులు.

మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు కోవెలగుట్ట పల్లిలో 10 వైసిపి కుటుంబాలు టిడిపిలోకి చేరాయి.శనివారం గ్రామంలో పార్టీ పట్టణ కన్వీనర్ రామాజినేయులు ఆధ్వర్యంలో వారు వైసిపిని వీడి టిడిపిలోకి చేరారు.వారికి టిడిపి నారాయకులు కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గత ఐదేళ్ళగా తాము వైసిపిలో ఉన్నప్పటికి తగిన గుర్తింపు లేదన్నారు.ఆ పార్టీలో ఉన్నంతసేపు నాయకుల ప్రవర్తనతోనే అవమానాలతోనూ బాధపడ్డామన్నారు.రాష్ట్ర అభివృద్ది నియోజకవర్గ అభివృద్ది టిడిపి తోనే సాధ్యమని నమ్మి పార్టీలో చేరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుడూరు ఓబుళేసు ఆ వార్డు కౌన్సిలర్ లక్ష్మినరసమ్మ రామకృష్ణ,మాజి కౌన్సిలర్ సత్యానారాయణ, రామకృష్ణ, నారప్ప,ఎన్ ఆంజనేయులు, శ్రీనివాసులు. ఓబులేసు,ప్రభాకర్, కృష్ణమూర్తి,కేశవ,సాయిప్రసాద్,శ్రీరంగప్ప,రామాంజి,నాగేంద్ర,తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురం అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టో

## -రోడ్‌షోలో బాలకృష్ణ

హిందూపురం, మే 11 ప్రభాతవార్త


బహిరంగసభలో ప్రసంగిస్తున్న బాలకృష్ణ

హిందూపురం నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టోను రూపొందించినట్లు స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రకటించారు. ఎన్నికల ప్రచారం ముగింపు రోజున శనివారం సాయంత్రం నంది సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రైల్వే రోడ్డులో జెవిఎస్ ప్యారడైజ్ వద్దకు రాగానే సీనియర్ నేత జెఈ వెంకటస్వామి ఆధ్వర్యంలో మున్సిపల్‌మాజీచైర్మన్ అనిల్‌కుమార్, వేణుగోపాల్, కార్యకర్తలు పెద్దఎత్తున బాణసంచా పేల్చి జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు. రోడ్‌షో అనంతరం స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో బాలకృష్ణ ప్రసంగించారు. హిందూపురం రెవెన్యూ డివిజన్ చేస్తామని, సోమందేపల్లి నుండి తూముకుంట వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి ఏర్పాటుకు కృషిచేస్తామని, పూలకుంటహైవే నుండి తూముకుంటకు ప్రత్యేక ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు.ఉర్దూ డిగ్రీ కళాశాల, లేపాక్షి నాలెడ్జ్ హబ్ ద్వారా వేలాది మందికి ఉద్యోగాల కల్పన చేస్తామని హామి ఇచ్చారు. రాష్ట్రంలో జగన్ పాలన అంతమయ్యే రోజులు దగ్గరపడ్డాయని మరలా చంద్రబాబును సిఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. రోడ్‌షోలో బాలయ్యతోపాటు ఆయనసతీమణి వసుంధరదేవి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర బాబు, జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, రాష్ట్ర కార్యదర్శి ఆనంద్, పట్టణ అధ్యక్షులు రమేష్‌కుమార్, గ్రీన్‌పార్క్ నాగరాజు, మంగేష్, బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు కొడికొండ బాలాజీ, మండలాల కన్వీనర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి

## -భారీ బంధోబస్తు, కెమెరాల నిఘాల మధ్య అన్ని ఏర్పాట్లు, భద్రత కల్పించాము

కళ్యాణదుర్గం, మే 11 ప్రభాతవార్త


పోలీస్ కవాతులో విలేఖరులతో మాట్లాడుతున్న అర్‌ఓ రాణిసుస్మిత, డిఎస్‌పి శ్రీనివాసులు

ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఓటు హక్కును ఓటర్లందరు సద్వినియోగం చేసుకునేందుకు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బంధోబస్తుతో పాటు సిసి కెమెరాలు, వీడియో చిత్రీకరణలతో ప్రత్యేక బృందాలతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య పోలింగ్‌కు ఏర్పాట్లు చేసామని, ప్రజలు నిర్భయంగా ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అర్‌ఓ రాణిసుస్మిత, డిఎస్‌పి శ్రీనివాసులు సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు, భద్రత పట్ల నమ్మకాన్ని కల్గించేందుకు పట్టణంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ హరినాథ్, నాగరాజు, ప్రత్యేక పోలీసు బలగాలు పాల్గొన్నాయి.

# ఓటు వేయడం పౌరులుగా మనందరి బాధ్యత

## -దేశ భవిష్యత్తుకు ఓటును సద్వినియోగం చేసుకోండి

కళ్యాణదుర్గం, మే 11 ప్రభాతవార్త


ఓటు అవశ్యకతను వివరిస్తూ స్టిక్కర్ల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

దేశభవిష్యత్తు కోసం భారతీయ పౌరులుగా విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని పలువురు ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని టీ సర్కిల్‌లో ఓటర్లలో అవగాహన కల్పించేందుకు ఓటు ప్రాధాన్యతను వివరించే స్టిక్కర్ల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం అధ్యక్షులు కిశోర్‌కుమార్, జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్, వీరశైవ తాలూకా అధ్యక్షులు కరణం మల్లికార్జునబాబు, దళిత నాయకులు ఓబుళరాజు, రామకృష్ణ, బాష, మిట్టే నాగరాజు, వెంకటస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ప్రయోజనాలు తెలుగుదేశంతోనే సాధ్యం-ఆర్‌జె ప్రకాష్ మాదిగ

## -రాష్ట్రపరిధిలోనే ఎస్‌సి వర్గీకరణకు సుప్రీం కోర్టు రిజర్వు

కళ్యాణదుర్గం, మే 11 ప్రభాతవార్త


విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్‌జె ప్రకాష్ మాదిగ

వైకాపా ప్రభుత్వ పాలనలో దళిత ప్రయోజనాలకు పాతరేశారని, ఎస్‌సి వర్గాలకు చెందాల్సిన 27 పథకాలను రద్దు చేసి, అర్థికంగా తీవ్ర అసౌకర్యానికి గురిచేసారని, అందుకే రానున్న రోజుల్లో దళితులకు రక్షణ కల్పించే తెలుగుదేశం–బిజెపి–జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా దళితులందరూ గంపగుర్తుగా తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు అర్‌జె ప్రకాష్‌మాదిగ పేర్కొన్నారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ అమిలినేని సురేంద్రబాబు పక్షాన పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అనంతరం ఏరాప్టు చేసిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ వైఎస్‌అర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో దళితులపై దాడులు సాగాయని, స్వేచ్ఛగా బ్రతకలేని పరిస్థితి నెలకొందని, దళితుల అర్థికంగా ఎదగడానికి నిర్దేశించిన సబ్–ప్లాన్ నిదులను నిర్వీర్యం చేసారన్నారు. అందుకే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం కూటమికి ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులన్న మాదిగ,రాయలసీమ జిల్లాల మహిళా అధికారప్రతినిధి అడ్డాకుల నాగేశ్వరి, మల్లిపల్లి నారాయణ,ఒబుళరాజు,నారాయణ, గోవింద తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పని చేసి పోలింగ్ ప్రశాంతంగా ముగిసేలా కృషి చేద్దాం

## ఏఆర్ అదనపు ఎఎస్పీ, అనంతపురం రూరల్ డిఎస్పీ


సమావేశంలో మాట్లాడుతున్నరూరల్ డిఎస్‌పి వెంకట శివారెడ్డి

శింగనమల, మే 11 ప్రభాతవార్త

జిల్లాఎ స్పీ ఆదేశాలతో శింగనమల సెక్టార్ పోలీసులు, అధికారులు సిబ్బందితో శనివారం సమావేశం నిర్వహించారు. పోలింగ్ రోజు ఏం చేయాలో, ఏం చేయకూడదో దిశ నిర్దేశం చేశారు. అంకిత భావంతో పని చేసి పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా కృషిచేద్దామని ఏఆర్ ఎస్‌పి లక్ష్మినారాయణరెడ్డి, అనంతపురం రూరల్ డిఎస్పీ వివి.శివారెడ్డి సంయుక్తగా పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు శింగనమలలో సెక్టార్ పోలీసు అధికారులు రూట్ ఆఫీసర్లు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈనెల 13వ తేదిన జరిగే పోలింగ్ రోజు ఏమిచేయాలో, ఏమి చేయకూడదో దిశ నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను పాటించాలని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రిసైడింగ్ అధికారుల అనుమతుల మేరకు నడుచుకోవాలని, క్యూ మేయింటెన్స్, ఓటర్లతో మర్యాదగా వ్యవహరించడం తదితర విషయాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శింగనమల, పుట్లూరు, బుక్కరాయ సముద్రం సిఐలు శ్రీధర్‌రాజు, సుబ్రహ్మణ్యం, వెంకటేషులు, ఎస్‌ఐ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛా యుత వాతావరణం కల్పిస్తాం.. నిర్భయంగా ఓటెయ్యండి

## - అనంతపురం డిఎస్పీ టివివి.ప్రతాప్ విజ్ఞప్తి

అనంతపురం, మే 11 ప్రభాతవార్త బ్యూరో

జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ నుంచి ప్రారంభమై సుభాష్‌రోడ్డు, సప్తగిరి సర్కిల్, సూర్యనగర్ సర్కిల్, బసవన్నకట్ట, గాంధీబజార్, తాడిపత్రి బస్టాండ్, ఐదు లైట్ల కూడలి, వేణుగోపాల్‌నగర్, చంద్ర ఆసుపత్రి సర్కిల్, శ్రీనివాసనగర్, రైల్వే స్టేషన్, ఎన్టీఆర్‌సర్కిల్ మీదుగా తిరిగి టవర్‌క్లార్ వరకు కేంద్ర సాయుధ బలగాలచే ప్లాగ్ మార్చ్ నిర్వహించారు ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ ప్రజలకు స్వేచ్ఛా యుత వాతావరణం ఏర్పాటు చేశామని ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఈసందర్భంగా వారుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ టివి.ప్రతాప్, నగర సిఐలు రెడ్డెప్ప, క్రాంతికుమార్, ధరణి కిశోర్, ప్రతాప్‌రెడ్డి, నారాయణరెడ్డి, సిఐ జయంత్‌కుమార్ సింగ్, ఇండియన్ రిజర్వ్ పోలీస్ సాయుధ బలగాలు, స్పెషల్ పార్టీ పోలీసులు, నగర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ పలకరింపుతో చివరి రోజు పరిటాల కోడళ్ల ప్రచారం

## - స్వగ్రామంతోపాటు కొండాపురం పంచాయితీలో ప్రచారం

## - ప్రతి ఇంటా ఘనస్వాగతం.. అంతటా విక్టరీ సింబర్ చూపిన ప్రజలు

రామగిరి, మే 11 ప్రభాతవార్త


ఆత్మీయ పలకరింపుతో చివరి రోజు పరిటాల కోడళ్ల ప్రచారం దృశ్యం

ఎన్నికల ప్రచారంలో చివరిరోజు పరిటాల కోడళ్లు చురుగ్గా ప్రచారంచేశారు. తమ స్వగ్రామం రామగిరి మండలం వెంకటాపురంలో పరిటాల సునీతతోపాటు పెద్ద కోడలు పరిటాల జ్ఞాన, అలాగే కొండాపురం పంచాయితీలో చిన్న కోడలు పరిటాల తేజశ్విలు ప్రచారం చేశారు. ఏ ఇంట చూసినా, తోబుట్టువులా సొంత మనిషలా ఆదరించారు. దాదాపు గ్రామాల్లో ప్రజలంతా తమ ఇంటిలో పలికి వచ్చే వరకు వదిలేది లేదంటూ వారిపై ప్రేమ చూపించారు. మీరు ఓటు ఎందుకు అడుగుతారు..మాకు మీరు చెప్పేపని లేదని, సైకిల్ గుర్తుకు, పరిటాల కుటుంబం మా గుండెల్లో ఉందన్నారు. చివరిరోజు, ఎన్నికల ప్రచారంలా కాకుండా ఆత్మీయ పలకరింపులా పర్యటన సాగింది. ఎక్కడ చూసినా ప్రజలంతా విక్టరీ సింబల్ చూపిస్తూ.. మనం గెలవబోతున్నామని సంకేతం ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చిన స్పందన చూసి పరిటాల కోడళ్లు సంతోషం వ్యక్తం చేశారు. మాపై ప్రజలు చూపిస్తున్న ప్రేమను ఎప్పటికీ మరువలేమని వారు అన్నారు.

# పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసిన జేసీ కేతన్‌గార్గ్

## -సౌకర్యాల కల్పనపై అధికారులకు సూచనలు

ఉరవకొండ, మే 11 ప్రభాతవార్త


పోలింగ్ స్టేషన్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న జేసీ కేతన్‌గార్గ్

జాయింట్ కలెక్టర్, ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్ శనివారం నియోజకవర్గంలోని ఉరవకొండ, వజ్రకరూరు, బెలుగుప్ప మండలాల్లో పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. జేసీకేతన్‌గార్గ్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్‌వద్ద బార్కేడింగ్, షామియానా, కనీస అవసరాలైన ఫర్నీచర్, టాయిలెట్స్ తదితరాలను పరిశీలించి ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి వసతి, భోజన ఏర్పాట్లు కల్పించాలని సూచించారు. మంగళవారం పోలింగ్ సామాగ్రితో పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారు కనుక ఆలోపు వారికి సౌకర్యాలు కల్పించాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎన్నికలు సజావుగా జరిగేలా పనిచేద్దామని పిలుపునిచ్చారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మహిళలు మృతి

బెళగావి(అథణి),మే11,ప్రభాతవార్త ప్రతినిధి

బెళగావి జిల్లా పొరుగున ఉన్న మహారాష్ట్ర జత్త గ్రామం వద్ద శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు బోల్తా కొట్టి ముగ్గురు మహిళలు మృతి చెందారు.వీరంతా అథణి తాలూకా బళ్లగెరి గ్రామానికి చెందినవారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు జత్త గ్రామం వద్ద కారు బోల్తాపడిన ప్రమాదంలో మహాదేవి చౌగలా, గీతా దొడ్డమని, కస్తూరి మృతి చెందారు.వీరంతా అథణి నుంచి పనులు వెతుక్కుంటూ కారులో జత్త వైపునకు వెళుతుండగా హఠాత్తుగా కారు టైర్ ప్రేలడటంతో కారు బోల్తా కొట్టి రోడ్డు కల్వర్టును ఢీకొట్టింది.కారులో 9మంది ప్రయాణిస్తున్నారు.మిగతా రపయాణీకులకు గాయాలపాలయ్యారు.వారిని బెళగావి ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్చారు.

# టి20లో పసికూన చేతిలో పాక్ చిత్తు



## వరల్డ్ కప్ ముందు బిగ్ షాక్

**న్యూ ఢిల్లీ:** బాబర్ అజామ్, మహ్మద్ రిజవాన్ లాంటి టీ 20 స్పెషలిస్ట్‌లతో పాటు, షహీన్ అఫ్రిది, నజీమ్ షా లాంటి ప్రపంచ స్థాయి పేసర్లు పాకిస్థాన్ క్రికెట్ టీమ్‌లో ఉన్నా పసికూన చేతిలో ఊహించని ఘోర పరాజయం ఎదురైంది. డబ్లిన్ వేదికగా జరిగిన తొలి టీ 20 టోర్నీలో ఐర్లాండ్,పాకిస్థాన్ మధ్య జరిగినమ్యాచ్‌లో చిత్తుగా ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు బ్యాటింగ్‌లో పర్వా లేదనిపించినా, బౌలింగ్‌లో మాత్రం తేలిపోయింది. మరోవైపు సమిష్టిగా రాణించిన ఐర్లాండ్ క్రికెట్ జట్టు పాకిస్థాన్‌ను 5 వికెట్ల తేడాతో మట్టి కరిపించింది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగుల భారీ స్కోర్ సాధించింది. కెప్టెన్ బాబర్ అజం 57 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే ఆయూబ్ 45 పరుగులు, ఇఫ్తికర్ అహ్మద్ 37 పరుగులు చేసి జట్టు భారీ స్కోర్ చేయడంలో కీలకంగా వ్యవహ రించారు. ఐర్లాండ్ బౌటింగ్‌లో యంగ్ రెండు వికెట్లు పడగొట్టగా, ఏడెర్, వైట్ తలో వికెట్ తీసుకున్నారు. భారీ లక్ష్య ఛేదనలో ఐర్లాండ్ జట్టు ఓటమి ఖాయమనుకున్న సమయంలో బ్యాటర్లు సమిష్టిగా రాణించి అద్భుత విజయాన్ని అందిం చారు. 183 పరుగుల లక్ష్య ఛేదనలో 5 వికెట్లు నష్టపోయిన ఐర్లాండ్ జట్టు 19.5 ఓవర్లలో భారీ స్కోరును చేసి విజయం సాధించింది. ఓపెనర్ ఆండ్రీవ్‌బల్బర్నీ 55 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 77 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. హ్యారీటెక్టర్ 36 పరుగులతో అతనికి సహకరించాడు. చివరల్లో మ్యాచ్ ఉత్కంఠ నెలకొన్నా కాంప్‌హశ్రీ ర్ 15 పరుగులు, డెలానీ 10 పరుగులు చేసి మ్యాచ్‌ను పూర్తిచేసి పాకిస్థాన్‌కు బిగ్ షాక్ ఇచ్చారు. కాగా వచ్చే నెలలో ప్రారంభం కాబోతున్న టీ 20 వరల్డ్ కప్ టోర్నీకి ముందు ఈ మ్యాచ్‌లో ఓటమి చెందడం పాకిస్థాన్ జట్టు ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని క్రికెట్ ప్రియులు భావిస్తున్నారు.




# డైమండ్ లీగ్‌లో భారత్‌కు రజతం

**న్యూ ఢిల్లీ:** ప్రతిష్టాత్మక డైమండ్ లీగ్‌లో భారత్‌కు తృటిలో స్వర్ణం చేజారింది. దీంతో రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. భారత్ జావెలిన్ త్రో అథ్లెట్ నీరజ్ చోప్రా స్వర్ణాన్ని చేజార్చుకున్నాడు. డైమండ్ లీగ్‌లో ఈ స్టార్ ప్లేయర్ కేవలం 2 సెంటీమీటర్ల తేడాతో అగ్రస్థానంలో నిలిచే అవకాశాన్ని కోల్పోయాడు. చివరిదైన ఆరో ప్రయత్నంలో 88.36 మీటర్ల దూరానికి జవెలిన్ విసిరిన నీరజ్ రతజాన్ని సాధించాడు.

ఇక చెక్ రిపబ్లిక్ ప్లేయర్ జాకబ్ వాడ్లెచ్ 88.38 మీటర్లతో మొదటి స్థానానిన కైవలసం చేసుకున్నాడు. తొలి ప్రయత్నంలో ఫౌల్ చేసిన నీరజ్, ఆ తర్వాతి నాలుగు ప్రయత్నాల్లో వరుసగా 84, 93, 86, 18, 82, 228 మీటర్ల దూరానాన్ని నమోదు చేశాడు. దీంతో చివరి ప్రయత్నంగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు శక్తినంతా కూడదీసు కున్నాడు. ఈ క్రమంలో బల్లాన్ని విరిసిన నీరజ్, వాడ్లెచ్ నమోదు చేసిన రికార్డుకు అత్యంత చేరువగా వెళ్లి, త్రుటిలో ఛాన్స్ మిస్ చేసుకున్నాడు. ఈ విధంగా నీరజ్ స్వర్ణానికి దూరమయ్యాడు. ఇదే లీగ్‌లో మరో భారత్ అథ్లెట్ కిశోర్ జెనా కూడా అత్యుత్తంగా 76.31 మీటర్ల మేర వసిరి తొమ్మిదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. గ్రెనెడాకు చెందిన మరో ప్లేయర్ అండర్సన్ పీటర్స్ 86.62 మీటర్ల దూరంలో కాంస్య పతాకాన్ని అందుకున్నాడు.

## ఐపిఎల్ ప్లే ఆఫ్స్‌కు...

# దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ ప్లేయర్లు గైర్హాజరు



**న్యూ ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17వ సీజను ముగింపునకు మరో రెండు వారాల సమయమే మిగిలి ఉంది. వారంలో లీగ్ మ్యాచ్‌ల తర్వాత వారంలో ప్లే ఆఫ్ మ్యాచ్‌లు ముగుస్తాయి. అయితే ఈ మెగా లీగ్‌కు పలువురు క్రికెటర్లు గైర్హాజరవుతున్నారు. ప్లే ఆఫ్‌కు వెళ్లే జట్ల ఫ్రాంచైజీ లకు ప్రధానంగా దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ క్రికెటర్లు బిగ్ షాక్ ఇవ్వనున్నారు. వెస్టిండీస్ స్వదేశంలో టీ 20 సిరీస్‌ను నిర్వహిస్తోంది. టీ 20 వరల్డ్ కప్‌కు ముందు దక్షిణాఫ్రికాతో వెస్టిండీస్ మూడు టీ 20 మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 23న టీ 20 తొలి మ్యాచ్, 25న రెండో మ్యాచ్, 26న సిరీస్‌లో చివరి మ్యాచ్ జరగనుంది. ఈ మూడు మ్యాచ్‌లు జమైకాలోని సబీనా పార్క్‌లో జరుగుతాయి. అదే సమయంలో ఈ నెల 21న ఐపీఎల్ క్వాలిఫైయర్ మ్యాచ్, 22న ఎలిమినేటర్ జరుగు తుంది. ఇక 24న క్వాలిఫయర్ 2 జరగనుండగా, 26న ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. దీంతో వీటికి వెస్టిండీస్, దక్షిణాఫ్రికా ప్లేయర్లు హాజరు కావడం లేదు.

## శుభమన్‌గిల్‌కు

# రూ.24 లక్షల ఫైన్



**న్యూ ఢిల్లీ:** గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభమన్ గిల్‌కు 24 లక్షల రూపాయల మేర ఫైన్ పడింది. స్లోగా బౌలింగ్ చేయడం వల్ల ఈ జరిమానా వేశారు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేసింది. స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేయడం వల్ల ఆ జట్టుకు ఈ ఐపీఎల్ 17వ సీజనులో ఫైన్‌కు గురి కావడం ఇది రెండో సారి. కెప్టెన్‌తో సహా 11 మంది ప్లేయర్లకు కూడా ఫైన్ వేశారు. అంతే కాకుండా వీరితో పాటు, ఇంపాక్ట్ ప్లేయర్ కూడా ఉన్నాడు. జట్టులోని 11 మంది క్రికెటర్లకు 6 లక్షల రూపాయలు లేదా మ్యాచ్ ఫీజులో 25 శాతం ఏది తక్కువైతే దాన్ని ఫైన్‌గా వేస్తారు.

# బ్లిట్జ్ చెస్ టోర్నీలో మళ్లీ ఓడిన గుకేశ్



**న్యూ ఢిల్లీ:** భారత్ యువ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ బ్లిట్జ్ చెస్ టోర్నీలో మళ్లీ ఓడాడు. ఇటీవలే క్యాండిడేట్స్ చెస్ టోర్నీ విజేతగా నిలిచిన గుకేశ్ సూపర్ బెట్ ర్యాపిడ్, బ్లిడ్జ్ టోర్నీలో భాగంగా ర్యాపిడ్ రౌండ్స్‌లో తడబడ్డాడు. పోలెండ్‌లోని వార్సా వేదికగా జరుగుతున్న సూపర్ బెట్ ర్యాపిడ్, బ్లిడ్జ్ టోర్నీలో 8వ రౌండ్‌లోని చైనాకు చెందిన వీయితో ఆడిన గేమ్‌లో ఓడిన గుకేశ్ 9వ రౌండ్‌లో పోలండ్‌కు చెందిన జాన్ క్రిస్టోఫ్ చేతిలో పరాభయం పాలయ్యాడు. తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఇరిగేసిన అర్జున్ 8వ రౌండ్‌లో ప్రజ్ఞానందతో జరిగిన గేమ్‌ను డ్రా చేసుకుని 9వ రౌండ్‌లో జర్మనీకి చెందిన విన్సెంట్ కేమర్ చేతిలో ఓడాడు.

# మసాలా వివాదంపై స్పైసెస్ బోర్డు చర్యలు..

**ముంబై, మే 11:** ప్రపంచంలో స్వాతంత్ర్యానికి ముందునుంచే ఇండియా సుగంధద్రవ్యాలకు పెట్టింది. పేరు. అయితే తాజాగా దేశీయ స్పైస్ ఉత్పత్తి కంపెనీలపై వచ్చిన వరుస ఆరోపణలతో ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా గతంలో స్పందించిన విషయం విదితమే. తాము అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అనుమతులు అందిస్తున్నట్లు ఆరోపణలను ఖండిస్తూ వివరణ ఇచ్చింది. ఇటీవల కొన్ని దేశాల్లో భారత్ నుంచి ఎగుమతి చేయబడిన మసాలా ఉత్పత్తుల్లో కేన్సర్ కారక రసాయనం ఇథిలీన్ ఆక్సైడ్ ఉన్నట్లు వచ్చిన ఆరోపణలతో స్పైస్ బోర్డ్ అప్రమత్తమైంది. రసాయన పూరితమైన ఉత్పత్తుల ఎగుమతిని నివారించేందుకు ఎగుమతి దారులకు సమగ్రమార్గదర్శకాలను విడుదల చేసింది. మార్గదర్శకాల్లో ఇథిలీన్ ఆక్సైడ్ వాడకాన్ని నివారించడం, కాలుష్యం కోసం పరీక్షించడం, సరఫరా గొలుసు అంతటా నివారణ చర్యలను అమలుచేయడం వంటివి ఉన్నాయి. దీనితోపాటు రవాణా, నిల్వ, గిడ్డంగి, ప్యాకేజింగ్ మెటీరియల్‌లో సరఫరాదారులు ఈ రసాయనాన్ని ఏస్థాయిలోనూ ఉపయోగించకుండా చూసుకోవాలి. సరఫరా గొలుసులోని సుగంధ ద్రవ్యాలు, మసాలా ఉత్పత్తుల్లో ఇటిఒ, దాని మెటాబోలైట్ లేకపోవడాన్ని నిర్ధారించడానికి ఎగుమతిదారులు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఎగుమతిదారులు ప్రత్యామ్నాయ స్టెరిలైజేషన్ పద్ధతులను ఉపయోగించమని ప్రోత్సహించారు. ఇథిలీన్ ఆక్సైడ్ గుర్తింపు కారణంగా హాంకాంగ్, సింగపూర్ ప్రసిద్ధ మసాలా బ్రాండ్‌లను నిషేధించిన తర్వాత ఈ మార్గదర్శకాలు వచ్చాయి. హాంకాంగ్, సింగపూర్‌లోని ఆహార భద్రత సంస్థలు ప్రముఖ మసాలా బ్రాండ్లు ఎండిహెచ్, ఎవరెస్ట్



విక్రయాలను నిషేధించిన తర్వాత ఈ మార్గదర్శకాలు జారీచేయబడ్డాయి. కార్సినోజెనిక్ కెమికల్ ఇథిలీన్ ఆక్సైడ్ ఉత్పత్తుల్లో గుర్తించడంతో ఉత్పత్తులనుస్టోర్ల నుంచి రీకాల్‌చేశారు. ఎండిహెచ్ బ్రాండ్‌కు చెందిన మద్రాస్ కర్రీ పౌడర్, సాంబార్ మసాలా మిక్స్‌డ్ మసాలాపౌడర్, ఎవరెస్ట్ ఫిష్ కర్రీ మసాలా ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేయవద్దని హాంకాంగ్‌లోని సెంటర్ ఫర్ ఫుడ్ సేఫ్టీ వినియోగదారులకు ఇప్పటికే సూచించింది. 2023-24ఆర్థిక సంవత్సరంలో భారత దేశపు మసాలా ఎగుమతులు మొత్తం 4.25బిలియన్‌డాలర్లుగా ఉన్నాయి. ఇది ప్రపంచ మసాలా ఎగుమతుల్లో 12శాతంగాఉంది. మసాలా దినుసులపై లేవనెత్తిన ప్రశ్నల మధ్య ఆర్థిక పరిశోధనా సంస్థ ఒకనివేదికలో ఈసమస్యపై తక్షణమే దృష్టిపెట్టాల నిపేర్కొంది. ముఖ్యమైనమార్కెట్లలో 700మిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు వాటాలో ఉన్నాయి.

# ఓపెన్‌ఏఐతో ఆపిల్ జట్టు!

**వాషింగ్టన్, మే 11:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా అన్ని పరికరాల్లోకి చేరుతోంది. ఇప్పటికే కొన్ని దిగ్గజ సంస్థలు తమ పరికరాల్లో ఏఐ సాంకేతికతను తీసుకొచ్చాయి. అనేక కంపెనీలు కొత్తగా లాంచ్ చేసిన మొబైల్‌సలో ఏఐ ఫీచర్లను అందించాయి. తాజాగా ప్రముఖ టెక్ సంస్థ ఆపిల్ కూడా కొత్తగా తీసుకు రానున్న ఐఓఎస్ 18లో ఏఐ ఆధారిత ఫీచర్లను జోడించేందుకు సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా చాట్‌జిపిటి సంస్థ ఓపెన్‌ఏఐతో ఒప్పందం కుదుర్చుకో నుంది. ఈ యేడాది చివరికి ఆపిల్ ఆవిష్కరిం చనున్న ఐఫోన్ 16 సిరీస్‌లో జనరేటివ్ ఏఐ ఫీచర్లను ప్రవేశపెట్టనుంది. మార్కెట్లోకి విడుదలైన గూగుల్ పిక్సెల్ 8, శాంసంగ్ గెలాక్సీ ఎస్24 సిరీస్‌లు ఏఐ ఆధారిత టూల్స్, యాప్‌లతో వచ్చాయి. ఆపిల్ మాత్రం ఈ విషయంలో వెనుకంజలో ఉంది. ఐఒఎస్ 18తో ఆ లోటు తీర్చనుంది. దీని కోసం ఓపెన్ ఏఐతో ఒప్పందం కుదుర్చుకోనుంది. ఈ తాజా ఒప్పందం దాదాపుగా ఖరారైనట్లు విషయం తెలిసిన వ్యక్తులను ఉటంకిస్తూ ఒక కథనం వెలువడింది. గూగుల్ కృత్రిమ మేధ చాట్‌బాట్ జెమినికి లైసెన్స్ ఇవ్వాలని ఆల్ఫాబెట్‌తో చర్చలు జరిపింది. అయితే చర్చలు ఇంకా కొనసాగు తూనే ఉన్నాయి. ఒప్పందానికి దారి తీయలేదు. ఇక త్వరలో ఏఐ ఫీచర్ల ను ప్రవేశ పెట్టాలన్న నేపథ్యంలో ఓపెన్‌ఏఐతో ఒప్పందం ఖరార య్యేందుకు అవకాశాలు ఎక్కు వగా ఉన్నాయి. ఇదిలా ఉండగా, ఆపిల్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టిమ్ కుక్ తాను కూడా వ్యక్తిగతంగా చాట్‌జిపిటిని ఉపయోగిస్తానని గతంలో చెప్పిన విష యం విదితమే. రానున్న రోజుల్లో ఆపిల్ ఉత్పత్తుల్లో ఏఐ ఆధారిత ఫీచర్లను జోడించనున్నట్లు తెలిపారు.




# అక్షయ తృతీయ అదుర్స్..

## రికార్డు స్థాయి ధరలు ఉన్నా తగ్గని పసిడి సేల్స్

**ముంబై, మే 11:** బంగారం ధరలు రికార్డుస్థాయిలో పలుకుతున్నా, అక్షయతృతీయ అమ్మకాలు మాత్రం ప్రభావితం కాలేదు. గత యేడాదితో పోలిస్తే గోల్డ్ రేటు 15-17శాతం ఎక్కువగా ఉన్నప్పటికీ, కొనుగోళ్లు బాగానే జరిగాయని దేశీయ రిటైల్ నగల వ్యాపారులు తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ సారి అక్షయ తృతీయకు గోల్డ్ సేల్స్ ఆకర్షణీయంగా ఉన్నాయని, ముఖ్యంగా తెలంగాణ తదితర దక్షిణాది రాష్ట్రాల్లో పుత్తడి విక్రయాలు పెద్దఎత్తున నమోదైనట్లు అఖిల భారత రత్నాలు, ఆభరణాల మండలి చైర్మన్ సైయం మెహ్రా తెలిపారు. ఈ సారి తులం పసిడి రూ.71వేలు పలుకగా, గత యేడాది ఇదే సమయంలో రూ.60వేలుగానే ఉన్నది. కాగా గురువారం నుంచి చూస్తే బంగారం ధర 10 గ్రాములు రూ.800 పెరిగిందని, ఇది అమ్మకాలను 5-7 శాతం దెబ్బ తీసిందన్న అభిప్రాయాన్ని మెహ్రా వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఓవరాల్‌గా ఈ సారి సేల్స్ అంచనాలకు మించే జరిగాయని మెజారిటీ వ్యాపారులు చెబుతుండడం విశేషం. అయితే ఉత్తరాది, మిగతా రాష్ట్రాల్లో తేలికపాటి ఆభరణాలకు ఆదరణ ఉన్నదన్నారు. ఈ సారి అమ్మకాలపై ధరల ప్రభావం లేదని అన్నారు. ఇదిలా ఉండగా, శనివారం ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.73,850గా ఉంది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,710కి చేరుకుంది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.73,700గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. విజయవాడలో బంగారం ధర రూ.73,700గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. చెన్నైలో బంగారం ధర రూ.73,860గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,710గా ఉంది. ముంబైలో బంగారం ధర రూ.73,700గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.73,700లుగా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. ఈ నేపథ్యంలో వెండి ధర కూడా భారీగానే పెరిగింది. శనివారం ఏకంగా రూ.2500 పెరిగి రూ.87,800లకు చేరుకున్నాయి. క్రితం ట్రేడింగ్ సెషన్‌లో కిలో వెండి ధర రూ.85,300లుగా ఉండగా, ఈ పెరుగుదలతో ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.87,800లుగా ఉంది. హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ.91,300లుగా, ముంబైలో రూ.87,800లుగా, బెంగళూరులో రూ.87,100గా, కోల్‌కతాలో రూ.87,800లుగా, చెన్నైలో రూ.91,300లుగా ఉన్నాయి.



# ఈక్విటీ, ఫండ్స్‌లో తగ్గిన పెట్టుబడులు..


**ముంబై, మే 11:** ఏప్రిల్‌లో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్‌ఫ్లోలు సుమారు 16శాతం పడిపోయాయి. మార్చిలో రూ.22,633.15కోట్లుగా ఉన్న ఇన్‌ఫ్లో ఏప్రిల్‌లో రూ.18,917.09 కోట్లుకు తగ్గింది. నెలవారీ సిప్ డేటా మొదటిసారిగా రూ.20వేల కోట్ల మార్కును దాటింది. మార్చిలో సిప్ పెట్టుబడులు రూ.19,271 కోట్లుగా ఉన్నాయి. స్మాల్‌క్యాప్ ఫండ్‌లు గత నెలలో రూ.94.17 కోట్ల అవుట్‌ఫ్లో తర్వాత మళ్లీ ఇన్‌ఫ్లోలు మొదలయ్యాయి. ఈక్విటీ కేటగిరీలలో, సిఎల్‌ఎస్‌ఎస్, ఫోకస్డ్ ఫండ్‌లు మినహా అన్నింటిలో ఏప్రిల్‌లో ఇన్‌ఫ్లోలు పెరిగాయి. సెక్టోరల్, థీమాటిక్ ఫండ్‌లు నెలల తరబడి అత్యధిక ఇన్‌ఫ్లో లను పొందుతూనే ఉన్నాయి. ఏప్రిల్‌లో 7,917.72 కోట్లు, మార్చిలో రూ.5,166.05 కోట్ల ఇన్‌ఫ్లోలు వచ్చాయి. మల్టీక్యాప్ ఫండ్స్ ఇన్‌ఫ్లో చార్ట్‌లో రెండవ స్థానంలో నిలిచాయి. రూ.2,723.87 కోట్ల నిధులను పొందాయి. లార్జ్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్స్ రూ.2,638.91 కోట్ల ఇన్‌ఫ్లోలను అందుకున్నాయి. ఏప్రిల్‌లో ఫోకస్డ్ ఫండ్ రూ.328.04 కోట్లు, ఇఎల్‌ఎస్‌ఎస్‌ఫండ్ల నుంచి రూ.144.04 కోట్లు ఔట్ ఫ్లో వెళ్లాయి. మార్చిలో రూ.1.98 లక్షల అవుట్‌ఫ్లో ఉన్న డెట్ మ్యూచువల్ ఫండ్స్ ఇప్పుడు ఏప్రిల్‌లో రూ.1.89 లక్షల ఇన్‌ఫ్లోను అందుకోగలిగాయి. డెట్ కేటగిరీలలో, మీడియం డ్యూరేషన్ ఫండ్స్, క్రెడిట్ రిస్క్, బ్యాంకింగ్ అండ్ పిఎస్‌యు ఫండ్స్ మినహా అన్ని ఫండ్లు ఇన్‌ఫ్లోలను చూశాయి. లిక్విడ్ ఫండ్స్ ఏప్రిల్‌లో అత్యధికంగా రూ.1.02 లక్షల కోట్ల ఇన్‌ఫ్లో నమోదు చేయగా, మార్చిలో 1.57 లక్షల కోట్ల ఔట్ ఫ్లో నమోదైంది. ఏప్రిల్‌లో హైబ్రిడ్ ఫండ్ కేటగిరీల ఇన్‌ఫ్లోలు 256శాతం క్షీణించాయి. ఇది మార్చిలో రూ.19.862.94 కోట్లుగా ఉన్నాయి.




# వాణిజ్యం

# రూ.410 డివిడెండ్ ప్రకటించిన అబాట్ ఇండియా

**ముంబై, మే 11:** ప్రముఖ ఫార్మా కంపెనీ అబాట్ ఇండియా షేర్లు ఇన్వెస్టర్లను ధనవంతులను చేశాయి. 2024 ఆర్థిక సంవత్సరం జనవరి నుంచి మార్చి త్రైమాసికం మధ్య కంపెనీ భారీ లాభాలను ఆర్జించింది. దీనితో పాటు కంపెనీ తన వాటాదారులకు భారీ డివిడెండ్‌ను కూడా ప్రకటించింది. కంపెనీ ఆర్థిక లాభంలో సంవత్సరానికి 24శాతం పెరుగుదలను నమోదు చేసింది. అటువంటి పరిస్థితిలో కంపెనీ నికర లాభం రూ.287 కోట్లకు పెరిగింది. ఈ కాలంలో కంపెనీ ఆదాయం 7శాతం పెరిగఇవ రూ.1,439 కోట్లకు చేరుకుందని అబాట్ ఇండియా తన ఫైలింగ్‌లో తెలియచేసింది. గతయేడాది ఇదే కాలంలో ఇది రూ.1,343 కోట్లుగా ఉంది. ఫార్మా కంపెనీ 4,100 శాతం బంపర్ డివిడెండ్‌ను ప్రకటించింది. రూ.10 ముఖ విలువ కలిగిన షేర్లపై కంపెనీ రూ.410 మధ్యంతర డివిడెండ్ చెల్లించబోతోంది. కంపెనీ బోర్డు తుది డివిడెండ్‌ను చెల్లించాలని సిఫార్సు చేసింది. వాటాదారులకు డివిడెండ్ చెల్లించాలనే నిర్ణయాన్ని 8 ఆగస్టు 2024న జరిగే కంపెనీ సాధారణ సమావేశంలో ఆమోదించవచ్చు. కంపెనీ డివిడెండ్ రికార్డు తేదీని 19 జులై 2024గా నిర్ణయించింది. డివిడెండ్‌ను కంపెనీ ఆగస్టు 13, 2024న చెల్లిస్తుంది. అంతకుముందు మే 2023లో కంపెనీ 180 రూపాయల డివిడెండ్ ప్రకటించింది.




# బీమా కంపెనీలకు ఐఆర్‌డిఎఐ సర్క్యులర్

**న్యూఢిల్లీ, మే 11:** బీమా కంపెనీలు వాటికి నిర్దేశించిన రంగాల్లో తప్పనిసరిగా కనీసవ్యాపారం చేయాలని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) మాస్టర్ సర్క్యులర్ జారీచేసింది. 2047నాటికి అందరికీ బీమా అందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పింది. బీమా కంపెనీలు గ్రామీణ ప్రాంతాల్లో, సామాజిక రంగంలో, మోటారు థర్డ్ పార్టీకి సంబంధించి కనీస లక్ష్యాలు చేరుకోవాలని ఐఆర్‌డిఎఐ ఆదేశించింది. ఈ ఆదేశాలు జీవిత బీమా సంస్థలతో పాటు నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలకు వర్తిస్తాయని పేర్కొంది. ఆయా కంపెనీలు తప్పనిసరిగా వాటికి కేటాయించిన రంగాల్లో కనీస వ్యాపారాన్ని చేయాలని చెప్పింది. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖతో సంప్రదించి గ్రామీణ సంస్థ బాధ్యతలను నెరవేర్చడానికి గతంలో బీమా కంపెనీలకు గ్రామ పంచాయతీలను కేటాయించింది. వాటి పరిధిలో బీమా లేని వారికి అవగాహన కల్పించి బీమా తీసుకునేలా చర్యలు చేపట్టాలి. సామాజిక రంగంలో, మోటార్ థర్డ్ పార్టీ బీమా చేసుకునేలా సంస్థలు బాధ్యత వహించి తమకు నిర్దేశించిన కనీస టార్గెట్‌ను పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం దేశంలో ఐదు స్వతంత్ర ఆరోగ్య బీమా కంపెనీలు, 40 సాధారణ బీమా కంపెనీలు రిజిస్టర్ అయ్యాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.